


సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+10+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 17
సంచిక: 43

ఆదివారం 5-5-2024

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ఆదివారం 5-5-2024

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM


పేజీలు: 16+10+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 17 సంచిక: 43



'అన్నం పెట్టే రైతన్నను రుణ విముక్తుణ్ని చేయడమే నా ముందున్న లక్ష్యం'

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్య్రానికి అర్థం లేదు'
పేజీలు: 16+10+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00
సంపుటి: 17 సంచిక: 43
SUNDAY Special ఆదివారం 5-5-2024



బెంగళూరు 'హ్యాట్రిక్'

ఆర్‌సీబీ పుంజుకుంది. శనివారం జరిగిన కీలక పోరులో బెంగళూరు 4 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్‌పై విజయం సాధించింది. వరుసగా మూడు విజయాలతో పదో స్థానం నుంచి ఏడుకు ఎగబాకింది.

- వివరాలు స్పోర్ట్స్‌లో



నీ నవ్వుల చల్లదనం

ఒకరు జోక్ వేస్తే నవ్వడం చాలా సులభం. కానీ నవ్వించడం మాత్రం అంత ఈజీ కాదు. కానీ అవలీలగా నవ్విస్తూ బోలెడంత మంది అభిమానులు సంపాదించుకున్న వారిపై కథనం..

- వివరాలు ఫ్యామిలీలో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



కిడ్నాప్ కేసులో రేవణ్ణ అరెస్ట్

మహిళ కిడ్నాపింగ్ కేసులో కర్ణాటక జేడీ(ఎస్) ఎమ్మెల్యే హెచ్‌డీ రేవణ్ణను సిట్ పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు.

వివరాలు VIIలో ▸



నిధులివ్వకుంటే నెగ్గేదెలా?

'నిధులిస్తేనే ప్రచారం చేసుకుంటా. లేకపోతే టికెట్ తీసుకోండి' అని ఒడిశాలో కాంగ్రెస్‌కు ఆ పార్టీ అభ్యర్థి సుచిత్ర తేల్చిచెప్పారు.

వివరాలు VIIలో ▸



అఫ్గాన్ రాయబారి గోల్డ్ స్మగ్లింగ్!

25 కిలోల బంగారాన్ని అక్రమ రవాణా చేస్తూ ముంబైలో పట్టుబడిన అఫ్గాన్ దౌత్యవేత్త జకియా తన పదవికి రాజీనామా చేశారు.

వివరాలు VIIలో ▸



డీప్‌ఫేక్ వీడియో సృష్టికర్త అరెస్టు

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రసంగాన్ని డీప్‌ఫేక్‌గా సృష్టించిన కాంగ్రెస్ నేత అరుణ్ రెడ్డిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు.

వివరాలు 11లో ▸



మధ్యాహ్నం 12 గంటలకు.. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో నిర్వహించిన సీఎం జగన్ ఎన్నికల ప్రచార సభకు మండుటెండను సైతం లెక్కచేయకుండా హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం



మీ భూమికి భద్రత

హిందూపురం ఎన్నికల ప్రచార సభలో సీఎం జగన్ హామీ

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు దుష్ప్రచారం

- చట్టంపై అవగాహన లేకుండా మాట్లాడటం సిగ్గుచేటు
- మీ భూములకు ప్రభుత్వం గ్యారంటీ..
- రిజిస్ట్రేషన్ తర్వాత రైతులకే డాక్యుమెంట్లు
- అన్నదాతలు ఎవరి చుట్టూ తిరగాల్సిన పని ఉండదు
- భూ తగాదాలకు శాశ్వత పరిష్కారంగా వందేళ్ల తర్వాత రీసర్వే
- పేదలకు భూములిచ్చేది జగన్.. లాక్కునేది చంద్రబాబే


4లో

ల్యాండ్ టైట్లింగ్ చట్టం వ్యవహారం..

టీడీపీపై ఈసీ కొరడా

దుష్ప్రచారంపై సీఐడీ దర్యాప్తు

- ప్రజలను భయాందోళనలకు గురిచేయడంపై ఈసీ సీరియస్
- ఎన్నికల నిబంధనలకు పాతరేస్తున్నారని మండిపాటు
- వైఎస్సార్‌సీపీ ఫిర్యాదుతో చర్యలు తీసుకున్న కమిషన్
- తక్షణం దీనిపై దర్యాప్తుచేసి నివేదిక ఇవ్వాలని ఆదేశం



సాక్షి, అమరావతి: ప్రజలను భయాందోళనకు గురి చేస్తూ తప్పుడు సమాచారంతో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై తెలుగుదేశం పార్టీ చేస్తున్న దుష్ప్రచారం మీద ఎన్నికల సంఘం (ఈసీ) కొరడా ఝుళిపించింది. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఏప్రిల్ 29న ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించిన ఈసీ టీడీపీ దుష్ప్రచారంపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని, అలా తీసుకున్న చర్యలపై తక్షణం నివేదిక ఇవ్వాలని మంగళగిరి సీఐడీ (సైబర్ సెల్) అడిషనల్ డీజీకి అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎంఎన్ హరీంధర ప్రసాద్ ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి వ్యతిరేకంగా తప్పుడు సమాచారంతో దురుద్దేశపూర్వకంగా లాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై ఐవీఆర్‌ఎస్ కాల్స్‌తో పాటు సామాజిక మాధ్యమాల్లో టీడీపీ ప్రచారం చేస్తోందంటూ వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు చేసింది. ఇందుకు తగిన ఆధారాలనూ సమర్పించింది. వివిధ ప్రాంతాల నుంచి

మిగతా 6వ పేజీలో ▶

మోదీ సభలో నోరెత్తగలవా?

ముస్లిం రిజర్వేషన్లపై చంద్రబాబుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సవాల్

- ఆరునూరైనా ముస్లిం రిజర్వేషన్లు.. నేను ధైర్యంగా, బహిరంగంగా 4 శాతం ఉండాలని చెబుతున్నా.. ఇది మీ జగన్.. మీ వైఎస్సార్ బిడ్డ ఇస్తున్న మాట
- ముస్లిం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న వారితో జతకట్టిన చంద్రబాబు
- ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు మత ప్రాతిపదికగా ఇచ్చినవి కాదు
- వెనుకబాటుతనం ఆధారంగా, రాజ్యాంగానికి లోబడి కల్పించినవే

4లో

చంద్రబాబు పచ్చి మోసగాడు



- రాజకీయ లబ్ధి కోసం యూటర్న్‌లు తీసుకోవడంలో మొనగాడు.. ముస్లిం రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఉంటే.. మోదీ అమిత్‌షాతో చెప్పించగలడా?
- మళ్లీ జగన్ అధికారంలోకి వస్తేనే అవి కొనసాగింపు
- 'సాక్షి'తో మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ

5లో

కళ్లు గద్దెపై.. బుద్ధి భూమిలో

లాక్కునేవి కాదు.. ఇచ్చే చేతులివీ

సంక్షేమ 'గీత'ం

- వివరాలు జైత్రయాత్ర పేజీల్లో..

ఐరాసలో జగన్ విజన్..

- అంతర్జాతీయ వేదికపై రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినిపించిన పశ్చిమ గోదావరి జిల్లా సర్పంచ్
- ఐక్యరాజ్య సమితి సదస్సుకు భారత్ నుంచి ముగ్గురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల హాజరు
- అందులో పశ్చిమ గోదావరి జిల్లా పేకేరు సర్పంచ్ హేమకుమారి కూడా ఒకరు
- జగన్ ప్రభుత్వ పథకాలు ఆసరా, సున్నా వడ్డీ, విద్యా దీవెన పథకాల ప్రస్తావన

12లో



ఐరాసలో జరిగిన సదస్సులో పశ్చిమగోదావరి జిల్లా పేకేరు సర్పంచ్ హేమకుమారి



నేడు నీట్ యూజీ

ఎంబీబీఎస్, బీడీఎస్, ఇతర వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ యూజీ–2024ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదివారం నిర్వహించనుంది. దీనికి దేశవ్యాప్తంగా 24 లక్షల మందికిపై విద్యార్థులు హాజరుకానున్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు పరీక్ష జరుగుతుంది.

12లో

అవ్వాతాతలకు వందనం


చంద్రబాబు కుట్రలతోనే ఇంటివద్దకే పెన్షన్ ఆగిపోయింది

- జూన్ 4 తర్వాత సీఎం జగన్ ప్రమాణ స్వీకారం చేయగానే యథావిధిగా ఇంటికే పెన్షన్ పంపిణీ
- అవ్వాతాతల కాళ్లు కడిగి విషయాన్ని చెబుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు సైతం అవ్వాతాతలకు భరోసా ఇస్తున్న వైనం
- కుప్పంలో వృద్ధుల కాళ్లు కడిగి ధైర్యం చెప్పిన ఎమ్మెల్సీ భరత్

3లో




వృద్ధుడి పాదాలు కడిగి ఆశీస్సులు తీసుకుంటున్న కుప్పం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి భరత్



తారస్థాయికి బాబు ఫ్రస్ట్రేషన్

- జగన్‌కు ఉరేయాలంటూ నూజివీడు, దర్శి, కాకినాడ ఎన్నికల ప్రచార సభల్లో ప్రజలకు పిలుపు
- ముఖ్యమంత్రి మోసగాడు, అహంకారి, సైకో, బందిపోటు అంటూ తిట్ల దండకం
- ఓటమి ఖాయమని తెలియడంతో సీఎం జగన్‌పై దూషణల పర్వం

- వివరాలు 5లో



తెలుగు రాష్ట్రాల్లో

4 దిక్కులు మారుమ్రోగేలా, 4వ ఏడాది NEET-2024లో, విజయవాడలో అందరికంటే అత్యధికంగా ఫ్రీ మెడికల్ సీట్లతో పాటు, టాప్ ర్యాంకులతో సంచలనం సృష్టించబోతున్న

శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీ

రెండు తెలుగు రాష్ట్రాల్లో, ఒక్క విజయవాడ నుండే ఒకే ఒక బ్రాంచితో, అందరికంటే అత్యధికంగా, గత 3 ఏళ్లలో 3 వేల ఫ్రీ మెడికల్ సీట్లు సాధించాము, రెట్టించిన ఉత్సాహంతో 4 వ ఏడాది (NEET-2024 లో) సైతం ఆలిండియా బెస్ట్ ర్యాంకులతో, గత రికార్డులను బద్దలు కొట్టబోతున్న శ్రీ గోసలైట్స్ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్.



NEET-2024 రాస్తున్న శ్రీ గోసలైట్స్ విద్యార్థులకు మరియు తెలుగు విద్యార్థులందరికి ఆల్ ద వెరీ బెస్ట్

NEET-2024లో, 2 వేలకు పైగా ఫ్రీ మెడికల్ సీట్లు సాధించబోతున్నామని మేము నమ్ముతున్నాం, ఇది మా ఆత్మవిశ్వాసం, ఇది మా దృఢ సంకల్పం, ఇది మా విద్యార్థులపై మాకున్న నమ్మకం

NEET-2023 ఫలితాల్లో శ్రీ గోసలైట్స్ ఆల్ టైం రికార్డ్.



711/720

YELAMPALLI LAKSHMI PRAVARDHAN REDDY
H.T. No.1205150228

ఓపెన్ EWS ఆలిండియా 1ST RANK | ఆంధ్ర ప్రదేశ్ లో 2ND RANK | తెలుగు రాష్ట్రాల్లో 3RD RANK | ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 25TH RANK



710/720

ROHIT VARMA VEGESNA
H.T. No.1205220038

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 61ST RANK

అమ్మలాంటి ప్రేమ.. నాన్నలాంటి బాధ్యత...

మారిన తరానికి అనుగుణంగా మార్పులు చేసి శ్రీ గోసలైట్స్ మెడికల్ అకాడమీ స్థాపించాము. అందరికంటే ముందుగానే, ప్రతి సంవత్సరం ఆ సంవత్సరానికి తగిన విధంగా అకడమిక్ షెడ్యూల్స్ మార్చుకుంటూ, కొత్త రకమైన కోచింగ్ మెటీరియల్స్ తయారు చేసుకుంటూ, నీట్ క్వశ్చన్ పేపర్స్ యొక్క స్టాండర్డ్స్ కు అనుగుణంగా మార్చుకుంటూ, మైక్రో లెవల్ కోచింగ్ పద్ధతులు పాటిస్తూ, వినూత్నంగా బోధన కొనసాగించడం వల్లనే, ఆలిండియా టాప్ ర్యాంకులతో పాటు, అందరి కంటే ఎక్కువ ఫ్రీ మెడికల్ సీట్లు సాధిస్తున్నామని చెప్పడానికి గర్వపడుతున్నాము. ప్రారంభించిన మొదటిరోజు నుండి ఖర్చుకు వెనుకాడకుండా, ప్రతి క్లాస్ రూమును డిజిటలైజ్ చేసి, స్మార్ట్ బోర్డు ద్వారా బోధన కొనసాగిస్తూ, ఇరు తెలుగు రాష్ట్రాల్లో నూరు శాతం డిజిటలైజ్ చెయ్యబడిన ఏకైక విద్యాసంస్థ శ్రీ గోసలైట్స్ అని సగర్వంగా చెప్పగలము. స్థాపించిన తొలి ఏడాదిలోనే (నీట్-2021) 724 సీట్లు, రెండవ ఏడాదిలో (నీట్-2022) 1,013 సీట్లు, మూడవ ఏడాదిలో (నీట్-2023) 1,237 సీట్లు సాధించిన మా మెడికోలు అందరికీ అభినందనలు.

మా వెన్నుతట్టి, అడుగడుగునా మమ్మల్ని ప్రోత్సహించి, మా విజయాలకు మూలస్తంభాల్లా నిలబడిన మా శ్రేయోభిలాషులకు, ముఖ్యంగా విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతాభివందనాలు.

మీరే మా నమ్మకం, మీరే మా బలం, ముమ్మాటికే ఇది మీ సంస్థ.

మీ **నరేంద్ర బాబు**, చైర్మన్
ఉష, డైరెక్టర్



శ్రీ గోసలైట్స్ స్థాపించినప్పటి నుండి సాధించిన ఫ్రీ మెడికల్ సీట్లు

NEET-2021 724 | **NEET-2022 1013** | **NEET-2023 1237**

NEET-2023లో శ్రీ గోసలైట్స్ లో లాంగ్ టర్మ్ కోచింగు తీసుకొని, అంతకు ముందు ఏడాది సాధించిన మార్కులు కన్నా, కనీసం 240 పైబడి మార్కులు పెంచుకున్న కొందరు విద్యార్థులు.

(స్థలాభావం వల్ల ఇంకా చాలా మంది విద్యార్థుల వివరాలు ప్రకటించలేకపోతున్నాం)

Ht. No	Name	Neet 2022 Marks	Neet 2023 Marks	Increased Marks	Joined Medical College
1205040400	Parapogu Kishore	103	596	493	Gandhi-Hyd
1205050680	Byna Vaisali	159	613	454	KMC - Kurnool
1212020265	Chowdam Vijay Bhaskar	160	608	448	KMC - Kurnool
1205040517	Appani Palani	114	549	435	SMC - Vijayawada
1205130121	Peddireddy Rajeshwar Reddy	192	602	410	KMC - Kurnool
1205060246	Jilleia Ujwal Karthikeya Reddy	141	537	396	ESIC, Gulbarga
1205230284	Abdul Rizwan	101	495	394	GMC - Machilipatnam
1205060119	Dandu Muni Praneeth	214	600	386	GMC - Guntur
1205050456	Sk Md Alitanish	145	530	385	GMC - Kadapa
1213010255	Bonthu Hema Varshini	163	530	367	ASRA - Eluru
1205050508	Boore Jogendra	171	538	367	GVPT - Vizag
1205040016	J Harshitha	108	468	360	NARN - Nellore
1205050246	Perada Nivas	147	505	358	GEMS - Srikakulam
1201040230	Battula Yaswanth Kumar	160	511	351	GMC - Ongole
1205090149	Chintapalli Vinutha	195	535	340	GMC - Sangareddy
1202030688	Pannangi Swapna	212	543	331	GMC - Anantapur
1205100202	P Kesava Ram	206	535	329	MAHA - Vijayanagaram
1205250360	Munagala Deepthi Lakshmi Reddy	278	595	317	ACSR - Nellore
1205160246	Gullipalli Gayathri Priya	281	593	312	GMC - Srikakulam
1205040520	Vemula Kumudini	279	589	310	KMC - Kurnool
1223010145	Mulla Sanavulla	312	620	308	KMC - Kurnool
1205050614	Telugu Sujitha	220	527	307	GMC - Kadapa
1205020903	Mundlamuri Bhavana	291	596	305	SMC - Vijayawada
1205020756	Kobula Sai Prakeerthi	332	635	303	KMC - Kurnool
1205240340	Barmavathu Mahitha	124	420	296	GEMS - Srikakulam
4203050592	Vemulapalli Rahul	211	507	296	KKTI - Warangal
1205010393	Puvvada Lohitha	314	608	294	GMC - Guntur
1205030619	Kota Sudheer	265	551	286	Prathima - Karimnagar
1205220336	Moka Varsha	228	513	285	Apollo - Hyderabad
1205250166	Koppula Mythri	333	615	282	GMC - Guntur
1205030548	N Likhita	275	550	275	KATR - Chilakaluripeta
1205020183	Budharaju Vindhya Vasini	313	580	267	GSLR - Rajahmundry
1205060400	Eedugu Aravind	180	445	265	GMC - Mahabubabad
1205020230	Kanchana Varsha	293	556	263	GMC - Ongole
1205160208	Paradi Tushara	326	589	263	RMCK - Rangaraya Medical College
1205040635	Mallina Harika	42	302	260	GMC - Guntur
1205020606	Batchu Bhavana	288	548	260	SRM - Nadyal
1205070263	Kongari Deekshitha	281	539	258	RIIMS - Adilabad
1205040527	Shaik Ruman	284	538	254	GMC - Kadapa
1216010483	P Bhanu Prakash	291	544	253	NRVP - Vizag
1205020135	Kundrapu Vasanth	433	685	252	AIIMS - Bhopal
1205150014	Dasari Veda Sree	176	427	251	KONA - Amalapuram
4201390209	Bodavula Karthik	265	515	250	BASK - Moinabad
1205130208	Macha Sai Sushma Sree	164	412	248	GMC - Anantapur
1205170050	Karumanchi Amrutha	231	479	248	GMC - Nandyal
1205010742	Dantham Kalyani	260	505	245	PESK - Kuppam
4215010340	Mohammed Hafsa Zabeen	226	469	243	GMC - Bhadradri
1205180191	Muga Guru Vikas	279	519	240	NARN - Nellore

NEET-2023లో దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన AIIMS, JIPMER మరియు ఇతర ప్రముఖ మెడికల్ కళాశాలల్లో సీట్లు సాధించిన శ్రీ గోసలైట్స్ టాప్ ర్యాంకర్లు



E L PRAVARDHAN REDDY AIIMS-NEW DELHI; ROHIT VARMA VEGESNA JIPMER-PUDUCHERRY; MANUPUDI LINEYSHA JIPMER-PUDUCHERRY; Y SAKE SRIHARINI JIPMER-PUDUCHERRY; MOHAMMEDALI AFROZ AFMC; Y ISAAC VANYA CMC-VELLORE; UNDRAPU VASANTH AIIMS-BHOPAL; P PURNA PRAGNESH AIIMS-RAIPUR; M B GARI SHAILAJA AIIMS-RAIPUR; G HARSHAVARDHAN REDDY AIIMS-MANGALAGIRI

P JAYANTH VARMA AIIMS-MANGALAGIRI; S NIKHILESWAR REDDY AIIMS-BIBINAGAR; V VIJAYA LAKSHMI JIPMER-KARAIKAL; UPPARA MAHESH BABU BMC-BANGLORE; SESHAGIRI GOURI PRIYA STANLEY-CHENNAI; SHAIK ROSHANAHAMED STANLEY-CHENNAI; C CHANDRA KUMAR MYSORE MC-MYSORE; AKULA VARSHITHA Madhurai MC-Madhurai; V SAI RACHANA KILPAK-CHENNAI

అడ్మిషన్లు ప్రారంభం

NEET లాంగ్ టర్మ్ కోచింగ్ 2025

వ్యవధి: 3.5 నెలలు మొదటి సంవత్సరం + 3.5 నెలలు రెండవ సంవత్సరం + రెండు నెలలు రివిజన్ + 1 నెల ఫైనల్ రివిజన్

మొత్తం కోర్సు కాల పరిమితి: 10 నెలలు

పరీక్ష విధానం: వారానికి 1 పరీక్ష + ప్రతి రెండు వారాలకు 2 పరీక్షలు

కొత్త బ్యాచ్ ప్రారంభం: జూన్ మొదటి వారంలో

అడ్మిషన్స్ కోసం సంప్రదించండి.

NEET-23లో అత్యుత్తమ ర్యాంకులతో, దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రముఖ మెడికల్ కళాశాలల్లో ఫ్రీ సీట్లు సాధించిన 1,237 మంది శ్రీ గోసలైట్స్ విద్యార్థులు.

NATIONAL MEDICAL COLLEGES

Sl. No.	NAME OF THE MEDICAL COLLEGE	TOT
1	AIIMS, New Delhi	1
2	AIIMS Mangalagiri	2
3	AIIMS, Bhopal	1
4	AIIMS, Bibi Nagar, Hyderabad	1
5	AIIMS, Raipur	2
6	JIPMER, Puducherry	3
7	JIPMER, Karaikal	1
8	AFMC	1
9	Stanley Medical College, Chennai	2
10	BMC, Bangalore, Karnataka	1
11	CMC, Vellore, Tamilnadu	2
12	ESIC, Faridabad, Haryana	1
13	ESIC, Gulbarga, Karnataka	2
	TOTAL	20

ANDHRA PRADESH MEDICAL COLLEGES

Sl. No.	NAME OF THE MEDICAL COLLEGE	TOT
1	NARN - Narayana Medical College, Nellore	62
2	KMCK - Kurnool Medical College, Kurnool	61
3	ASRA - Alluri Sitarama Raju Academy of Medical Sciences, Eluru	50
4	GSLR - GSL Medical College & General Hospital, Rajahmundry	48
5	SVMC - Sri Venkateswara Medical College, Tirupati	44
6	NRIM - NRIM Medical College, Guntur	42
7	GMCK - RIIMS, Kadapa	38
8	GMCG - Guntur Medical College, Guntur	37
9	PESK - P.E.S. Institute of Medical Sciences and Research, Kuppam	36
10	KONA - Konaseema Institute of Medical Sciences, Amalapuram	35
11	MAHA - Maharajah's Institute Of Medical Sciences, Vizianagaram	34
12	APLC - Apollo Institute of Medical Sciences & Research, Chittoor	33
13	SRMC - Santhiram Medical College, Nandyal	31
14	AMCV - Andhra Medical College, Visakhapatnam	30
15	ACSR - ACSR Government Medical College, Nellore	30
16	BMCT - Sri Balaji Medical College & Hospital, Tirupati	30
17	GMCN - Government Medical College, Nandyal	30
18	GMCA - Government Medical College, Anantapur	27
19	VMCK - Viswabharathi Medical College & General Hospital, Kurnool	26
20	PSIM - Dr. Pinnamaneni Siddhartha Institute of Medical Sciences & Research Foundation, Gannavaram	23
21	PADT - Sri Padmavathi Medical College for Women (SVIMS), Tirupati	22
22	RMCK - Rangaraya Medical College, Kakinada	22
23	GEMS - Great Eastern Medical School & Hospital, Srikakulam	21
24	GMCM - Government Medical College, Machilipatnam	21
25	GMCR - Government Medical College, Rajahmundry	21
26	FIMS - Fathima Institute of Medical Sciences, Kadapa	20
27	KATR - Katuri Medical College & Hospital, Guntur	20
28	GVPT - Gayatri Vidya Parishad Medical College, Vizag	19
29	GMCE - Government Medical College, Eluru	19
30	NRVP - NRI Medical College, Vizag	18
31	SMCV - Siddhartha Medical College, Vijayawada	17
32	GMCV - Government Medical College, Vijayanagaram	16
33	GMCO - RIIMS, Ongole	13
34	GMCS - RIIMS, Srikakulam	12
35	NIMR - Nimra Institute of Medical Sciences, Ibrahimpatnam	10
	TOTAL	1018

TELANGANA MEDICAL COLLEGES

Sl. No.	NAME OF THE MEDICAL COLLEGE	TOT
1	OMCH - Osmania Medical College, Hyderabad	8
2	GAND - Gandhi Medical College and Hospital, Secunderabad	2
3	KKTI - KMC Warangal - Kakatiya Medical College	5
4	GOVT Medical College, Mahabubabad	8
5	GOVT Medical College, Bhadradri Kothagudem	6
6	GOVT Medical College, Jagityal	5
7	PRTM - Prathima Institute of Medical Sciences, Karimnagar	11
8	RADL - RIIMS, Adilabad	4
9	GOVT Medical College, Sangareddy	4
10	MMTA - Mamata Medical College, Khammam	15
11	KMNI - Kamineni Institute Of Med. Sci., Narketpally	7
12	GOVT Medical College, Karimnagar	4
13	GOVT Medical College, Nizamabad	4
14	SGMC - Government Medical College, Siddipet	3
15	GMNL - Government Medical College, Nalgonda	3
16	MLRD - Malla Reddy Institute of Medical Sciences, Suraram	8
17	GMCM - Government Medical College, Mahabubnagar	3
18	GOVT Medical College, Khammam	3
19	GOVT Medical College, Kumuram Bheem Asifabad	3
20	GOVT Medical College, Ramagundam	3
21	SVSM - SVS Medical College, Mahabubnagar	5
22	GOVT Medical College, Wanaparthy	2
23	KMHD - Kamineni Academy of Medical Sciences and Research Centre, Hyderabad	6
24	CARK-C Anand Rao Institute of Medical Sciences, Karimnagar	6
25	BASK - Bhaskar Medical College, Moinabad	5
26	SHDN - Shadan Institute of Medical Sciences, Chevella	2
27	GOVT Medical College, Mancherial	2
28	GOVT Medical College, Vikarabad	2
29	Pratima Relief Institute of Medical Sciences, Warangal	7
30	MAHE - Maheshwara Medical College, Patancheruvu	3
31	GMSR - Government Medical college, Suryapet	1
32	MHVR - Mahaveer Institute of Science & Technology, Vikarabad	3
33	GOVT Medical College, Nagarkurnool	1
34	Apollo nstitute of Medical Sciences, Hyderabad	1
35	SURB - Surabhi Institute of Medical Sciences, Siddipet	4
36	RVMC - RVM Institute of Medical Sciences and Research Center, Mulugu	6
37	MNRS - MNR Medical College & Hospital, Sangareddy	4
38	MEDI - MediCiti Institute of Medical Sciences, Medchal	3
39	VRKW - Dr. VRK Women's Medical College, Aziznagar	1
40	ESIM - ESIC Medical College, Hyderabad	1
41	CMR Institute of Medical Sciences, Kandalkoya	1
42	Father Colombo Institute of Medical Sciences, Warangal	1
43	Govt Medical College, Jangaon	1
44	Govt Medical College, Jayashankar Bhupalpally	1
45	Govt Medical College, Kamareddy	1
46	Govt Medical College, Nirmal	1
47	MAMS - Mamata Academy of Med Sci, Bachupally	1
48	MRWN - Mallareddy Medical College for Women, Suraram	1
49	NIMG - Neelima Institute of Medical Sciences, Ghatkesar	1
	TOTAL	183

OTHER STATE MEDICAL COLLEGES

Sl. No.	NAME OF THE MEDICAL COLLEGE	TOT
1	MMC, Madurai, Tamilnadu	2
2	MMC, Mysore, Karnataka	2
3	BIMS, Belgaum, Karnataka	1
4	Chikkaballapura Institute of Medical Sciences, Karnataka	1
5	IGMC, Nagpur, Maharashtra	1
6	JSS Medical College, Mysuru, Karnataka	1
7	KILPAUK MC, Chennai, Tamilnadu	1
8	KIMS, Hubballi, Karnataka	1
9	SIMS, Shivamogga, Karnataka	1
10	Vydehi MC, Karnataka	1
11	Assam Medical College, Dibrugarh	1
12	St Johns Medical College, Banglore	1
13	GMC, Tiruvalluru	1
14	Bhaarath Medical College And Hospital, Tamil Nadu	1
	TOTAL	16

GreenFMCAdvertising.com

Sri Gosalites Medical Academy
...brand of future medicos

Sri Gosalites, Vijayawada

Saiganesh Towers, Ganguru, Penamaluru (M), VIJAYAWADA - 521 139
M: 98 582 18888, 98 583 18888, 98 584 18888
E: official@gosalites.com, gosalitesvja@gmail.com

Scan & Visit our Website

www.gosalites.com /srigosalites

అయ్యో.. అవ్వాతాతలు



ఈ చిత్రంలోని వృద్ధుడి పేరు ఉల్చాల మద్దయ్య. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం శ్రీరంగాపురం మజారా లక్షుంపల్లె నివాసి. మండల కేంద్రం వెల్దుర్తిలోని యూనియన్ బ్యాంకుకు 30 కిలోమీటర్ల దూరంలో ఈయన ఊరు ఉంది. పింఛన్ కోసం బ్యాంకుకు శుక్రవారం ఉదయం వచ్చాడు. ఇంకా అకౌంట్‌లో పడలేదని తెలుసుకుని శనివారం పడతాయేమోనని బ్యాంకు బయటే రాత్రి పడుకున్నాడు. తెల్లారి బ్యాంకు ఉద్యోగులు వచ్చి బయటపడుకున్న మద్దయ్యకు టిఫిన్ పెట్టించారు. అనంతరం అకౌంట్ చెక్ చేస్తే పింఛన్ సొమ్ము పడలేదు. అదే సమయంలో ఒక సచివాలయ ఉద్యోగి నరేశ్ బ్యాంకుకు వచ్చి విషయం తెలుసుకుని వృద్ధుడి వివరాలు తీసుకున్నారు. ఆయన పింఛన్‌ను ఇంటి వద్ద ఇచ్చేందుకు ఆ ప్రాంత సచివాలయ ఉద్యోగి వెళ్లగా వృద్ధుడు లేడని, ఎక్కడికెళ్లాడో తెలియక ఇవ్వలేక పోయినట్లు తెలుసుకున్నాడు. చివరకు వృద్ధుడికి ఆ ప్రాంత సచివాలయ ఉద్యోగి వెల్దుర్తి బ్యాంకు వద్దకే వచ్చి పింఛన్ అందించాడు. నాకీ కష్టం తెచ్చింది ఆ చంద్రబాబేనని, మట్టి కొట్టుకుపోతాడని తిడుతూ మద్దయ్య వెళ్లిపోయాడు.



తిరుపతి జిల్లా వాకాడు యూనియన్ బ్యాంకులో వేచి ఉన్న పింఛను లబ్ధిదారుల అవస్థలు



కర్నూలు జిల్లా కౌతాళంలోని కెనరా బ్యాంకు వద్ద పెన్షన్ డబ్బు తీసుకునేందుకు వృద్ధుల తిప్పలు

బ్యాంకుల నిండా వారే

- అందరికీ ఖాతాల్లో నగదు జమ చేసినా, ఇప్పటికీ సగం మంది చేతికి అందలేదు
- పింఛన్ సమాచారం తెలుసుకోవడానికి వలంటీర్ల వద్దకే వస్తున్న లబ్ధిదారులు
- ఏ బ్యాంకులో డబ్బులు పడ్డాయో వారినే అడిగి తెలుసుకుంటున్న వైనం
- బ్యాంకు వరకు వచ్చి అవ్వాతాతలకు సాయం చేస్తున్న వలంటీర్లు
- బాబు కుట్రలతో తప్పని ఇబ్బందులు
- వలంటీర్ల ద్వారా పంపిణీని అడ్డుకోకుంటే ఇప్పటికే వంద శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

సాక్షి, అమరావతి: ఇలా చంద్రబాబు కుట్రలతో అవ్వాతాతలు విలవిలలాడుతున్నారు. ప్రతి నెలా ఒకటినే తమ ఇళ్ల వద్దే వారు పింఛన్ అందుకునేవారు. అయితే చంద్రబాబు ముఠా కుతంత్రాలతో వలంటీర్లతో పింఛన్ల పంపిణీ జరగనీయకుండా అడ్డుకున్నారు. బ్యాంకుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అవ్వాతాతలకు పింఛన్ సొమ్మును బ్యాంకుల్లో జమచేశారు. దీంతో అవ్వాతాతలు బ్యాంకుల్లో పడ్డ పింఛన్ సొమ్మును తెచ్చుకునేందుకు చాలా చోట్ల వలంటీర్లపైనే ఆధారపడుతున్నారు. వారినే బతిమలాడుకుని బ్యాంకులకు తీసుకువెళ్తున్నారు. అవ్వాతాతల కష్టాలతో చలించిపోతున్న వలంటీర్లతోపాటు ఇప్పటికే రాజీనామా చేసిన వలంటీర్లు కూడా వారికి మానవతాదృక్పథంతో సాయమందిస్తున్నారు. చంద్రబాబు ముఠా వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీని అడ్డుకోకపోయి ఉంటే ఒకటో తేదీనే వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పింఛన్ సొమ్ము అందించేవారు. ఈపాటికే వంద శాతం పింఛన్ల పంపిణీ పూర్తయి ఉండేది. కానీ, చంద్రబాబు కుతంత్రాలతో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు ఈ నెల పింఛన్ నగదును బ్యాంకుల్లో జమ చేశారు. అయితే ఇప్పటికీ సగం మంది లబ్ధిదారుల చేతికి సొమ్ము అందలేదని తెలుస్తోంది. నగదు ఏ బ్యాంకు ఖాతాలో జమైందో లబ్ధిదారులు తెలుసుకోవడానికి వీలుగా ప్రత్యేక ఆన్‌లైన్ సిస్టమ్‌ను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. అయితే చాలా గ్రామాల్లో బ్యాంకులు, ఏటీఎంలు అందుబాటులో లేవు. దీంతో కనీసం 5 కి.మీ నుంచి 20 కి.మీ దూరంలో ఉన్న బ్యాంకులకు అవ్వాతాతలు వెళ్లాల్సి వస్తోంది.

సమాచారం కోసం వలంటీర్ల దగ్గరకే..

ప్రతి నెలా పింఛన్ డబ్బులు ఇవ్వడానికి వెళ్లినప్పుడు తమను చిరునవ్వుతో పలకరించే అవ్వాతాతలు ఇప్పుడు అదే పింఛన్ కోసం అవస్థలు పడుతుంటే చూడలేకపోతున్నామని గ్రామ, వార్డు వలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిలి కాళిదాస్ 'సాక్షి' ప్రతినిధితో ఆవేదన వ్యక్తం చేశారు. అవ్వాతాతలు సమాచారం కోసం తమ వద్దకే వచ్చి బ్యాంకు దాకా తోడు రమ్మని అడుగుతుంటే చాలాచోట్ల వలంటీర్లు కాదనలేక వెంట వెళ్తున్నారని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం బోరివంకలో తన క్లస్టర్ పరిధిలో 35 మంది పింఛనుదారులు ఉన్నారన్నారు. అందరికీ పింఛన్ డబ్బులు ప్రభుత్వం బ్యాంకులో జమ చేసినా అందులో 13 మంది మాత్రమే బ్యాంకుల నుంచి డ్రా చేసుకున్నారని చెప్పారు. లబ్ధిదారులు తన ఇంటికొచ్చి.. పింఛన్ సొమ్ము ఏ బ్యాంకులో పడిందో చెప్పాలని అడిగితే చెప్పానని వెల్లడించారు. బోరివంకకు బ్యాంక్ 5 కి.మీ దూరంలో ఉందని.. దీంతో ఎండల్లో అంతదూరం వెళ్లలేనివారు ఇంకా పింఛన్ తీసుకోలేదన్నారు. గతంలో తాము ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేసినప్పుడు 35 మందికి ఒకట్రెండు తేదీల్లోనే పింఛన్ సొమ్ము అందేదని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 2.57 లక్షల మంది వలంటీర్లు పనిచేస్తుండగా, అందులో 93 వేల మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారన్నారు. రాజీనామా చేసిన వలంటీర్లు అవ్వాతాతల కోరిక మేరకు వారికి సాయం చేస్తున్నా ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

నిండిపోయిన బ్యాంకులు

శనివారం కూడా రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకులు అవ్వాతాతలతో నిండిపోయాయి. కొన్నిచోట్ల పింఛను డబ్బులు తీసుకోవడానికి తమ ఊరి నుంచి 20 కి.మీ దూరంలో ఉన్న బ్యాంకులకు వచ్చారు. కొన్ని చోట్ల బ్యాంకులకు అనుసంధానంగా గ్రామాల్లో ఉండే బ్యాంకింగ్ కరస్పాండెంట్లు అవ్వాతాతలకు రూ.3,000 తీసి ఇచ్చేందుకు రూ.200 దాకా తీసుకుంటున్నారని సమాచారం.

పింఛన్ కోసం వెళ్లి మరో 10 మంది మృతి

బాబు కుట్రలతో అవ్వాతాతలు విలవిల



మృతుడు హనుమంతు

సాక్షి, నెట్‌వర్క్: బాబు వికృత రాజకీయానికి రాష్ట్రవ్యాప్తంగా అవ్వాతాతలు బలవుతున్నారు. మండుటెండలు, వడగాడ్పుల్లో బ్యాంకులకు వెళ్లి పింఛన్ డబ్బులు తెచ్చుకోవడం వారి ప్రాణాల మీదకు తెస్తోంది. ఇలా పింఛను కోసం వెళ్లి వడదెబ్బకు శనివారం 10 మంది మృతి చెందారు. మూడు రోజుల్లో మొత్తం 26 మంది మరణించారు. శనివారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలికి చెందిన గద్దె వైనమ్మ (65), దుత్తలూరు ఏసీ కాలనీకి చెందిన యనమల రమణయ్య, సైదాపురం మండలం లింగసపాళెంకు చెందిన ముద్దలూరు వెంకట్రాజు (82), ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం నాగేళ్లముడుపుకు చెందిన బి.సామ్రాజ్యం (70), కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం దైవందిన్నెకు చెందిన బోయ హనుమంతు (82), పల్నాడు జిల్లా ఊటుకూరుకు చెందిన విప్పర్ల వెంకాయమ్మ (84), వైఎస్సార్ జిల్లా పెండ్లిమర్రి మండలం సోగాల్‌పల్లెకు చెందిన కొండూరు వెంకటన్న (65), చాపాడు మండలం రాజుపాళెంకు చెందిన ఆదిమూలం ఓబుళమ్మ (70), బి.కోడూరు మండలంలోని మరాటిపల్లెకు చెందిన గోనె గురివిరెడ్డి (75), అన్నమయ్య జిల్లా నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె పంచాయతీ నారాయణరాజుపేటకు చెందిన నాయనపల్లి చిన్నక్క (70) పింఛన్ కోసం వెళ్లి వడదెబ్బతో మృత్యువాత పడ్డారు.

99.25% మందికి పింఛన్ల పంపిణీ

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా 48,18,104మంది పింఛను లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల్లో డీబీటీ విధానంలో డబ్బులు జమ చేశామని, మరో 16,82,989 మందికి వారి ఇళ్ల వద్దే పింఛన్లు పంపిణీ చేసినట్లు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు విభాగాల్లో కలిపి మొత్తం 99.25శాతం మందికి పింఛన్లు అందజేసినట్లు వివరించారు.

చంద్రబాబు కుట్రకు బదులు తీర్చుకుంటాం



చంద్రబాబు దుర్మార్గం వల్ల రెండు నెలలుగా పింఛన్ తీసుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నాం. బాబుకు పేదల కష్టాలు ఎప్పటికీ తెలియవు. ఎంతో ఆశగా ఈనెల పింఛను తీసుకుందామని రెండు రోజుల నుంచి వాకాడు యూనియన్ బ్యాంక్ చుట్టూ తిరుగుతున్నాను. అయినా.. పింఛన్ అందుకోలేకపోయాను. వలంటీర్లు ఇంటికి పింఛన్ తెచ్చి ఇచ్చేటప్పుడు మాకు ఈ కష్టాలు తెలియలేదు. బాబు కుట్రకు బదులు తీర్చుకుంటాం.

– చేను వెంకటయ్య, వాకాడు, తిరుపతి జిల్లా

చంద్రబాబు దుర్మార్గమే ఇది



మా ఊరి నుంచి మూడు రోజులుగా నరసాపురం బ్యాంకుకు వచ్చి పోతున్నాను. ఎక్కువ మంది ఉండటంతో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి. అసలే ఎండలు తీవ్రంగా ఉన్నాయి. రోజూ ఇలా తిరగడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నాం. వలంటీర్ల ద్వారా పంపిణీ చేసి ఉంటే ఈ కష్టాలు తప్పేవి. చంద్రబాబు చేసిన రాజకీయ దుర్మార్గం వల్ల వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఇబ్బంది పడుతున్నారు.

– చోడదాసి బొంతమ్మ, జోనానగర్, లక్ష్మణేశ్వరం, నరసాపురం మండలం, పశ్చిమ గోదావరి



మమ్మల్ని ఏడిపిస్తే ఏమొస్తుంది బాబూ?

మాలాంటి ముసలోళ్లను ఏడిపిస్తే చంద్రబాబుకు ఏమొస్తుందో అర్థం కావటం లేదు. నాలుగో తారీఖు వచ్చింది. అయినా పింఛన్ అందలేదు. అంతకుముందు ప్రతి నెలా మొదటి రోజున వలంటీర్ మా ఇంటికే వచ్చి తలుపు తట్టి చేతిలో పింఛను డబ్బులు పెట్టేవారు. చంద్రబాబు పుణ్యమా అని మాకు ఇబ్బందులు వచ్చి పడ్డాయి.

– షేక్ మస్తాన్‌బీ, సుబ్బాయిగూడెం, పెనుగంచిప్రోలు, ఎన్టీఆర్ జిల్లా

చంద్రబాబుకు మా ఉసురు తగులుతుంది



వలంటీర్లు ప్రతినెలా ఇంటికొచ్చి ఇచ్చే పింఛన్లను చంద్రబాబు రానివ్వకుండా చేశాడు. 75 ఏళ్ల వయసులో నడిచే ఓపిక లేక మనవడితో పాటు మరో మహిళ సాయంతో సచివాలయానికి వెళ్లా. బ్యాంకు దగ్గరకు వెళ్లండని చెప్పారు. అక్కడ చూస్తే ఒకటే జనం. పింఛన్ డబ్బు తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడ్డా. ప్రతినెలా హాయిగా ఇంటి వద్దే పింఛన్ తీసుకునేవాళ్లం. చంద్రబాబు చేసిన పని వల్ల రెండు నెలల నుంచి నరకం చూస్తున్నాం. చంద్రబాబుకు మా ఉసురు తప్పక తగులుతుంది.

– సిద్ధరామక్క, పశారం, గుడిబండ మండలం, శ్రీసత్యసాయి జిల్లా

పేదోళ్లంటే బాబుకు కడుపుమంట



80 ఏళ్ల వయసులో పింఛన్ కోసం బ్యాంక్‌కు తిరగలేకపోతున్నాను. చంద్రబాబు చేసిన పనికి మా కడుపు మండుతోంది. గతంలోనూ ఆయన హయాంలో ఇలాంటి ఇబ్బందులే పడ్డాం. పింఛన్ తీసుకొనేందుకు రోజుల తరబడి పంచాయతీ కార్యాలయాల చుట్టూ తిరిగేవాళ్లం. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత మా కష్టాలు తీరాయి. పేదోళ్లంటే బాబుకు కడుపుమంట. మాపై కక్ష కట్టి మరీ సాధిస్తున్నాడు. ఇప్పటికీ నా పింఛన్ సొమ్ము చేతికి అందలేదు.

– దేవళ్ల రమణమ్మ, కోవూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఎవరెన్ని కుట్రలు పన్నినా ప్రజలు జగన్‌వైపే

సీఎం సతీమణి వైఎస్ భారతీరెడ్డి

పులివెందుల: ఎన్ని పార్టీలు ఏకమైనా, ఎవరెన్ని కుతంత్రాలు పన్నినా రాష్ట్ర ప్రజలంతా వైఎస్ జగన్‌వైపే ఉన్నారని ముఖ్యమంత్రి సతీమణి వైఎస్ భారతీరెడ్డి చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వైఎస్సార్ జిల్లా పులివెందులలోని ఇస్లాంపురం, జెండామానువీధుల్లో ఆమె శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ భారతీరెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమ సారథి అయిన వైఎస్ జగన్‌ను రెండోసారి అధికారంలోకి తీసుకురావాలని.. ఆయనను ఆశీర్వదించాలని కోరారు. టీడీపీ మోసపూరిత హామీలతో మేనిఫెస్టో విడుదల చేసినా.. ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. చంద్రబాబు కుయుక్తులను రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సోదరీమణులు శ్వేత, తేజారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్‌లు వైఎస్ ప్రమీలమ్మ, రుక్మిణి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





పులివెందులలో ప్రచారం నిర్వహిస్తున్న సీఎం సతీమణి వైఎస్ భారతీరెడ్డి. (ఇన్‌సెట్‌లో) ఆప్యాయంగా పలుకరిస్తున్న వృద్ధురాలు

అవ్వాతాతలకు వందనం

సాక్షి, అమరావతి: చంద్రబాబు కుట్ర రాజకీయాలకు అవ్వాతాతలు బలైపోతున్నారు. పింఛన్ కోసం మండుటెండల్లో రోడ్లపై సొమ్మసిల్లి పడిపోతున్నారు. నాలుగున్నరేళ్లకు పైగా సూర్యోదయానికి ముందే వలంటీర్ ఇంటికే వచ్చిన పింఛన్.. ఒక్కసారిగా నిలిచిపోవడంతో దిక్కుతోచక విలవిల్లాడుతున్నారు. రెండు నెలలుగా పింఛన్ కోసం వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్య బాధితులు కష్టాలు అన్నీ ఇన్నీ కావు. చంద్రబాబు రాజకీయ అరాచకత్వానికి ఇదొక నిదర్శనం. దేశంలోనే తొలిసారిగా పౌర సేవలను ఇంటింటికీ తీసుకెళ్తూ ప్రజాభిమానం పొందిన వలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు ఆదినుంచీ అక్కసు వెళ్లగక్కుతూనే ఉన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ తన బినామీ, మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్‌తో కోర్టుల్లో కేసులు వేయించి, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించారు. ఫలితంగా ఎన్నికల సంఘం వలంటీర్లతో ఇంటింటికీ పింఛన్ పంపిణీ నిలిపివేసింది. ఇప్పుడు అవ్వాతాతలు అనుభవిస్తున్న దుస్థితికి ముమ్మాటికి చంద్రబాబే కారణమంటూ విశ్లేషకులు సైతం తప్పుపడుతున్నారు. ఈ క్రమంలోనే వైఎస్సార్‌సీపీ నాయకులు, శ్రేణులు 'అవ్వాతాతలకు వందనం' అంటూ భరోసా కల్పిస్తున్నారు. బాబు చేసిన అన్యాయాన్ని చెబుతూనే.. జూన్ 4వ తేదీ తర్వాత సీఎం జగన్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మళ్లీ వలంటీర్ వచ్చి ఇంటికే పింఛన్ అందిస్తారని ధైర్యాన్ని ఇస్తున్నారు. గడపగడపకూ వెళ్తూ సీఎం జగన్ వచ్చిన వెంటే ఈ బాధలన్నీ తొలగిపోతాయని చెబుతున్నారు. శనివారం కుప్పంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ భరత్, శింగనమలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వీరాంజనేయులు అవ్వాతాతల పాదాలు కడిగి ఆశీస్సులు తీసుకున్నారు. బాబు చేసిన ఘోర పాపానికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని వినమ్రంగా అభ్యర్థించారు.



వృద్ధురాలి పాదాలు కడుగుతున్న శింగనమల వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వీరాంజనేయులు

ఎన్నికల విధుల ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు

సాక్షి,అమరావతి: ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఒక రోజు ప్రత్యేక సాధారణ సెలవును మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా శనివారం ఉత్తర్వులిచ్చారు. ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వీలుగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల అభ్యర్థన మేరకు సంబంధిత అధికారులు ఒకరోజు ప్రత్యేక క్యాజువల్ సెలవును మంజూరు చేయాలని పేర్కొన్నారు. సెక్రటేరియట్ విభాగాలు/విభాగాల అధిపతి/కలెక్టర్లు, ఇతర అధికారులు తదనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో ఆదేశించారు.

'ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలి'

సాక్షి, విశాఖపట్నం: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. విశాఖలోని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో స్ట్రాంగ్ రూమ్, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను శనివారం ఆయన సందర్శించారు. న్యూ క్లాస్ రూమ్ కాంప్లెక్స్‌లో జరిగిన ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను కలెక్టర్ మల్లికార్జున, జేసీ మయూర్ అశోక్, ఏడీసీ విశ్వనాథన్ ఇతర అధికారులతో కలిసి సీఈవో పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ల పనితీరుపై ట్రైనర్లను అడిగి తెలుసుకున్నారు. పేర్లు, గుర్తులు ఏ విధంగా అప్‌లోడ్ చేశారనే విధానాన్ని, వీవీ ప్యాట్ల ద్వారా స్లిప్పులు వస్తున్న తీరును గమనించారు. ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఒకటికి రెండుసార్లు తనిఖీ చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు ఓటు వేసేందుకు అనువుగా ఏయూ తెలుగు, ఇంగ్లిష్ మీడియం పాఠశాలల పరిధిలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల చిరునామాలను తెలుపుతూ ఏర్పాటు చేసిన సైన్ బోర్డుల గురించి ఏడీసీ విశ్వనాథన్ వివరించారు.

మీ భూమికి భద్రత

హిందూపురం ఎన్నికల ప్రచార సభలో సీఎం జగన్ హామీ

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు దుష్ప్రచారం



హిందూపురంలో ఎన్నికల బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహినికి అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి, పుట్టపర్తి: 'చంద్రబాబునాయుడు అవగాహన రాహిత్యంతో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై అబద్ధాలు వల్లించడం సిగ్గుచేటు. జగన్ భూములు లాక్కుంటున్నాడంటూ దుష్ప్రచారం చేయడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. పేదలకు భూములిచ్చేది జగన్ అయితే.. లాక్కునేది చంద్రబాబు అనే విషయం అందరికీ తెలుసు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో రైతులు ఎవరి చుట్టూ తిరగాల్సిన పని ఉండదు. భూ తగాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు వందేళ్ల తర్వాత భూముల రీ సర్వే చేపట్టాం. రైతుల భూముల భద్రతకు ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది. ఎలాంటి వివాదం లేని టైటిల్స్ ప్రతి ఒక్కరి దగ్గరా ఉండాలన్నదే మీ బిడ్డ లక్ష్యం. అందుకనే టైటిల్ ఇన్సూరెన్స్ కూడా చేస్తున్నాం. రిజిస్ట్రేషన్ తర్వాత రైతులకే డాక్యుమెంట్లు అందజేస్తాం. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై అవగాహన లేకుండా చంద్రబాబు మాట్లాడటం దుర్మార్గం' అని ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలోని అంబేడ్కర్ సర్కిల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై ప్రచారంలో ఉన్న అపోహలను తొలగిస్తూ స్పష్టతనిచ్చారు.

రిజిస్ట్రేషన్లపైనా చంద్రబాబు బురద

రిజిస్ట్రేషన్లకు సంబంధించి కూడా చంద్రబాబు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్లు చేసేటప్పుడు ఫిజికల్ డాక్యుమెంట్లు ఇవ్వడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అయ్యా చంద్రబాబూ..! ఇప్పటివరకు ఏకంగా 9 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగాయి. దేశవ్యాప్తంగా అమలవుతున్న కార్డ్ 2 సాఫ్ట్‌వేర్ ద్వారా తొమ్మిది లక్షల రిజిస్ట్రేషన్లు చేయడమే కాకుండా ఆ తర్వాత డాక్యుమెంట్లు అన్నీ భూ యజమానులకే ఇచ్చాం. దీన్ని మరింత సులభతరం చేస్తూ.. ఏ ఒక్కరికీ సమస్య ఉండకూడదని, పత్రాలు రాసుకునేటప్పుడు తప్పులు ఉండకూడదని ఆ ఫార్మాట్ కూడా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాం. ఎవరైనా అమ్మాలనుకున్నా, కొనాలనుకున్నా ఆ ఫార్మాట్ డౌన్‌లోడ్ చేసుకుని వివరాలు నింపి డాక్యుమెంట్లతో వెళితే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వేలి ముద్రలు లాంటి మిగతా ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తర్వాత ఫిజికల్ డాక్యుమెంట్లు రైతులకే ఇచ్చే కార్యక్రమం కూడా జరుగుతోందని చంద్రబాబు తెలుసుకోవాలి.


హిందూపురం ఎంపీ అభ్యర్థి శాంత, ఎమ్మెల్యే అభ్యర్థి దీపికను గెలిపించాలని కోరుతున్న సీఎం జగన్

పెద్ద సంస్కరణ అవుతుంది..

ఎన్నికల వేళ చంద్రబాబు యథేచ్ఛగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై అవగాహన లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. టీడీపీ నాయకులు ఐవీఆర్ఎస్ ద్వారా మీ ఇళ్లకు ఫోన్లు చేసి మీ భూములన్నీ జగన్ లాక్కుంటాడంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. ఇంత దిక్కుమాలిన రాజకీయాలు చేస్తున్న చంద్రబాబు అసలు మనిషేనా? మీ జగన్ భూములిచ్చేవాడే కానీ భూములు లాక్కునే వాడు కాదు. నీకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అంటే తెలుసా చంద్రబాబూ? ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అంటే భూముల మీద సంపూర్ణ హక్కులు ఎల్లవేళలా రైతన్నలకు ఉండేటట్లు చేయడమే. చంద్రబాబు అవగాహన లేకుండా మాట్లాడుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈ యాక్ట్ రాబోయే రోజుల్లో పెద్ద సంస్కరణ అవుతుంది. ఈరోజు ఎక్కడ భూమి కొనుగోలు చేయాలన్నా వివాదాలు తలెత్తుతున్నాయి. విస్తీర్ణం తక్కువ ఉండటం, సబ్ డివిజన్, సర్వే జరగకపోవడం, రికార్డులు అప్‌డేట్ కాకపోవడం తదితర సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. వీటన్నింటి కారణంగా భూ వివాదాలు పెరిగి రైతన్నలు, ప్రజలు కోర్టులు, అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

వివాదాలు లేకుండా.. టైటిల్ ఇన్సూరెన్స్

రాబోయే రోజుల్లో ఏ రైతూ, ఏ ఒక్కరూ వాళ్ల భూముల కోసం ఎవరి చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదు. భూ వివాదాలకు సంబంధించి ఏ కోర్టుకూ వెళ్లాల్సిన అవసరం రాకూడదు. ఆ భూముల మీద వారికి సంపూర్ణ హక్కులు కల్పిస్తూ వాటిపై ఏవైనా వివాదాలు ఉంటే ప్రభుత్వమే బాధ్యత వహిస్తుంది. ఆ భూముల మీద ఎలాంటి వివాదం లేదని గ్యారంటీ ఇస్తూ ఒక సంస్కరణ తేవాలన్నదే మీ జగన్ ఆలోచన. అందుకనే టైటిల్ ఇన్సూరెన్స్ కూడా చేస్తున్నాం. ఎలాంటి వివాదం లేని టైటిల్స్ ప్రతి ఒక్కరి దగ్గరా ఉండాలన్నదే మీ బిడ్డ లక్ష్యం. కానీ ఇది జరగాలంటే మొదట రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సర్వే పూర్తి కావాలి. దేశంలో వందేళ్ల క్రితం ఆంగ్లేయుల హయాంలో భూముల సర్వే చేశారు. రైతుల కోసం ఈ రోజు మళ్లీ ప్రతి ఎకరా రీ సర్వే చేస్తున్నాం. 15 వేల మంది సర్వేయర్లను నియమించాం. ఉచితంగా సరిహద్దు రాళ్లను నాటి రికార్డులన్నీ అప్‌డేట్ చేస్తున్నాం. సబ్ డివిజన్ చేసి ఆ హక్కు పత్రాలను పదిలంగా రైతన్నలకు అందచేస్తున్నాం. రాష్ట్రంలో 17 వేలకు పైగా రెవెన్యూ గ్రామాలకుగానూ ఇప్పటివరకు 6 వేల రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తైంది. మిగతా చోట్ల ఒకటిన్నర, రెండేళ్లలో సర్వే పూర్తవుతుంది.

ఆరునూరైనా ముస్లిం రిజర్వేషన్లు..

మోదీ సభలో నోరెత్తగలవా?

చంద్రబాబుకు వైఎస్ జగన్ సవాల్.. ముస్లిం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న వారితో జతకట్టిన బాబు

- బాబు.. ఎన్డీఏలో ఎందుకున్నావో సమాధానం చెప్పే ధైర్యముందా?
- బాబు బాగా ముదిరిపోయిన తొండ.. ఎన్డీఏలో కొనసాగుతూ మైనార్టీలపై కపట ప్రేమ
- ముస్లిం మైనార్టీలకు 4% రిజర్వేషన్లు మత ప్రాతిపదికగా ఇచ్చినవి కాదు
- వెనుకబాటు ప్రాతిపదికగా, రాజ్యాంగానికి లోబడి ఇచ్చినవి
- ముస్లింలలోనూ ఉన్నత వర్గాలకు రిజర్వేషన్లు వర్తించడం లేదు
- మైనార్టీలకు సంబంధించి ఏ అంశమైనా మీ జగన్ ఎప్పటికీ అండగా ఉంటాడు
- వారి జీవితాలతో చెలగాటం ఆడొద్దని అందరినీ కోరుతున్నా
- ఇవి ఇంటింటి భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు
- హిందూపురం, పలమనేరు, నెల్లూరు సభల్లో సీఎం జగన్




నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, నెల్లూరు సిటీ, రూరల్, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థులు ఎండీ ఖలీల్ అహ్మద్, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప, పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడలను గెలిపించాలని కోరుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి ప్రతినిధి నెల్లూరు, సాక్షి, తిరుపతి, సాక్షి, పుట్టపర్తి: 'నేను ఈరోజు.. ధైర్యంగా చెబుతున్నా. ఆరునూరైనా కూడా 4 శాతం రిజర్వేషన్లు మైనార్టీలకు ఉండి తీరాల్సిందేనని మీబిడ్డ ఈరోజు తలెత్తుకుని చెబుతున్నాడు. ఇది మీ జగన్ మాట. ఇది మీ వైఎస్సార్ బిడ్డ మాట. దీనికోసం ఎందాకైనా పోరాడతా. మరి చంద్రబాబు ప్రధాని మోదీ సభలో ఇలా చెప్పగలడా? ఎన్డీఏ నుంచి బయటకు రాగలడా? ఎందుకీ దొంగ ప్రేమ? ఒకవైపు ఎన్డీఏలో కొనసాగుతూ.. మరోవైపు వాళ్లు 4 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉన్నా కూడా.. వారితోనే జతకట్టి ఎందుకు ఎన్డీఏలో ఉన్నావు? సమాధానం చెప్పు చంద్రబాబూ..!' అని సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూటిగా నిలదీశారు. శనివారం హిందూపురం, పలమనేరు, నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్‌లో జరిగిన ఎన్నికల బహిరంగ సభల్లో సీఎం జగన్ ప్రసంగించారు.

రాజ్యాంగానికి లోబడి ఇచ్చిన రిజర్వేషన్లు..

ఇక్కడ కొన్ని విషయాలు రాష్ట్ర ప్రజలందరికీ చెప్పాల్సిన అవసరం ఉంది. మైనార్టీ సోదరులకు ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్లు మతం ప్రాతిపదికగా ఇచ్చినవి కావు. ముస్లింలలో కూడా కొన్ని వర్గాలకు రిజర్వేషన్లు వర్తించడం లేదు. పఠాన్‌లకు, సయ్యద్‌లకు, మొఘల్‌లకు వర్తించడం లేదు. ఇవి కేవలం వెనుకబాటు ప్రాతిపదికగా మాత్రమే ఇచ్చిన రిజర్వేషన్లు. ఇవాళ నేను ఈ రిజర్వేషన్లు వ్యతిరేకించే వారిని, బీజేపీని అడుగుతున్నా. ఒక్క ముస్లింలలో మాత్రమే కాదు. అన్ని మతాల్లో కూడా బీసీలు, ఓసీలున్నారు. అవి రాజ్యాంగానికి లోబడి వెనుకబాటు ప్రాతిపదికగా ఇచ్చిన రిజర్వేషన్లు. మరి ఇలాంటి వెనుకబాటుకి గురైన వారికి ఇచ్చిన రిజర్వేషన్లపై రాజకీయం చేస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడటం ధర్మమేనా? ఇది కరెక్టేనా? అనేది ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి.

మైనార్టీలకు మీ జగనన్న భరోసా..

నేను ఇవాళ ప్రతి మైనార్టీ సోదరుడు, అక్కచెల్లెమ్మకు భరోసా ఇస్తూ చెబుతున్నా. మీకు 4 శాతం రిజర్వేషన్ల విషయం అయినా, ఎన్ఆర్సీ అయినా, సీఏఏ అయినా ఇంకా ఏ మైనార్టీ అంశమైనా.. మీ మనోభావాలకు, ఇజ్జత్ ఔర్ ఇమాన్‌కు మీ బిడ్డ జగన్ ఎప్పటికీ అండగా ఉంటాడు. మైనార్టీల పట్ల ప్రేమ చూపుతూ ఒక్క డీబీటీ స్కీమ్‌లే కాకుండా ఇళ్ల నిర్మాణం, షాదీ తోఫా లాంటి వాటితో అండగా నిలిచాం. ఉర్దూను రెండో అధికార భాషగా ప్రకటించడం మొదలు నలుగురు మైనార్టీలను ఎమ్మెల్సీలుగా, నలుగురు మైనార్టీలను ఎమ్మెల్యేలుగా గెలిపించుకున్నాం. నా మైనార్టీ సోదరుడు ఒకరిని డిప్యూటీ సీఎంగా, మైనార్టీ సోదరిని శాసనమండలి వైస్ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించి గౌరవించాం. మైనార్టీ సబ్ ప్లాన్ బిల్లు తేవడం దాకా ప్రతి సందర్భంలోనూ వారికి సముచిత స్థానం కల్పించి సాదరంగా పక్కన పెట్టుకున్న ప్రభుత్వం ఇదేనని గర్వంగా చెబుతున్నా. మొట్టమొదటిసారిగా మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు మాత్రమే కాకుండా ఎన్నికల్లో 7 స్థానాలు మైనార్టీలకే ఇవ్వడం ద్వారా వారికి రాజకీయంగానూ నాలుగు శాతం రిజర్వేషన్లు ఇచ్చినట్లయింది. అలా ఇచ్చిన పార్టీ వైఎస్సార్ సీపీనే అని గర్వంగా చెబుతున్నా.

ఖాతాల్లోకి రూ.2.70 లక్షల కోట్లు..
2.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు

మరో 9 రోజుల్లో కురుక్షేత్ర మహా సంగ్రామం జరగనుంది. రాబోయే ఐదేళ్ల పాటు మీ ఇంటింటి భవిష్యత్తు, పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలివి. మీ జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు. అదే చంద్రబాబుకు పొరపాటున ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు, మళ్లీ మోసపోవడం.

> చంద్రబాబు బాగా ముదిరిపోయిన తొండ! ఒకపక్క 4 శాతం ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని శపథం చేస్తున్న బీజేపీతో జత కడతాడు. మరోపక్క మైనార్టీల ఓట్ల కోసం దొంగ ప్రేమ నటిస్తూ డ్రామాలు మొదలుపెట్టాడు. మైనార్టీలపై దొంగ ప్రేమ నటిస్తూ ఎన్డీఏలో కొనసాగుతానంటాడు. ఇంతకన్నా ఊసరవెల్లి రాజకీయాలు ఎక్కడైనా ఉంటాయా?
> - నెల్లూరు సభలో సీఎం జగన్

> మండుటెండలోనూ పలమనేరులో చక్కటి వర్షం పడింది. మీ చిక్కటి చిరునవ్వులతోపాటు ఈ వర్షం దేవుడి ఆశీస్సులుగా భావిస్తున్నా. విజయం మనదే.
> - పలమనేరు సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్

ఇది చరిత్ర చెబుతున్న సత్యం. చంద్రబాబును నమ్మితే మళ్లీ చంద్రముఖి నిద్రలేస్తుంది. ఐదేళ్ల పాటు మీ రక్తం తాగుతుంది. మీ బిడ్డ 59 నెలల పాలనలో విప్లవాత్మక మార్పులు తెచ్చాడు. 130 సార్లు బటన్లు నొక్కి అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాలకు రూ.2.70 లక్షల కోట్లు నేరుగా డీబీటీతో జమ చేశాడు. గతంలో రాష్ట్రంలో 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే ఉంటే మీ బిడ్డ ఏకంగా మరో 2.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాడు. మేనిఫెస్టోలోని హామీల్లో 99 శాతం నెరవేర్చి చిత్తశుద్ధి చాటుకున్నాడు. మీ బిడ్డ ఐదేళ్లలో చేసిన మంచినే చూపిస్తున్నాడు. నలుగురిలో నిలబడి కళ్లల్లో కళ్లు పెట్టి చూడగలుగుతున్నాడు. ఒక మనిషి 14ఏళ్లు సీఎంగా చేసిన తర్వాత కూడా 75 ఏళ్ల వయసుండీ ఒంటరిగా ఎన్నికలకు వెళ్లలేకపోతున్నాడంటే, పొత్తులతో నిలబడే ప్రయత్నం చేస్తున్నాడంటే, అసాధ్యమైన వాగ్దానాలు, మోసాలను నమ్ముకుని రాజకీయాలు చేస్తున్నాడంటే ఇంతకన్నా దౌర్భాగ్యం ఉంటుందా?

మనం చేసిన అభివృద్ధి...

నెల్లూరు బ్యారేజీ, సంగం బ్యారేజీలు పూర్తిచేసి జాతికి అంకితం చేసింది మన ప్రభుత్వమే. ఆర్ అండ్ ఆర్ పూర్తి చేసి చిత్రావతి, గండికోట, పులిచింతల రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేశాం. వెలిగొండలో రెండు టన్నెళ్లను ఇప్పటికే పూర్తిచేశాం. ఈ వర్షాకాలంలో వెలిగొండ నీళ్లను ప్రకాశం జిల్లాకు తీసుకెళుతున్నాం. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పనులను పరుగులు పెట్టిస్తున్నాం. పైప్‌లైన్ వేసి రక్షిత మంచినీటి సదుపాయం కల్పించి ఉద్దానం సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. చంద్రబాబు దిక్కుమాలిన బుర్రకు ఇలాంటి ఆలోచన ఎప్పుడైనా తట్టిందా? మూడు ఇండస్ట్రియల్ కారిడార్లు, 10 ఇండస్ట్రియల్ నోడ్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎంఎస్ఎంఈలకు చేయి అందించి తోడుగా నిలిచాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రాన్ని వరుసగా నెంబర్ వన్‌గా నిలబెట్టాం. చంద్రబాబు పాలనలో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు కేవలం రూ.32 వేలు కోట్లు అయితే ఇదే మన పాలనలో వచ్చిన పెట్టుబడులు ఏకంగా రూ.లక్ష కోట్లు. వైద్య ఆరోగ్యశాఖలో 54 వేల పోస్టులు భర్తీ చేశాం. 17 కొత్త మెడికల్ కాలేజీలు కడుతున్నాం. నెల్లూరు జిల్లాలో రామాయపట్నం పోర్టు, జువ్వల దిన్నె ఫిషింగ్ హార్బర్ దాదాపు పూర్తి కావచ్చాయి.

గడగడా చెబుతా

గవర్నమెంట్ బడికి వెళ్లే పిల్లల చేతుల్లో ట్యాబ్‌లు, బడులు తెరిచేసరికే విద్యాకానుక, గోరుముద్ద, చదువులను ప్రోత్సహిస్తూ ఓ అమ్మ ఒడి లాంటివి గతంలో ఉన్నాయా? పూర్తి ఫీజులతో జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన గతంలో ఎప్పుడైనా చూశారా? నా అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా ఎదిగేలా ఒక ఆసరా, చేయూత, సున్నావడ్డీ, కాపునేస్తం, ఈబీసీ నేస్తంతోపాటు 31 లక్షల ఇళ్ల స్థలాలు, 22 లక్షల ఇళ్ల నిర్మాణాలను చేపట్టాం. అవ్వాతాతలకు ఇంటికే రూ.3,000 పెన్షన్, రైతన్నలకు పెట్టుబడికి సాయంగా రైతు భరోసా లాంటివి గతంలో ఉన్నాయా? రైతన్నలకు ఉచిత పంటల బీమా, సీజన్ ముగిసేలోగా ఇన్‌పుట్ సబ్సిడీ, పగటి పూటే 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, ఓ ఆర్బీకే వ్యవస్థ లాంటివి ఇంతకు ముందెప్పుడైనా ఉన్నాయా? సొంత ఆటోలు, టాక్సీలు నడుపుతున్న డ్రైవరన్నలకు ఓ వాహన మిత్ర, నేతన్నలకు నేతన్న నేస్తం, మత్స్యకారులకు మత్స్యకార భరోసా, ఓ చేదోడు, తోడు, లాయర్లకు లా నేస్తం లాంటి పథకాలు గతంలో ఉన్నాయా? ఆరోగ్యశ్రీని విస్తరించి రూ.25 లక్షల దాకా ఉచితంగా వైద్యం అందిస్తున్నాం. ఆరోగ్య ఆసరా ద్వారా కోలుకునే సమయంలో జీవన భృతికి ఇబ్బంది లేకుండా అండగా నిలిచాం. సచివాలయాల ద్వారా ఏకంగా 600 రకాల సేవలు ప్రజలకు గడప వద్దే అందిస్తున్నాం. వలంటీర్ వ్యవస్థ ద్వారా పథకాలు డోర్ డెలివరీ అవుతున్నాయి.

మన అభ్యర్థులను దీవించండి

పలమనేరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడ, చిత్తూరు ఎంపీ అభ్యర్థి ఎన్.రెడ్డెప్ప, హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి దీపికమ్మ, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్, రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు ఎంపీ అభ్యర్థి సాయిరెడ్డిని మీరంతా ఆశీర్వదించి గొప్ప మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నా.

2014లో బాబు ముఖ్యమైన విఫల హామీలివీ..

- రూ.87,612 కోట్ల వ్యవసాయ రుణాల మాఫీ జరిగిందా?
- రూ.14,205 కోట్ల పొదుపు సంఘాల రుణాలన్నీ మాఫీ చేస్తామని ఒక్క రూపాయైనా మాఫీ చేశాడా?
- ఆడబిడ్డ పుడితే మహాలక్ష్మి పథకం కింద రూ.25 వేలు బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తామని నమ్మబలికి రూపాయి అయినా ఇచ్చాడా?
- ఇంటికో ఉద్యోగం లేదంటే రూ.2 వేలు నిరుద్యోగ భృతి హామీ అమలైందా? ఐదేళ్లలో ఏ ఇంటికైనా రూ.1.20 లక్షలు ఇచ్చాడా?
- అర్హులందరికీ 3 సెంట్ల స్థలం, కట్టుకునేందుకు పక్కా ఇల్లు అన్నాడు. మరి ఒక్కరికైనా సెంటు స్థలం ఇచ్చాడా?
- రూ.10,000 కోట్లతో బీసీ సబ్‌ప్లాన్, చేనేత పవర్ లూమ్స్ రుణాల మాఫీ జరిగిందా? ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్సు ఏర్పాటు చేశాడా?
- సింగపూర్‌కు మించి అభివృద్ధి, ప్రతి నగరంలోనూ హైటెక్ సిటీ నిర్మాణం జరిగిందా? హిందూపురం, పలమనేరు, నెల్లూరులో ఎక్కడైనా కనిపిస్తున్నాయా?
- ప్రత్యేక హోదా తేకపోగా అమ్మేశాడు.
- మళ్లీ ఇప్పుడు అదే కూటమి పేరుతో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్, ఇంటింటికీ కేజీ బంగారం, బెంజి కారు అంటూ మరోసారి మోసాలకు తయారయ్యారు.

నాడు ఆ డబ్బంతా ఎవరి ఖాతాల్లోకెళ్లింది?

పిండి కొద్దీ రొట్టె సామెత మనకు తెలుసు. కానీ, పిండీ.. రొట్టె మొత్తం తినేసే బ్యాచ్‌కు లీడర్ చంద్రబాబు! తన 14 ఏళ్ల పాలనలో పేదలకు ఒక్కటైనా మంచిపనిగానీ, ఖాతాల్లోకి ఒక్క రూపాయిగానీ జమ చేశాడా? నాడూ నేడూ ఇదే రాష్ట్రం.. అదే బడ్జెట్. అప్పుల గ్రోత్ రేట్ ఇప్పుడే తక్కువ. మరి చంద్రబాబు ఆ డబ్బంతా ఎవరి ఖాతాల్లో జమ చేశారో నిలదీసి అడగండి. చంద్రబాబుకి ఎంత పోయింది? దత్తపుత్రుడికి ఎంతిచ్చారు? ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ 5కి ఎంత పోయింది? జన్మభూమి కమిటీల జేబుల్లోకి ఎంత పోయింది?

ఇంటికే పెన్షన్లను అడ్డుకున్న బాబు..

చంద్రబాబు మొన్న అవ్వాతాతలకు ఇంటికే వచ్చే పింఛన్‌ను అడ్డుకున్నారు. ఇవాళ బ్యాంకుల చుట్టూ పడిగాపులు కాయాల్సిన దుస్థితికి తీసుకొచ్చారు. వలంటీర్లు ఇంటికి రాకూడదు, వాళ్లు పెన్షన్లు ఇవ్వకూడదంటూ చంద్రబాబు తన మనిషి నిమ్మగడ్డ రమేష్ ద్వారా కేంద్ర ఎన్నికల కమిషన్‌కు లెటర్ రాశాడు. అవ్వాతాతలు చంద్రబాబును తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతుండటంతో ఆ నెపాన్ని మీ బిడ్డ జగన్‌పై వేయాలని ప్రయత్నించడం సిగ్గుచేటు. మీ ఇంటికి మంచి జరిగి ఉంటే మీ బిడ్డకు మీరే సైనికులుగా నిలవాలని కోరుతున్నా.

జగనన్న వచ్చాడు.. వర్షాన్ని తెచ్చాడు

హిందూపురంలో పర్యటన ముగించుకుని సీఎం జగన్ పలమనేరు చేరుకునే సరికి మధ్యాహ్నం 2 గంటలు అయింది. అయితే మిట్ట మధ్యాహ్నం 12 గంటలకే క్లాక్ టవర్ వద్దకు జన ప్రవాహం మొదలైంది. అందరిలో హర్షం వెల్లివిరిసేలా సీఎం జగన్‌తో పాటు వరుణ దేవుడు తోడుగా వచ్చాడు. దాదాపు 30 నిమిషాల పాటు మోస్తరు వర్షం కురిసింది. జగన్ వస్తే వానొస్తుందంటూ రైతన్నలు ఆనందం వ్యక్తం చేశారు.

క్లుప్తంగా...

ఓటు వేసిన 102 ఏళ్ల వృద్ధురాలు



పాలకోడేరు: ఓటు ఎంత విలువైనదో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం. పశ్చిమ గోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, కుముదవల్లి గ్రామంలో 102 ఏళ్ల శతాధిక వృద్ధురాలు వి.లక్ష్మీ నరసమ్మ శనివారం తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, సిబ్బంది ఆమె ఇంటికి వెళ్లి ఓటు వేయించారు. వయో వృద్ధులు, దివ్యాంగులకు సంబంధించి హోం ఓటింగ్ రెండోరోజైన శనివారం కూడా కొనసాగింది. గొల్లలకోడేరు, మోగల్లు, కోరుకొల్లు, గరగపర్రు గ్రామాల్లోని వారంతా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

సింహగిరిపై చందనం అరగదీత ప్రారంభం



సింహాచలం: సింహాచలంలోని శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో తొలి విడత చందనం అరగదీత శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఉదయం ఏడు గంటలకు తొలి చందనం చెక్కకు అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు తొలి చందనాన్ని అరగదీశారు. అనంతరం ఇరవై మంది నాల్గవ తరగతి సిబ్బంది చందనం అరగదీత పనిలో నిమగ్నమయ్యారు. ఈ నెల 10న వైశాఖ శుద్ధ తదియను పురస్కరించుకుని జరిగే చందనోత్సవం సందర్భంగా ఆ రోజు స్వామివారి నిజ రూపదర్శనం అనంతరం రాత్రి తొలి విడతగా సమర్పించే మూడు మణుగుల పచ్చి చందనాన్ని(120 కిలోలు) సిద్ధం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

ఏసీఏ అభివృద్ధికి మరింత కృషి

- ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ అధ్యక్షుడు శరత్‌చంద్రారెడ్డి



విశాఖ స్పోర్ట్స్: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ)ను భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ అధ్యక్షుడు పి.శరత్‌చంద్రారెడ్డి చెప్పారు. శనివారం విశాఖలో జరిగిన 71వ వార్షిక సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ కార్యదర్శి ఎస్ఆర్ గోపీనాథ్‌రెడ్డి సమర్పించిన 2023–24 ఆర్థిక సంవత్సర నివేదికను, ట్రెజరర్ ఏవీ చలం నివేదించిన ఆడిట్ అకౌంట్స్, బడ్జెట్ రిపోర్ట్‌ను సభ్యులు ఆమోదించారు. ఏసీఏకు సంబంధించిన క్రికెట్, స్టాండింగ్ కమిటీలను నియమించారు. గవర్నింగ్ కౌన్సిల్ ఇద్దరి ప్రతినిధుల ఫలితాలను ఎన్నికల అధికారి రమాకాంత్‌రెడ్డి వెల్లడించారు. సమావేశంలో ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు పి.రోహిత్‌రెడ్డితోపాటు ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అటు వడగాడ్పులు.. ఇటు వానలు

సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు మారుతున్నాయి. నెలన్నర రోజులుగా వడగాడ్పులు, తీవ్ర వడగాడ్పులు వీస్తున్నాయి. అత్యధిక ఉష్ణోగ్రతలు జనాన్ని బెంబేలెత్తిస్తున్నాయి. మునుపెన్నడూ లేనివిధంగా ఉష్ణోగ్రతలు 48 డిగ్రీలకు చేరుకుంటున్నాయి. ఈ తరుణంలో ఒకపక్క వడగాడ్పులు కొనసాగుతూనే మరోపక్క ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు కురిసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆది, సోమవారాల్లో కోస్తాంధ్ర, రాయల సీమల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) శనివారం నివేదికలో వెల్లడించింది. ఈనెల 7న (మంగళవారం) శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, పల్నాడు, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీవర్షాలు, ఒకటిరెండు చోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు శనివారం ప్రకాశం జిల్లా దరిమడుగులో 47.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. 28 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 187 మండలాల్లో వడగాడ్పులు వీచాయి. ఆదివారం 30 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 247 మండలాల్లో వడగాడ్పులు వీయనున్నాయి. సోమవారం 15 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 69 మండలాల్లో వడగాడ్పులు వీయనున్నట్టు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వివరించింది.

తారస్థాయికి చంద్రబాబు ఫ్రస్ట్రేషన్

నూజివీడు/దర్శి/బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ)/కరప/కాకినాడ సిటీ: ప్రతిపక్ష నేత చంద్రబాబు రోజురోజుకు తన స్థాయిని మర్చిపోయి రెచ్చిపోతున్నారు. ఆయన, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న సభలకు ప్రజాస్పందన లేకపోవడం, వచ్చే ఎన్నికల్లోనూ ఘోర ఓటమి తప్పదని స్పష్టం కావడంతో ఆయన ఫ్రస్ట్రేషన్ తారాస్థాయికి చేరుతోంది. దీంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై దారుణమైన పదజాలంతో విరుచుకుపడుతున్నారు. కొద్దిరోజుల క్రితం జగన్‌ను చంపేస్తే ఏమవుతుందంటూ వ్యాఖ్యానించిన చంద్రబాబు శనివారం నూజివీడు, దర్శి, కాకినాడల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో మరింత రెచ్చిపోయారు. ముఖ్యమంత్రిని ఉద్దేశించి ఆయనకు ప్రజలు ఉరేయాలని పిలుపునిచ్చారు. సీఎంపై తిట్ల దండకం ఎత్తుకున్నారు. దూషణలపర్వానికి దిగారు. చంద్రబాబుకు ఓటమి ఖాయమని తేలడంతోనే ఇలా దిగజారి మాట్లాడుతున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఐదేళ్ల అరాచకానికి ఫుల్‌స్టాప్ పెట్టాలి..

రాబోయే ఎన్నికల్లో జగన్ ఐదేళ్ల అరాచకానికి ప్రజలు ఫుల్‌స్టాప్ పెట్టాలని ప్రతిపక్ష నేత చంద్రబాబు కోరారు. ఏలూరు జిల్లా నూజివీడు, ప్రకాశం జిల్లా దర్శిలో శనివారం ఆయన ఎన్నికల ప్రచార సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఈ సీఎం లుచ్ఛా ముఖ్యమంత్రి, మోసగాడు, అహంకారి, సైకో, విధ్వంసకారుడు, దోపిడీదారుడు, బందిపోటు దొంగ, నియంత అంటూ ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజల సంపద అంతా తన దగ్గరే ఉండాలనుకుంటారని మండిపడ్డారు. ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో వైఎస్సార్‌సీపీని చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సైకో ముఖ్యమంత్రిని సాగనంపాలన్నారు. ఈ సైకోకు తోడు కాకినాడ సిటీలో మరో సైకో ఉన్నాడన్నారు. కాకినాడను గంజాయి కేంద్రంగా, డ్రగ్స్ క్యాపిటల్‌గా, దొంగ బియ్యం అక్రమ రవాణా కేంద్రంగా తయారు చేశారన్నారు. జగన్‌కు ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి బినామీ అని విమర్శించారు. 'భూమి మీదా.. జగన్‌దా.. జగనన్న భూహక్కు చట్టం అంటా తమ్ముళ్లా.. మీ భూమి మీద జగన్ కన్నుపడింది' అని ఆరోపించారు. భవిష్యత్‌లో భూముల రికార్డ్స్ ఏమీ ఉండవని, జిరాక్స్ కాపీలే ఇస్తారని, వాటితో ముద్ది తుడుచుకోవడమేనని చెప్పారు. అమెరికాలో ఉన్న జగన్ బినామీ కంపెనీకి జిరాక్స్ కాపీలను స్టోర్ చేసే అవకాశం ఇచ్చారని ఆరోపించారు. ల్యాండ్‌టైట్లింగ్ చట్టం నల్ల చట్టమని, మీ భూమిని కాజేసే చట్టమని, దొంగోడు, బూచోడు మనందరి భూమిపై కన్నేశాడని తీవ్ర విమర్శలు చేశారు. టెక్నాలజీని తానే కనిపెట్టానని, 25 ఏళ్ల క్రితం సెల్‌ఫోన్ తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేశానన్నారు.

దుర్మార్గుడు సర్వనాశనం చేశాడు..

జగన్ మెడకు ఉరేసే అవకాశం ఉందని.. మే 13న జగన్ పార్టీకి, ఫ్యాన్‌కు ఉరివేయాలని చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. రాజధాని అమరావతిని దేశంలోనే నంబర్‌వన్ చేయాలనుకున్నానన్నారు. అయితే దుర్మార్గుడు వచ్చి మూడు ముక్కలు ఆడి సర్వనాశనం చేశాడని మండిపడ్డారు.



సీఎం జూనియర్ ఎన్టీఆర్ అంటూ అభిమానుల ఫ్లెక్సీలు

దర్శి సభలో సీఎం జూనియర్ ఎన్టీఆర్ అంటూ టీడీపీ కార్యకర్తలు ఫ్లెక్సీలు, ప్లకార్డులను ప్రదర్శించారు. 'జై జూనియర్ ఎన్టీఆర్.. సీఎం కావాలి జూనియర్ ఎన్టీఆర్' అంటూ చంద్రబాబు ముందే నినాదాలు చేశారు. దీంతో చంద్రబాబు పక్కన ఉన్న నేతలు ఫ్లెక్సీ దించి పక్కకు పోవాలని హెచ్చరించినా అభిమానులు నినాదాలు చేశారు. దీంతో కింద ఉన్న కేడర్ వారిని బలవంతంగా అక్కడ నుంచి పంపేశారు.

అమరావతి వచ్చి ఉంటే నూజివీడు పక్కనే ఔటర్ రింగ్ రోడ్డు వెళ్లేదన్నారు. టీడీపీని గెలిపిస్తే నూజివీడును కృష్ణా జిల్లాలో కలుపుతానన్నారు. వలంటీర్లను ప్రజలకు సేవ చేసేందుకు పెట్టండి కానీ రాజకీయాలకు కాదని తానే చెప్పానని చంద్రబాబు తెలిపారు. వలంటీర్లను పింఛన్ల విధుల్లో పెట్టవద్దన్నది తానేనని చెప్పారు. పేదలపై కక్ష కట్టి ఏప్రిల్‌లో 33 ప్రభుత్వ హత్యలు చేసిన వ్యక్తి ఈ జలగ సైకో అని ధ్వజమెత్తారు. కాగా నూజివీడుకు వచ్చిన చంద్రబాబు జనం లేక 40 నిమిషాలపాటు బస్సులోనే వేచి చూడాల్సిన పరిస్థితి ఎదురైంది. కాకినాడలోనూ జనం హాజరుకాలేదు. దీంతో నాయకులపై చంద్రబాబు మండిపడ్డట్టు తెలిసింది.

పోస్టల్ బ్యాలెట్‌కు బీజేపీ అభ్యర్థి సుజనా ఎర

- పాతబస్తీలోని ఒక హోటల్‌లో మకాం వేసి డబ్బుల పంపిణీ
- సుజనాచౌదరి ప్రైవేట్ సైన్యం హల్‌చల్
- ప్రభుత్వ ఉద్యోగులకు తాయిలాలు ఇస్తామంటూ వెంటపడుతున్న వైనం

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న సుజనాచౌదరి ప్రలోభాల పర్వానికి తెరతీశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రభుత్వ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకుంటారు. ఆ ఉద్యోగులకు రెండు రోజులుగా డబ్బులు వెదజల్లుతున్నారు. పశ్చిమ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ శనివారం ప్రారంభమైంది. ఎన్జీవో నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నేతలను అడ్డం పెట్టుకుని ఒక్కో ఓటరుకు భారీగా డబ్బులు ఇస్తూ ఓట్ల కొనుగోలుకు తెగబడుతున్నారు. సుజనాచౌదరి తన పరివారంతో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నగదు పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులను సైతం భారీగా నగదు చెల్లించి ఓట్లు కొనుగోలు చేయటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సుజనాచౌదరికి చెందిన వ్యక్తులు నియోజకవర్గంలోని కెనాల్‌రోడ్డులో వినాయకుని గుడి వద్ద ఉన్న ప్రముఖ హోటల్‌లో పలు గదులు తీసుకున్నారు. అక్కడ శనివారం ఉదయం ఓటర్లకు నగదు పంపిణీ జరిగినట్లు ప్రచారం జరిగింది. నాయకులు చెప్పిన విధంగా ఓటర్లు హోటల్‌కు వెళ్లి డబ్బులు తీసుకెళ్లినట్లు తెలిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నగదు పంపిణీ జరిగినట్లు ఆ పార్టీ నేతలు కూడా చెబుతున్నారు. ఈ విషయం తెలిసి వైఎస్సార్‌సీపీ నేతలు అక్కడకు చేరుకున్నారు. అక్కడ బయట వ్యక్తులు భారీగా ఉండటంతో నగదు పంపిణీ జరిగినట్లు స్పష్టమైంది. నగదు ఇస్తున్నట్లు ప్రచారం జరగడంతో వారు పంపిణీ నిలిపేసి వెళ్లిపోయారు. సుజనాచౌదరికి సంబంధించి వివిధ సంస్థల్లో పని చేస్తున్న ప్రైవేట్ సైన్యం మూడు రోజులుగా నియోజకవర్గంలో హల్‌చల్ చేస్తోంది. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఓటర్లను గుర్తించి డబ్బుతో వలవేస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలోను సుజనాచౌదరికి సంబంధించినవారు తిరుగుతున్నారని రాజకీయ పార్టీల నేతలు చెబుతున్నారు.

చంద్రబాబు పచ్చి మోసగాడు

'సాక్షి'తో మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ

సాక్షి, సిటీబ్యూరో: 'తెలుగుదేశం అధినేత చంద్రబాబు పచ్చి మోసగాడు.. రాజకీయ లబ్ధికోసం యూటర్న్ తీసుకోవడంలో మొనగాడు. 1994లో నేను ఎమ్మెల్యేగా పనిచేసినప్పటి నుంచి చూస్తున్నా.. స్థిరత్వంలేని ఆయన పదవి కోసం ఎంతకైనా బరితెగిస్తాడు. అప్పట్లో ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి ఎలా మోసం చేశాడో చూశా. అతనికి పదవులే ముఖ్యం. అభివృద్ధి, ప్రజల సంక్షేమం చంద్రబాబుకు అస్సలు పట్టదు'.. అని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ విరుచుకుపడ్డారు. 'సాక్షి'తో శనివారం ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..

అధికారమే బాబు లక్ష్యం..

చంద్రబాబు కేవలం అధికారం చేపట్టడమే లక్ష్యంగా పనిచేస్తాడు. రాజకీయ లబ్ధికోసం 1996లో వాజ్‌పేయితో జతకట్టాడు. ఆ తర్వాత బయటకొచ్చాడు. 2014లో మోదీతో కలిసి పనిచేశాడు. మళ్లీ విడిపోయాడు. మోదీని అనరాని మాటలు అన్నాడు. ఇది అందరికీ తెలుసు.. మళ్లీ మోదీతో కలిసి పనిచేస్తున్నాడు. కానీ, ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అలా కాదు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తుంటాడు. దివంగత నేత వైఎస్సార్ ముస్లింలకు కల్పించిన రిజర్వేషన్లను జగన్ అమలుచేస్తున్నారు. తిరిగి అధికారంలోకొచ్చి వాటిని కొనసాగించడం ఖాయం. జగన్ అంటే ఒక విశ్వాసం. అదే చంద్రబాబు ముస్లిం రిజర్వేషన్ల విషయంలో ఎలాంటి హామీ ఇవ్వగలడు? ముస్లిం రిజరేషన్లపై చిత్తశుద్ధి ఉంటే.. మోదీ, అమిత్ షాతో చెప్పించగలడా? అతను మోదీ చేతిలో కీలుబొమ్మ. చంద్రబాబును నమ్మలేం. కాబట్టి భవిష్యత్తులో ముస్లిం రిజర్వేషన్లకు ముప్పు కలగకుండా చంద్రబాబు, ఆయన కూటమికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు గట్టిగా బుద్ధిచెప్పాలి. మరోవైపు.. ప్రధాని మోదీ గ్యారంటీలంటే రాజ్యాంగంలో మార్పులు చేయడం, రిజర్వేషన్లను రద్దుచేయడం, మైనారిటీలకు వ్యతిరేకంగా విషం చిమ్మడమే. బీజేపీది హిందూత్వమే ఏకైక ఎజెండా. భారత్‌ను హిందూత్వ దేశంగా మార్చేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోంది.

వెనుకబాటుతనంపైనే ముస్లింలకు రిజర్వేషన్లు..

అసలు ముస్లింలకు రిజర్వేషన్లను కల్పించింది మతప్రాతిపదికన కాదు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఈ రిజర్వేషన్లను సామాజిక, విద్యాపరమైన వెనుకబాటు కారణంగా అందిస్తున్నారు. ముస్లింలలో అనేక వెనుకబడిన కులాలున్నాయి. వారికి ప్రభుత్వ మద్దతు అవసరం. కానీ, బీజేపీకి వీరి అభివృద్ధి గిట్టడంలేదు. అందుకే.. ముస్లిం రిజర్వేషన్ల రద్దుచేస్తామంటున్నారు.

కైకలూరు ఎమ్మెల్యే డీఎన్నార్‌కు అస్వస్థత

- డీహైడ్రేషన్ కారణమన్న వైద్యులు
- ఆందోళన చెందవద్దని కోలుకుంటున్నానని డీఎన్నార్ వీడియో సందేశం



కైకలూరు: ఎన్నికల ప్రచారం చేస్తూ ఏలూరు జిల్లా కైకలూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అస్వస్థతకు గురయ్యారు. గురువారం ఆయన కలిదిండి, కైకలూరు గ్రామాల్లో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. అదేరోజు తన ప్రాణస్నేహితుడు మంగినేని పోతురాజు మరణించడంతో ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. తీవ్ర మనస్తాపానికి గురవడం, 43 డిగ్రీల ఉష్ణోగ్రతలో ప్రచారం చేయడం, రాత్రి 9 గంటల వరకు కార్యకర్తలతో మాట్లాడటంతో డీఎన్నార్‌కు వడదెబ్బ సూచనలు కనిపించాయి. శుక్రవారం తెల్లవారుజామున ఆయన అస్వస్థతకు గురవడంతో కుటుంబీకులు ఆయనను విజయవాడలో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆయనను పరీక్షించిన వైద్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే డీహైడ్రేషన్‌కు గురయ్యారని, ఎంఆర్ఐ స్కాన్ చేశామని, ఐవీ ఫ్లూయిడ్స్ అందించామని తెలిపారు. 24 గంటలు విశ్రాంతి తీసుకోవాలని సూచించామని పేర్కొన్నారు.

ఆందోళన వద్దు.. కోలుకుంటున్నా..

కార్యకర్తలు, నాయకులు ఆందోళన చెందవద్దు..ఎన్నికల ప్రచారాన్ని మరింతగా చేయండి..నేను కోలుకుంటున్నానంటూ ఎమ్మెల్యే డీఎన్నార్ ప్రసార మాధ్యమాల ద్వారా తన సందేశాన్ని శనివారం పంపారు. ఆయన కుమారుడు శ్యామ్ ఫణికుమార్ ఆస్పత్రి నుంచి ఈ వీడియో సందేశాన్ని పంపించారు. ఆస్పత్రి వద్దకు ఎవరూ రావద్దని, అన్ని మండలాల్లో కార్యకర్తలు, నాయకులు ప్రచారం చేయాలని వీడియోలో డీఎన్నార్ కోరారు.

బ్యాలెట్ ఓటర్లకు జనసేన అభ్యర్థి గాలం



కేఆర్‌పురం గురుకుల పాఠశాల వద్ద చిర్రి బాలరాజు (సర్కిల్‌లో)

బుట్టాయగూడెం: ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం కోటరామచంద్రాపురం వద్ద శనివారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ సందర్భంగా పోలవరం జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు ఓటర్లను ప్రలోభపెడుతూ హడావిడి చేశారు. యథేచ్ఛగా జనసేన జెండా ఉన్న వాహనంతో ఉద్యోగుల వద్దకు వెళ్లి గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వెయ్యాలంటూ ప్రచారం చెయ్యడమే కాకుండా కొందరికి ఓటుకు నోటు చెల్లించినట్లు, మరికొందరికి ఫోన్ పే చేసినట్లు పలువురు ఉద్యోగులు తెలిపారు. అయితే సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు అక్కడికి వచ్చి ఓటర్లను ప్రలోభపెడుతున్న చిర్రి బాలరాజును అక్కడి నుంచి వెళ్లిపోవాలని చెప్పడంతో ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి ప్రచారంలో దూసుకుపోతూ దాదాపు గెలుపు ఖాయమని ఈ ప్రాంత వాసులు చెబుతున్న సమయంలో ప్రతిపక్షాలు ఇలాంటి ప్రలోభాలకు తెరలేపుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త దారుణ హత్య

- శ్రీ సత్యసాయి జిల్లా జౌకల గ్రామంలో ఘటన
- గ్రామ టీడీపీ నాయకులపై పోలీసులకు ఫిర్యాదు



హత్యకు గురైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాగభూషణం

కదిరి అర్బన్: శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మండలం జౌకల గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి వైఎస్సార్‌సీపీ కార్యకర్త నాగభూషణం (38) దారుణహత్యకు గురయ్యాడు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకులే ఈ పని చేసి ఉంటారని హతుడి సోదరి చంద్రమ్మ కదిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైఎస్సార్‌సీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే నాగభూషణం అవివాహితుడు. శుక్రవారం కూడా పార్టీ తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. ప్రచారం ముగిశాక రాత్రి తన ఇంటిముందు నిద్రించాడు. గాఢనిద్రలో ఉన్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు మారణాయుధాలతో దాడిచేసి అతి దారుణంగా చంపేశారు. ఘటనాస్థలాన్ని కదిరి పట్టణ సీఐ పుల్లయ్య పరిశీలించారు. హతుడి కుటుంబసభ్యులు, గ్రామస్తులతో మాట్లాడారు. జిల్లా కేంద్రం నుంచి డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. తన తమ్ముడు నాగభూషణాన్ని గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు జయచంద్రనాయుడు, గోవర్ధన్‌నాయుడు, జయరాంనాయుడు, జయరాం చంపి ఉంటారని అతడి అక్క చంద్రమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీళ్లంతా తనను గ్రామంలో ఉండనీయబోమని వీళ్లు బెదిరిస్తున్నట్లు హిందూపురంలో ఉన్న తనకు నాగభూషణం ఫోన్‌చేసి చెప్పినట్లు తెలిపారు. తాను వచ్చి మాట్లాడతానని సముదాయించానని, అంతలోపే కిరాతంగా చంపేశారని విలపించారు. చంద్రమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నాగభూషణం మృతదేహాన్ని కదిరి ప్రభుత్వాస్పత్రి మార్చురీ వద్ద వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు, కదిరి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు పూల శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. నాగభూషణం హంతకుల్ని పోలీసులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హతుడి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆయన వెంట ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, జేఏసీ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

దళిత యువకుడిపై తెలుగు తమ్ముళ్ల హత్యాయత్నం

గన్నవరం టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ ప్రచారంలో దారుణం



గాయాన్ని చూపుతున్న దళిత యువకుడు జోజి

హనుమాన్‌జంక్షన్ రూరల్: కృష్ణాజిల్లా బాపులపాడు మండలం కొయ్యూరులో గన్నవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో రెచ్చిపోయిన తెలుగు తమ్ముళ్లు దళిత యువకుడిపై హత్యాయత్నం చేశారు. బాధితుడు కమిని జోజి ఫిర్యాదు మేరకు హనుమాన్‌జంక్షన్ పోలీసులు శనివారం కేసు మోదు చేశారు. కొయ్యూరులో శుక్రవారం యార్లగడ్డ వెంకట్రావు ప్రచారం నిర్వహించారు. ఈ సమయంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద కూర్చుని ఉన్న దళిత యువకుడు కమిని జోజిపై యార్లగడ్డ అనుచరుడు, సర్పంచ్ కొల్లి వీరవెంకటసత్యనారాయణ (నాని)తో పాటు టీడీపీ నాయకులు తూమాటి రామకృష్ణ, వెలగా రామారావు తీవ్ర దుర్భాషలాడుతూ దాడి చేశారు. జోజిని తీవ్రంగా కొట్టడంతో పాటు కత్తితో దాడిచేశారు. జోజి కుడిచేతి వేలి గాయమై తీవ్ర రక్తస్రావం అయింది. బాధితుడు జోజి ఫిర్యాదు మేరకు సర్పంచ్ వీరవెంకటసత్యనారాయణ (నాని), తూమాటి రామకృష్ణ, వెలగా రామారావుపై పోలీసులు ఐపీసీ సెక్షన్ 324 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ముగ్గురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి

తమ పార్టీ నుంచి వెళ్లిపోయారని తెలుగుదేశం వర్గీయుల అక్కసు



దాడిలో గాయపడిన సయ్యద్ అహ్మద్

కాకినాడ: తెలుగుదేశం పార్టీని వదిలి వైఎస్సార్‌సీపీలో చేరిన ముగ్గురిపై కొందరు శుక్రవారం రాత్రి కాకినాడలో దాడిచేసి గాయపరిచారు. తెలుగుదేశం వర్గీయులుగా అనుమానిస్తున్న కొందరు తమపై ఇటుకలు, కత్తులతో దాడిచేసి గాయపరిచారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. కాకినాడ 8వ డివిజన్ ఇందిరా కాలనీ ప్రాంతానికి చెందిన కొంతమంది టీడీపీకి బై చెప్పి, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి సమక్షంలో శుక్రవారం రాత్రి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆ కార్యక్రమం పూర్తయిన తర్వాత వైఎస్సార్‌సీపీలో చేరిన సయ్యద్ జిలాని, సయ్యద్ అహ్మద్, గన్షిద్‌లపై టీడీపీ వర్గీయులుగా అనుమానిస్తున్న కొందరు ఇటుకలు, కత్తులతో దాడిచేసి గాయపరిచారు. స్థానికులు వారిని ప్రభుత్వాస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. వైఎస్సార్‌సీపీలో చేరిన మహమ్మద్ గౌస్ ఈ దాడిపై త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైఎస్సార్‌సీపీలో చేరామన్న అక్కసుతో తన కుటుంబసభ్యులపై టీడీపీ వర్గీయులే ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

జనం.. జనం.. ప్రభంజనం

సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార సభలకు పోటెత్తిన ప్రజానీకం



నెల్లూరు నగరంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం

- హిందూపురంలో 43 డిగ్రీల ఎండనూ లెక్కచేయని జనం
- నియోజకవర్గ చరిత్రలో ఏ నాయకుడికి లేని రీతిలో బ్రహ్మరథం
- ఈసారి హిందూపురం వైఎస్సార్‌సీపీదే అంటున్న రాజకీయ పరిశీలకులు
- పలమనేరులో వర్షాన్ని కూడా లెక్క చేయని ప్రజలు ▪ నెల్లూరులో జననీరాజనం

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం హిందూపురం, పలమనేరు, నెల్లూరుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలకు జనం ప్రభంజనంలా తరలివచ్చారు. ముఖ్యంగా టీడీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి కంచుకోటలా నిలుస్తున్న హిందూపురంలో సీఎం జగన్ నిర్వహించిన ఎన్నికల ప్రచార సభకు సునామీలా జనం కదిలివచ్చారు. ఆ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ ఏ నాయకుడికీ ఈ స్థాయిలో జనస్పందన లభించలేదని రాజకీయ పరిశీలకులు తేల్చిచెబుతున్నారు. దీన్నిబట్టి చూస్తుంటే హిందూపురంలో ఈసారి ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఢంకా బజాయిస్తున్నారు. ఓవైపు సీఎం జగన్ నిర్వహిస్తున్న ప్రచార సభలకు సునామీలా జనం పోటెత్తుతుండటం.. మరోవైపు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి స్పందనే లేకపోవడంతో కూటమి శ్రేణుల్లో నైరాశ్యం నెలకొంది.

నెల్లూరులో జనసునామీ..

షెడ్యూలు ప్రకారం నెల్లూరులో మధ్యాహ్నం 3 గంటలకు సీఎం జగన్ ప్రచార సభ ప్రారంభమవుతుందని తెలుసుకున్న ఆ నియోజకవర్గ ప్రజలు గాంధీ విగ్రహం సెంటర్‌కు భారీగా చేరుకున్నారు. తీవ్ర ఉక్కపోతను కూడా లెక్క చేయకుండా రెండు గంటలపాటు నిలబడిన చోట నుంచి కదల్లేదు. సీఎం జగన్ సాయంత్రం 5 గంటలకు ఆ ప్రాంతానికి చేరుకోగానే.. జగన్నినాదాలతో జననీరాజనాలు పలికారు. 'మా నమ్మకం నువ్వే జగన్' అంటూ నినదించారు. సీఎం జగన్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్న జనం.. మంచి చేసిన మిమ్మల్ని గెలిపించుకుని మళ్లీ సీఎంగా చేసుకుంటామని నినదించారు.

జనసంద్రమైన హిందూపురం..

షెడ్యూలు ప్రకారం హిందూపురంలో ఉదయం పది గంటలకు సీఎం జగన్ ప్రచార సభ ప్రారంభమవుతుందని తెలుసుకున్న ప్రజలు.. నియోజకవర్గం నలుమూలల నుంచి ఊళ్లకు ఊళ్లు కదిలివచ్చాయి. దీంతో హిందూపురం జనసంద్రంగా మారింది. సీఎం జగన్ హిందూపురానికి చేరుకునేసరికి మధ్యాహ్నం 12.10 గంటలైంది. మిట్టమధ్యాహ్నం 43 డిగ్రీల ఉష్ణోగ్రతను కూడా లెక్కచేయకుండా వేలాది మంది ప్రజలు అంబేడ్కర్ సెంటర్‌లో నిలబడ్డారు. సీఎం జగన్‌ను చూడగానే ఒక్కసారిగా ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు.


పలమనేరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల బహిరంగ సభకు హాజరైన భారీ జనసందోహంలో ఓ భాగం


పలమనేరులో వర్షంలో తడుస్తూ సీఎం జగన్ రాకకోసం వేచి చూస్తున్న ప్రజలు

పలమనేరులో వర్షంలోనూ చెక్కుచెదరని జనం..

పలమనేరులో షెడ్యూలు ప్రకారం మధ్యాహ్నం 12 గంటలకు సీఎం జగన్ ప్రచార సభ ప్రారంభం కావాలి. ఈ విషయం తెలుసుకున్న ప్రజలు ఉప్పెనలా వెల్లువెత్తడంతో పలమనేరు జనంతో కిక్కిరిసిపోయింది. సీఎం జగన్ మధ్యాహ్నం రెండు గంటలకు పలమనేరుకు చేరుకున్నారు. అంతకుముందు పలమనేరులో ఓ మోస్తరు వర్షం కురిసింది. అయినప్పటికీ వర్షంలోనూ తడుస్తూనే క్లాక్ టవర్ సెంటర్‌లో వేలాది మంది ప్రజలు నిలబడ్డారు. సీఎం జగన్ అక్కడికి చేరుకోగానే సీఎం సీఎం అంటూ నినదించారు. 175కు 175 శాసనసభ, 25కు 25 లోక్‌సభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించేందుకు సిద్ధమా అని సీఎం జగన్ పిలుపునివ్వగా సిద్ధం సిద్ధం అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు.

పేదల చేతిలో పెత్తందారుల ఓటమి ఖాయం

- రామోజీ, రాధాకృష్ణ కులగజ్జితో పిచ్చిరాతలు
- వైఎస్సార్‌సీపీ లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి

నెల్లూరు (దర్గామిట్ట): ఈ ఎన్నికల్లో పెత్తందారుల పక్షాన జతకట్టిన టీడీపీ, జనసేన, బీజేపీలను ఓటనే ఆయుధంతో బంగాళాఖాతంలో కలిపేయడానికి పేదలంతా సిద్ధంగా ఉన్నారని నెల్లూరు వైఎస్సార్‌సీపీ లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరులో శనివారం జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు వారి అరాచక బృందం పచ్చి అబద్ధాలు చెబుతూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నదన్నారు. ఈనాడు రామోజీ, ఏబీఎన్ రాధాకృష్ణ కులగజ్జితో పిచ్చిరాతలు రాస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మరని చెప్పారు. విశాఖపట్నం, విజయవాడ తరహాలో నెల్లూరును అభివృద్ధి చేస్తామని తెలిపారు. అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు అందజేసేందుకు సచివాలయ , వలంటీర్ వ్యవస్థను జగన్ ప్రవేశపెట్టారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో రైతుల భూములు కాజేస్తారని అబద్ధాలు చెబుతున్నారని చెప్పారు. యూనిఫామ్ సివిల్ కోడ్‌పై ఎన్డీఏ కూటమి నేతలు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నెల్లూరు రూరల్ అభ్యర్థి, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుని తలుచుకుంటే కరువు గుర్తొస్తుందన్నారు. నెల్లూరు సిటీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ అందరికీ సంక్షేమం అందించిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. ప్రజలు ఆశీర్వదించి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు.


మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి. చిత్రంలో ఆదాల, ఖలీల్ అహ్మద్

టీడీపీపై ఈసీ కొరడా

▶ మొదటి పేజీ తరువాయి

వేర్వేరు నెంబర్ల ఐవీఆర్ కాల్స్ వస్తున్నాయని.. వాటిని లిఫ్ట్ చేయగానే.. 'వైఎస్ జగన్ అధికారంలోకొస్తే మీ భూములు మీ పేరు మీద ఉండవు, జగన్ కాజేస్తాడు, ఒరిజినల్స్ ఆయన దగ్గర ఉంచుకుంటాడు, మీకు జిరాక్స్ కాపీలు వస్తాయి, కాబట్టి జగన్‌కు ఓటు వేయకుండా టీడీపీకి ఓటు వేయండి'.. అంటూ రికార్డ్ మెసేజ్‌లు వస్తున్నట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వీటికి సంబంధించిన వాయిస్ రికార్డులను వైఎస్సార్‌సీపీ ఈసీకి ఆధారాలుగా సమర్పించింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఈసీ ఆమోదంలేకుండా ప్రచారం చేయడానికి వీల్లేదని..ఎటువంటి అనుమతుల్లేకుండా వివిధ చోట్ల నుంచి కాల్స్ చేస్తూ ఇలా ప్రచారం చేయడం ఉల్లంఘన కిందకే వస్తుందని.. ఈ విషయంలో టీడీపీపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఎన్నికల సమరంలో అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత ఈసీపై ఉంటుందని, ఈ విధంగా చట్టాలపై తప్పుడు సమాచారంతో దుష్ప్రచారం చేస్తూ ప్రజల్లో భయాందోళనలను రేకెత్తిస్తున్న టీడీపీపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ తన ఫిర్యాదులో కోరింది.

ఈసీ నోటీసులిచ్చినా.. బాబు తీరులో మార్పులేదు


ఎమ్మెల్యే మల్లాది విష్ణు



ఎన్నికల నియమావళి అమలులో ఉన్నా చంద్రబాబుకు ఏమాత్రం పట్టడం లేదని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శించారు. ఈసీ ఇప్పటికే అనేకసార్లు నోటీసులిచ్చినా.. బాబు తీరులో ఏమాత్రం మార్పు రాలేదన్నారు. సీఎం జగన్‌పై బహిరంగ సభల్లో చంద్రబాబు మాట్లాడుతున్న దిగజారుడు వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. వెలగపూడి సచివాలయంలో ఎన్నికల సంఘం అడిషనల్ సీఈవో హరిందిర ప్రసాద్‌ను కలిసి ఫిర్యాదు పత్రం అందజేశారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ (ఎల్‌టీఏ)పై చంద్రబాబు, లోకేశ్, పవన్ ఏమాత్రం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఐవీఆర్ఎస్ కాల్స్ పచ్చ మీడియా, ఐటీడీపీ వెబ్‌సైట్ ద్వారా ఇష్టానుసారం అబద్ధాలను ప్రచారం చేస్తున్నాయన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై కూటమి చేస్తున్న దుష్ప్రచారంపై గత నెల 29న ఎన్నికల సంఘానికి ఆధారాలతో వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు అందజేసిందని చెప్పారు. స్పందించిన ఈసీ సమగ్ర విచారణకు సీబీసీఐడీని ఆదేశించిందన్నారు.

ప్రజలను భయాందోళనలకు గురిచేయడం పెద్ద నేరం

- భూ టైట్లింగ్ చట్టంపై చంద్రబాబు, పవన్‌కు, పచ్చ మీడియాకు కడుపు మంట
- మా భూమి మాది కాకపోతే మరెవరిది రామోజీ?
- ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరి ఆస్తిని ఎవరు లాక్కోగలరు?
- సీఎం జగన్ ఫొటో పట్టాదారు పాసుపుస్తకంపై వేస్తే ఆ స్థలం సీఎంకి చెందుతుందా?
- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



సాక్షి, విశాఖపట్నం: ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై ప్రజల్ని భయాందోళనలకు గురిచేసేలా కథనాలు రాయడం పాపం, పెద్ద నేరమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరి ఆస్తి ఎవరు లాక్కోగలరని ప్రశ్నించారు. ప్రజలకు మేలు చేసే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు, పవన్‌కు, పచ్చ మీడియాకు ఇంత కడుపు మంట ఎందుకని ప్రశ్నించారు. మా భూమి మాది కాకపోతే మరెవరిది రామోజీ అని ప్రశ్నించారు. అసలు ఈ చట్టంపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు ఏం తెలుసని ప్రశ్నించారు. అన్నం తినేవాళ్లు ఎవరూ ఇలాంటి మాటలు మాట్లాడరని, ఇలాంటి రాతలు రాయరని అన్నారు. వారిది క్రిమినల్ మైండ్ అని, అందుకే ఇలాంటి సున్నితమైన సమస్యపై ప్రజల్లో అపోహలు సృష్టించి, ఎన్నికల్లో దీన్నొక ఆయుధంగా వాడుకోవాలని చూస్తున్నారని చెప్పారు. 'సీఎం జగన్ ఫొటో పట్టాదారు పాసుపుస్తకంపై వేస్తే ఆ స్థలం సీఎంకి చెందిపోతుందా? మరి అప్పట్లో మరుగుదొడ్లపై ఎన్టీఆర్ బొమ్మ వేశారు కదా. ఆ మరుగుదొడ్లన్నీ ఎన్టీఆర్ సొంతమైపోతాయా' అని ప్రశ్నించారు. బొత్స శనివారం ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. భూవివాదాల్లో అవినీతి, దళారులు, లిటిగెంట్లకు ఆస్కారం లేకుండా చేయడానికే ఈ చట్టాన్ని రూపొందించినట్లు చెప్పారు. ఈ చట్టం రైతు ప్రయోజనాల కోసమే తెచ్చానని సాక్షాత్తు సీఎంగారే చెప్పారన్నారు. బాధ్యత గల ప్రభుత్వంగా లోపభూయిష్టమైన విధానాలను మార్చి సామాన్యుడికి మేలు చేయడమే తమ లక్ష్యమన్నారు. దేశవ్యాప్తంగా భూ వ్యవస్థలో లోపాలను సవరించి, చట్టాలు తేవాలన్న కేంద్రనిర్ణయంలో భాగంగానే తమ ప్రభుత్వం కూడా అన్ని అంశాలనూ అధ్యయనం చేస్తోందని, దానికింకా బోలెడంత ప్రాసెస్ ఉందని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ, సర్వే పూర్తైన గ్రామాలే ఈ చట్టం పరిధిలోకి వస్తాయని స్పష్టం చేశారు. తొలుత గ్రామాల్లో భూసర్వే జరగాలని, ఆ సమయంలో వివాదాలు వస్తే ఎమ్మార్వో ఆఫీసులో ఇద్దరినీ కూర్చోబెట్టి పరిష్కరిస్తారని తెలిపారు. ఒకవేళ అక్కడ ఇద్దరూ ఒప్పుకోకపోతే ఆ భూమి హక్కులు ఎవరికీ ఇవ్వరని, ఆ తర్వాత జిల్లా జడ్జి స్థాయిలో అప్పిలేట్ అథారిటీకి, ఆ తర్వాత హైకోర్టుకు వెళ్లొచ్చని చెప్పారు. ఇది కూడా కోర్టులో ఉందని చెప్పారు. ప్రస్తుతం ఈ చట్టం రాష్ట్రంలో అమల్లో లేదని స్పష్టం చేశారు. ఈ లోపే మీటింగులు పెట్టి.. ఒకరు జోగిపోయి, ఒకరు ఊగిపోయి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాతలు ఎన్నికల వరకేనని అన్నారు. ఏదో విధంగా ప్రజలను మభ్యపెట్టి, ఎన్నికల్లో వారి కూటమికి లాభం చేకూర్చాలన్నదే వీరి దురుద్దేశమని తెలిపారు.

లిటిగేషన్ తగ్గించడానికే..

దీనిలో జిల్లా అప్పిలేట్ విచారణ తర్వాత కింది కోర్టుల పరిధి ఉండదని, అందుకే కొందరు న్యాయవాదులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కేవలం లిటిగేషన్ తగ్గించడానికే కింది కోర్టుల పరిధి తీసేశామన్నారు. జిల్లా జడ్జి స్థాయి అధికారి నిర్ణయం తీసుకున్నాక మళ్లీ కింది కోర్టులకు ఎలా వెళ్తామని అన్నారు. సామాన్య ప్రజలు కోర్టులు చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారనే ఇలాంటి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఎప్పుడో బ్రిటిష్ కాలంలో సర్వే జరగబట్టి రికార్డులు సరిగ్గా లేక కోర్టు వివాదాలు వస్తున్నాయన్నారు. గత మూడేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని సర్వే చేస్తోందని, మొదటి దశ పూర్తయి, రెండో దశ కొనసాగుతోందని చెప్పారు. తర్వాత పట్టణ ప్రాంతాల్లో కూడా సర్వే చేస్తామన్నారు.

పవనేమన్నా పెద్ద మేధావా?

పవన్ కళ్యాణ్‌కు ఏం తెలుసని మాట్లాడుతున్నారని, ఆయనేమన్నా పెద్ద మేధావా అని బొత్స ప్రశ్నించారు. ఎవడైనా రిజిస్ట్రేషన్లలో జిరాక్స్ కాపీలు ఇస్తారా? అన్నం తినేవాడు మాట్లాడే మాటలేనా అని మండిపడ్డారు. జిరాక్స్ కాపీలు తీసుకోవడానికి ప్రజలు అమాయకులనుకుంటున్నారా, వారు ఒప్పుకొంటారా అని ప్రశ్నించారు. ఇలాంటి ప్రచారం తప్పు అని చాలాసార్లు చెప్పానని అన్నారు. ఆయనొక రాజకీయ నాయకుడు.. ఆయన ఆరోపణలకు మా ఖర్మకి మేం సమాధానం చెప్పాలా అని పవన్‌పై మండిపడ్డారు. అన్నం తినే వాడెవ్వడూ పవన్ మాటలను హర్షించరన్నారు. తెలిసీ తెలియని అంశాలపై ఏవరో రాసిస్తే ఊగిపోయి చదివేస్తే సరిపోతుందా అని ఎద్దేవా చేశారు.

ప్రజలకు భూములివ్వడమే సీఎం జగన్‌కు తెలుసు

- మీ లాగా లాక్కోవటం తెలీదు
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై టీడీపీది దుష్ప్రచారం
- చుక్కల భూములకు చుక్కలు చూపించింది చంద్రబాబే
- రైతుల భూములు కొల్లగొట్టి దోపిడీ చేసిందీ చంద్రబాబే
- ఎమ్మెల్సీ పోతుల సునీత



సాక్షి, అమరావతి: మహానేత వైఎస్సార్‌కు, సీఎం జగన్‌కి ప్రజలకు భూములివ్వడమే తెలుసని, చంద్రబాబులా భూములు లాక్కోవడం తెలియదని వైఎస్సార్‌సీపీ నేత, ఎమ్మెల్సీ పోతుల సునీత చెప్పారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై టీడీపీ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఆమె శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్ అధికారంలో ఉండగా రాజంపేట – రైల్వే కోడూరు మధ్య వందలాది ఎకరాల సొంత భూమిని అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వానికి రాసిచ్చేశారని తెలిపారు. చంద్రబాబు అమరావతి పేరుతో పేద రైతుల భూములు కొల్లగొట్టారని, గ్రాఫిక్స్ చూపించి వారిని మోసం చేశారని తెలిపారు. చంద్రబాబు రైతుల భూములను చుక్కల భూములంటూ అన్నదాతలకు చుక్కలు చూపించారన్నారు. రైతులు అమ్ముకోకుండా యాక్ట్ తెచ్చారన్నారు. సీఎం జగన్ ఆ భూములను చుక్కల నుంచి విముక్తి కల్పించి, రైతులకు అందజేశారని తెలిపారు. 2014 –19 మధ్య రాష్ట్రవ్యాప్తంగా భూ కుంభకోణానికి పాల్పడిందీ చంద్రబాబు ప్రభుత్వమేనన్నారు. తక్కువ ధరకు భూమి తీసుకుని కోట్ల రూపాయలకు అమ్ముకొన్న ఘనుడు చంద్రబాబేనన్నారు. విశాఖలో 100 ఎకరాల భూమి గీతంకి కట్టబెట్టిందీ బాబేనని తెలిపారు. ఇవన్నీ దాచిపెట్టి సీఎం జగన్ పై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పశువులు కూడా ఇంతటి దుర్మార్గానికి ఒడికట్టవని అన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌కు ఇంకా రూల్స్ ఫ్రేమ్ కాలేదన్నారు. అప్పుడే సీఎం జగన్ భూములు లాగేసుకొనేందుకే చట్టం తెచ్చారంటూ సిగ్గూ ఎగ్గూ లేకుండా ప్రచారం చేస్తున్నారని అన్నారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ వస్తే బాబు భూ కుంభకోణాలన్నీ బట్టబయలు

- ఆ భయంతోనే ఈ చట్టంపై దుష్ప్రచారం చేస్తున్నారు
- ఈ చట్టం భూ పరిపాలనలో గొప్ప సంస్కరణ
- ఎవరి భూములపై వారికి సంపూర్ణ హక్కులు కల్పిస్తుంది
- భూకుంభకోణాలు, కబ్జాలు, అక్రమాలకు చెక్ పెడుతుంది
- అందుకే ఇది చంద్రబాబుకు నచ్చడంలేదు
- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



సాక్షి, అమరావతి: ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమల్లోకి వస్తే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, ఆయన మనుషులు ఇన్నాళ్లూ సాగించిన భూ కుంభకోణాలు, కబ్జాలు బయటపడతాయని, ఆ భయంతోనే ఆయన, ఎల్లో మీడియా ఈ చట్టంపై దుష్ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. సజ్జల శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎవరి భూములపై వారికి సంపూర్ణ హక్కులు కల్పించడమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ధ్యేయమని పునరుద్ఘాటించారు. అక్రమాలకు చెక్ పెట్టేందుకే ఈ చట్టం తెస్తున్నట్లు తెలిపారు. భూ పరిపాలనలో గొప్ప సంస్కరణగా నిలిచే, విప్లవాత్మక మార్పులు తెచ్చే ఈ చట్టంపై పచ్చ మీడియా సహకారంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. కొద్దిరోజులుగా ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా కూడా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. వ్యవస్థల మీద నమ్మకం పోయేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇళ్లు భద్రంగా కడితే దొంగలకు భయమేనని, భూ కుంభకోణాలకు, కబ్జాలకు మారుపేరైన చంద్రబాబుకు ఈ చట్టం నచ్చదని ఎద్దేవా చేశారు. కరోనా వైరస్ కంటే చంద్రబాబు ప్రమాదకరమని అన్నారు. 14 ఏళ్లు సీఎంగా పని చేసిన వ్యక్తి మాట్లాడాల్సిన మాటలేనా ఇవి అని అన్నారు. సీఎం జగన్ చేస్తున్నది ల్యాండ్ ప్రొటెక్టింగే కానీ, గ్రాబింగ్ కాదని చెప్పారు. అసలు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ఇంకా రూపకల్పన దశలోనే ఉందని తెలిపారు. రాష్ట్రంలోని 17 వేల గ్రామాలకు గాను 6 వేల గ్రామాలలోనే సమగ్ర భూ సర్వే జరిగిందని, అన్ని గ్రామాల్లో సర్వే పూర్తయి, ఈ చట్టం అమలు కావడానికి ఇంకా మూడేళ్ళు పట్టచ్చని తెలిపారు. ప్రజల నుంచి అభ్యంతరాలు కూడా తీసుకుంటారని, ఆ తర్వాతే విధి విధానాలు ఖరారవుతాయని, చట్టం రూపుదిద్దుకుంటుందని చెప్పారు. అలాంటప్పుడు ప్రభుత్వాధినేత భూములు మింగేస్తాకరని చెప్పడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. భూ సంస్కరణలు, రిజిస్ట్రేషన్ వ్యవస్థలో మార్పులను జీర్ణించుకోలేకే చంద్రబాబు వీటికి అడ్డుపడుతున్నారని తెలిపారు. ఈ చట్టం ప్రజలకు మేలు చేసేదిలా ఉంటుంది కనుకనే చంద్రబాబుకి నచ్చడం లేదని చెప్పారు.

ప్రధాని కూడా భూ కబ్జాలు చేస్తారని బాబు ఉద్దేశమా?

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ప్రధాని నరేంద్ర మోదీ తీసుకువచ్చిన చట్టమని, దానినే రద్దు చేస్తానని చంద్రబాబు చెప్పడంపై బీజేపీ ఏమి సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పిన ప్రకారమైతే నరేంద్ర మోదీ కూడా దేశంలో భూములు కబ్జా చేస్తున్నట్లు ఆయన ఉద్దేశమా అని అన్నారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేస్తానంటున్న చంద్రబాబును కచ్చితంగా శిక్షించాల్సిందేనని, బీజేపీ నేతలు ఆయనకు మొట్టికాయలు వేసి మరీ చట్టం మంచిదనే విషయం చెప్పాలని అన్నారు. వ్యవస్థపై ఇలాంటి ఆరోపణలు చెయ్యడం దేశ ద్రోహం కంటే ఘోరమని స్పష్టంచేశారు. ఈ చట్టాన్ని రద్దు చేస్తానంటున్న చంద్రబాబు కబ్జాలను ప్రోత్సహిస్తున్నట్టేనని తేల్చిచెప్పారు. ఈ చట్టంపై చంద్రబాబు చేస్తున్న ఆరోపణలపై సీఐడీ విచారణకు ఎన్నికల కమిషన్ ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. చంద్రబాబు చేస్తోంది కచ్చితంగా విష ప్రచారమేనని ఎన్నికల కమిషన్ ఆదేశాలు చెబుతున్నాయని, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గ్రహించాలని అన్నారు. భూముల పత్రాలపై సీఎం జగన్ ఫొటో ఉంటే చంద్రబాబు, ఎల్లో మీడియాకు వచ్చిన ఇబ్బందేమిటన్నారు. గతంలో చంద్రబాబు రేషన్ కార్డులపై ఫొటోలు వేసుకోలేదా? ఆనాడు ఏమయ్యాయి ఈ నీతులని నిలదీశారు. సీఎం జగన్ ఫొటో 5 కోట్ల మంది ప్రజలకు నచ్చిందని, బాబుకు నచ్చకపోతే ఇబ్బందేమీ లేదని చెప్పారు.

భూకబ్జాలు చేసింది బాబు, టీడీపీనే

రాష్ట్రంలో భూ కబ్జాలు చేసింది చంద్రబాబు, టీడీపీనే అని సజ్జల చెప్పారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో వెబ్‌ల్యాండ్ పేరుతో చంద్రబాబు భూముల అక్రమాలకు పాల్పడ్డారన్నారు. అమరావతి ప్రాంతంలో (సీఆర్‌డీఏలో) చంద్రబాబు అండ్ కో అసైన్డ్ భూములు దోచేశారని తెలిపారు. అమరావతిలో చంద్రబాబు చేసిన భూకుంభకోణంపై విచారణ కూడా జరుగుతోందన్నారు. డీమ్డ్ మ్యుటేషన్ పేరుతో భూములు లాక్కున్నారని తెలిపారు. 2014-19 మధ్యనే ఈ ల్యాండ్ గ్రాబింగ్ జరిగిందని చెప్పారు. సాదా బైనామా పేరుతో పేపర్లు సృష్టించి భూములు కాజేశారని వివరించారు. చంద్రబాబు హయాంలో స్టాంపుల కుంభకోణాలు బయటపడ్డాయని చెప్పారు. తెల్గీ స్టాంపుల కుంభకోణంలో చంద్రబాబుకి లింకులున్నాయని తెలిపారు. విశాఖపట్నంలో ఈనాడు కార్యాలయం కట్టుకోవడానికి భూమిని లీజుకు తీసుకున్న రామోజీరావు.. ఆ భూమిలో రహదారి కోసం 600 గజాల భూమిని ఇచ్చి, దాని పరిహారాన్ని భూ యజమానికి ఇవ్వకుండా మింగేశారని చెప్పారు. ఇలాంటి కబ్జాకోరు రామోజీరావు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.





అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జి.కొండూరు: చెక్‌పోస్టుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల వ్యయ పరిశీలకుడు సౌరబ్‌శర్మ సూచించారు. గంగినేని చెక్‌పోస్టును ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.



బీజేపీ అధికారంలోకి వస్తే..

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్ల పరిరక్షణకు బీజేపీతో పాటు ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్న టీడీపీ, జనసేనను ఓడించాలని జూపూడి ప్రభాకరరావు కోరారు.

-8లో▸



	కనిష్ఠం	గరిష్ఠం
నందిగామ	30	42.1
జగ్గయ్యపేట	31	42
మచిలీపట్నం	30	36
గుడివాడ	30	40

న్యూస్‌రీల్

నీట్‌కు ఏర్పాట్లు పూర్తి

పెనమలూరు: వైద్య విద్యలో ప్రవేశానికి నేషనల్ ఎలిజిబులిటీ కం ఎంట్రన్స్ టెస్టు (నీట్) నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని నీట్ కోఆర్డినేటర్ బర్నబసు శనివారం తెలిపారు. నీట్ అండర్ గ్రాడ్యుయేట్ 2024 పరీక్ష ఆదివారం ఉమ్మడి కృష్ణా జిల్లాలో జరుగుతుందని పేర్కొన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) ఆధ్వర్యంలో ఈ పరీక్ష జరుగుతుందని వివరించారు. జిల్లాలో మొత్తం 26 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, 15 వేల మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకు రావాలని సూచించారు. ఉదయం 11.30 గంటల నుంచే పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతిస్తామని తెలిపారు. మధ్యాహ్నం 1.40 గంటల తరువాత పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించమని స్పష్టం చేశారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు రావాలని సూచించారు. 34 మంది పరిశీలకులు ఈ పరీక్షలను పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని నీట్ కోఆర్డినేటర్ బర్నబసు పేర్కొన్నారు.

దుర్గమ్మ సేవలో దేవదాయ శాఖ కమిషనర్



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): బెజవాడ దుర్గమ్మను దేవదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ శనివారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం సత్యనారాయణను వేద పండితులు ఆశీర్వదించి, అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. వేసవిని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు, చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీని కమిషనర్ సత్యనారాయణ పరిశీలించారు. భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలపై సంతృప్తిని వ్యక్తం చేశారు.

దుర్గమ్మ సేవలో సాయిధరమ్‌తేజ

సినీ నటుడు సాయిధరమ్ తేజ ఇంద్రకీలాద్రిపై వేంచేసిన దుర్గమ్మను శనివారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు.

రేపు జాతీయస్థాయి నృత్య పోటీలు

గుడివాడటౌన్: కళాజ్యోతి నృత్య సమ్మేళనం ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ జాతీయ స్థాయి నృత్య పోటీలు జరుగుతాయని నిర్వాహకులు శనివారం తెలిపారు. స్థానిక బంటుమిల్లి రోడ్డులోని అలంకృత ఫంక్షన్ హాల్లో ఉదయం ఏడు గంటలకు జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల కళాకారులు, విద్యార్థులు, నృత్యాభిమానులు, తల్లిదండ్రులు పాల్గొనాలని కోరారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

ప్రధాని పర్యటన భద్రత ఏర్పాట్లు పరిశీలన



గన్నవరం: ఈ నెల ఎనిమిదో తేదీన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విజయవాడ పర్యటన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు ముందస్తు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీ నేతృత్వంలో అధికారుల బృందం విమానాశ్రయంలో ఏర్పాట్లు పర్యవేక్షించింది. ప్రధాన మంత్రి పర్యటనలో భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చింది. అనంతరం ప్రధాని కాన్వాయ్ కొనసాగే జిల్లా పరిధిలోని రోడ్డు మార్గాన్ని కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో గన్నవరంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, చిన్న అవుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రిని సందర్శించారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు. డీఎస్పీ జయసూర్య, ఎయిర్ పోర్ట్ భద్రతాధికారి వెంకటరత్నం, ట్రైనీ డీఎస్పీ శ్రీవేద తదితరులు పాల్గొన్నారు.



విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, భవానీపురం బ్యాంక్ సెంటర్‌లో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని), ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ - భవానీపురం (విజయవాడపశ్చిమ)

ప్రచార పర్వం



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం, 27వ డివిజన్‌లో స్థానికులకు సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు తదితరులు - మధురానగర్(విజయవాడసెంట్రల్)



కంకిపాడు మండలం దావులూరులో వృద్ధులను కలిసి ప్రభుత్వ సంక్షేమ పాలనను వివరిస్తున్న వైఎస్సార్ సీపీ పెనమలూరు ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్ - కంకిపాడు

గడ్డుకాలం.. గద్దెకష్టం

తూర్పులో టీడీపీకి ఎదురుగాలి

- ఎంపీ అభ్యర్థికి, గద్దె మధ్య కోల్డ్ వార్
- కొత్తగా పార్టీలో చేరిన వారి మధ్య రగిలిన ఆధిపత్య పోరు
- టీడీపీ సామాజికవర్గంలో కొంత మంది నేతలు మౌనవ్రతం
- అవినాష్ గెలుపు కోసం ఏకతాటిపైకి వైఎస్సార్ సీపీ శ్రేణులు



సాక్షి ప్రతినిధి, విజయవాడ: ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ తూర్పు నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహనరావుకు గడ్డుకాలం నడుస్తోంది. తన ఒంటెత్తు పోకడలతో తొలి నుంచి పార్టీకి పనిచేసిన టీడీపీ సీనియర్ నాయకులను దూరం చేసుకున్నారు. ఫలితంగా ఆయన ఎన్నికల ప్రచారానికి వెళ్తున్నా స్పందన అంతంత మాత్రమేనని ఆ పార్టీ నేతలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఆయన డ్రామాలకు 'తూర్పు' ప్రజలు తెరవేసేలా ఉన్నారనే భావనతో టీడీపీ నేతలు స్తబ్దుగా ఉన్నారు. ఇటీవల వైఎస్సార్ సీపీని వీడి టీడీపీలో చేరిన నాయకుడు కొన్ని రోజులు నియోజకవర్గంలో హడావుడి చేశారు. తాజాగా ఇటీవల మరో నేత టీడీపీలో చేరడంతో వైఎస్సార్ సీపీ నుంచి పార్టీలో చేరిన నేతకు ప్రాధాన్యం తగ్గింది. దీంతో ఆయన కినుక వహించి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఎన్నికల సమయంలో జిమ్మిక్కులు చేసే ఒక సారి ఎంపీగా, రెండు సార్లు ఎమ్మెల్యేగా గద్దె రామ్మోహన్ గెలిచారు. అయినా నియోజకవర్గానికి ఆయన చేసింది ఏమీ లేదనే భావన ప్రజల నుంచి వ్యక్తమవుతోంది. టీడీపీ సామాజికవర్గం ఓట్లతోనే గెలిచిన ఆయన.. సొంత ఇమేజ్‌తో గెలిచాననే కలరింగ్ ఇస్తుండటాన్ని వారు జీర్ణించుకోలేక పోతున్నారు.

నేరుగా కలిసే పరిస్థితి లేదు

గద్దె తీరులో అహంకారం కనిపిస్తోందని, నేరుగా కలిసే పరిస్థితి లేదని పలువురు టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. పీఏతో మాట్లాడి సరిపెట్టుకోవాల్సి వస్తోందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మంచితనమనే ముసుగు వేసుకున్న ఆయనలో రెండో కోణం ఉందని ప్రజలు పసిగట్టారు. దీంతో ఆయన గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. కాల్ మనీ, సెక్స్ రాకెట్ వంటి వ్యవహారాల్లో కీలక సూత్రధారి అని నియోజకవర్గ ప్రజలు విశ్వసిస్తున్నారు. కాల్‌మనీ, సెక్స్ రాకెట్ వ్యవహారాలు ఈ ఎన్నికల్లో ఆయన్ను మరింత కష్టాల్లోకి నెడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఎంపీ అభ్యర్థి విడిగా ప్రచారం

విజయవాడ టీడీపీ ఎంపీ అభ్యర్థికి, గద్దె రామ్మోహన్ మధ్య కోల్డ్‌వార్ నడుస్తోందని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. పైకి కలిసి ఉన్నట్లు నటిస్తున్నా లోపల కత్తులు దూసుకుంటున్నారు. గద్దెను నమ్ముకుంటే కష్టమనుకున్న ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని సొంతంగా ప్రచారం చేసుకుంటూ ఆయనతో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

అభివృద్ధిలో అవినాష్ మార్క్

టీడీపీ సామాజికవర్గం ప్రధానంగా నివసించే డివిజన్లలో కూడా వైఎస్సార్ సీపీ అభ్యర్థి దేవినేని అవినాష్ రూ.100 కోట్ల నిధులతో రోడ్లు వేయించారు. గద్దె రామ్మోహనరావు ఇంటి ముందు కూడా అవినాష్ రోడ్డు మంజూరు చేయించారు. పార్టీలకు అతీతంగా పనులు చేసే అవినాష్ వైపు ప్రజలు చూస్తుండటంతో గద్దెకు ఎటూ పాలుపోవడం లేదు. జిమ్మిక్కులతో నెట్టుకురాలేమనే సత్యాన్ని ఆలస్యంగా గుర్తించిన ఆయన ప్రస్తుతం ఎన్నికల్లో గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. దీనికితోడు రాష్ట్రంలో తిరిగి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తుందని, గద్దెకు ఓట్లు వేసినా మురిగిపోవడం ఖాయమనే భావనలో ప్రజలు ఉన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తాను చేశానని ప్రజలను మభ్యపెట్టబోయిన గద్దె పాచిక పారక బొక్కాబోర్లా పడ్డారు.

ప్రజలతో మమేకమైన అవినాష్

తూర్పు నియోజకవర్గ ప్రజలతో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ మమేకమయ్యారు. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి అవసరాలపై ఆరాతీస్తున్నారు. ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గాన్ని రూ.650 కోట్లతో అభివృద్ధి చేశారు. రూ.924 కోట్లతో నియోజకవర్గ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించారు. కృష్ణా నది వద్ద నిర్మించిన రిటైనింగ్ వాల్ కృష్ణలంక ప్రాంత ప్రజలకు రక్షణ కవచంగా నిలిచింది. దీని నిర్మాణానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రూ.400 కోట్లపైగా ఖర్చు చేసింది. అపరిష్కృతంగా ఉన్న ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ ద్వారా నాలుగు వేలకు పైగా కుటుంబాలకు లబ్ధి కలిగింది. నియోజకవర్గంలోని 32,211 మంది పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయించారు. తన తండ్రి పేరిట ఏర్పాటు చేసిన దేవినేని నెహ్రూ ట్రస్టు ద్వారా వేలాది మందికి ఆపన్న హస్తం అందించారు. నాలుగున్నరేళ్లుగా నిత్యం ప్రజల మధ్యే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏకతాటిపైకి వచ్చారు. దేవినేని అవినాష్ విజయానికి సమష్టిగా కృషి చేస్తున్నారు. ఈ పరిణామాలు అన్నీ అవినాష్ గెలుపునకు సంకేతాలని నియోజకవర్గ ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

నిష్పక్షపాతంగా పోలింగ్ నిర్వహించాలి



పీఓ, ఏపీఓల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

- మాక్ పోలింగ్ నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి
- పీఓ, ఏపీఓల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రిసైడింగ్ ఆఫీసర్లు (పీఓలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు(ఏపీఓలు) అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సూచించారు. ఎన్నికల నిర్వహణలో పీఓ, ఏపీఓల పాత్ర కీలకమని, ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. విజయవాడ పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విజయవాడ సెంట్రల్, లయోలా కళాశాలలో తూర్పు నియోజకవర్గానికి సంబంధించి పీఓ, ఏపీఓల శిక్షణ కార్యక్రమం శనివారం జరిగింది. అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు (ఏఎల్ఎంటీ) ద్వారా జరుగుతున్న రెండో దశ శిక్షణను కలెక్టర్ ఢిల్లీరావు ప్రత్యక్షంగా పరిశీలించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్, వీడియోల ప్రదర్శన ద్వారా వివిధ అంశాలపై ట్రైనర్లు శిక్షణ ఇస్తున్న తీరును పరిశీలించారు. పోలింగ్‌కు ముందు రోజు, పోలింగ్ కేంద్రానికి వెళ్లిన తర్వాత నిర్వహించాల్సిన విధులను వివరించారు. వివిధ అంశాలపై పీఓలు, ఏపీఓల అవగాహన స్థాయిని కలెక్టర్ ఢిల్లీరావు పరీక్షించారు. పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురయ్యేందుకు అవకాశం ఉంది? వాటిని అప్పటికప్పుడు ఎలా అధిగమించాలి అనే అంశాలపై మార్గనిర్దేశం చేశారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్‌ల నిర్వహణకు సంబంధించిన అంశాలను స్వయంగా క్షుణ్ణంగా వివరించారు. విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గం, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి రెండు బ్యాలెట్ యూనిట్లు వినియోగించాల్సి ఉన్నందున ప్రత్యేకంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ.. మాక్ పోల్ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్‌కు 90 నిమిషాల ముందు నిర్వహించాల్సిన మాక్‌పోల్, మాక్‌పోల్ స్లిప్స్ సీలింగ్, ఉదయం ఏడు గంటలకు ప్రారంభమయ్యే పోలింగ్, టెండర్డ్ ఓట్, చాలెంజ్డ్ ఓట్, పీఓ డైరీ, పీఓ రిపోర్ట్, రిసీవింగ్ సెంటర్‌లో అందించాల్సినవి.. ఇలా వివిధ అంశాలపై సమగ్రంగా వివరించారు. పీఓ, ఏపీఓలు నిర్వహించాల్సిన వివిధ ఫారాలు, రిజిస్టర్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎలాంటి పొరపాట్లకూ తావులేకుండా పోలింగ్ విధులను విజయవంతంగా పూర్తిచేసేందుకు అవసరమైన అవగాహన పెంపొందించుకునేందుకు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు సూచించారు.

సజావుగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుంటున్న ఉద్యోగులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. తొలి రోజు ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సజావుగా వినియోగించుకున్నారని పేర్కొన్నారు. నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కేంద్రీకృత ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఉద్యోగులు శనివారం పోస్టల్ ఓటు వేశారు. కలెక్టర్ ఈ సెంటర్‌ను పరిశీలించి ఎన్నికల అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న 23 వేల మంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. జిల్లాలో ఉద్యోగం చేస్తూ ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఓటు హక్కు ఉన్న నియోజకర్గానికి సంబంధించిన ఆర్వో వద్ద ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఆది, సోమవారాల్లో ఓటు వేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో విధులు నిర్వర్తిస్తూ ఇతర జిల్లాలో ఓటు హక్కు ఉన్నవారికి సంబంధిత జిల్లా ఎన్నికల అధికారుల ద్వారా పోస్టల్ బ్యాలెట్‌ను సమీకరించి, నగరంలోని కేంద్రీకృత ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు వేసేలా ఏర్పాటు చేశామని వివరించారు. ఓపీఓలు, ఇతర ఎన్నికల సిబ్బంది తాము నివసించే నియోజకవర్గంలోని ఫెసిలిటేషన్ సెంటర్‌లోనే ఓటు వేయొచ్చని సూచించారు. డీఆర్వో వి.శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, గ్రామ/వార్డు సచివాలయాల జిల్లా సమన్వయ అధికారి అనూరాధ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ డి.వెంకటరమణ, డీఈఓ యు.వి.సుబ్బారావు, కలెక్టరేట్ పరిపాలనా అధికారి సీహెచ్.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి మాల మహానాడు మద్దతు

మధురానగర్(విజయవాడసెంట్రల్): సామాజిక న్యాయం పాటిస్తూ, అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ఫ్రాన్సిస్ రాజు తెలిపారు. గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. 500 జనాభా కలిగిన ప్రతి దళితవాడలను ప్రత్యేక పంచాయతీగా గుర్తిస్తామని మేనిఫెస్టోలో పెట్టిన దళిత పక్షపాతి వైఎస్ జగన్‌కు దళితులందరూ మద్దతుగా నిలవాలని సూచించారు. వైఎస్ జగన్‌ను తిరిగి సీఎం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజా దర్శకుడు దాసరి నారాయణరావు



పురస్కార గ్రహీతలతో విజయలక్ష్మి, బలరామకృష్ణ మూర్తి తదితరులు

విజయవాడ కల్చరల్: దాసరి నారాయణరావు ప్రజాదర్శకుడని ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొప్పరపు బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. మహానటి సావిత్రి సాహిత్య సాంస్కృతిక కళాపీఠం, సాంస్కృతిక సేవా సంఘం ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో దర్శకుడు దాసరి నారాయణరావు జయంతి, దాసరి కళారత్న, జీవన సాఫల్య పురస్కారాల ప్రదానం శనివారం జరిగాయి. కళా రంగానికి చెందిన కొమ్మినేని రత్నకుమారి, రోజా ప్రసన్నత, ఉమా బలరాం, రాబర్ట్ సునీల్, శిల్ప, సుశీల్‌కు దాసరి నారాయణరావు జీవన సాఫల్య పురస్కారాలు, ఎం.ఎస్.ఎన్.రావు, డాక్టర్ ఎం.ప్రభాకర్, బడుగు నాగేశ్వరరావు, చందు ఆంజనేయులు, కనక రాజబాబు, పి.చెన్నయ్య, ప్రతాప్‌కుమార్, కడలి సత్యనారాయణ, నడికుదురు సుజాతకు దాసరి కళారత్న పురస్కారాలు ప్రదానం చేశారు. కళాపీఠం వ్యవస్థాపకురాలు పరుచూరి విజయలక్ష్మి , ప్రసూన రామన్, హైకోర్ట్ న్యాయవాది వరప్రసాద్, సినీ నిర్మాత కల్యాణ్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ, జనసేన నాయకులు



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): స్థానిక 60, 64 డివిజన్లకు చెందిన 150 మంది టీడీపీ, జనసేన పార్టీ నాయకులు శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు. సింగ్‌నగర్ ఆంధ్రప్రభకాలనీలోని వైఎస్సార్ సీపీ సెంట్రల్ కార్యాలయంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లాలు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఆర్‌కే ఆధ్వర్యంలో 64వ డివిజన్ జనసేన జనరల్ సెక్రటరీ బన్నీ నాయుడు, 50 కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో చేరారు. వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షేక్ కాజా, కోఆప్షన్ సభ్యులు అలీమ్, నందెపు జగదీష్, యరగోర్ల శ్రీరాములు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లన్నీ రద్దే

ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకరరావు

గన్నవరం: కేంద్రంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్లను పూర్తిగా రద్దు చేస్తుందని ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకరరావు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్లను కాపాడుకునేందుకు రానున్న ఎన్నికల్లో బీజేపీతో పాటు ఆ పార్టీతో పొత్తులు పెట్టుకున్న టీడీపీ, జనసేనలను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కృష్ణాజిల్లా గన్నవరంలోని రోటరీ ఆడిటోరియంలో శనివారం దళితుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూపూడి సమక్షంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్), మాల మహానాడు నేతలు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్‌రావులకు సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం జూపూడి మాట్లాడుతూ.. దళితులను సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ముందుకు నడిపించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి చేకూర్చడంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచారని తెలిపారు. కానీ 14 ఏళ్లు సీఎంగా చేశానని చెప్పుకుంటున్న చంద్రబాబు దళితులకు చేసిందేమి లేదన్నారు. చంద్రబాబు పచ్చి అవకాశవాదని, 2019 ఎన్నికల ముందు బీజేపీ, మోదీని బూతులు తిట్టి మళ్లీ వారితోనే చేతులు కలిపారని దుయ్యబట్టారు. పవన్‌కల్యాణ్ మాత్రం కేవలం చంద్రబాబును సీఎం చేయడానికే జనసేన పార్టీ పెట్టారని విమర్శించారు.



వంశీమోహన్, సింహాద్రికి మద్దతు తెలుపుతున్న ఎమ్మార్పీఎస్, మాల మహానాడు నేతలు

వంశీ సేవలు ప్రశంసనీయం..

నియోజకవర్గ ప్రజలకు గత 18 ఏళ్లుగా వంశీమోహన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని జూపూడి అన్నారు. అంబేడ్కర్ భావజాలం కలిగిన వంశీ ఎప్పుడు పేదల పక్షాన నిలుస్తారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వంశీమోహన్ విజయానికి మాల, మాదిగలందరూ కలిసికట్టుగా పనిచేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసి జయప్రకాష్ కెనడి, మాల మహానాడు రాష్ట్ర నాయకులు మెండెం రాంబాబు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచేటి మురళీ, జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్‌రాణి, వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగరాజకుమారి, కేసరపల్లి సర్పంచి చేబ్రోలు లక్ష్మీమౌనిక, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఫెసిలిటేషన్ సెంటర్ పరిశీలన



గన్నవరం: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం కల్పించిన పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. స్థానిక జెడ్పీ బాలురోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను శనివారం ఆయన పరిశీలించారు. పోస్టల్ ఓటింగ్ కోసం అధికారులు చేసిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. పార్లమెంట్, అసెంబ్లీలకు వేర్వేరుగా ఓటింగ్ కంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జేసీ గీతాంజలిశర్మ వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఇన్‌వ్యాలిడ్ కాకుండా ఉద్యోగులు జాగ్రత్తలు తీసుకునే విధంగా సూచనల బోర్డులు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ విధులు కేటాయించిన ప్రొసైడింగ్ ఆఫీసర్లు, సహాయ ప్రొసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 5న ఓపీఓలకు, 6న పోలీస్ సిబ్బందికి, ఎసెన్షియల్ సర్వీసెస్, డ్రైవర్లు, వీడియోగ్రాఫర్లు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం ఈ సెంటర్లను వినియోగించుకోవాలని కోరారు. ఏపీఓ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూటమికి పగ్గాలిస్తే రిజర్వేషన్లకు ముప్పు

కంకిపాడు: కూటమి మాటలు నమ్మి పగ్గాలు అప్పగిస్తే అన్ని వర్గాల రిజర్వేషన్లకూ ముప్పు వాటిల్లుతుందని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిషప్ జాన్ బెన్నీ లింగం అన్నారు. కృష్ణాజిల్లా కంకిపాడు మండలంలోని నెప్పల్లి, చలివేంద్రపాలెం గ్రామాల్లో మంత్రి జోగి రమేష్‌తో కలిసి శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెన్నీ లింగం విలేకరులతో మాట్లాడుతూ దేశంలో బీజేపీకి 400 సీట్లు పైబడి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, క్రిస్టియన్ మైనార్టీ, ముస్లిం మైనార్టీల రిజర్వేషన్‌లను తొలగించి వారిపై ఉక్కుపాదం మోపటం ఖాయమన్నారు. రాష్ట్రంలో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా జతకట్టాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను రావణకాష్టం చేసేందుకు కూటమి కుట్రపన్నుతున్నాయన్నారు. హిందూ, క్రిస్టియన్, ముస్లిం వర్గాల మధ్య చిచ్చు రగిల్చి అణచివేయాలని చూస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు విజయాన్ని అందించి సంక్షేమ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రాణం తీసిన క్రికెట్ బెట్టింగ్

కృష్ణలంక(విజయవాడతూర్పు): క్రికెట్ బెట్టింగ్‌లకు బానిసైన వ్యక్తి అప్పులపాలవడంతో ఒత్తిడి తట్టుకోలేక ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని రాణిగారితోటలో శనివారం జరిగింది. సేకరించిన వివరాల మేరకు రాణిగారితోట, మాదంశెట్టి సీతయ్య వీధిలో మేకల చంద్రశేఖర్ అలియాస్ చందు(30) కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఈయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అతను తన తండ్రి మేకల సత్యనారాయణతో కలిసి నక్కలరోడ్డులో ఎస్ఎస్‌వీ ఫార్మాలో డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత కొంతకాలంగా అతను క్రికెట్ బెట్టింగ్‌లకు వ్యసనపరుడై బానిసగా మారాడు. అప్పుచేసి మరీ క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడ్డాడు. క్రికెట్ బుకీల నుంచి బెదిరింపులు రావడంతో పాటు అప్పుల ఒత్తిళ్లు పెరిగాయి. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం ఫార్మా వద్దకు వెళ్లి తండ్రిని డబ్బులు ఇవ్వమని గొడవపడ్డాడు. ఈ విషయం అతని తల్లి దుర్గాదేవికి తెలియడంతో మందలించింది. శనివారం మధ్యాహ్నం 1 గంటల సమయంలో ఆమె భోజనం చేయమని పిలవడానికి పై అంతస్తులో ఉన్న అతని వద్దకు వెళ్లింది. అక్కడ రూమ్‌లోని ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. చుట్టుపక్కల వారి సహాయంతో కిందకు దించి అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాల సేకరించారు. మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

గుణదల(విజయవాడ తూర్పు): ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గిరిపురంలో జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టీకేటి ఇస్సాక్ (23) బందర్ రోడ్డు పీవీపీ మాల్ సమీపంలోని ఒక ఇంటర్‌నెట్ సెంటర్‌లో పనిచేస్తుంటాడు. తండ్రి అనారోగ్యంతో కొన్నేళ్ల క్రితం చనిపోయాడు. చేస్తున్న ఉద్యోగంలో సరిపడా జీతం రాకపోవడంతో గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలో తన అవసరాల నిమిత్తం ఆన్‌లైన్ యాప్ ద్వారా లోన్ తీసుకున్నాడు. సకాలంలో లోన్ చెల్లించకపోవడంతో బ్యాంక్ నుంచి ఒత్తిడి పెరిగింది. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన ఇస్సాక్ శుక్రవారం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లి తోబుట్టువులు ఎంత కొట్టినా తలుపుతీయకపోవడంతో అనుమానం వచ్చి కిటికీ నుంచి చూస్తే ఉరికి వేళాడుతూ కన్పించాడు. దీంతో మాచవరం పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని కుంటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106)
5-9-76, 2వ మరియు 3వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, ఎస్‌బిఐ అమరావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500 001. ఇ-మెయిల్ : team1samb.sec@sbi.co.in

అధీకృత అధికారి : శ్రీ కె.వి.మల్లిక్, ఇ-మెయిల్ ఐడి: team1samb.sec@sbi.co.in, మొబైల్ నం. 7997211609

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద చర మరియు స్థిర ఆస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన

వీరికి: (1) శ్రీ పాలేటి నాగేశ్వర రావు, తండ్రి శ్రీ పి.కృష్ణ మూర్తి, (2) శ్రీ పాలేటి కృష్ణ మూర్తి చౌదరి, తండ్రి శ్రీ పి.నాగేశ్వర రావు, (3) శ్రీమతి పాలేటి పద్మజ, భర్త శ్రీ పాలేటి నాగేశ్వర రావు, (4) శ్రీమతి పాలేటి కృష్ణ సింధూర, తండ్రి శ్రీ పి.నాగేశ్వర రావు, R/o. ఫ్లాట్ నం. 504, గిరిశిఖర ఎన్‌క్లేవ్, హిల్‌టాప్ కాలనీ, ఎర్రమంజిల్, ఖైరతాబాద్, హైదరాబాద్-500082, (క్ర.సం. 1 నుండి 4వరకు చిరునామాలు కలిపి పైన తెలియజేయబడినవి) (5) శ్రీ చుక్కపల్లి శివ రామ పుల్లయ్య, తండ్రి శ్రీ సిహెచ్.రాఘవయ్య, (6) శ్రీ చుక్కపల్లి రఘునాథ్ బాబు, తండ్రి శ్రీ సిహెచ్.శివ రామ పుల్లయ్య R/o. డోర్ నం. 7-5-27, చదలవాడ కృష్ణయ్య స్ట్రీట్, గంగానమ్మ స్ట్రీట్ దగ్గర, తెనాలి, గుంటూరు జిల్లా-522201, ఆం.ప్ర, (క్ర.సం. 5 మరియు 6 చిరునామాలు కలిపి పైన తెలియజేయబడినవి), (7) శ్రీమతి కొన్నిధార భారతి సుధ, భర్త స్వర్గీయ శ్రీ కె.రమేష్ బాబు, (8) శ్రీమతి కొన్నిధార లోహిత కృష్ణ, తండ్రి స్వర్గీయ శ్రీ కె.రమేష్ బాబు R/o. ఫ్లాట్ నం. 410, గిరిశిఖర ఎన్‌క్లేవ్, హిల్‌టాప్ కాలనీ, ఎర్రమంజిల్, హైదరాబాద్-500082, (క్ర.సం. 7 మరియు 8 చిరునామాలు కలిపి పైన తెలియజేయబడినవి),

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106), 5-9-76, 2వ మరియు 3వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, ఎస్‌బిఐ అమరావతి ఎల్‌హెచ్‌ఓ ఎదురుగా, ఛాపెల్‌రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్ - 500 001, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/ లాంఛనప్రాయంగా స్వాధీనతలోకి తీసుకోబడినవని, అవి దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకునేందుకు 23.05.2024న "ఎక్కడ ఎలా ఉన్నవి", "అక్కడ ఆ విధంగానే" "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అదే స్థితిలో" విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు గ్యారంటార్(లు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

కంపెనీ, రుణగ్రహీతలు మరియు గ్యారంటార్ల యొక్క సమాన చార్జ్, ఉమ్మడి, విడివిడిగా మరియు ఇండిపెండెంట్ చార్జ్ క్రింద తనఖాపెట్టిన సెక్యూరిటీల పైన లయబిలిటీలు/ బకాయి మొత్తాలు తెలియజేసే పట్టిక:

క్ర. సం.	బ్యాంక్ పేరు	15.06.2022 నాటికి బకాయి మొత్తం	15.06.2022 వరకు జమ అయిన వడ్డీ	పూర్తి బకాయి మొత్తం
1	స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	27,37,78,611.88	14,41,21,594.12	41,79,00,206.00
2	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	19,73,74,943.00	7,40,46,206.00	27,14,21,149.00
3	ఇండియన్ బ్యాంక్	14,88,98,381.76	8,12,32,322.92	23,01,30,704.68
			పూర్తి మొత్తం	91,94,52,059.68

రుణగ్రహీత మెసర్స్ సింధూర పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇంతకుముందు మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్), మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పాలేటి నాగేశ్వరరావు నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తం 3 కన్సార్షియం బ్యాంకుల మొత్తం బకాయిలు కలిపి 15.06.2022 నాటికి రూ.91,94,52,059.68 (తొంభై ఒక్క కోట్ల తొంభై నాలుగు లక్షల యాభై రెండు వేల యాభై తొమ్మిది రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే) + 16.06.2022 నుండి వర్తింపుతో కాంట్రాక్చువల్ రేటు వంతున దానిపై వడ్డీ మరియు ఖర్చులు + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవి (రుణగ్రహీత / గ్యారంటార్లు, కంపెనీచే చెల్లించబడిన మొత్తం మరియు డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఆస్తుల వేలం అమ్మకం ద్వారా ఏదైనా మొత్తం రాబట్టుకోబడితే ఆ మొత్తం తగ్గించి)

రిజర్వు ధర, ఆస్తి వేలం తేది మరియు సమయం దిగువ తెలియజేయబడినవి :

అమ్మకానికి ఉంచిన ఆస్తుల వివరణ : ఆస్తి నం.1 : (IBAPI Site Asset ID No.SBIN000410617) ఆం.ప్ర, ప.గో జిల్లా, ద్వారకా తిరుమల మండలం, గున్నంపల్లి గ్రామం వద్ద గల భూమి: SRO వద్ద నమోదైన, మెసర్స్ శ్రీమతి పాలేటి పద్మజ భర్త శ్రీ పాలేటి నాగేశ్వరరావుకు స్వంతమైన స్థిరాస్తి: ప.గో.జిల్లా, సబ్ రిజిస్ట్రార్ భీమడోలు వద్ద నమోదైన ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, ద్వారకా తిరుమల మండలం, గున్నంపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల ఆర్.ఎస్.నం.239/4ఎ లోని ఎ.5.34 సెంట్లలో నుండి ఎ.1.92 సెంట్ల దక్షిణం వైపు, ఎ.0.50 సెంట్లు (0.202 హెక్టార్లు) విస్తీర్ణం గల భూమి యావత్తు సరిహద్దులు: డాక్యుమెంట్ నం.69/2012, తేది: 04.01.2012 ప్రకారం: తూర్పు: శ్రీ గారపాటి సూర్యారావు భూమి మరియు ఇతరుల ఆర్.ఎస్.నం.239/6ఎ, దక్షిణం: మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ భూమి.ఆర్.ఎస్.నం.239/4బి, పశ్చిమం: గారపాటి చంద్రారావు భూమి, ఉత్తరం: మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ భూమి.ఆర్.ఎస్.నం.239/4ఎ.

రిజర్వు ధర: రూ. 40,00,000/-, బయానా: రూ. 4,00,000/-, వేలం తేది: 23.05.2024
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

బయానా చెల్లింపు మరియు బిడ్ దరఖాస్తు దాఖలు చేయుటకు చివరి తేది : కాగోరు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుట కోసం ఇండియన్ బ్యాంక్స్ ఆక్షన్ ప్రాపర్టీస్ ఇన్ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ (https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp) వద్ద తమంతట తాము నమోదు కావలెను. బిడ్డర్ల రిజిస్ట్రేషన్‌కు కనీసం 3 పని రోజులు తీసుకుంటుంది కాబట్టి బిడ్డర్లు వేలం తేదీకి తగినంత ముందుగా నమోదు చేసుకోవలెను. కాగోరు బిడ్డరు తమ బ్యాంకు అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లోని IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్‌ను దాఖలు చేయవలెను.

తనిఖీ మరియు అమ్మకం యొక్క ఏవేని స్పష్టీకరణల కోసం కాగోరు బిడ్డర్లు బ్యాంక్ ఆమోదిత రిజొల్యూషన్ ఏజెంట్ శ్రీ వి.ఎస్.వి.సత్యనారాయణ, మెసర్స్ రఘు అసోసియేట్స్, హైదరాబాద్, ఫోన్ : 8885552284, మొబైల్ : 9440836500 వారిని సంప్రదించవచ్చును మరియు అధీకృత అధికారి, శ్రీ కె.వి.మల్లిక్, చీఫ్ మేనేజర్, SAMB, సికింద్రాబాద్, మొబైల్ నం. 7997211609 వారిని కూడా సంప్రదించవచ్చును.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (a) www.sbi.co.in, (b) https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp, (c) https://ibapi.in లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి.

తేది : 29.04.2024, ప్రదేశం : హైదరాబాద్ — అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106)
5-9-76, 2వ మరియు 3వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, ఎస్‌బిఐ అమరావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500 001. ఇ-మెయిల్ : team1samb.sec@sbi.co.in

అధీకృత అధికారి : శ్రీ కె.వి.మల్లిక్, ఇ-మెయిల్ ఐడి: team1samb.sec@sbi.co.in, మొబైల్ నం. 7997211609

స్థిరాస్తుల కోసం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) తో చదువబడే విధంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

To: (1) మెసర్స్ కరుటూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించు సస్పెండ్ అయిన మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ అమిత్ హృదయ్‌నాథ్ చతుర్వేది, 23-16-44, జై గోపాల్ భవన్, హరిపురం, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, (ఆం.ప్ర), పిన్: 533105, (2) మేనేజింగ్ డైరెక్టర్ (సస్పెండ్ అయిన వారు) శ్రీ అమిత్ హృదయ్‌నాథ్ చతుర్వేది, మెసర్స్ కరుటూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, 23-16-44, జై గోపాల్ భవన్, హరిపురం, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, (ఆం.ప్ర), పిన్: 533105, (3) మెసర్స్ కరుటూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యాక్టరీ: సర్వే నం.152, 177, దాచెర్ల, ఐ.పంగిడి పంచాయతీ, పోస్ట్‌బాక్స్ నం.18, కొవ్వూరు మండలం, ప.గో.జిల్లా, ఆం.ప్ర.- 534342, (4) మెసర్స్ కరుటూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నం.140-బి, డి.నం.23-16-44, 'జై గోపాల్ భవన్', లలితానగర్, హరిపురం, రాజమండ్రి, (ఆం.ప్ర), పిన్:533105, (5) శ్రీ అమిత్ హృదయ్‌నాథ్ చతుర్వేది తండ్రి శ్రీ హృదయ్‌నాథ్ చతుర్వేది, డి.నం.23-16-44, హరిపురం, జైగోపాల్ భవన్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా (ఆం.ప్ర).- 533105, (6) శ్రీమతి రుచిత చతుర్వేది, భర్త శ్రీ అమిత్ చతుర్వేది, డి.నం.23-16-44, హరిపురం, జై గోపాల్ భవన్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా (ఆం.ప్ర).- 533105

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ ఛార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106), 5-9-76, 2వ & 3వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, SBI అమరావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్ - 500001 సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే నిర్మాణాత్మకంగా/ లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకోబడినవని, రుణగ్రహీత మెసర్స్ కరుటూరి సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ అమిత్ హృదయ్‌నాథ్ చతుర్వేది నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం 30-09-2023 నాటికి రూ.69,11,49,264.18 (అరవైతొమ్మిది కోట్ల పదకొండు లక్షల నలభైతొమ్మిది వేల రెండువందల అరవైనాలుగు రూపాయల పద్దెనిమిది పైసలు మాత్రమే) + 01-10-2023 నుండి వర్తింపుతో కాంట్రాక్చువల్ రేటు వంతున దానిపై వడ్డీ మరియు ఖర్చులు + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు (డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత రుణగ్రహీత/ గ్యారంటార్లు/ వేలం బిడ్డర్లు కంపెనీచే చెల్లించబడిన మరియు ఆస్తుల వేలం అమ్మకం ద్వారా రాబట్టుకోబడిన ఏదేని మొత్తం ఇదివరకే లెక్కలోకి తీసుకోబడినవి) మరియు వ్యయాలతో పాటు తనఖాపెట్టబడిన సెక్యూరిటీలకు సంబంధించి మొత్తం బకాయిలు/ రుణ బకాయిలు/ చెల్లించవలసిన మొత్తాలను రాబట్టుకునేందుకు సదరు ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికన 21-05-2024న విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

దిగువ తెలిపిన ప్రతీ ఆస్తి కోసం రిజర్వు ధర, వేలం తేది మరియు సమయం:

అమ్మకానికి ఉంచబడిన స్థిరాస్తుల వివరణ: ఆస్తి నం.1: (IBAPI సైట్ ఆస్తి ఐడి - SBIN3000410603) తూర్పు గోదావరి జిల్లా (ఆం.ప్ర.), రాజమండ్రి, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లలితానగర్, హరిపురం వద్దగల వార్డు నం.10, R.S.No. 34 లోని డోర్ నం.23-16-44తో ఫ్లాట్ నం.140-B, TP No.24/72 కలిగిన రెండు భాగాలు కలిగిన (పార్ట్-ఎ 250 చ.గ. లేదా 209.02 చ.మీ. మరియు పార్ట్-బి 350 చ.గ. లేదా 292.63 చ.మీ.) 600 చ.గ.ల విస్తీర్ణంలో శ్రీ అమిత్ చతుర్వేది తండ్రి స్వర్గీయ శ్రీ హృదయ్‌నాథ్ చతుర్వేదికి చెందిన నివాస ఆస్తి (గ్రౌండ్‌ఫ్లోర్ + ఒకటవ అంతస్తు) యావత్తు మరియు సరిహద్దులు: పార్ట్-ఎ: 250 చ.గ. సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నం.140-ఎ కు చెందిన సైట్ (56'.3"). దక్షిణం: కొనుగోలుదారుకు చెందిన సైట్ (40'.0"). పశ్చిమం: ఫ్లాట్ నం.141 కు చెందిన సైట్ (40'.0"). ఉత్తరం: కో-ఆపరేటివ్ మార్కెటింగ్ యార్డ్ (56'.3"). పార్ట్-బి: 350 చ.గ. సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నం.140-ఎ కు చెందిన సైట్ (78'.9"). దక్షిణం: రోడ్ (40'.0"). పశ్చిమం: ఫ్లాట్ నం.141 కు చెందిన సైట్ (78'.9"). ఉత్తరం: విక్రయదారుకు చెందిన ఈ ఫ్లాట్‌లో మిగతా సైట్ (పార్ట్-1) (40')

(డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఆఫీసర్, రాజమండ్రి వద్ద నమోదైన స్వర్గీయ శ్రీ హృదయ్‌నాథ్ చతుర్వేది, రిజిస్టర్డ్ విల్ డీడ్ నం.179/2008 తేది: 04-06-2008 ప్రకారం డాక్యుమెంట్ నం.2235/91 తేది: 08-04-1991 మరియు 7092/90 తేది: 05-10-1990).

ఇ-వేలం తేది, సమయం: 21-05-2024 ఉ.11:00 గం. నుండి సా.04:00 గం.
రిజర్వు ధర: రూ.2,65,00,000/-, బయానా: రూ.26,50,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

ఆస్తి నం.2: (IBAPI సైట్ ఆస్తి ఐడి - SBIN3000410604) (ఎ) తూర్పు గోదావరి జిల్లా (ఆం.ప్ర.), రాజమండ్రి, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లలితానగర్, హరిపురం వద్ద గల డోర్ నం.23-16-1/1 తో R.S.No. 34, T.P.No. 20/53 లో ఫ్లాట్ నం.129 మరియు 130 కలిగిన 240 చ.గ. లేదా 200.66 చ.మీ. విస్తీర్ణంలో శ్రీ అమిత్ చతుర్వేది తండ్రి స్వర్గీయ శ్రీ హృదయ్‌నాథ్ చతుర్వేదికి చెందిన నివాస ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు: తూర్పు: C.T.R.I. కు చెందిన ఆస్తి (27'.0"), దక్షిణం: విక్రయదారుని తల్లి ఆస్తి (80'.0"), పశ్చిమం: రోడ్ (27'.0"), ఉత్తరం: విక్రయదారుని మిగిలిన ఆస్తి (80'.0"). (డాక్యుమెంట్ నం.2442/2011 తేది: 28-04-2011 మరియు D.R.O. రాజమండ్రి వద్ద నమోదు కాబడినది).

(బి) తూర్పు గోదావరి జిల్లా (ఆం.ప్ర.), రాజమండ్రి, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లలితానగర్, హరిపురం వద్దగల డోర్ నం.23-16-1/1, R.S.No. 34 లో ఫ్లాట్ నం.129 మరియు 130 కలిగిన 353.33 చ.గ. లేదా 295.41 చ.మీ. విస్తీర్ణంతో శ్రీమతి రుచిత చతుర్వేది భర్త శ్రీ అమిత్ చతుర్వేదికి చెందిన నివాస ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు: తూర్పు: C.T.R.I. కు చెందిన ఆస్తి (39'.6"), దక్షిణం: శ్రీ అమిత్ చతుర్వేదికి చెందిన ఆస్తి (80'.0"), పశ్చిమం: రోడ్ (40'.0"), ఉత్తరం: రోడ్ (80'.0")

(డాక్యుమెంట్ నం. 2496/2012 తేది: 23-04-2012 మరియు D.R.O. రాజమండ్రి వద్ద నమోదు కాబడినది).

ఇ-వేలం తేది, సమయం: 21-05-2024 ఉ.11:00 గం. నుండి సా.04:00 గం.
రిజర్వు ధర: రూ.2,63,00,000/-, బయానా: రూ.26,30,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

బయానా చెల్లింపు మరియు బిడ్ దరఖాస్తు దాఖలుకు చివరి తేది: కాగోరు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు ఇండియన్ బ్యాంక్స్ ఆక్షన్ ప్రాపర్టీస్ ఇన్ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ (https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp) లో తమంతట తాము నమోదు చేసుకోవలెను. బిడ్డర్ల రిజిస్ట్రేషన్ కనీసం మూడు పనిదినములు పడుతుంది కనుక వేలం తేదీకి తగినంత ముందుగా బిడ్డర్లు తమంతట తాము నమోదు చేసుకోవలెను. కాగోరు బిడ్డరు తమ బ్యాంకు అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లోని IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్ దాఖలు చేయవలెను.

తనిఖీ, అమ్మకం యొక్క ఏవేని స్పష్టీకరణల కోసం కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారి శ్రీ కె.వి. మల్లిక్, మొబైల్ నం.7997211609 వారిని సంప్రదించవచ్చును. బిడ్డర్లు బ్యాంక్ ఆమోదిత రిజల్యూషన్ ఏజెంట్ మెసర్స్ రఘు అసోసియేట్స్, హైదరాబాద్, 9440836500, 8885552284 వారిని కూడా సంప్రదించవచ్చును.

గమనిక: ఇ-వేలం తేదీలోగా బకాయిలు పూర్తిగా తిరిగి చెల్లించకపోతే పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/ గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (a) www.sbi.co.in (b) https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp (c) https://ibapi.in లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి.

తేది: 26-04-2024, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పటమట(విజయవాడతూర్పు): మొఘల్రాజపురం సెక్షన్, లబ్బీపేట విద్యుత్ ఉపకేంద్రం 11 కె.వి. టిక్కిల్ రోడ్ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు, నిర్వహణ నిమిత్తం ఆదివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆపరేషనల్ ఇంజినీర్ సుధాకర్ తెలిపారు. నందమూరి రోడ్డు, బందర్ రోడ్డు, కృష్ణనగర్, కామినేని వారి వీధి, టిక్కిల్ రోడ్డు, హోటల్ డి.వి.మానర్ ఏరియా తదితర ప్రాంతాల్లో సరఫరా నిలిపి వేస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

మద్యం దుకాణాల్లో తనిఖీలు



పటమట(విజయవాడతూర్పు): ఎన్టీఆర్ జిల్లాలోని మద్యం దుకాణాలు, బారుల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేశారు. శనివారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ డి.చంద్రశేఖరరెడ్డి వివిధ బార్లు, మద్యం దుకాణాలు, వాక్ ఇన్స్టోర్‌లోని స్టాక్ వివరాలు, ఇండెంట్‌లు, బార్లు పాటించాల్సిన నియమాలను అమలు చేస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. అంతకు ముందు బార్లలోని మద్యం బాటిళ్ల శాంపిళ్లను సేకరించారు. తనిఖీల్లో ఆయన వెంట సీఐ వెంకట కృష్ణమూర్తి, ఎస్‌వీ రమేష్, ఎస్ఐ వాసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఫార్మసీ విద్యార్థులు ఇండస్ట్రీ సందర్శన



లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యార్థి దశలోనే మందుల తయారీ ప్రక్రియపై అవగాహన పెంచుకునేందుకు సిద్ధార్థ ఫార్మసీ విద్యార్థులు శనివారం ఇండస్ట్రియల్ విజిట్ చేశారు. అందులో భాగంగా సూరంపల్లిలోని ఏపీటీ ఫార్ములేషన్స్ కంపెనీని సందర్శించి మందులు, క్యాప్సూల్స్ వంటి వివిధ డోసేజ్ ఫామ్స్ తయారీలో ఉపయోగించే పరికరాలు, పాటించే విధానాలను తెలుసుకున్నారు. తయారైన మందుల నాణ్యతను పరీక్షించే పద్ధతులను నిపుణులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది టి.శారదా మృణాళిని, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

13వ డివిజన్‌లో జోరుగా ఎన్నికల ప్రచారం



పటమట(విజయవాడతూర్పు): ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల కుటుంబ సభ్యులు శనివారం పటమట 13వ డివిజన్‌లో పర్యటించి స్థానికులను ఓట్లు అభ్యర్థించారు. పటమట 13వ డివిజన్‌లోని కొండిన్య వీధి, మేయర్ టి.వెంకటేశ్వరరావు వీధిలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ సోదరి దేవినేని క్రాంతి, విజయవాడ లోక్‌సభ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని) కుమార్తె కేశినేని హైమాలు ప్రచారం చేశారు. కార్యక్రమంలో 13వ డివిజన్ ఇన్‌చార్జి రామాయణపు శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): పశ్చిమ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ శనివారం ప్రారంభమైంది. సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో పశ్చిమ నియోజకజవర్గం దరఖాస్తు చేసుకున్న పోలింగ్ సిబ్బందికి సంబంధించి వివిధ అధికారులకు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ శనివారం ప్రారంభమైంది. పాతబస్తీలోని కేబీఎన్ కళాశాల ఆవరణలో ఈ పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు వివిధ విభాగాల వారీగా ఆ తేదీల్లో ఓటింగ్ అవకాశాన్ని కల్పించారు. పలువురు ఎలక్షన్ సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు. మరో రెండు రోజుల పాటు ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌కు విచ్చేసి తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్



20వ డివిజన్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న దేవినేని అవినాష్, నాయకులు



మహిళ సమస్యలు తెలుసుకుంటున్న అవినాష్

కృష్ణలంక(విజయవాడతూర్పు): రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ అన్నారు. కృష్ణలంక, 20వ డివిజన్‌లోని రణధీర్‌నగర్ కరకట్ట ప్రాంతంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన సంక్షేమాభివృద్ధిని వివరించారు. కరపత్రాలు పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు.

రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయండి..

ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి చూపించారన్నారు. మేలు జరిగి ఉంటేనే ఓటు వేయండని అడుగుతున్న దమ్మున్న నాయకుడు దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది వైఎస్ జగన్ అని కొనియాడారు. ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకునేందుకు చంద్రబాబు అమలు సాధ్యం కానీ హామీలతో మేనిఫెస్టోను విడుదల చేశారని, మరోసారి ప్రజలను మోసం చేయడానికి సిద్ధం అయ్యారని విమర్శించారు. గతంలో 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబును ప్రజలెవ్వరూ నమ్మడం లేదన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి సకాలంలో పూర్తి చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. వాల్ ప్రారంభమైనప్పుడే తూర్పులో వైఎస్సార్ సీపీ విజయం ఖాయమైందన్నారు. గత టీడీపీ హయాంలో డివిజన్ ప్రజలను పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ సమస్య వచ్చిన క్షణాల్లో కళ్ల ముందే సమస్యను పరిష్కరించామని చెప్పారు. డివిజన్‌లో రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. గత 10 పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న గద్దె రామ్మోహన్ అభివృద్ధిని గాలికొదిలేసి కాల్‌మనీ, బెట్టింగ్స్, సెక్స్ రాకెట్, గంజాయి వంటి వాటిని ప్రోత్సహించారని ఆరోపించారు. అసత్యాలు, అబద్ధాలు ప్రచారం చేయడానికి పచ్చ మీడియా ముందుకు వస్తారని విమర్శించారు. గంజాయి కేసులో నిందితులకు గద్దెకు దగ్గర సంబంధాలు ఉన్నాయన్నారు. గద్దె రామ్మోహన్ చెప్పుకోడానికి ఆయన చేసిన ఒక్క మంచి కార్యక్రమం కూడా చేయలేదని, తాము చేసిన అభివృద్ధిని టీడీపీ నాయకులు వారే చేసినట్లు సిగ్గు లేకుండా ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. దద్దమ్మల లాగా దిగజారి తమ అభివృద్ధిని గద్దె తన ఖాతాలో వేసుకుంటున్నారని, ఈ వయస్సులో గౌరవం లేకుండా ప్రవర్తిస్తున్నారన్నారు. అసమర్థ ఎమ్మెల్యే గద్దె మాకొద్దు అని ప్రజలు ఛీదరించుకుంటున్నారని, ఆయనను ఇంటికి పంపుతామని చెబుతున్నారన్నారు. తనను ఆశీర్వదించి ఒక్క అవకాశం ఇవ్వాలని, రాబోయే కాలంలో మరింత కష్టపడి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు పల్లెం రవి, సుభాని, బాషా, ఎస్.ఎస్. రాజు, శాస్త్రి, సురేష్, మల్లి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి మద్దతు ఇవ్వండి

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఈ నెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎన్నికల గుర్తు అయిన ఫ్యాన్‌కు ఓటు వేసి అభివృద్ధి, సంక్షేమానికి మద్దతు ఇవ్వాలని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ సతీమణి దేవినేని సుధీర ప్రజలను కోరారు. శనివారం ఉదయం 6వ డివిజన్ పరిధిలోని మారుతీ నగర్ కొండపైన, వీరన్న వీధి, కోకో కోలా వారి వీధి, మేయర్ టి.వెంకటేశ్వరరావు వీధుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అవినాష్‌ను ఎమ్మెల్యేగా, కేశినేని నానిని ఎంపీగా గెలిపించాలని కోరారు. వైఎస్.జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. స్థానిక కార్పొరేటర్ అమర్నాథ్, పార్టీ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హెచ్ఎస్‌జీ కమిషనర్‌గా రామగంగాధర్ నియామకం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): హిందుస్థాన్ స్కౌట్ - గైడ్స్ (హెచ్ఎస్‌జీ) రాష్ట్ర నూతన కమిషనర్‌గా దోర్బాసుల రామగంగాధర్ నియమితులయ్యారు. ఆయనను కమిషనర్‌గా నియమిస్తూ ఢిల్లీలోని జాతీయ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందినట్లు హెడ్ క్వార్టర్ కమిషనర్ మానికొండ శ్రీధర్ తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని హెచ్ఎస్‌జీ కార్యాలయంలో మానికొండ శ్రీధర్ ఉత్తర్వు కాపీని రామగంగాధర్‌కు అందజేశారు. స్కౌట్ అండ్ గైడ్స్‌లో విద్యార్థులను భాగస్వాములను చేసి వారికి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

కాలనీలకు ధీటుగా కొండ ప్రాంతాల అభివృద్ధి



5వ డివిజన్‌లో ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న దేవినేని అవినాష్

గుణదల(విజయవాడతూర్పు): ప్రజా సంక్షేమంతో పాటు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. 5వ డివిజన్ క్రీస్తురాజపురం కొండ ప్రాంతంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టో ద్వారా ఈ విషయం మరో మారు తేటతెల్లమైందన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఆయన మేనిఫెస్టో రూపొందించారని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా ప్రభుత్వ పథకాలు అమలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను పక్కదోవ పట్టించేందుకు ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు ఇస్తున్న పింఛన్లు అందకుండా టీడీపీ అధినేత చంద్రబాబు తెర వెనుక రాజకీయాలు చేయటం బాధాకరమన్నారు. ప్రతి నెల ఇంటి వద్దనే ఉంటూ పింఛన్లు తీసుకునే లబ్ధిదారులు బ్యాంకుల వద్ద, సచివాలయాల వద్ద పడిగాపులు కాసే పరిస్థితి ఏర్పడిందన్నారు. టీడీపీ నేతలు చేస్తున్న కుట్రలు, అసత్య ప్రచారాలు ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని భూస్థాపితం చేస్తారని స్పష్టం చేశారు.

కొండంత అభివృద్ధి..

గత పాలకులు కొండ ప్రాంత ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకున్నారని దేవినేని అవినాష్ విమర్శించారు. కనీస వసతులు కల్పించడంలో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కొండ ప్రాంతాలలో అభివృద్ధి జరిగిందన్నారు. కోట్లాది రూపాయల వ్యయంతో కొండల పై మెట్ల మార్గాలు, కాలిబాటలతో పాటు విద్యుత్, యూజీడీ పనులు పూర్తి చేశామని చెప్పారు. ముఖ్యంగా కొండ దిగువ ప్రాంతాల నుంచి ఎగువ భాగం వరకు తాగునీరు అందేలా వాటర్ బూస్టర్లు ఏర్పాటు చేశామన్నారు. ఫలితంగా వేసవిలో సైతం కొండ ప్రాంత వాసులకు తాగునీరు అందుతుందని తెలిపారు. వివాహాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు కమ్యూనిటీ హాల్స్ నిర్మించామన్నారు. పేదలకు ఉచితంగా వైద్య సేవలందించేందుకు పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలో జరిగిన సంక్షేమాభివృద్ధే తిరిగి పార్టీని అధికారంలోకి తెస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ కలపాల అంబేద్కర్, వైఎస్సార్ సీపీ నాయకులు మట్టా ప్రసాద్, రమేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

మణిపాల్ హాస్పిటల్‌లో హెర్నియాపై ముగిసిన వర్క్‌షాప్



వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న వైద్యులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): మణిపాల్ హాస్పిటల్స్, అసోసియేషన్ ఆఫ్ వరల్డ్-రెనోఫ్ట్ సర్జన్స్ కన్సార్టియం భాగస్వామ్యంతో విజయవాడలోని హోటల్ తాజ్ వివంతాలో రెండు రోజుల వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసింది. హెర్నియాకు సంబంధించి వైద్యరంగంలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనే ఆసక్తి ఉన్న వైద్య నిపుణులు, పలువురు ఔత్సాహికులు ఈ వర్క్ షాప్‌కు హాజరయ్యారు. మణిపాల్ హాస్పిటల్స్‌లోని రోబోటిక్ సర్జన్ డాక్టర్ జె.సురేంద్ర మాట్లాడుతూ.. రెండు రోజుల పాటు జరిగిన ఈ వర్క్ షాప్ విజయవంతమైందని, దేశ నలుమూల నుంచి 200 మంది వైద్య నిపుణులు పాల్గొన్నారన్నారు. 18 లైవ్ ఆపరేషన్లు(ఓపెన్, లాపరోస్కోపిక్, రోబోటిక్) జరిగాయని చెప్పారు. మణిపాల్ హాస్పిటల్స్ క్లస్టర్ డైరెక్టర్ డాక్టర్ కె.సుధాకర్ ఈ వర్క్ షాప్ ప్రాముఖ్యతను వివరించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సహకారంతో ఈ వర్క్‌షాప్ నిర్వహించారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న మంజు రాజపాల్

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సాధారణ ఎన్నికల జిల్లా పరిశీలకురాలు మంజురాజపాల్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహన సదస్సును శనివారం ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మంజురాజపాల్ మాట్లాడుతూ.. కొత్తగా ఓటర్లుగా చేరిన విద్యార్థులు ఓటు వేయటాన్ని బాధ్యతగా గుర్తించాలన్నారు. ఇప్పటి వరకూ కౌమర దశలో ఉన్న విద్యార్థులు ఓటు హక్కు రావటంతో బాధ్యతయుతమైన పౌరులుగా మారారని చెప్పారు. ఓటు హక్కు వినియోగించుకోవటం బాధ్యతగా తీసుకున్నప్పుడు మాత్రమే మంచి వ్యక్తులను ఎన్నుకోవటం, ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వారమవుతామన్నారు. ఎన్నికల రోజును పండుగగా జరుపుకోవాలన్నారు. విద్యార్థులు తమతో పాటుగా చుట్టు ఉన్న సమాజాన్ని సైతం ఓటు విషయంలో జాగృతం చేయాలని సూచించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అధ్యక్షత వహించగా పశ్చిమ నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్ కిరణ్మయి, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ సోమశేఖరరెడ్డి, స్వీప్ నోడల్ ఆఫీసర్ యు శ్రీనివాసరావు, జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ చంద్రబోసు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు ఎన్.సాంబశివరావు, డి.పవన్‌కుమార్, కల్మాబేగం, శాంతిబాబు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర అదనపు బలగాల కవాతు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కేంద్ర అదనపు బలగాలు కవాతు నిర్వహించారు. శనివారం పోలీస్ స్టేషన్ పరిధిలోని డ్రైన్ వీధి నుంచి ప్రారంభమైన కవాతు పంజా సెంటర్, గొల్లపాలెంగట్టు రోడ్డు, వించిపేట ప్రాంతాల్లో జరిగింది. ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేందుకు అవసరమైన ధైర్యాన్ని, సంఘ విద్రోహ శక్తుల నిర్మూలించే దిశగా పోలీసులు సంసిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం స్థానికులతో సీఐ గణేష్ మాట్లాడుతూ.. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందన్నారు. పోలింగ్‌కు ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ తర్వాత ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

అలరించిన భరత నాట్య ప్రదర్శన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలోని ధర్మపథం వేదికపై శనివారం పలువురు చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శన భక్తులను అలరించింది. విజయవాడకు చెందిన హేమంత్ బృందానికి చెందిన పలువురు చిన్నారులు చక్కటి హావభావాలతో నాట్య ప్రదర్శన ఇచ్చారు. అమ్మవారి పంచహారతుల సేవ అనంతరం ప్రారంభమైన నాట్య ప్రదర్శనను ఆద్యంతం భక్తులు ఆసక్తిగా వీక్షించారు. అనంతరం చిన్నారులకు ఆలయ ఈవో కె.ఎస్.రామరావు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి, ప్రత్యేక దర్శనం కల్పించారు.

సైకలాజికల్ కౌన్సెలింగ్‌తో సమాజ హితం

- ప్రముఖ వైద్యుడు డాక్టర్ సమరం
- స్పార్క్ కౌన్సెలింగ్ సెంటర్ ప్రారంభం



స్పార్క్ కౌన్సెలింగ్ సెంటర్‌ను తప్రారంభిస్తున్న డాక్టర్ సమరం

పటమట(విజయవాడతూర్పు): ప్రస్తుత సమాజంలో ఉన్న రుగ్మతలను సైకలాజికల్ కౌన్సెలింగ్‌తో తగ్గించే అవకాశం ఉందని వాసవ్య నర్సింగ్ హోమ్ అధినేత ప్రముఖ వైద్యుడు డాక్టర్ జి.సమరం తెలిపారు. బెంజ్‌సర్కిల్‌లోని స్పార్క్ సైకలాజికల్ కౌన్సెలింగ్ సెంటర్ ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైకాలజీ రంగంలో రాణించాలంటే సమాజంతో అనుబంధం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సైకాలజిస్టుకు ఉండాల్సిన ప్రధాన లక్షణం మానవత్వం అని, సంపాదన కోసం కాకుండా సంతృప్తి కోసం పని చేసినప్పుడు వృత్తిలో రాణిస్తారని తెలిపారు. అనంతరం ఆయన కౌన్సెలింగ్ సెంటర్ ప్రధాన హాల్‌ను ప్రారంభించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సైకాలజీ ప్రొఫెసర్ టి.డి విమల కౌన్సెలింగ్ రూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ విమల మాట్లాడుతూ.. నగరంలో కౌన్సెలింగ్ సెంటర్ ప్రారంభించిన సెంటర్ అధినేతలు రమేష్, కిషోర్‌లను అభినందించారు. అనంతరం థెరపీ రూమ్‌ను సైకాలజిస్ట్ సంఘం ఏపీఏ ఇండియా జాతీయ అధ్యక్షుడు బి.కృష్ణభరత్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కౌన్సెలింగ్ కోసం వచ్చే వారి సమస్యలను పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేయాలని సంస్థ నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో కౌన్సెలింగ్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ బి.రమేష్, బి.కిషోర్, సైకాలజిస్టులు శ్రావణి కృష్ణకుమారి, రమాదేవి, పద్మావతి, ఏఎన్యూ సైకాలజీ విభాగం అధ్యాపకులు అనుపమ, కృష్ణమోహన్, ఏపీఏ ఇండియా కోశాధికారి తేజ, హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ ఊ.ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తూర్పులో వైఎస్సార్ సీపీ జోష్

- యువ నాయకుడికే మద్దతు అంటున్న ప్రజలు
- పదేళ్లు గద్దె ఎమ్మెల్యేగా ఉండి ఏమి చేశాడంటున్న వైనం
- మళ్లీ ఏ మొఖంతో వస్తున్నాడని ప్రశ్నిస్తున్న ప్రజలు
- అవినాష్ ఏ ప్రాంతానికి వెళ్లినా హారతులిస్తూ స్వాగతం పలుకుతున్న మహిళలు



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్(ఫైల్)

లబ్బీపేట(విజయవాడతూర్పు): దమ్మున్న నాయకుడుంటే నియోజకవర్గంలో అభివృద్ధి ఎలా జరుగుతుందో నాలుగున్నరేళ్లలో దేవినేని అవినాష్ చేసి చూపించారు. అంతేకాదు ఎన్నికలతో సంబంధం లేకుండా నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితులైనప్పటి నుంచి నిత్యం ప్రజల మధ్యనే, ప్రజలతోనే మమేకయ్యారు. వారికి ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ అండగా నిలిచారు. అర్ధరాత్రి వేళ ఆపద వచ్చినా...అన్నా అని ఫోన్ చేస్తే వెంటనే స్పందించారు. అలాంటి నేత ఇప్పుడు ఎన్నికల బరిలో ఉండటంతో తూర్పు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. పార్టీలకతీతంగా నిత్యం ప్రజల మధ్యన ఉన్న యువ నాయకుడికే మా మద్దతు అంటున్నారు. ఏ ప్రాంతానికి ప్రచారానికి వెళ్లినా మహిళలు ఎదురొచ్చి హారతులిస్తూ ఆశీర్వదిస్తున్నారు. కాలనీలవాసులు గజమాలలతో స్వాగతం పలుకున్నారు. ఇప్పుడు నియోజకవర్గంలోనే కాదు, రెండు జిల్లాలో ఏ నోట విన్న అవినాష్ విజయం తథ్యం అనే మాట వినిపిస్తుంది.

ప్రచారంలో దూసుకెళ్తున్న యువ నేత

తూర్పులో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ జోష్ నెలకొంది. ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల ఉష్ణోగ్రత సమోదవుతున్నా మండుటెండను సైతం లెక్క చేయకుండా ప్రజల మధ్యనే ఉంటూ ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థి దేవినేని అవినాష్ రెండు మూడు డివిజన్‌ల్లో పర్యటిస్తుండగా, ఆయన సతీమణి దేవినేని సుధీర రోజుకు రెండు డివిజన్లు, సోదరి దేవినేని క్రాంతి మరో రెండు డివిజన్లలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇలా తూర్పు నియోజకవర్గంలోని ప్రతి ఇంటిని నెల రోజుల్లో రెండు మూడు సార్లు సందర్శించి నాలుగున్నరేళ్లలో వారికి చేసిన మంచిని వివరిస్తున్నారు. అభివృద్ధి సంక్షేమం చేసిన వారిని ఆశీర్వదించాలని రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరుతున్నారు.

ప్రతి డివిజన్‌కు మ్యానిఫెస్టో..

నాలుగున్నరేళ్లుగా నియోజకవర్గంలో తిరుగుతూ తన దృష్టికి వచ్చిన అనేక సమస్యను దేవినేని అవినాష్ పరిష్కరించారు. ఇంకా మరికొన్ని సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని రానున్న రోజుల్లో పరిష్కారం చేస్తానని పేర్కొంటూ మేనిఫెస్టోను రూపొందించి ప్రతి ఒక్కరికీ అందచేస్తున్నారు. అలా నియోజకవర్గంలోని 21 డివిజన్‌లలో నెలకొన్న సమస్యలను మేనిఫెస్టోలో పేర్కొని, మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటన్నింటినీ తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నారు.

గద్దెకు ఆదరణ కరువు

మరో వైపు టీడీపీ అభ్యర్థి గద్దె రామ్మోహన్ ప్రచారానికి ఆదరణ కొరవడింది. ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజల నుంచి స్పందన కనిపించడం లేదు. ఆయనతో పాటు, భార్య అనురాధ కూడా ప్రచారం నిర్వహిస్తున్నారు. పట్టుమని పది మంది కూడా ఉండటం లేదు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే తూర్పుకు ఏమి చేశాడని మళ్లీ వస్తున్నాడని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కరోనాలో ప్రజలు కష్టాల్లో ఉంటే ఇంట్లో దాక్కున్నాడని, ఇప్పుడు వచ్చి ఓట్లు అడుగుతున్నాడని ముఖంపైనే ప్రశ్నిస్తున్నారు. మాకు మంచి చేసిన వారికే అండగా నిలుస్తామని తూర్పు ప్రజలు అంటున్నారు.

ఆకట్టుకుంటున్న చార్మినార్ ఎగ్జిబిషన్

భవానీపురం(విజయవాడపశ్చిమ): స్థానిక పున్నమి ఘాట్ వద్దగల బబ్బూరి గ్రౌండ్స్‌లో హైదరాబాద్‌లో ఉన్న చార్మినార్ నమూనాతో ఏర్పాటు చేసిన చార్మినార్ ఎగ్జిబిషన్ సందర్శకులను ఆకట్టుకుంటుంది. తమిళనాడుకు చెందిన కళాకారులు దాదాపు 400 మంది 50 రోజుల పాటు శ్రమించి చార్మినార్ నమూనాతో ముఖ ద్వారాన్ని తీర్చిదిద్దారు. ఈ ఎగ్జిబిషన్‌ను శనివారం సాయంత్రం వ్యాపారవేత్త బబ్బూరి భూపాల్ లాంఛనంగా ప్రారంభించారు. మహిళల కోసం బెంగాలీ కాటన్ శారీస్, లక్నో శారీస్, నైటీస్, కాస్మొటిక్స్, గాజులు వంటి అనేక హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాఫ్ట్స్ స్టాల్స్‌తో పాటు ఫుడ్ స్టాల్స్ కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎగ్జిబిషన్ నిర్వాహకుడు పోతుల కృష్ణ అయ్యప్ప మాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ ఉంటుందని చెప్పారు.

'తూర్పు'లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తాం

మీట్ ది ప్రెస్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వచ్చే ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసి తీరుతామని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే తమ అజెండా అని అన్నారు. విజయవాడ ప్రెస్ క్లబ్‌లో శనివారం దేవినేని అవినాష్ మీట్ ది ప్రెస్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో తన నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు. 2 వ డివిజన్ నుంచి 22 వ డివిజన్ వరకు ప్రజలకు కావాల్సిన అన్ని రకాల మౌలిక సదుపాయాలు సమకూర్చామన్నారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, కాలనీలు, కొండ ప్రాంతాల్లో మెట్ల మార్గం, రెయిలింగ్, కృష్ణా కరకట్ట ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ ఇలా ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు గతంలో ఎవరూ చేయని విధంగా చేసి చూపించామన్నారు. ఈ నాలుగు సంవత్సరాల పది నెలల కాలంలో తాను ఒక్కో ఇంటికి నాలుగు సార్లు తిరిగానన్నారు. ప్రజలకు ఏం కావాలో తెలుసుకుని పరిష్కరించామని, అందుకే ప్రజల మద్దతు తమకే ఉందన్నారు. కొండపైనే హెల్త్ సెంటర్ కూడా ఏర్పాటు చేశామన్నారు.

కృష్ణా కరకట్టకు రిటైనింగ్ వాల్ నిర్మాణం

కృష్ణా కరకట్టపై రిటైనింగ్ వాల్ నిర్మాణం నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అని అన్నారు. 2019, 20 సంవత్సరాల్లో వరదలు వచ్చాయని, ఆ సమయంలో మంత్రులతో కలిసి సీఎం వైఎస్ జగన్ వద్దకు వెళ్లి కోరగా పాదయాత్రలో ఇచ్చిన హామీని సీఎం జగన్ నిలబెట్టుకుంటూ కరకట్ట రిటైనింగ్ వాల్ నిర్మాణం చేశారన్నారు.

రూ.2 కోట్లతో షాదీఖానా

మైనార్టీలు నివసించే లబ్బీపేట ప్రాంతంలో ఆర్‌అండ్‌బీ పరిధిలో ఉన్న స్థలాన్ని బదలాయించి రూ.2 కోట్లతో షాదీఖానా నిర్మించామన్నారు. రెల్లి కాలనీ, పోలీసు కాలనీ, భ్రమరాంబపురం ఇళ్ల పట్టాల సమస్యను పరిష్కరించామన్నారు. పదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి గద్దె రామ్మోహన్ నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. తూర్పు నియోజకవర్గాన్ని గాలికి వదిలేసిన అసమర్థ ఎమ్మెల్యే అని విమర్శించారు. చెప్పుకోవడానికి ఏమీ లేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని, గొడవలు సృష్టించి లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. తనకు కాల్‌మనీ సెక్స్ రాకెట్ వ్యవహారాలు లేవని, పేకాట శిబిరాలు లేవని, తనపై ఎటువంటి అవినీతి ఆరోపణలు లేవని స్పష్టం చేశారు.

ఓటు సద్వినియోగంతో సుపరిపాలన

తొలిసారి ఓటుహక్కు పొందిన యువత మనోగతం



కొత్త ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న ఎన్నికల జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి

పెనుగంచిప్రోలు: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటుహక్కు పొందాలి. సేవాతత్పరులు, నిస్వార్థులను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకుంటే దేశం ప్రగతిపథంలో పయనిస్తుంది. ఓటుహక్కు పొందటంతోపాటు దానిని సద్వినియోగం చేసుకున్నప్పుడే సుపరిపాలన సాకారమవుతుంది. ప్రస్తుతం 2024 సార్వత్రిక ఎన్నికలు మే13న జరగనున్నాయి.

ప్రలోభాలకు గురికాకూడదు



ప్రజాప్రతినిధులను ఎన్నుకోవటంలో ఓటు విలువ తెలుసుకున్నా. ప్రలోభాలకు దుర్వినియోగమవుతున్న పరిస్థితి చూస్తున్నాం. ఎవరైతే ప్రజల బాగోగుల గురించి, అభివృద్ధి గురించి ఆలోచిస్తారో వారికే నా మొదటి ఓటు. ఓటు హక్కును దుర్వినియోగం చేయను.

–సంభంగి సౌమ్యశ్రీ, పీజీ, జగ్గయ్యపేట

ఓటు సద్వినియోగం చేసుకుంటా



తొలిసారి ఓటు హక్కు వచ్చింది. ఓటు వినియోగంలో సిఫార్సులు అనుసరించను. ఫలానా వారికి వేయమని చెప్పినా వినను. ఏ అభ్యర్థి వల్ల మేలు కలుగుతుందో గమనించి వారికే ఓటు వేస్తా. నా మిత్రులు కూడా ఓటు హక్కు వినియోగించుకునేలా చూస్తా.

–పులికొండ అనూహ్య, ఎమ్మెస్సీ, పెనుగంచిప్రోలు

ఉజ్వల భవిత కోసం...



యువత ఉజ్వల భవితకు ఓటు అవసరం. గతంలో ఓటు హక్కు నమోదుకు అంత ప్రాధాన్యం ఉండేది కాదు. ప్రస్తుతం పెరిగిన చైతన్యంతో యువత ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎదురు చూస్తున్నారు. యువత చైతన్య బాటలో పయనిస్తే నీతివంతమైన పాలనకు నాంది పలకవచ్చు.

–కల్లూరి బ్రహ్మతేజ, పెనుగంచిప్రోలు

విజయవాడ పార్లమెంట్ ముఖచిత్రం



విజయవాడ నగరం వ్యూ

బెజవాడ.. అభివృద్ధి జాడ

- రాజకీయ చైతన్యానికి అడ్డాగా గుర్తింపు
- సామాజిక, సాంస్కృతిక రాజధానిగా కీర్తిప్రతిష్టలు
- ప్రముఖ వ్యాపార, వాణిజ్య కేంద్రంగా ప్రసిద్ధి
- వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో విజయవాడ పార్లమెంట్‌లో అభివృద్ధి పరుగులు
- విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గం ఎన్టీఆర్ జిల్లాగా రూపాంతరం
- ఇక్కడి నుంచి ఎందరో మహనీయులు పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం

సాక్షి ప్రతినిధి, విజయవాడ: విజయవాడ రాజకీయ చైతన్యానికి ప్రతీక. ఎన్నో ఉద్యమాలకు వేదిక. ఎందరో ప్రముఖ నాయకులకు పునరావాసం కల్పించిన నగరం. రాష్ట్రానికి మధ్యలో ఉండటం, ప్రధాన రహదారులు, రైలు మార్గం, విమానాశ్రయ సౌకర్యంతో వాణిజ్య పరంగా అభివృద్ధి చెందింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక గతంలో ఎన్నడూ లేని విధంగా మెగా మెట్రో పాలిటన్ నగరాలతో పోటీపడుతూ బెజవాడ నగరం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. భారీ రోడ్డు రవాణా ప్రాజెక్టు పనులు రికార్డు సమయంలో పూర్తయ్యాయి. బెంజిసర్కిల్ వద్ద రెండు ఫ్లై ఓవర్లు అందుబాటులోకి వచ్చాయి. నగరం పచ్చందాలతో పరిఢవిల్లుతోంది. స్వరాజ్య మైదానంలో రూ.400 కోట్లతో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ స్మృతి వనం ప్రముఖ పర్యాటక ప్రాంతంగా రూపొందింది. కృష్ణా నది కరకట్ట వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తవడంతో నగరానికి ముంపు సమస్య శాశ్వతంగా తొలగింది. వెస్ట్ బైపాస్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. తూర్పు బైపాస్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలకు తుది రూపు వచ్చింది. విజయవాడ జీజీహెచ్ ఆస్పత్రిలో పేదలకు కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందుతోంది. గతంతో పోలిస్తే రెట్టింపు సంఖ్యలో రోగులకు వైద్య సేవలు అందుతున్నాయి. ఇలా బెజవాడ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుండటంతో నగర రూపురేఖలు సమూలంగా మారిపోయాయి. విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా వీటిలో మూడు విజయవాడ నగరంలోనే ఉన్నాయి. ఇవి పూర్తిగా వ్యాపార కేంద్రాలు. మిగిలిన నాలుగు నియోజకవర్గాలు వ్యవసాయ ఆధారమైనవి. నియోజకవర్గానికి దక్షిణంగా కృష్ణానది ప్రవహిస్తోంది. నాగార్జున సాగర్ థర్డ్ జోన్‌లోని టెయిల్ ఎండ్ ప్రాంతం. మున్నేరు, వైరా యేరు, కట్టలేరు, బుడమేరు, ఏనుగు గడ్డ వాగు, నక్క వాగు, పులివాగు వంటి నియోజకవర్గం గుండా ప్రవహించి కృష్ణానదిలో కలుస్తాయి.

ఎన్టీఆర్ జిల్లాగా పార్లమెంటరీ నియోజకవర్గం



విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గం కృష్ణా జిల్లా నుంచి విడిపోయి ఎన్టీఆర్ జిల్లాగా ఆవిర్భవించింది. అన్ని రంగాల్లో ఈ జిల్లా అభివృద్ధి పరంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే వాణిజ్య నగరంగా గుర్తింపు పొందిన విజయవాడ శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే రైల్వే, విమాన,హైవే సదుపాయాలు ఉండటంతో నగరం వాణిజ్య పరంగా, పారిశ్రామికంగా అభివృద్ధి బాటలు వేసే అవకాశం కలిగింది. నగర పాలక సంస్థ అధికారులు సైతం విజయవాడ సిటీని అందంగా తీర్చి దిద్దే ప్రణాళికలను రచించి వాటిని అమలు చేయడంలో విజయవంతమయ్యారు. కృష్ణా నదీ తీరం, దుర్గమ్మ గుడి, ప్రకాశం బ్యారేజీ వంటివి ఉండటంతో అధికారులు మరింత కేంద్రీకృతం చేసి, నగరవాసులకు ఆహ్లాదం పంచడంతో పాటు, పర్యాటకులను ఆకర్షించే విధంగా టూరిజాన్ని అభివృద్ధి చేస్తున్నారు. మెగా ఇరిగేషన్ ప్రాజెక్టులు, జగనన్న కాలనీల నిర్మాణం, ప్రభుత్వ భవన నిర్మాణాలు శరవేగంతో సాగుతున్నాయి. అంబేడ్కర్ స్మృతి వనం నగరానికి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారింది. బెజవాడలో వంతెనలు, జాతీయ రహదారుల విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు వద్ద బటర్ ఫ్లై పార్కును అందంగా తీర్చిదిద్దారు. 150 రకాల ఔషధ మొక్కలు పెంచుతున్నారు. కొండపల్లి బొమ్మల పరిశ్రమ అంతరించి పోకుండా, బొమ్మల తయారీ దారులకు చేయూత నిచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.


ఈస్ట్ బైపాస్ ప్రతిపాదనలు...

బైపాస్ పొడవు:	కృష్ణా నదిపై నిర్మించే బ్రిడ్జి పొడవు :
49.3 కి.మీ.	3.750 కి.మీ.

అంచనా వ్యయం మొత్తం: రూ.4,607.80 కోట్లు

ఇంద్రకీలాద్రికి కొత్త శోభ

దుర్గమ్మ కొలువైన ఇంద్రకీలాద్రిపై పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కనకదుర్గానగర్ గోశాల వద్ద ఆయన రూ.216.05 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.23.145 కోట్లతో పూర్తి చేసిన పనులను ప్రారంభించారు.



కనకదుర్గమ్మ తల్లి ఆలయం

అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటర్లు

నియోజకవర్గం	పురుషుల సంఖ్య	మహిళల సంఖ్య	ఇతరుల సంఖ్య	మొత్తం
తిరువూరు(ఎస్సీ)	1,01,994	1,05,190	6	2,07,190
విజయవాడ వెస్ట్	1,26,634	1,29,296	33	2,55,963
విజయవాడ సెంట్రల్	1,34,829	1,42,845	50	2,77,724
విజయవాడ ఈస్ట్	1,32,441	1,38,160	23	2,70,624
మైలవరం	1,36,740	1,44,972	20	2,81,732
నందిగామ(ఎస్సీ)	99,398	1,06,076	6	2,05,480
జగ్గయ్యపేట	98,463	1,06,888	13	2,05,364
మొత్తం	8,30,499	8,73,427	151	17,04,077

ఎన్నికలు ఇలా...



రైల్వే స్టేషన్

ఉమ్మడి కృష్ణా జిల్లా పునర్విభజన అనంతరం విజయవాడ కేంద్రంగా విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గం ఎన్టీఆర్ జిల్లాగా ఆవిర్భవించింది. ఈ పార్లమెంట్ స్థానానికి తొలిసారిగా 1952లో ఎన్నికలు జరిగాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు 17 సార్లు ఎన్నికలు జరిగాయి. పార్లమెంట్‌కు తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థి హరీంద్రనాథ్ చటోపాధ్యాయ విజయం సాధించారు. ఆయన బెంగాల్‌కు చెందిన ప్రముఖ కవి, రచయిత, నటుడు. ఆ ఎన్నికల్లో తన ప్రత్యర్థి రాజ్యం సిన్హాపై 74,924 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రముఖ ఇంజినీర్ డాక్టర్ కె.ఎల్.రావు వరుసగా మూడు సార్లు (1962–67, 1967–71, 1971–77) ఎంపీగా గెలుపొంది రికార్డు సృష్టించారు. నాలుగో విడత జనతా పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. పర్వతనేని ఉపేంద్ర, లగడపాటి రాజగోపాల్, కేశినేని శ్రీనివాస్ (నాని) వరుసగా రెండేసి పర్యాయాలు ఎంపీగా గెలిచారు. చెన్నుపాటి విద్య, వడ్డే శోభనాద్రీశ్వరరావు ఒకరి తర్వాత మరొకరు రెండేసి పర్యాయాలు, కొమ్మరాజు అచ్చమాంబ, గోడే మురహరి, గద్దే రామ్మోహనరావు ఒక్కో సారి ఎంపీగా గెలిచారు. 2024 ఎన్నికల్లో స్వయంగా అన్నదమ్ములైన కేశినేని నాని వైఎస్సార్‌సీపీ తరఫున, కేశినేనిచిన్ని టీడీపీ తరఫున పోటీపడుతున్నారు.

విజయవాడ బైపాస్ పనులు ఇలా...

వెస్ట్ బైపాస్ పనులు :

ప్యాకేజీ–3 చిన్న అవుటుపల్లి –గొల్లపూడి పొడవు	: 30 కి.మీ.
దీనికోసం ఖర్చు చేస్తున్న మొత్తం	: రూ.1,148 కోట్లు

ప్యాకేజీ–4

గొల్లపూడి–చినకాకాని	: 17.88 కి.మీ.
కృష్ణా నదిపై ఆరు వరుసల బ్రిడ్జి పొడవు	: 3.12 కి.మీ.
దీనికోసం ఖర్చు చేస్తున్న మొత్తం	: రూ.757 కోట్లు

ఫ్లై ఓవర్ల వివరాలు ఇలా..

బెంజిసర్కిల్
మొదటి ఫ్లై ఓవర్ పొడవు : 2.27 కి.మీ.
నిర్మాణానికి చేసిన ఖర్చు : రూ.80 కోట్లు

బెంజిసర్కిల్
రెండో ఫ్లై ఓవర్ పొడవు : 1.703 కి.మీ.
నిర్మాణానికి చేసిన ఖర్చు : రూ.96 కోట్లు

బెంజిసర్కిల్ వెస్ట్, ఈస్ట్ సైడ్ సర్వీస్ రోడ్లకు
ఖర్చు చేస్తున్న మొత్తం : రూ.40 కోట్లు

గన్నవరం విమానాశ్రయం హోఫ్ ఫ్లై ఓవర్‌కు నిర్మాణ ఖర్చు: రూ.23.75 కోట్లు

స్వరూపం ఇలా..

ఉత్తరం : ఏలూరు జిల్లా, ఖమ్మం జిల్లా(తెలంగాణ రాష్ట్రం),
దక్షిణం : కృష్ణానది
తూర్పు : కృష్ణా జిల్లా
పడమర : నల్లగొండ జిల్లా (తెలంగాణ రాష్ట్రం)
అసెంబ్లీ నియోజకవర్గాలు: 7
(జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు, మైలవరం, విజయవాడ వెస్ట్, సెంట్రల్, ఈస్ట్)
రెవెన్యూ డివిజన్లు : నందిగామ, తిరువూరు, విజయవాడ

మండలాలు : 20

మొత్తం ఓటర్ల సంఖ్య :	17,04,077
పురుషుల సంఖ్య :	8,30,499
మహిళల సంఖ్య :	8,73,427
థర్డ్ జెండర్ల సంఖ్య :	151

గడిచిన ఐదేళ్లలో సంక్షేమ పథకాల ద్వారా జరిగిన అభివృద్ధి ఇలా..

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	పంపిణీచేసిన మొత్తం
జగనన్న అమ్మఒడి	14,84,817	2,227.20
వైఎస్సార్ చేయూత	2,69,656	రూ.499.09 కోట్లు
జగనన్న చేదోడు	62,494	రూ.62.50 కోట్లు
వైఎస్సార్ రైతు భరోసా	6,43,738	రూ.815.45 కోట్లు
వైఎస్సార్ ఆసరా	8,40,060	రూ.726.43 కోట్లు
ఇంటి స్థలం	1,75,556	రూ.4,878.66 కోట్లు
నేతన్న నేస్తం	560	రూ.1.34 కోట్లు
జగనన్న తోడు	44,314	రూ.44.31 కోట్లు
వాహన మిత్ర	1,13,201	రూ.112.91 కోట్లు
జగనన్న విద్యా దీవెన	3,31,469	రూ.380.10 కోట్లు
జగనన్న వసతి దీవెన	3,30,192	రూ.246.25 కోట్లు
వైఎస్సార్ కల్యాణమస్తు	1,513	రూ.12.86 కోట్లు
ఈబీసీ నేస్తం	37,092	రూ.55.64
వైఎస్సార్ బీమా	7,210	రూ.109.73 కోట్లు
వైఎస్సార్ పింఛను కానుక	10,44,974	రూ.255.86 కోట్లు
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	1,60,428	రూ.366.99 కోట్లు
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	55,876	రూ.30.46 కోట్లు
వైఎస్సార్ కాపు నేస్తం	56,745	రూ.85.14 కోట్లు
వైఎస్సార్ ఫ్రీ క్రాప్ ఇన్సూరెన్స్	1,11,642	రూ.289.93 కోట్లు
వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు	56,662	రూ.14.32 కోట్లు
వైఎస్సార్ సున్నా వడ్డీ	12,49,245	రూ.135.35 కోట్లు
జగనన్న విదేశీ విద్యా దీవెన	42	10.31 కోట్లు
జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహం	01	రూ.లక్ష
పాస్టర్ల గౌరవ వేతనం	502	రూ.1.14 కోట్లు
ఇమామ్, మౌజన్‌ల గౌరవ వేతనం	1,045	రూ.13.27 కోట్లు
అర్చకుల గౌరవ వేతనం	1,146	రూ.57 లక్షలు
వైఎస్సార్ ఇన్‌పుట్ సబ్సిడీ	32,314	రూ.23.76 కోట్లు
మన బడి నాడు–నేడు	919	రూ.335.87 కోట్లు
వైఎస్సార్ హౌసింగ్	85,416	రూ.360.34 కోట్లు

ప్రత్యేకతలు ఇవీ..

- విజయవాడ అతిపెద్ద వాణిజ్య, వ్యాపార కేంద్రం
- జోన్‌లో రెండో అతిపెద్ద రైల్వే డివిజన్. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో విజయవాడ డివిజన్ మీదుగా నిత్యం 250 రైళ్ల రాకపోకలు సాగిస్తున్నాయి.
- ఆసియాలోనే అతిపెద్దది విజయవాడ బస్టాండ్
- ప్రకాశం బ్యారేజీ (మూడు టీఎంసీల నిల్వ సామర్థ్యం)
- పులిచింతల ప్రాజెక్ట్ (45 టీఎంసీల నిల్వ సామర్థ్యం)
- కృష్ణానదిపై వేదాద్రి వద్ద ఎత్తిపోతల పథకం
- మైలవరం మల్లె తోటలకు ప్రసిద్ధి. తిరువూరు, విస్సన్నపేట, రెడ్డిగూడెం ప్రాంతాలు మామిడి తోటలకు ప్రసిద్ధి.
- పశ్చిమ కృష్ణాలో మిర్చి, పత్తి, మొక్కజొన్న వంటి వాణిజ్య పంటలు సాగు చేస్తారు.
- మునేరు డ్యాం
- జగ్గయ్యపేట వద్ద సిమెంట్ పరిశ్రమలు
- ఇబ్రహీంపట్నం వద్ద ఎన్‌టీటీపీఎస్ (8 యూనిట్లు, 2,560 మెగావాట్ల సామర్థ్యం)
- కొండపల్లి రిజర్వు ఫారెస్ట్
- కొండపల్లి కొయ్య బొమ్మలకు ప్రసిద్ధి

గాంధీ హిల్



ప్రసిద్ధ క్షేత్రాలు, ప్రదేశాలు

- విజయవాడలోని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఆలయం
- గుణదల మేరీమాత ఆలయం
- పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయం
- పుట్రేల మారెమ్మ తల్లి ఆలయం
- ముక్త్యాల ముక్తేశ్వర స్వామి వారి క్షేత్రం
- నెమలి వేణుగోపాల స్వామి ఆలయం
- తిరుమల గిరి వెంకటేశ్వర స్వామి ఆలయం
- కొండపల్లి కోట
- విజయవాడ భవానీద్వీపం
- విజయవాడ గాంధీహిల్
- విజయవాడ బాపూ మ్యూజియం
- జగ్గయ్యపేట బౌద్ధ స్థూపం
- వీరులపాడు మండలం అల్లూరు గ్రామంలో అతిపెద్ద బౌద్ధ మహాస్థూపం
- చందర్లపాడు మండలం రామన్నపేట, కంచికచర్ల మండలం పరిటాల వజ్రాలకు ప్రసిద్ధి

1952 నుంచి 2019 వరకు విజయవాడ పార్లమెంట్‌కు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజేతలు, పరాజితులు, మెజార్టీల వివరాలు

సంవత్సరం	అభ్యర్థి పేరు	పోలైన ఓట్లు	పార్టీ	ప్రత్యర్థి	పోలైన ఓట్లు	పార్టీ	మెజారిటీ
1952–57	హరీంద్రనాథ్ చటోపాధ్యాయ	–	స్వతంత్ర అభ్యర్థి	రాజ్యం సిన్హా		కాంగ్రెస్	74924
1957–62	కొమ్మరాజు అచ్చమాంబ	–	కాంగ్రెస్	తమ్మిన పోతరాజు		సీపీఐ	2088
1962–67	కానూరు లక్ష్మణరావు (డా. కేఎల్ రావు)	–	కాంగ్రెస్	నండూరు ప్రసాద్		సీపీఐ	22983
1967–71	డాక్టర్ కేఎల్ రావు	–	కాంగ్రెస్	ఏకగ్రీవం			
1971–77	డాక్టర్ కేఎల్‌రావు		కాంగ్రెస్	దాసరి నాగభూషణరావు		సీపీఐ	1,56,004
1977–80	గోడే మురహరి	2,39,733	కాంగ్రెస్	గొట్టిపాటి మురళీమోహన్	1,19,696	బీఎల్‌డీ	1,20,037
1980–84	చెన్నుపాటి విద్య	2,40,622	కాంగ్రెస్	కేఎల్ రావు	1,41,920	జేఎన్‌పీ	98,702
1984–89	వడ్డే శోభనాద్రీశ్వరరావు	3,18,023	టీడీపీ	చెన్నుపాటి విద్య	2,89,579	కాంగ్రెస్	28,444
1989–91	చెన్నుపాటి విద్య	4,23,867	కాంగ్రెస్	వడ్డే శోభనాద్రీశ్వరరావు	3,65,663	టీడీపీ	58,204
1991–96	వడ్డే శోభనాద్రీశ్వరరావు	3,26,890	టీడీపీ	చెన్నుపాటి విద్య	2,90,669	కాంగ్రెస్	36,211
1996–98	పర్వతనేని ఉపేంద్ర	3,97,709	కాంగ్రెస్	వడ్డే శోభనాద్రీశ్వరరావు	2,83,431	టీడీపీ	1,14,274
1998–99	పర్వతనేని ఉపేంద్ర	4,05,062	కాంగ్రెస్	దాసరి జైరమేష్	3,74,995	టీడీపీ	30,067
1999–2004	గద్దే రామ్మోహనరావు	4,82,968	టీడీపీ	ఉపేంద్ర	3,95,902	కాంగ్రెస్	87,066
2004–2009	లగడపాటి రాజగోపాల్	5,19,624	కాంగ్రెస్	అశ్వనీదత్	4,05,037	టీడీపీ	1,14,587
2009–2014	లగడపాటి రాజగోపాల్	4,29,394	కాంగ్రెస్	వంశీమోహన్	4,16,682	టీడీపీ	12,712
2014–2019	కేశినేని శ్రీనివాస్(నాని)	5,92,953	టీడీపీ	కోనేరు రాజేంద్రప్రసాద్	5,18,239	వైఎస్సార్ సీపీ	74,862
2019–2024	కేశినేని శ్రీనివాస్	5,75,498	టీడీపీ	పొట్లూరి వరప్రసాద్	5,66,772	వైఎస్సార్ సీపీ	8726

పెళ్ళిచూపులు

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



కమ్మ / 45y/5'7" / ప్రైవేట్ జాబ్/ 40,000/-PM/ ద్వితీయ వివాహ వరునికి కమ్మ, రెడ్డి, కాపు పిల్లలు లేని అందమైన వధువు కావలెను. Cell: 6301410589 [H-1027251]

రజక/కట్నప్రసక్తిలేదు/B.Tech/C.Govt. బ్యాంక్ మేనేజర్/SB I/80,000/-PM/5'9" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14317]

క్రిస్టియన్ మాల/కట్నప్రసక్తి లేదు / 29/ 5'9"/ M.Tech/ Govt.Asst.మేనేజర్/ HPCL/1 Lakh.PM అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-14317]

SC మాల&క్రిస్టియన్/M.Tech/ C. Govt. కస్టమ్స్ ఇన్స్‌పెక్టర్/80,000/-PM / 5'8"ఎత్తు /28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు. Ph: 9676995093 [HA-14317]

యాదవ/కట్న ప్రసక్తి లేదు/B.Tech,IIT/ C.Govt. మేనేజర్/IOCL/ 1.50Lakh PM / 6'ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-14317]

SC మాల క్రిస్టియన్/28Yrs/5'10"/ B.Tech, MBA, IM/ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్/ 18 Lakhs. PA/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ గల వరుడికి వధువు కావలెను. వాట్సాప్. 7416007606 [HA-14322]

కాపు/61Yrs/బిజినెస్/Hyd/వెల్ సెటిల్డ్ వరుడికి ఉన్నత కుటుంబానికి చెందిన 40-50 సం॥లోపు వధువు కావలెను. Ph: 6281550588 [HA-14322]

SC మాల/ 32/ 5'9"/ B.Tech/IIT/ SWE Job/30-L PA/Well Settled వరుడికి తగిన వధువు కావలెను. Ph 7702195227 [HA-13664]

గంపపుత్ర (బెస్త)/32 సం॥/5'9"/సెంట్రల్ Govt Job B.Tech, MBA, 15-L PA/ only Son బాగా స్థిరపడిన వరుడికి తగిన వధువు కావలెను. కుల పట్టింపు లేదు. Ph : 6301621607 [HA-13664]

డైరెక్ట్ కాంటాక్ట్: వైశ్య, 46Yrs/5'.5"/ బిజినెస్, జాబ్, 30Cr. స్థిరాస్తి గల ఏకైక అబ్బాయికి అందమైన అమ్మాయి కావలెను. కట్నం పట్టింపులేదు. (నో బ్రోకర్స్). 7680872085, 9182161015. [T-2641]

కమ్మ 56/5'10"/ Fair / NRI Doctor అక్కడే స్థిరపడిన వరుడుకు ఏ బాదర బంది లేని అందమైన చదువుకున్న 45 సం॥లోపు ఇంట్లో ఉండిపోయే వధువు కావలెను. ఫోన్ : 80746 87749 [V- 786904]

BC, యాదవ్ Age: 35 సం॥ 5.5 Fair కలర్ వరునికి తగిన BC, OC, FC వధువు కావలెను. ఆస్తి 1 కోటి రూ॥ నెలకు 20 వేల ఆదాయం, అర్జెంటుగా కావలెను. వరంగల్. 9440187043, 7989380219 [W-1264949]

★★

డైరెక్ట్/5'5"/55Yrs/కాపు. కుల పట్టింపు లేదు. నెలకు రూ. నల్బై యాభై వేల ఆదాయం కలిగి, సుమారు రూ. 40 లక్షల స్థిరాస్తి గల వ్యక్తికి మంచి మనసున్న వధువు కావలెను. పిల్లలు ఉన్నా, లేకున్నా ఓకే. Ph : 8341482731 [H-1177632]

M.Sc B.Ed, గవర్నమెంట్ జాబ్ చేయుచు ఆదర్శభావం గల వరునకు కులమతం పట్టింపు లేని వధువు కావలెను. డైరెక్ట్ 9160248588 [C-800226]

కమ్మ/కుల పట్టింపు లేదు/ఏజ్ 57yrs/2nd మ్యారేజ్ & లేట్ మ్యారేజ్ అయినా ఓకే/5'4"/ ఫెయిర్ /Govt. జాబ్ 95K (PM)/ ఒంటరి/ ప్రాపర్టీస్ కలవు/ఇల్లరికం కావలెను. #9581120134 [H-778770]

రెడ్డి/Age: 30, ఎత్తు : 5'4", పెళ్ళి లేక స్నేహ పూర్వకంగా కలసి ఉండుటకు ఆర్థికంగా స్థిరపడిన వరుడు కావలెను. Ph: 9346025488 [H-778770]

వరుడు కావలెను



రెడ్డి/విడో, కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/Age: 29, Qly: డిగ్రీ/సొంత వ్యాపారం కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. 1st (or) 2nd (ఇల్లరికం OK). Ph: 9515673252 [HA-14318]

36yr/డైవర్సీ/కులపట్టింపులేదు/Govt. ఎంప్లాయ్ / 2,50,000/-లక్షలు (PM) వెల్ సెటిల్డ్ అందమైన వధువుకి సాంప్రదాయమైన వరుడు కావలెను (పిల్లలు ఉన్నా OK) సంప్ర : 9032445378 [H-778770]

బ్రాహ్మణ/33yrs/5'2"/ఇంటర్. "29yrs/5'4" డిగ్రీ. "26yrs/5'2"/MBA వధువులకు వరులు కావలెను/రిటైర్మెంట్ Pvt.Govt జాబ్ & పురోహితం అయినా OK Ph: 8074770878 [H-778770]

మాల/25/5'4"/B.Tech/C.Govt.Asst. మేనేజర్/ఇండియన్ బ్యాంక్/ 60,000/-PM/ అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-14317]

వడ్డెర/B.Tech/C.Govt.Asst మేనేజర్ /కెనరా బ్యాంక్/ 55000/-PM / 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14317]

హిందూ మాల/B.Tech, NIT/C.Govt. ఇన్స్‌పెక్టర్/ఎక్సైజ్ Dept/80,000/-PM/ 5'5" ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-14317]

బెస్త, గంగపుత్ర, అగ్నికుల క్షత్రియ/ M.Sc/ Govt.Jr.Asst/రెవెన్యూ Dept / 45000/-PM/ 5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-14317]

వాల్మీకి బోయ/B.Tech/Govt. ఇంజినీర్/ఎలక్ట్రికల్ Dept/60,000/-PM/ 5'5" ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-14317]

క్రిస్టియన్ మాదిగ/B.Tech, IIT/C.Govt. డిప్యూటీ మేనేజర్/ SBI/85000/-PM/ 5'4"ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 6305007091 [HA-14317]

రెండో పెళ్లి/విడో/52y/Fair/డైజాగ్/ లెక్చరర్/ వెల్ సెటిల్ పిల్లలు లేని ఏ బాదర బందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 8519803423 [HA-14322]

రెండో పెళ్లి/63y&61y&59y&57y& 55y& 53y &51y& 50y&48y&47y& 46y&44y& 43y&42y& 40y & 39y&37y& 35y& 33y&31y&30y& 28y&26y & 24y/"మా సేవ" (Since 1998): PH/WA: 9291503949 [HA-14318]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Chicago, Citizen, BS, 27, 6' 1", Engineer, 100 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 33, 5' 11", SWE, 295 K, H1, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 30, 6', Software Developer, 140 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Seattle, Citizen, BS, 28, 6', Sr SWE, 200 K, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Chicago, Citizen, BS, 24, 5' 5", SWE, 20 Crores, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, 27, 5' 5", SWE, 130 K, H1, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 27, 5' 4", SWE, 20 L P/A, 20 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 26, 5' 3, SWE, 60 K, 30 Crores, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



Seattle, Chicago, Dallas, Atlanta, USA
వివాహ సంబంధాలకై సంప్రదించండి
98480 11818
D.V. Koti Reddy

రెడ్డి Atlanta, BE, MS, 31, 6' 1", Systems Engineer, 110 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 30, 5' 8", Lead Analyst, 61 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 30, 5' 7", PG Doctor, 30 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 9", Engineer, 110 K, 40 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Seattle, BE (NIT), MS, 25, 5' 6", SWE, 100 K, H1, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 32, 5' 8", Manager, 40 L P/A, 20 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 5", PG Doctor, Rich Family, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 6", Developer, USA, 10 Crores, Fair& Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

రెడ్డి/ కుల పట్టింపు లేదు/26y/B.Tech/ 5'4"/సిద్ధ స్థిరాస్తి కలిగి తండ్రి లేని ఏకైక వధువుకు మిడిల్ క్లాస్ వరుడు కావలెను. మీ ఫోటోలు వాట్సాప్‌లో సెండ్ చేయండి. Ph: 9885492498 [HA-14318]

రెడ్డి/2nd మ్యారేజ్/Age: 31, H:5'5", డిగ్రీ, Rental Shops, Land Well Settled గల అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం ఓకే) (కుల, ఆస్తి ప్రసక్తి లేదు) 1st/2nd OK. Ph: 9030062353 [HA-14318]

FC/విడో/58y/ కుల పట్టింపు లేదు/ ప్రభుత్వ రిటైర్డ్/Own House/మంచి ఆర్థిక స్తోమత గల ఒంటరి వధువుకు స్నేహ పూర్వకమైన వరుడు కావలెను. Ph: 9618862631 [H-600480]

కుల పట్టింపు లేదు/విడో/45/Medical Health Dept (DCHS) Doctor/సొంత హాస్పిటల్/3LPM/సొంత విల్లా/25 ఎ॥ ల్యాండ్/కోట్ల ఆస్తులు గల వెల్ సెటిల్ అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9959006282 [H-600480]

కమ్మ/48y/విడో/Govt. Job / సొంత ఇల్లు/సొంత బిజినెస్/5Lac Income/ 38Acres Land గల వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 7702576930 [H-600480]

ఆస్తి, కుల పట్టింపు లేని/వధువుకి వరుడు కావలెను/ 60y/విడో/ 5'4"/ సొంత బిజినెస్/1 L/PM/2 సొంత ఇల్లులు /పిల్లలు లేరు. Ph: 9381147915 [H-600480]

SC మాల హిందూ/B.Tech/ 25y/ 5'4"/సాఫ్ట్‌వేర్ ఇన్ఫోసిస్ (Hyd)/60K per Month చాలా అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9705960270 [H-600480]

కాపు/CNB/ 32/5'4"/ B.Tech/MBA/ 18L PA/SWE Job వెల్ సెటిల్డ్ in Hyd అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897091964 [HA-13664]

SC మాల/25/5'4"/M.Sc/Govt Job/ 9-LPA/ Well Settled (అగ్రికల్చర్) Ofco అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9390933661 [HA-13664]

గౌడ/ 27/ 5'4" / B.Tech/ MBA/ Govt.Job (AE) 12-L PA/ Well Settled వధువుకు వరుడు కావలెను. Ph: 6281925716 [HA-13664]

బ్రాహ్మణ/24/5'3"/B.Sc "27/5'4"/ MBA "30/ 5'3"/B.Sc "27/5'2"/ ఇంటర్/32/5'2"/ఇంటర్ వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్/ పురోహితులకు త్వరగా కుదుర్చబడును. Ph: 7842635086 [HA-14318]

వేదికలు



1వ/2వ/లేట్ విడో/విడోయర్/డైవర్స్ స్త్రీలకు మరియు పురుషులకు కుల పట్టింపు లేని అన్ని కులాల వారికి వ॥ 21-80 సం॥ పెళ్లి సంబంధాలు త్వరగా చూడబడును. సంప్ర : 8374802603 [H-778770]

మాల, మాదిగ స్పెషల్, IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్ USA, UK. Ph: 7396915712 [HA-14322]

రెడ్డి - పరిచయ వేదిక- 26/05/24న 10.00AM నుండి రెడ్డి వధూవరుల పరిచయ వేదిక (India/USA) కొత్తపేట, Hyd. సంప్ర: P. Prabhakar Reddy. Ph: 9391198332 [HA-14322]

తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి మండల, జిల్లా కేంద్రాల్లో క్రిస్టియన్ హెవెలీ మ్యాట్రిమోనికి కోఆర్డినేటర్లు (ఫ్రాంఛైజీలు) కావలెను. ఐయోడేటాను 7330957771 కు వాట్సాప్ చేయండి. ఆకర్షణీయమైన వేతనం. [HA-97068]

"శుభమస్తు" మ్యారేజ్ బ్యూరో TM Estd: 1995 గౌడ, ఈడిగ, శెట్టిబలిజ, 1st/2nd, దేశ/విదేశీ సంబంధాలకై సం॥ లింగాల కాంప్లెక్స్ DSNR, HYD వ్యవస్థాపకులు : Late S.నారాయ గౌడ్. సం॥ S.రాములు గౌడ్. 8790690309 [H-600467]

శ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులములవారికి Govt/ సాఫ్ట్‌వేర్/ గెజిటెడ్/ MBBS/ PG/ NRI/Pvt/బిజినెస్/1వ/2వ/లేట్ AP/TS 15 సం॥ Exp. Ph: 9100474440 [HA-32115]

Brahmin, Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 8522047149 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14318]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14318]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 8522047149 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14318]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14318]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 8522047149/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14318]

Personal Service- అన్ని కులాలు, అన్ని జిల్లాలు సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్,అబ్రాడ్ మొదటి, రెండవ, లేట్ మ్యారేజ్‌లు తొందరగా చూడబడును. పూర్ణ మ్యాట్రిమని, తిరుపతి, 7093722724. [T-2925]

SC మాల, మాదిగ, క్రిస్టియన్స్ మాత్రమే, 1st మ్యారేజ్ పెళ్లి సంబంధాలకై సంప్రదించండి, సత్యనారాయణ. Verified All Govt Jobs Profiles కలవు. ఫ్రీ రిజిస్ట్రేషన్ వాట్సాప్ - 7989021063. [B-1251791]

★★

మాల (క్రైస్తవ, హిందు) B.Tech, M.Tech, M.S, MBA, MBBS చదువులతో డాక్టర్స్, S.W బ్యాంక్ జాబ్ చేస్తున్న వధూవరుల వివరాలకు kalyanamala.org ✆ 94405 45049 [B-1264379]


2nd మ్యారేజ్ క్రిస్టియన్ సంబంధాలు వధూవరులకి గవర్నమెంట్ / ప్రైవేట్ ఎంప్లాయిస్‌కి, ఇంజనీర్స్‌కి చూడబడును. ✆ : 77949 11019 [R-1151750]

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్ని తొలగించిన చరిత్ర చంద్రబాబుది

- ఏపీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కోచైర్మన్ డి.రత్నరాజు
- సీఎం జగన్ ఏ ఒక్క ఔట్ సోర్సింగ్ ఉద్యోగినీ తొలగించలేదు

సాక్షి, అమరావతి: చంద్రబాబు మెగా డీఎస్సీ అంటున్నారని, అంటే ఆయన అధికారంలోకి వస్తే ప్రమాదంలోకి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ టీచర్లను నెట్టేయడమే అవుతుందని ఏపీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కోచైర్మన్ డి.రత్నరాజు శనివారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించిన చరిత్ర చంద్రబాబుకు ఉందని ఆయన తెలిపారు. 1998, 2008 డీఎస్సీల్లో అన్యాయం జరిగిన టీచర్లకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ న్యాయం చేశారని ఆయన తెలిపారు. గతంలో చంద్రబాబు పాలనలో ఆయుష్ శాఖలో సుమారు 700 మంది పారా మెడికల్ సిబ్బందిని, సాక్షర భారత్ కోఆర్డినేటర్లను.. ఇలా చాలా మందిని తొలగించారని ఆయన గుర్తు చేశారు. సీఎం జగన్ ఐదు సంవత్సరాల్లో ఒక్క ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని కూడా తొలగించలేదని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో ఏజెన్సీలు 6 నెలలయినా జీతాలు ఇవ్వకుండా ఈపీఎఫ్ జమచేయకుండా ఈఎస్ఐ కట్టకుండా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేశాయని చెప్పారు. సీఎం జగన్ ఇచ్చిన మాట మేరకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పీఆర్సీ ఇచ్చారని, 1వ తేదీనే జీతాలు ఇస్తున్నారని ఆయన తెలిపారు.

సీల్ లేకుండా బ్యాలెట్ బాక్స్‌లు



లేమల్లెపాడులో బ్యాలెట్ బాక్స్‌కు కొత్త సీల్ వేస్తున్న అధికారులు

ప్రత్తిపాడు: హోం ఓటింగ్‌లో భాగంగా శనివారం ఎన్నికల అధికారులు గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం లేమల్లెపాడులో హోం ఓటింగ్‌కు వెళ్లారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వేయించి పత్రాలను బ్యాలెట్ బాక్స్‌లో వేయించారు. బాక్స్‌ను కారులో పెడుతున్న సమయంలో స్థానికులు బాక్స్‌కు సీల్ లేకుండా తాళం వేసి ఉండటాన్ని గమనించి ఎన్నికల అధికారులను ప్రశ్నించారు. బాక్స్‌కు సీల్ వేశామని, క్లాత్ ఎక్కడో మధ్యలో జారి పడిపోయి ఉంటుందనడంతో అభ్యంతరం వ్యక్తం చేశారు. వట్టిచెరుకూరు తహశీల్దార్ గ్రామానికి చేరుకుని, ప్రధాన పార్టీలకు చెందిన పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బాక్స్‌కు మరో సీల్ వేశారు.

'ల్యాండ్ టైటిల్లింగ్' పటిష్టమైన భూహక్కు చట్టం

- 2014లో మోదీ డిజిటల్ ఇండియాలో భాగంగా రూపకల్పన
- గొప్ప భూ సంస్కరణగా మారుతుంది
- ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులర్ కమిటీ మాజీ సభ్యుడు, ఏపీ ఓపెన్ మైండ్స్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి
- 'ఎన్నికలు 2024–రాష్ట్ర భవిష్యత్తు' అంశంపై సెమినార్



'ఎన్నికలు 2024-రాష్ట్ర భవిష్యత్తు'పై నిర్వహించిన సెమినార్‌లో డాక్టర్ ఎన్.రాజశేఖర్‌రెడ్డి తదితరులు

పెనుగొండ/పెనుమంట్ర: దేశంలోని సామాన్యుడి భూమికి రక్షణ కల్పించాలన్న లక్ష్యంతో 2014 మోదీ డిజిటల్ ఇండియాలో భాగంగా కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ సూచనల మేరకు ల్యాండ్ టైటిల్లింగ్ చట్టం రూపొందిందని ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులర్ కమిటీ మాజీ సభ్యుడు, సీఈవో, ఏపీ ఓపెన్ మైండ్స్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం మార్టేరులోని రెడ్డి కళ్యాణ మండపంలో శనివారం 'ఎన్నికలు 2024–రాష్ట్ర భవిష్యత్తు'పై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. ల్యాండ్ టైటిల్లింగ్ చట్టంపై కూటమిలోని టీడీపీ, జనసేన పార్టీలు ప్రజలను తప్పుదారి పట్టించేలా దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రధాని మోదీ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ల్యాండ్ టైటిల్లింగ్ యాక్టును తెరపైకి తేవడంతో 2019లో అంకురార్పణకు నోచుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వంతోపాటు, నీతి ఆయోగ్ సైతం పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు చేయడంతో కొన్ని మార్పులతో 2023లో చట్టానికి తుది మెరుగులు దిద్దారని, అయితే ఇంకా పూర్తిగా ఎక్కడా అమలు చేయలేదని స్పష్టం చేశారు. దీనికి సంబంధించి ముందుగా సర్వే పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో 17 వేల గ్రామాలకు గాను, ఇప్పటి వరకు ఏడువేల గ్రామాల వరకు మాత్రమే సర్వే పూర్తయిందని వివరించారు. కేంద్రమే నేరుగా చట్టం చేయొచ్చు కదా అంటూ ప్రశ్న తలెత్తవచ్చని, అయితే రెవెన్యూ వ్యవస్థ అనేది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వాలే చేయాల్సి ఉంటుందని వివరించారు.

ఎవరి వల్ల మంచి జరిగిందో వారికే ఓటెయ్యాలి..

ఎన్ఆర్‌టీ ఎఫైర్స్ చైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వెంకట్ ఎస్.మేడపాటి మాట్లాడుతూ హామీలను 99 శాతం అమలు చేసి ధైర్యంగా వస్తున్న వ్యక్తి సీఎం జగన్ అని కొనియాడారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతికీ తావివ్వకుండా పారదర్శకంగా పాలన అందించారని చెప్పారు. నవరత్నాల అమలు విభాగం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఎ.నారాయణమూర్తి మాట్లాడుతూ సీఎం జగన్ విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యం కల్పించి ప్రాంతాలు, కులాలు, వర్గాలకు అతీతంగా అందరికీ ప్రయోజనాలు కల్పిస్తూ పరిపాలన అందించారని చెప్పారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లలో రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి బాటలో నడిపి మంచి జరిగితేనే ఓటు వేయాలంటూ ఎంతో గుండె ధైర్యంతో సీఎం జగన్ చెప్పి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని చెప్పారు. నెదర్లాండుకు చెందిన ఎన్ఆర్ఐ కార్తీక్ ఎల్లా ప్రగఢ మాట్లాడుతూ రాష్ట్రంలో సంపద సృష్టించానంటూ 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు పాలనలోనూ రూ.13 వేల కోట్లు రెవెన్యూ లోటు ఉందన్నారు. మరి సృష్టించిన సంపద ఎక్కడకు వెళ్లిందని ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో అప్పులు 27 శాతం ఉంటే, సీఎం జగన్ పాలనలో కేవలం 12 శాతం మాత్రమే ఉన్నాయన్నారు. దేశంలో ఒక్కో విద్యార్థికి రూ.2 వేలు ఖర్చు చేస్తుంటే, రాష్ట్రంలో 10 రెట్లు ఎక్కువగా ఖర్చు చేస్తున్నారని ప్రశంసించారు. పౌష్టికాహారం అందించడానికి దేశ వ్యాప్తంగా రూ.7 ఖర్చు చేస్తుంటే, రాష్ట్రంలో రూ.21 ఖర్చు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జాతీయ యోగ అసోషియేషన్ అధ్యక్షుడు చెరుకువాడ వెంకటనరసింహరాజు, ఐటీ వింగ్ సెక్రటరీ డీఎడ్ కాలేజెస్ రాష్ట్ర అధ్యక్షుడు, సెమినార్ కో ఆర్డినేటర్ మేడపాటి విజయరెడ్డి, కొవ్వూరి నాని, ఏంఎపీ చైర్మన్ వెలగల వెంకట రమణ, ఎంపీపీ కేవీ నారాయణరెడ్డి, జెడ్పీటీసీ కర్రి గౌరి సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

జిరాక్స్‌కి, ఈ-సర్టిఫికెట్‌కి తేడా తెలియదా?

ఎంఏ ఎకనామిక్స్ చదివిన చంద్రబాబు, ఏం చదివారో కూడా తెలియని ఇతర నాయకులు దీనిపై కుయుక్తులు పన్నారని రాజశేఖర్ రెడ్డి చెప్పారు. ఇది కేవలం భూమి హక్కులను స్థిర పరిచే చట్టం మాత్రమేనన్నారు. సామాన్యులకు భూహక్కుపై భద్రత కల్పించడమే చట్టం లక్ష్యమన్నారు. అయితే.. రాష్ట్రంలో భూమి అంతా సీఎం జగన్ కబ్జా చేస్తారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని, ఇది ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. జిరాక్స్‌కి, ఈ-సర్టిఫికెట్‌కి తేడా తెలియని విధంగా ప్రతిపక్ష నేతలు ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు. స్టాంప్ పేపర్ల విషయంలో భారీ కుంభకోణాలు జరుగుతుండటంతో, తిరిగి దేశంలో ఎక్కడా భూ కుంభకోణాలు, స్టాంప్ పేపర్ల కుంభకోణాలకు తావివ్వకుండా ఈ-సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారని, దీనిలో భాగంగా ల్యాండ్ టైటిల్లింగ్ సంబంధించి ఈ-సర్టిఫికెట్లు వస్తున్నాయన్నారు. ఇది పటిష్ట చట్టమని, గొప్ప భూ సంస్కరణ చట్టంగా రూపాంతరం చెందడం ఖాయమన్నారు.

షా డీప్‌ఫేక్ ప్రసంగం వీడియో సృష్టికర్త అరెస్టు

- ఏఐసీసీ సోషల్ మీడియా జాతీయ సమన్వయకర్త అరుణ్‌రెడ్డిని సూత్రధారిగా తేల్చిన ఢిల్లీ పోలీసులు
- దీని వెనక కాంగ్రెస్ హస్తం ఏమైనా ఉందా అనే కోణంలో విచారణ


సాక్షి, న్యూఢిల్లీ: కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రసంగ వీడియోను డీప్‌ఫేక్‌గా సృష్టించిన వ్యక్తిని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు శుక్రవారం అర్ధరాత్రి అరెస్టు చేశారు. అమిత్ షా వీడియోను ఏఐసీసీ సోషల్ మీడియా విభాగం జాతీయ సమన్వయకర్త అరుణ్‌రెడ్డి డీప్‌ఫేక్ చేశారని పోలీసులు నిర్ధారించారు. దీని వెనక కాంగ్రెస్ ప్రముఖుల హస్తం ఏమైనా ఉందా అనే కోణంలో విచారణ చేపట్టారు. మెదక్‌లో ఏప్రిల్ 23న నిర్వహించిన సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ మళ్లీ అధికారంలోకి వస్తే మతప్రాతిపదికన అమలవుతున్న ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారు. కానీ ఆ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను అరుణ్‌రెడ్డి ఎడిట్ చేసి తాము అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఎత్తేస్తామని షా అన్నట్లుగా యాడ్ చేశారని ఢిల్లీ పోలీసులు చెప్పారు. అనంతరం ఆ వీడియోను ఏఐసీసీ, ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అన్ని వాట్సాప్ గ్రూపుల్లో అరుణ్‌రెడ్డి పోస్ట్ చేశారని పేర్కొన్నారు.

నేడు మరో అరెస్టుకు అవకాశం

వీడియో సృష్టికర్త అరుణ్‌రెడ్డి కాగా దాన్ని వైరల్ చేసింది మాత్రం తెలంగాణకు చెందిన వ్యక్తేనంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ఎక్స్' ఇప్పటికే ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులకు నివేదించింది. దీంతో ఇందుకు సంబంధించిన ఆధారాలను ఆదివారంలోగా తమకు సమర్పించాలని 'ఎక్స్'తోపాటు 'ఫేస్‌బుక్'ను పోలీసులు కోరారు. ఆదివారంలోగా ఆ డీప్‌ఫేక్ వీడియోను సోషల్ మీడియాలో తొలిసారి పోస్ట్ చేసిన వ్యక్తిని గుర్తించి అరెస్టు చేయనున్నారు.

సామాజికన్యాయం పాటిస్తున్న సీఎం జగన్

ఆలిండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జస్టిస్ ఈశ్వరయ్య



దాబాగార్డెన్స్: ఏపీలో సీఎం జగన్ ప్రభుత్వం సామాజికన్యాయం అమలుచేస్తోందని, ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తోందని ఆలిండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జస్టిస్ ఈశ్వరయ్య ప్రశంసించారు. విశాఖలోని వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరులతో మాట్లాడుతూ 'ధనికులకే అందుబాటులో ఉన్న కార్పొరేట్ విద్యను మించిన గొప్ప వసతులతో విద్యను పేదలకు సీఎం జగన్ అందుబాటులోకి తెచ్చారు. ప్రభుత్వ సేవలు నేరుగా ఇంటికి చేర్చారు. గతంలో ఏ ప్రభుత్వం చేయనివిధంగా అగ్రకుల పేదలను కూడా గుర్తించి వారికి సంక్షేమ ఫలాలు అందించడం గొప్ప విషయం. అర్హులైన ప్రతి వ్యక్తికి గృహ సౌకర్యం కల్పించిన తొలి సీఎం. ముఖ్యంగా రాష్ట్రంలో 12శాతం ఉన్న పేదరికాన్ని 4శాతానికి తగ్గించడంతోపాటు అభివృద్ధి చెందిన దేశాలే అందిస్తున్న విద్యా భద్రత, ఆహార భద్రత, ఆరోగ్య భద్రతను ఏపీలోని ప్రతి వ్యక్తికి జగన్ ప్రభుత్వం కల్పిస్తోంది. తన పాలనలో మంచి జరిగి ఉంటే ఓటు వేయండి.. అని కోరుతున్న దేశలోనే తొలి సీఎం జగన్. ప్రతి ఒక్కరూ మళ్లీ వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి గెలిపించాలి' అని జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు.

బీజేపీ, తోక పార్టీలను ఓడించాలి

విధ్వంసకర విధానాలను అవలంబిస్తున్న బీజేపీతోపాటు ఆ పార్టీతో జట్టు కట్టిన తోక పార్టీలనూ ఓడించాలని జస్టిస్ ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. 'బీసీ కులగణనను మోదీ పట్టించుకోలేదు. ముస్లిం రిజర్వేషన్ తీసేస్తామని ప్రకటించడం దుర్మార్గం' అని జస్టిస్ ఈశ్వరయ్య చెప్పారు.

డిప్యూటీ సీఎం బూడి హత్యకు కుట్ర

- బూడి ఇంటి చుట్టూ డ్రోన్‌తో రెక్కీ
- అనుమానంతో డ్రోన్ ఆపరేటర్లను పట్టుకున్న గ్రామస్తులు
- పొంతన లేని సమాధానాలు చెప్పడంతో పోలీసులకు అప్పగింత
- తన అనుచరులతో కలిసి రివర్స్‌లో ఫిర్యాదు చేయించిన సీఎం రమేష్



పోలీసుతో సీఎం రమేష్ వాగ్వాదం

దేవరాపల్లి (అనకాపల్లి జిల్లా): డిప్యూటీ సీఎం, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు ఇంటి వద్ద డ్రోన్ కెమెరాతో నలుగురు రెక్కీ నిర్వహించడం వివాదాస్పదమైంది. గ్రామస్తులు వారిని పట్టుకుని, తమ నేత బూడి ముత్యాలనాయుడు హత్యకు కుట్ర పన్నారని ఆరోపిస్తూ పోలీసులకు అప్పగించారు. ముత్యాలనాయుడు ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్ జోక్యం చేసుకోవడంతో వివాదం ముదిరింది. రాత్రి వరకు హైడ్రామా నడిచింది. దేవరాపల్లి మండలం తారువలోని బూడి ఇంటి చుట్టూ శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో డ్రోన్‌తో రెక్కీ నిర్వహించారు. అరగంటకు పైగా ముత్యాలనాయుడు ఇంటి పరిసరాల్లో డ్రోన్ చక్కర్లు కొట్టడంతో అనుమానం వచ్చిన గ్రామస్తులు డ్రోన్ ఆపరేటర్లను ఆరా తీశారు. పొంతన లేని సమాధానం చెప్పడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ డి.నాగేంద్ర గ్రామానికి చేరుకుని డ్రోన్, బీజేపీ జెండా సహా హైదరాబాద్‌కు చెందిన డ్రోన్ ఆపరేటర్ చిలకల పాండురంగారావు, అసిస్టెంట్ ఆపరేటర్ పాట్టి సాయికృష్ణ, చొప్ప గంగాధర్, కొమర అప్పారావులను అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లారు. తన హత్యకు కుట్ర పన్నారని, అనుమతులు లేకుండా తన ఇంటి చుట్టూ డ్రోన్‌తో రెక్కీ నిర్వహించారని ముత్యాలనాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సీఎం రమేష్ ఎదురుదాడి

విషయం తన అనుచరుల ద్వారా తెలుసుకున్న సీఎం రమేష్ డ్రోన్ ఆపరేటర్లను తారువ గ్రామస్తులపై ఎదురు ఫిర్యాదు ఇవ్వాలని సూచించారు. సాయంత్రం 4 గంటల సమయంలో అనుచరులు, టీడీపీ కార్యకర్తలతో దేవరాపల్లి పోలీసుస్టేషన్‌కు చేరుకున్నారు. తమ కార్యకర్తలపై దాడి చేసిన బూడి వర్గీయులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ముత్యాలనాయుడు ఇంటి వద్దకు వెళ్లేందుకు సీఎం రమేష్ సిద్ధం కాగా.. పోలీసులు నిరాకరించారు. రౌడీమూకల మాదిరిగా పోలీసులను నెట్టుకుంటూ తన వెంట ఉన్న పచ్చ దండుతో రమేష్ తారువకు వెళ్లారు. ముత్యాలనాయుడి మరో ఇంటి వద్దకు (ఆ ఇంట్లో ఎన్నికల్లో పోటీ చేస్తున్న ముత్యాలనాయుడి కుమారుడు రవికుమార్ ఉంటున్నారు) వెళ్లగా.. రమేష్ వస్తున్న విషయం తెలుసుకుని ముత్యాలనాయుడు ఆ ఇంటి వద్ద తన అనుచరులతో బైఠాయించారు. ఈ ఇల్లు కూడా తన పేరిట ఉందని, ఎవరొస్తారో చూస్తానని హెచ్చరించారు. విషయం తెలుసుకుని అవాక్కయిన సీఎం రమేష్ తన అనుచరులతో కలిసి హనుమాన్ ఆలయం ముందు మెట్లపై కూర్చుండి పోయారు. తారువ గ్రామస్తులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు అక్కడికి చేరుకుని తమ ఊళ్లో రౌడీ రాజకీయం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీసులు వెళ్లిపోవాలని కోరడంతో సీఎం రమేష్ పోలీసు జీపు ఎక్కారు. దీంతో రమేష్ ఎక్కిన జీపునకు అడ్డంగా గ్రామస్తులు బైఠాయించారు. గూండాగిరీ చేసిన సీఎం రమేష్ బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. దీంతో అరగంటకు పైగా సీఎం రమేష్ ఎక్కిన పోలీసు వాహనం నిలిచిపోయింది. ఆ వాహనాన్ని గ్రామస్తులు చుట్టుముట్టడంతో సీఎం రమేష్, అతని అనుచరవర్గం భయంతో వణికిపోయారు. పోలీసులు అతికష్టంపై రమేష్ ఎక్కిన వాహనాన్ని ముందుకు పంపించగా.. గ్రామస్తులు మాత్రం ఊరి పొలిమేర దాటే వరకు వెంబడించారు.

క్లుప్తంగా...

రేపు ఏపీ ఐసెట్

అనంతపురం: ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన ఏపీ ఐసెట్ ఈనెల 6న నిర్వహించనున్నట్లు రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కె.హుస్సేన్ రెడ్డి, రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ పి.మురళీకృష్ణ తెలిపారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో శనివారం దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఏపీఐసెట్‌కు రాష్ట్రవ్యాప్తంగా 48,828 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. మొత్తం 113 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 111, హైదరాబాద్‌లో రెండు పరీక్ష కేంద్రాలను ఉన్నాయని పేర్కొన్నారు. పరీక్ష సమయం రెండున్నర గంటలు ఉంటుందని, ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఉదయం కేటాయించిన వారు 9 గంటల్లోపు, మధ్యాహ్నం అయితే 2.30 గంటలలోపు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. క్యాలిక్యులేటర్లు, గణితం/లాగ్ బుక్స్, పేజర్లు, సెల్‌ఫోన్లు, వాచీలు, పెద్ద కళ్లద్దాలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి తీసుకెళ్లడం నిషిద్ధమని తెలిపారు. సమావేశంలో ఎస్కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎంవీ లక్ష్మయ్య, ఏపీ ఐసెట్ కోర్ కమిటీ సభ్యులు ప్రొఫెసర్ జి.నరసింహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆకాశవాణిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల ప్రసంగాలు

6 నుంచి 8వ తేదీ వరకు

విజయవాడ కల్చరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఆదేశం మేరకు 6 నుంచి 8వ తేదీ వరకు ఉదయం 10 గంటలకు, సాయంత్రం 5 గంటలకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధుల ప్రసంగాలు విజయవాడ ఆకాశవాణి కేంద్రంలో ప్రసారం కానున్నాయి. ఈ విషయాన్ని ఆకాశవాణి కార్యక్రమం విభాగాధిపతి బి.వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. సోమవారం ఉదయం వైఎస్సార్‌సీపీ, టీడీపీ, సాయంత్రం వైఎస్సార్‌సీపీ, బీజేపీ, మంగళవారం ఉదయం వైఎస్సార్‌సీపీ, టీడీపీ, సాయంత్రం, సీపీఐ (ఎమ్), కాంగ్రెస్, బుధవారం ఉదయం టీడీపీ, వైఎస్సార్‌సీపీ, సాయంత్రం బీఎస్పీ, టీడీపీ ప్రతినిధుల ప్రసంగాలుంటాయని వివరించారు. ఎన్నికల సంఘం సూచన మేరకు వైఎస్సార్‌సీపీకి 53 నిమిషాలు, టీడీపీకి 48 నిమిషాలు, బీజేపీ, బీఎస్పీ, సీపీఐకు 15 నిమిషాలు కేటాయించినట్లు తెలిపారు. వీటిని ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు ప్రసారం చేస్తాయని పేర్కొన్నారు.

ముస్లిం రిజర్వేషన్ల రద్దు యత్నాలపై బీజేపీని ప్రశ్నించని సీఎం జగన్

పీసీసీ అధ్యక్షురాలు షర్మిల



కడప వైఎస్సార్ సర్కిల్: ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లను బీజేపీ రద్దు చేయాలని చూస్తోందని దీనిపై సీఎం జగన్ ఒక్కరోజు కూడా ప్రశ్నించడం లేదని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. శనివారం వైఎస్సార్ జిల్లా కేంద్రం కడపలోని పలు ప్రాంతాల్లో ఆమె రోడ్ షో నిర్వహించి ఎన్నికల ప్రచారం చేపట్టారు. పార్లమెంట్‌లో చట్టాలు చేస్తుంటే ఈ జగన్.. ఈ బాబు మౌనం వహించారు తప్పితే నోరు మెదపలేదని చెప్పారు. చట్టసభలో నిందితులు అడుగు పెట్టకూడదని తాను పోటీ చేస్తున్నట్టు తెలిపారు.

చంద్రబాబును ఒక్కసారే కలిశాను..

టీడీపీ అధినేత చంద్రబాబుతో తాను మాట్లాడినట్లు ఆధారాలుంటే చూపాలని మీడియా సమావేశంలో షర్మిల డిమాండ్ చేశారు. తాను చంద్రబాబుతో చేతులు కలిపినట్టు ఆరోపణలు చేస్తున్నారని, అందుకు ఒక్క సాక్ష్యం అయినా, ఒక్క ఆధారం అయినా చూపించగలరా? అని ప్రశ్నించారు. ఇప్పటివరకు చంద్రబాబును ఒక్కసారి మాత్రమే కలిశానని, అది కూడా తన కొడుకు పెళ్లికి పిలవడానికి మాత్రమే వెళ్లానని తెలిపారు.

వ్యవస్థలపై నమ్మకం పోగొట్టేలా బాబు వ్యాఖ్యలు

వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి

సాక్షి, అమరావతి: ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు చేస్తున్న దుర్మార్గపు వ్యాఖ్యలు వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం పోగొట్టేలా ఉన్నాయని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి ధ్వజమెత్తారు. 14 ఏళ్ల సీఎంగా చేసిన చంద్రబాబు నీచాతి నీచంగా దిగజారి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. శనివారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ.. చంద్రబాబు ఐవీఆర్ఎస్ ద్వారా ఫోన్లు చేస్తూ భూములన్నీ సీఎం జగన్ లాక్కుంటాడని దిక్కుమాలిన రాజకీయాలు చేస్తున్నారన్నారు. సీఎం జగన్ పేదలకు భూములు పంచేవాడే తప్ప లాక్కొనే వాడు కాదని చెప్పారు. అసలు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు అంటే ఏంటో బాబుకు తెలుసా అని నిలదీశారు. రైతన్నలకు వారి భూములపై ఎల్లవేళలా సంపూర్ణ హక్కులు ఉండేట్టు చేయడమే ఈ చట్టమని చెప్పారు. ఈ చట్టం పెద్ద సంస్కరణ అవుతుందన్నారు. ప్రస్తుతం అధిక శాతం భూముల్లో వివాదాలున్నాయని తెలిపారు. రైతన్నలు, ప్రజలు కోర్టులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టం వీటన్నింటినీ పరిష్కరించి, వివాదం లేని గ్యారంటీ ఇచ్చే గొప్ప సంస్కరణ అని తెలిపారు. చంద్రబాబు చెప్పే అబద్ధాలను నమ్మవద్దని కోరారు.

ఐరాసలో జగన్ విజన్

అంతర్జాతీయ వేదికపై రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినిపించిన పశ్చిమ గోదావరి జిల్లా సర్పంచ్



న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో పశ్చిమగోదావరి జిల్లా పేకేరు గ్రామ సర్పంచ్ కునుకు హేమకుమారి ఇతర ప్రతినిధులు

సాక్షి, అమరావతి/సాక్షి, న్యూఢిల్లీ: పక్షపాతం, పైరవీలకు, అవినీతికి తావులేకుండా ప్రజల ఇళ్ల వద్దకే ప్రభుత్వ సేవలను తీసుకెళ్లే విప్లవాత్మక పాలనా సంస్కరణలతో పాటు మహిళా సాధికారత లక్ష్యంగా గత ఐదేళ్లుగా రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అమెరికాలోని ఐక్యరాజ్య సమితి వేదికపై మరోసారి ఆవిష్కృతమయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు కల్పించడం.. మహిళా సాధికారిత కోసం ఆయా దేశాల్లో కొనసాగుతున్న కార్యక్రమాలపై ఐరాస ప్రధాన కార్యాలయంలో శుక్రవారం రాత్రి (భారత కాలమానం ప్రకారం) జరిగిన సదస్సుకు పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం మండలం పేకేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ కునుకు హేమకుమారి హాజరయ్యారు. ఈమెతోపాటు త్రిపురకు చెందిన జెడ్పీ చైర్‌పర్సన్ సుప్రియ దాస్ దత్తా, రాజస్థాన్‌కు చెందిన మరో సర్పంచ్ నీరూ యాదవ్‌లు 'లోకలైజింగ్ ది ఎస్‌డీజీ–'విమెన్ ఇన్ లోకల్ గవర్నెన్స్ ఇన్ ఇండియా లీడ్ ది వే' పేరుతో జరిగిన సదస్సులో మహిళా సాధికారిత కోసం భారత్‌లో జరుగుతున్న కార్యక్రమాలపై వీరు తమ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కుసుమ హేమకుమారి ఏపీలో మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించే దిశగా సీఎం జగన్ అమలుచేసిన వైఎస్సార్ ఆసరా పథకాన్ని ప్రస్తావించారు. 2019 ఎన్నికల నాటికి రాష్ట్రవ్యాప్తంగా పొదుపు సంఘాల పేరిట బ్యాంకుల్లో ఉన్న మహిళల అప్పు మొత్తం రూ.25,570.79 కోట్లను నాలుగు విడతల్లో వైఎస్సార్ ఆసరా పథకం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఆయా మహిళలకు అందజేసిందని చెప్పారు. దీంతోపాటు పొదుపు సంఘాల మహిళలు బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించే వారికి వారి వడ్డీ డబ్బులను ప్రభుత్వమే భరించే సున్నావడ్డీ పథకాన్ని కూడా ఆమె ఈ అంతర్జాతీయ వేదికపై ప్రస్తావించారు.

పేద మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించేలా..

ఇక సొంతంగా వ్యాపార అవకాశాలు మెరుగుపరుచుకోవడం ద్వారా పేద మహిళలు తమ కలలను సాకారం చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు ఆమె వివరించారు. మరోవైపు.. మహిళలు ఉన్నత చదువులు చదువుకునేందుకు వీలుగా విద్యాదీవెన వంటి కార్యక్రమాలు అమలుచేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సైతం లక్‌పతీ దీదీ లాంటి కార్యక్రమాలు చేపట్టిందని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తోడ్పాటుతో తమ గ్రామంలో ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు హేమకుమారి వివరించారు. అలాగే, పౌష్టికాహారంపై గర్భిణీలకు అవగాహన కలిగిస్తూ, ప్రభుత్వమే వారికి పోషకాహారం అందిస్తూ మాతా, శిశు మరణాల నివారణకు చేపట్టిన కార్యక్రమాలను ఆమె చెప్పారు. ఆర్నెల్ల క్రితం 2023 సెప్టెంబరులో ఇదే వేదికపై జరిగిన హైలెవల్ పొలిటికల్ ఫోరం (సదస్సు)లో మన రాష్ట్రానికి చెందిన వివిధ ప్రభుత్వ పాఠశాలల పేద పిల్లలు హాజరైన విషయం తెలిసిందే. వీరు కూడా రాష్ట్రంలో సీఎం జగన్ ప్రభుత్వ బడుల బలోపేతానికి చేపట్టిన కార్యక్రమాలను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లారు.

'స్థానిక' ప్రభుత్వాల్లో 46 శాతం మంది మహిళలే..

ఇక ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్ మాట్లాడుతూ.. భారత్‌లో స్థానిక ప్రభుత్వాల స్థాయిలో ఎన్నికైన ప్రజాప్రతినిధుల్లో 46 శాతం మంది మహిళలేనని తెలిపారు. అలాగే, దేశంలో బాల్య వివాహాలను నిరోధించడం, విద్యను ప్రోత్సహించడం, ఆర్థికంగా నిలదక్కుకోవడం.. జీవనోపాధి అవకాశాలు కల్పించడం.. పర్యావరణ సుస్థిరత.. క్రీడలు వంటి కార్యక్రమాల ద్వారా స్థానిక ప్రభుత్వాల స్థాయిలో కూడా మహిళలు, బాలికలకు సాధికారత కల్పించే కార్యక్రమాలను త్రిపుర, రాజస్థాన్ నుంచి హాజరైన ప్రతినిధులు వివరించారు.

నేడు నీట్ యూజీ

దేశవ్యాప్తంగా పరీక్ష రాయనున్న 24 లక్షల మందికి పైగా విద్యార్థులు

- 557 నగరాలు, పట్టణాలు, దేశం వెలుపల 14 నగరాల్లో నిర్వహణ
- మధ్యాహ్నం 2 నుంచి 5.20 గంటల వరకు పరీక్ష



సాక్షి, అమరావతి: ఎంబీబీఎస్, బీడీఎస్ ఇతర యూజీ వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్ యూజీ–2024)ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఆదివారం నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా 557 నగరాలు, దేశం వెలుపల 14 నగరాల్లో పరీక్ష నిర్వహించనున్నారు. పెన్ అండ్ పేపర్ మోడ్‌లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5:20 గంటల వరకు పరీక్ష ఉంటుంది. ఉదయం 11 గంటలకు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందని ఎన్‌టీఏ ఇప్పటికే ప్రకటించింది, నిమిషం నిబంధన అమల్లో ఉంటుందని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, కర్నూలు, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాలతో పాటు, పలు పట్టణాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.

24 లక్షల మందికి పైగా..

ఈ ఏడాది దేశవ్యాప్తంగా 24 లక్షల మందికిపైగా విద్యార్థులు నీట్ యూజీ రాయనున్నట్టు ఎన్‌టీఏ తెలిపింది. అయితే గతేడాది ఏపీ నుంచి 68,578 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 42,836 మంది అర్హత సాధించారు. ఈ ఏడాది 70 వేల మందికిపైగా పరీక్ష రాసే అవకాశం ఉంది.

706 కళాశాలల్లో లక్షకు పైగా ఎంబీబీఎస్ సీట్లు

నీట్ యూజీలో అర్హత సాధించిన విద్యార్థులకు దేశవ్యాప్తంగా 706 వైద్య కళాశాలల్లో ప్రవేశాలకు అవకాశం లభిస్తుంది. ఈ కళాశాలల్లో లక్షకుపైగా ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో 5,360 సీట్లు ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం నుంచి ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, పాడేరుల్లో కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో మరో 500 సీట్లు కొత్తగా సమకూరనున్నాయి.

విద్యార్థులు పాటించాల్సిన నిబంధనలు

- పెన్ను, అడ్మిట్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో తీసుకెళ్లాలి.
- ఆధార్, పాన్, ఓటరు ఐడీ వంటి ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డు ఏదైనా ఒకటి తీసుకెళ్లాలి.
- ఫోన్లు, క్యాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు.
- ఉంగరాలు, చెవి పోగులు, నగలు, ఆభరణాలు వంటివి ధరించకూడదు.

వైఎస్సార్‌సీపీ డీఎన్‌ఏలోనే మైనారిటీలు

- ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ స్పష్టంగా చెప్పింది
- చంద్రబాబు, పురందేశ్వరి, పవన్ దీనిపై ఎందుకు మాట్లాడటం లేదు?
- దీనిపై ముస్లింలు కూడా కూటమిని గట్టిగా నిలదీయాలి
- ముస్లిం ఐక్య కార్యాచరణ సమితి ప్రతినిధులు, మతపెద్దలతో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



ముస్లిం పెద్దలతో భేటీ అయిన సజ్జల రామకృష్ణారెడ్డి

సాక్షి, అమరావతి: తమ పార్టీ డీఎన్ఏలోనే ముస్లిం మైనారిటీలు ఉన్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. ఆయన శనివారం తాడేపల్లిలో ముస్లిం ఐక్య కార్యాచరణ సమితి ప్రతినిధులు, మతపెద్దలతో సమావేశమయ్యారు. వారు తమ సమస్యలపై సజ్జలకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివంగత సీఎం వైఎస్సార్ తన హయాంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని గుర్తుచేశారు. దీనివల్ల ఎంతోమంది ముస్లిం విద్యార్థులు ఉన్నతవిద్యను అభ్యసించి ప్రపంచవ్యాప్తంగా వివిధరంగాల్లో ఉన్నతస్థానాల్లో ఉన్నారని, ఆర్థికంగా కూడా బాగా నిలదొక్కుకున్నారని చెప్పారు. సీఏఏ, ఎన్ఆర్‌సీ, యూసీసీలపైన కూడా వైఎస్సార్‌సీపీ స్పష్టత ఇచ్చిందన్నారు. సీఎం జగన్ ముస్లింలకు ఏడు సీట్లు ఇచ్చారని చెప్పారు. రాజ్యసభలో కూడా ముస్లింలకు సీటు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ స్పష్టంగా చెప్పిందన్నారు. దీనిపై చంద్రబాబు, పురందేశ్వరి, పవన్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఈ విషయంలో కూటమి నేతలు స్పష్టత ఇవ్వాలన్నారు. దీనిపై ముస్లింలు కూడా కూటమిని గట్టిగా నిలదీయాలని సూచించారు. వైఎస్సార్ హయాంలో వచ్చిన రిజర్వేషన్లను తొలగించటానికి వీల్లేదన్నదే తమ డిమాండ్ అని చెప్పారు. వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్ వ్యవహరిస్తున్నారని ఆయన చెప్పారు. మతపెద్ద నసీర్ అహ్మద్ మాట్లాడుతూ తమ విషయంలో చంద్రబాబు ద్వంద్వ నీతి ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. మరో పెద్ద హుస్సేనీబాబా మాట్లాడుతూ ముస్లింల అపోహలన్నీ సజ్జల రామకృష్ణారెడ్డి తొలగించారని చెప్పారు. ఎన్నికలలో ముస్లింలంతా రెండు ఓట్లు వైఎస్సార్‌సీపీకి వేయాలని సూచించారు. 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీని గెలిపిస్తామని ఆయన పేర్కొన్నారు. ముస్లిం జేఏసీ కన్వీనర్ షేక్ మునీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం కోసం త్యాగం చేసిన నాయకుడు చంద్రబాబు

రేపల్లె, గుడివాడ సభల్లో పవన్‌కళ్యాణ్



పవన్ ప్రసంగిస్తుండగానే వెళ్లిపోతున్న ప్రజలు

సాక్షి ప్రతినిధి, బాపట్ల/రేపల్లె రూరల్/గుడివాడ రూరల్/అవనిగడ్డ: 'జనసేనను కాపాడుకునేందుకు కాదు.. రాష్ట్రాన్ని కాపాడేందుకే టీడీపీ, బీజేపీలతో పొత్తు పెట్టుకున్నాను. మీరు వైసీపీకి ఓటేస్తే కొరివితో తల గోక్కున్నట్లే. కూటమి ప్రభుత్వం వచ్చేస్తోంది. ఎన్ని సీట్ల మెజార్టీ అనేదే ప్రశ్న. వైఎస్సార్‌సీపీని నేలమట్టం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నార'ని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు. గుడివాడ, బాపట్ల జిల్లా రేపల్లె, అవనిగడ్డలో శనివారం జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. రోజూలాగే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రసంగించారు. రాష్ట్రం కోసం త్యాగంచేసిన నాయకుడు చంద్రబాబు అని పవన్ అన్నారు. తాను ఎవరికీ వ్యతిరేకిని కాదని, ప్రజల కోసమే పోరాడుతున్నానని.. అన్నింటికి తెగించే రాజకీయాల్లోకి వచ్చానని పవన్ స్పష్టంచేశారు. అధికారంలోకి వచ్చిన రెండువారాల్లో ప్రతి రౌడీ వెధవ మక్కెలు విరగ్గొట్టి కూర్చోబెడతామన్నారు. ఇక చిరంజీవినే ఇబ్బంది పెట్టిన వ్యక్తి, చంద్రబాబునూ ఇబ్బంది పెట్టారన్నారు. మ.2.16 గంటలకు హెలికాప్టర్ ద్వారా రేపల్లెకు చేరుకున్న పవన్ జనాలెవ్వరూ లేకపోవడంతో సా.5.30 వరకు బస్సులోనే ఉండిపోయారు. అలాగే, ఆయన ప్రసంగిస్తుండగానే ప్రజలు అధిక సంఖ్యలో వెళ్లిపోయారు. రాత్రి అవనిగడ్డలో జరిగిన సభలో దివిసీమ గొప్పతనాన్ని చెప్పారు.

గుడివాడ సభ వెలవెల

అంతకుముందు.. ఉదయం గుడివాడలో జరిగిన సభ జనాలులేక వెలవెలబోయింది. పవన్ కూడా ఆలస్యంగా వచ్చారు. ఎప్పుడు గుడివాడ వచ్చినా మూసపద్ధతిలో ఉంటున్న పవన్ ప్రసంగాన్ని వినేందుకు ప్రజలు ఆసక్తి చూపలేదు. సభ ఫెయిల్ కావడంతో కూటమి నేతల్లో ఓటమి భయం మరింత పెరిగింది. సభ ఫెయిల్ కావడానికి అక్కడి టీడీపీ అభ్యర్థిగా వెనిగండ్ల రాము ఒంటెత్తు పోకడలే కారణమని, టీడీపీలో కుమ్ములాటలు ఎక్కువయ్యాయని ఆ పార్టీ నాయకులు బాహాటంగానే ఆరోపిస్తున్నారు.

'సాక్షి' మాక్ ఈఏపీసెట్‌కు విశేష స్పందన

క్వశ్చన్ పేపర్– 'కీ' సాక్షి ఎడ్యుకేషన్.కామ్‌లో

సాక్షి ఎడ్యుకేషన్: సాక్షి మీడియా గ్రూప్, ఐసీఎఫ్ఏఐ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఏప్రిల్ 27, 28వ తేదీల్లో నిర్వహించిన సాక్షి మాక్ ఈఏపీసెట్–2024కు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రముఖ సబ్జెక్ట్ నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మాక్ టెస్టు వల్ల తాము ఎంతవరకు సిద్ధమయ్యాం?.. ఏఏ విభాగాల నుంచి ప్రశ్నలు వస్తాయి? ఏ ప్రశ్నలకు ముందుగా జవాబు రాయాలి? పరీక్షను ఎదుర్కొనే విధానం.. సమయపాలన వంటి ముఖ్యమైన అంశాలపై అవగాహన కలిగిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే సాక్షి మాక్ ఈఏపీసెట్–2024 కొశ్చన్ పేపర్, 'కీ'ని సాక్షి ఎడ్యుకేషన్.కామ్ (education.sakshi.com)లో చూడొచ్చు. ప్రతి ఏడాది ఎంసెట్, నీట్ విద్యార్థులకోసం అత్యున్నత ప్రమాణాలతో ఇలాంటి మాక్ టెస్టులు నిర్వహిస్తూ.. సాక్షి ఎడ్యుకేషన్.కామ్ విద్యార్థుల విజయానికి తోడ్పాటు అందిస్తున్న విషయం తెల్సిందే. ఈ ఏడాది తెలుగు రాష్ట్రాల్లో ఈఏపీసెట్, నీట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు సాక్షి ఎడ్యుకేషన్.కామ్ ఆల్ ది బెస్ట్ చెబుతోంది.

టీడీపీ-జనసేన మేనిఫెస్టో, హామీలకు బీజేపీ గ్యారంటీ ఇవ్వదు

- జగన్ ఇచ్చేవే సాధ్యంకానివి అంటూ అంతకు డబుల్ ఇస్తామంటే ఎలా కరెక్టు?
- బీజేపీ సీనియర్ నాయకుడు యడ్లపాటి రఘునాథబాబు



సాక్షి, అమరావతి: తెలుగుదేశం, జనసేన ఉమ్మడిగా ఇచ్చిన మేనిఫెస్టోకు బీజేపీ గ్యారంటీ ఇవ్వదని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, టుబాకో బోర్డు చైర్మన్ యడ్లపాటి రఘునాథబాబు స్పష్టం చేశారు. ఆయన శనివారం కొన్ని మీడియా చానళ్లతో మాట్లాడుతూ.. ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చే పథకాల అమలే సాధ్యం కాదని ఒకపక్క చెబుతూ, మళ్లీ వాటికి డబుల్ ఇస్తామంటే అది ఏ రకంగా కరెక్టని ప్రశ్నించారు. 'మూడు పార్టీలు ఈ రోజు ఈ వేళ కలిసింది జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా, ఆయన్ని దించాలని ఒక కామన్ అజెండాతో. అయినంతమాత్రాన టీడీపీ వాళ్లు ఇస్తున్న మేనిఫెస్టో, హామీలు.. వాటన్నింటికీ మేం (బీజేపీ) గ్యారంటీ తీసుకోలేం. అయితే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాల్సిందే. వాటి మీద ఫోకస్ పెట్టాలిగానీ, మనమే ఒకపక్క జరిగేవే సాధ్యం కాదని అంటున్నాం. కానీ దీనికి డబుల్ ఇస్తామని అంటున్నాం. అది ఏ రకంగా కరెక్టు. మాకంటూ ఒక క్రెడిబిలిటీ ఉంది కాబట్టి, దాన్ని పోగొట్టుకోవడం ఇష్టంలేక మేం మేనిఫెస్టో విషయంలో కొంచెం దూరంగా ఉన్నాం..' అని వివరించారు. టీడీపీ–జనసేన మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలన్నీ కాంగ్రెస్ మార్కు హామీలని చెప్పారు. 'వారు కర్ణాటకలో ఐదు హామీలన్నారు. తెలంగాణకు వచ్చేసరికి ఇంకొకటి కలిపి ఆరు హామీలన్నారు. మన దగ్గర ఇంగ్లిష్‌లో దాన్ని సూపర్ సిక్స్ అన్నారు. అంతే తేడా..' అని పేర్కొన్నారు. బీజేపీ, జనసేనలకిచ్చిన సీట్లలో టీడీపీ వాళ్లకు కావాల్సిన వాళ్లకు అనుకూలమైన ప్రకారమే కేటాయింపులు జరిగాయని చెప్పారు. ఈ విషయంలో పార్టీ శ్రేణులో తీవ్ర అసంతృప్తి ఉన్నట్లు తెలిసిందని రఘునాథబాబు పేర్కొన్నారు.

'ఈనాడు' కథనంపై ఫిర్యాదు

గాజువాక: ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఈనాడులో ప్రచురితమైన కథనాన్ని చెల్లింపు వార్తగా పరిగణించాలని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రతినిధులు ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారిని కోరారు. అమాత్యుల ఆపసోపాలు పేరిట ఈనాడులో ప్రచురితమైన కథనాన్ని పెయిడ్ వార్తగా పరిగణించాలని కోరుతూ లీగల్ సెల్ అధ్యక్షుడు డేవిడ్‌రాజు ఆధ్వర్యంలో న్యాయవాదులు ఏఈఆర్వో సన్యాసినాయుడుకు ఫిర్యాదు చేశారు. ఈ కథనం పూర్తిగా పెయిడ్ న్యూస్ అని, వైఎస్సార్‌సీపీకి ఓటు వేయకుండా ఓటర్లను ప్రభావితం చేసే ఉద్దేశంతో కూడుకున్నదని పేర్కొన్నారు. పలు నియోజకవర్గాల్లోని మంత్రులు ఓడిపోతారని, వారికి ప్రత్యర్థులుగా ఉన్న కూటమి అభ్యర్థులు గెలుస్తారంటూ ప్రచురించిన కథనాన్ని చెల్లింపు వార్తగా పరిగణించి కూటమి అభ్యర్థుల ఖర్చులో జమ వేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

పవన్ ఓ పెయిడ్ ఆర్టిస్ట్

కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రజలు పవన్‌కళ్యాణ్‌ను ఓ పెయిడ్ ఆర్టిస్ట్‌గా మాత్రమే చూస్తున్నారని కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు అన్నారు. జనసేన పార్టీని, తన వెంట నడిచిన కాపు సామాజికవర్గాన్ని గాలికొదిలేసి చంద్రబాబు ప్యాకేజీ కోసం పవన్ బానిసలా మారిపోయారని ఎద్దేవా చేశారు. అడపా శేషు శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ 'పవన్ నువ్వేమో చంద్రబాబు మెప్పుకోసం ఎన్నికల ప్రచారంలో నటనా చాతుర్యాన్ని ప్రదర్శిస్తూ పెయిడ్ ఆర్టిస్టుగా పనిచేస్తున్నావు. నువ్వు పోటీ చేస్తున్న పిఠాపురంలో మరికొంత మంది పెయిడ్ ఆర్టిస్టులను తెప్పించి ప్రచారం చేయించుకుంటున్నావు. పిఠాపురంలో పవన్‌కు ఓటమి భయం పట్టుకుంది' అని విమర్శించారు.

ప్రభుత్వ ఉద్యోగులకు మేలు చేసిన సీఎం జగన్

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు చంద్రశేఖరరెడ్డి

పట్నంబజారు: రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్స్‌కు మేలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎస్.చంద్రశేఖరరెడ్డి తెలిపారు. గుంటూరులో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ బాధ్యతలు చేపట్టాక 10,177 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశారని గుర్తుచేశారు. గతంలో చంద్రబాబు తన మేనిఫెస్టోలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారని, ఆ సమయంలో ఎన్జీవో సంఘ నాయకుడిగా ఉన్న తాను చంద్రబాబుని అడిగితే తాను అనలేదని అబద్ధం చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. 99 శాతం హామీలను అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు.

బాబుకు భంగపాటు



- బెడిసికొట్టిన టీడీపీ అధినేత పన్నాగం
- ఓటర్లకు అరచేతిలో వైకుంఠం చూపించేందుకు కుతంత్రం
- లబ్ధిదారుల నమోదు పేరిట కుట్ర
- ఓటర్ల జాబితా వివరాల దుర్వినియోగం
- తీవ్రంగా స్పందించిన ఎన్నికల కమిషన్
- ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

సాక్షి, అమరావతి: అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను బురిడీ కొట్టించడం చంద్రబాబు మార్కు రాజకీయం అన్నది బహిరంగ రహస్యం. 40 ఏళ్లుగా అదే చేస్తున్న ఆయన ప్రస్తుత ఎన్నికల్లో మరోసారి అదే కుట్రకు యత్నించి అభాసుపాలయ్యారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు చంద్రబాబు పన్నిన కుతంత్రానికి ఎన్నికల కమిషన్ గండికొట్టింది.

గ్యారంటీ కాదు బురిడీ..

ఇక సూపర్ సిక్స్ అంటూ ఎంతగా ఊదరగొడుతున్నా తనను ప్రజలు ఏమాత్రం నమ్మడంలేదన్నది చంద్రబాబు గుర్తించారు. దీంతో ప్రజల్ని మస్కా కొట్టేందుకు ఆయనో పన్నాగం పన్నారు. ఇంకా పోలింగ్ కూడా కాకముందే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసినట్లుగా ప్రజలకు భ్రమ కల్పించేందుకు ఎత్తుగడ వేశారు. జూన్ 4 తరువాత లబ్ధిదారులకు ఇవిగో ఈ పథకాలు వస్తాయి. ఇంతమేర ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని కరపత్రాలు ముద్రించి ఇంటింటికీ పంపిణీ చేపట్టారు. ఏకంగా ఓటర్ల జాబితాలోని ఓటర్ల వివరాలను దుర్వినియోగం చేస్తూ టీడీపీ ఈ కుతంత్రానికి తెగించింది. ఓటర్ల పేర్లతో కార్డులు ముద్రించి మరీ పంపిణీకి తెగించింది. అంతేకాక.. ఓటర్ల వ్యక్తిగత ఫోన్ నంబర్లకు ఫోన్లుచేస్తూ మరీ ప్రచారాన్ని ఊదరగొట్టింది. టీడీపీ నేతల వద్ద పేర్లు నమోదు చేసుకుంటే చాలు పథకాలిస్తామని ప్రలోభాలకు గురిచేసింది. ఆ ప్రచారానికి సంబంధించి ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను బురిడీ కొట్టించేందుకు సిద్ధపడింది.

బాబు కుట్రను తిప్పికొట్టిన ఈసీ..

టీడీపీ చేస్తున్న ప్రచారంపై ఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది.ఇది పూర్తిగా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడమేనని మండిపడింది. ఒక్కో ఓటరుకు భవిష్యత్తులో ఇంత లబ్ధిచేకూరుతుందని చెప్పడం ఎన్నికల నియమావళి ఉల్లంఘన,ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడమేనని తేల్చిచెప్పింది. ప్రజాప్రాతినిధ్య చట్టం–1951 ఉల్లంఘన కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ మేరకు పత్రికలు, టీవీ చానళ్లు, సోషల్ మీడియాలో ప్రచారం చేయడం గానీ ఓటర్లకు కార్డులు పంపిణీ చేసినా నేరంగా పరిగణించి కేసులు నమోదుచేస్తామని స్పష్టంచేసింది. ఎన్నికల కమిషన్ సత్వరం అప్రమత్తమై కొరడా ఝళిపించడంతో చంద్రబాబు కుట్ర బెడిసికొట్టింది. ఓటర్లను మభ్యపెట్టి ఎన్నికల్లో అడ్డదారిలో ప్రయోజనం పొందాలన్న టీడీపీ కుతంత్రానికి తెరపడింది.

నేడు రాష్ట్రానికి అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్ రాక


సాక్షి, అమరావతి: కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్ ఆదివారం రాష్ట్రంలో పర్యటించనున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణం బత్తలపల్లి రోడ్డులోని సీఎన్‌బీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార బహిరంగ సభలో అమిత్‌షా పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొంది. అలాగే వైఎస్సార్‌జిల్లా జమ్మలమడుగు, కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గంలో జరిగే ఎన్నికల ప్రచార సభల్లో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటారని తెలిపింది.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.

సాక్షి 2024
జైత్రయాత్ర
ఆదివారం
మే, 5
మరిన్ని పేజీల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

గుసగుస

మర్చిపోతేగా..!



మీరు మర్చిపోయినా.. గూగుల్ మర్చిపోదుగా.. ఇట్టా నొక్కితే అట్టా వచ్చేస్తది.. అంటున్నారు ఉద్యోగులు. అప్పుడు ఏం జరిగిందో.. అంటూ చంద్రబాబు రాసిన లేఖ ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. బాబు పాలనలో ఉద్యోగులకు జరిగిన అవమానాలు మర్చిపోతే కదా.. అంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారు. జన్మభూమి కమిటీల వేధింపులు, అప్రంటీస్ విధానం, ప్రజల వద్దకు పాలన పేరిట ఉద్యోగులపై జరిగిన దాడులను సోషల్ మీడియా సాక్షిగా గుర్తు చేసుకుంటున్నారు. అనంతపురంలో సబ్జెక్టు టీచర్లు లేకుండా శత శాతం ఉత్తీర్ణ సాధ్యం కాదన్నందుకు హెచ్ఎంనే సస్పెండ్ చేశారు అప్పటి సీఎం చంద్రబాబు. మరుగుదొడ్లు లేక విద్యార్థుల ఇళ్లకు వెళ్లిన దౌర్భాగ్యపు రోజుల్ని మర్చిపోలేదంటూ మహిళా టీచర్లు సోషల్ మీడియాలో ఏకిపారేస్తున్నారు.

ముందే చెప్పేశారు?



పిఠాపురంలో తాను నివాసం ఉండేది లేదని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ తేల్చిపారేశారు. కుప్పంలో చంద్రబాబు, హిందూపురంలో బాలయ్య ఆ నియోజకవర్గాల్లో ఉన్నది లేదు. వారి అనుచరులు, పీఏలే దందా నడుపుతున్నారు. వారు గెలిచాక తమ నియోజకవర్గాల్ని అనుచరులకు అప్పగిస్తే.. వారిని ఆదర్శంగా తీసుకున్న పవన్ ఒక అడుగు ముందుకేసి మరీ, పిఠాపురాన్ని ఎన్నికలకు ముందుగానే వదిలేశారు. తన సోదరుడు నాగబాబుకు అప్పగించేశారు. అందులో భాగంగానే నాగబాబు తనయుడు హీరో వరుణ్ తేజ్ పిఠాపురం ప్రచారానికి వచ్చారు. ఇపుడు నాగబాబు వంతు. రెండు రోజులుగా వర్మను వెంటబెట్టుకుని మరీ ప్రచారం చేస్తున్నారు. దీంతో పిఠాపురం ప్రజలు స్థానికురాలైన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వంగా గీత గెలుపు ఖరారైనట్లే అంటున్నారు.

'ఆరణి'వేదన



తియ్యటి తేనె నిండిన నోటితోనే తేనెటీగ కుట్టేది.. ఈ విషయం జంపింగ్ జపాంగ్ ఆరణి శ్రీనివాసులకు కాస్త ఆలస్యంగా తెలిసొచ్చింది. రోజులు గడుస్తున్న కొద్దీ.. టీడీపీలో చేరి తిరుపతి సీటు దక్కించుకున్న ఆనందం కూడా ఆవిరవుతోందట. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ బుజ్జగింపులతో సుగుణమ్మ, కిరణ్‌రాయల్ సహకరిస్తున్నట్లు పైకి కనిపిస్తున్నా, వాస్తవం వేరుగా ఉందట. దండిగా డబ్బులిస్తే తప్ప ప్రచారానికి వచ్చేది లేదని టీడీపీ, జనసేన నాయకులు చెప్పేశారు. దీంతో వారిని నమ్మలేక, డబ్బులివ్వలేక చిత్తూరు నుంచి తన నమ్మకస్తుల్ని తిరుపతి పట్టణానికి రప్పించి, అద్దె అపార్ట్‌మెంట్లలో దింపారు. పోలీసులు స్థానికేతరుల్ని గుర్తించి, వెనక్కి పంపించినా, ఇంకా పలు చోట్ల వారితోనే ప్రచారానికి వెళ్తున్నారట.

అయోమయం అంజి

భీమవరంలో జనసేన అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు)కు చుక్కలు కనిపిస్తున్నాయి. టీడీపీ నుంచి జనసేనలో చేరి టికెట్ దక్కించుకున్న ఈయన ఆ రెండు వర్గాలను సమన్వయం చేసుకోలేక సతమతమవుతున్నారు. మరోవైపు ప్రచారంలో జనసేన యువత హడావుడి అంజిబాబుకు ససేమిరా నచ్చట్లేదట. బైక్ సైలెన్సర్లు పీకి వీరు చేస్తున్న పిల్లచేష్టలకు పెద్దలు ప్రచారానికి దూరమవుతున్నారు. దీంతో జనసేన యువత తీరును ఓ పత్రికా ప్రకటన ద్వారా బాహాటంగానే ఆక్షేపించారు. యువత అండ ఎక్కువగా ఉన్న జనసేన పార్టీకి అంజి తీరు నచ్చట్లేదట. పక్క పార్టీ నుంచి పిలిచి మరీ టికెట్ ఇస్తే మాపైనే పెత్తనమా? అంటూ ఎదురుతిరుగుతున్నారట.

కళ్లు గద్దెపై.. బుద్ధి భూమిలో

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై బరితెగించి అబద్ధాలు



- లేని వ్యక్తులకు అన్యాయం జరిగిందంటూ రామోజీ ఆక్రోశం
- కల్పిత పాత్రలను సృష్టించి, ఏదో జరిగిపోయిందని ఆక్రందన
- రిజిస్టరే లేనపుడు అందులో కొందరి పేర్లు లేకపోవటం సాధ్యమా?
- చట్టం దేవుడెరుగు... చట్టానికి సంబంధించిన రూల్సే రాలేదని తెలీదా?
- రూల్స్ వచ్చాక.. వాటిపై సమగ్ర చర్చ జరిగిన తరవాతే తుది రూపు
- పైపెచ్చు రీసర్వే పూర్తయ్యాకే ఈ చట్టాన్ని అమలు చేయటం సాధ్యం
- ఇప్పటికి 4 వేల గ్రామాల్లోనే రీ సర్వే పూర్తి.. ఇంకా 13 వేల గ్రామాల్లో పెండింగ్
- అది పూర్తయి.. రూల్స్ ఖరారయ్యాక కదా చట్టం అమలు గురించి మాట్లాడేది..
- అయినా అన్ని రాష్ట్రాలనూ అమలు చేయమంటున్నది కేంద్రమే కదా!
- అన్ని రాష్ట్రాలూ అమలు చేస్తేనే... ఇక్కడా చేస్తామని చెబుతున్న రాష్ట్రం
- మోదీ ముందు తల ఊపి.. బయట మాత్రం విష ప్రచారం చేస్తున్న బాబు
- బాబునెవరూ నమ్మటం లేదని గ్రహించి... మారీచుడి పాత్రలోకి రామోజీ
- జనాన్ని భయపెట్టడానికి అబద్ధాలే అస్త్రాలుగా మాయా యుద్ధం
- పోలింగ్ వరకూ ఈ ఒక్క అంశంమీదే మాట్లాడాలని 'ఎల్లో' తాఖీదు
- మిగతావన్నీ పక్కనబెట్టి విస్తృతంగా విష ప్రచారం చేస్తున్న పచ్చ మంద

- వివరాలు IIIలో

సాంబశివుడు.. గోవిందరెడ్డి.. సుబ్బారావు.. ఎవరు వీళ్లంతా?

రామోజీరావు రహస్య సంతానమా? లేకపోతే చంద్రబాబు దత్తపుత్రులా? లేని పేర్లను సృష్టించి.. లేని రిజిస్టరులో వీళ్ల పేర్లు వివాదంలో చిక్కుకున్నట్లుగా రాసి పారేసి... లేని చట్టాన్ని అమల్లో ఉన్నట్టుగా చూపిస్తూ రాష్ట్ర ప్రజలను భయభ్రాంతుల్ని చేసిన 'ఈనాడు'ను ఏమనుకోవాలి? రాష్ట్రాన్ని రాచపుండులా పీడిస్తున్న రామోజీరావు తన చంద్రబాబు కోసం ఇంకెంత దిగజారుతారు? అసలు అమల్లోకే రాని 'ల్యాండ్ టైట్లింగ్ చట్టం' గురించి ఎందుకు జనాన్నింతలా భయపెడుతున్నారు? జనం గనక మాకు వద్దంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏ చట్టాన్నయినా తెస్తుందా? అలా తెచ్చిన దాఖలా ఒక్కటయినా ఉందా?

అవన్నీ అపోహలే

ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూలో భూచట్టాల నిపుణుడు, నల్సార్ ప్రొఫెసర్ ఎం. సునీల్‌కుమార్

- IIIలో



నిషేధిత జాబితా నుంచి 35 లక్షల ఎకరాల తొలగింపు

- సీఎం జగన్ సంస్కరణలతో 'రెవెన్యూ'లో సులభమైన పాలన
- వందల ఏళ్ల నాటి చిక్కుముళ్లకు పరిష్కారం
- చుక్కల భూములు, సర్వీస్ ఈనాం, షరతుల గల పట్టా భూములకు విముక్తి
- 27.41 లక్షల ఎకరాల అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు
- లంక భూములకు అసైన్‌మెంట్ పట్టాలు
- కుప్పలు తెప్పలుగా ఉన్న రెవెన్యూ సమస్యలన్నింటికీ పరిష్కారం
- నిరుపేదలకు 46 వేల ఎకరాల భూముల పంపిణీ
- శ్మశాన వాటికలు లేని దళిత వాడల కోసం 951 ఎకరాలు
- కొత్త రిజిస్ట్రేషన్ల విధానం.. ఆటో మ్యుటేషన్
- చరిత్ర సృష్టించిన 30.61 లక్షల ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్
- రెవెన్యూ శాఖ స్వరూపాన్ని మార్చిన వైఎస్ జగన్ ప్రభుత్వం

లాక్కునేవి కాదు.. ఇచ్చే చేతులివి..

ఒక్క ఎకరం భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించడానికి ఏళ్ల తరబడి తిరిగినా పని జరగని రాష్ట్రంలో ఏకంగా 35 లక్షల ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగించిన ఘనత వైఎస్ జగన్ ప్రభుత్వానిది. ఏళ్ల తరబడి ఆంక్షల చట్రంలో ఇరుక్కుపోయిన చుక్కల భూములు, ఈనాం భూములు, షరతుల గల పట్టా భూములు వంటి లక్షల ఎకరాలపై ఆంక్షలు తొలగించారు. చుక్కల భూములు, షరతుగల పట్టా భూముల్ని చంద్రబాబు ప్రభుత్వం నిషేధిత జాబితాలో పెట్టి లక్షలాది మంది రైతులను రోడ్డున పడేసింది. వాటికి విముక్తి కల్పించి వాటిపై సర్వ హక్కులు కల్పించింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం. కేటాయించి 20 ఏళ్లు దాటిన అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తూ విప్లవాత్మక రీతిలో అమలు చేశారు. భూములున్నా వాటికి విలువ లేకుండా పోవడంతో హక్కులు కల్పించాలని దీర్ఘకాలికంగా ఉన్న దళిత, పేద రైతుల కోరికను వైఎస్ జగన్ నెరవేర్చారు. 27.41 లక్షల ఎకరాలపై పూర్తి యాజమాన్య హక్కులు కల్పించారు. ఇందుకోసం వాటిని 22ఏ జాబితా నుంచి తొలగించారు. అన్ని లక్షల భూములపై ఆంక్షలు తొలగి వాటి లావాదేవీలు ప్రారంభమవడంతో ఆర్థిక వ్యవస్థకు ఊతం లభించింది. దేశంలోనే తొలిసారిగా పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలపై హక్కులు కల్పించింది. ఇందుకోసం ఆ పట్టాలను వారి పేరు మీద ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడంతోపాటు కన్వేయన్స్ డీడ్స్ (సర్వ హక్కులతో భూ బదిలీ పత్రం) చేసి ఇచ్చి చరిత్ర సృష్టించింది. స్థిరాస్తి రిజిస్ట్రేషన్ జరిగిన తర్వాత మళ్లీ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరక్కుండానే ఆటోమేటిక్‌గా యాజమాన్య హక్కు మార్పిడి జరిగే ఆటో మ్యుటేషన్ విధానాన్ని ప్రవేశపెట్టారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో సాహసోపేతంగా వేసిన అడుగులు రెవెన్యూ శాఖ చరిత్రలోనే సువర్ణాధ్యాయాన్ని లిఖించారు. చరిత్రలో ఎప్పుడూ కనీవినీ ఎరుగని రీతిలో తొలిసారి రాష్ట్రంలో అమలైన రెవెన్యూ సంస్కరణలు దేశానికే దిక్సూచిగా మారాయి. పేదల జీవితాల్లో మార్పు తెచ్చే దిశగా చేపట్టిన ఈ సంస్కరణల్ని ఒక విప్లవంలా మేధావులు చెబుతున్నారు.

1 అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు

సంస్కరణ: పేదలకు ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములపై 20 సంవత్సరాలు పూర్తయిన తర్వాత యాజమాన్య హక్కుల కల్పన. ఇళ్ల స్థలాలకు పదేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు.

హక్కులు కల్పిస్తున్న భూములు: **27,41,698** ఎకరాలు
హక్కులు పొందుతున్న రైతుల సంఖ్య : **15,21,160**
(ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు)

ప్రయోజనం: ఆ భూములను నిషేధిత ఆస్తుల జాబితా 22 (ఏ) నుంచి తొలగింపు. లక్షలాది కుటుంబాల జీవన ప్రమాణాలు పెరిగాయి. తద్వారా రాష్ట్ర ఆర్థిక వృద్ధికి బాటలు. అసైన్డ్ రైతులు తమ అవసరాల కోసం ఆ భూములను వినియోగించుకునే వీలు ఏర్పడింది.

2 సర్వీస్ ఈనాం భూములపై ఆంక్షల తొలగింపు

గతం : గతంలో ఈనాం చట్టం ప్రకారం దేవదాయ భూముల తోపాటు కుల వృత్తులకు ఇచ్చిన సర్వీస్ ఈనాం భూములను కూడా నిషేధిత జాబితాలో చేర్చారు. దీనివల్ల లక్షలాది మంది భూములు స్తంభించిపోయాయి.

సంస్కరణ: నిషేధిత జాబితా నుంచి ఆ భూముల తొలగింపు

ఆంక్షలు తొలగిన భూములు: **1,61,584** ఎకరాలు
లబ్ధి పొందిన రైతుల సంఖ్య : **1,58,113**

ప్రయోజనం: ఆంక్షలు తొలగడంతో కుమ్మరి, కమ్మరి, చాకలి, మంగలి వంటి పలు వృత్తుల వారికి కేటాయించిన సర్వీస్ ఈనాం భూముల రైతుల కుటుంబాల్లో వెలుగులు.

-మిగతా IVలో


అన్నమయ్య జిల్లాలో ఆంధ్రా ఊటీగా ప్రసిద్ధిచెందిన ఆ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన ఆ మాజీ ఎమ్మెల్యే సాగించిన అవినీతి దందా అంతాఇంతా కాదు. తాజ్‌మహల్‌ను తలుచుకోగానే ఈయన గారి పేరు గుర్తొస్తుంది. సొంత మత మండలి ఆస్తులనూ కబళించిన ఘనుడు. ప్రతి పనికీ ధర నిర్ణయించి ప్రజలను పీడించుకుతిన్న చరిత్ర ఆయన సొంతం. అతడి బెదిరింపులు, దౌర్జన్యాలకు బలైన వారు ఎందరో.. ఇప్పుడు మళ్లీ టీడీపీ తరఫున ఎన్నికల బరిలో నిలిచారు. చందాలు ఇవ్వాలంటూ వ్యాపార వర్గాలను బెదిరిస్తున్నారు.

మళ్లీ దోపిడీకి తెరపైకి..

మాజీ ఎమ్మెల్యే అరాచకాలెన్నో!

- గోబెల్స్ ప్రచారంలో చంద్రబాబుకు తమ్ముడు
- వక్ఫ్ ఆస్తులు చెరబట్టి దోచేసిన ఘనుడు
- టిప్పు షాపింగ్ కాంప్లెక్స్ కేటాయింపులో చేతివాటం
- ప్రతి పనికీ రేటుగట్టి వసూలు చేసిన చరిత్ర
- బెదిరింపులు, దౌర్జన్యాలు షరామామూలే
- ఏకంగా పది క్రిమినల్ కేసులు

సాక్షి, టాస్క్‌ఫోర్స్ : హైటెక్ రంగానికి తానే ఆద్యుడని, హైదరాబాద్‌కు బిల్‌గేట్స్‌ను తీసుకు వచ్చానని, భాగ్యనగరానికి వరల్డ్ మ్యాప్‌లో గుర్తింపు తన భాగ్యమేనని డాబు మాటలు చెప్పుకునే వ్యక్తి ఎవరని అడిగితే ఠక్కున మనకు గుర్తుకు వచ్చే పేరు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు.. అచ్చు ఆయనకు ఏ మాత్రం తీసిపోకుండా, అంతకంటే రెండు ఆకులు ఎక్కువే చదివారు ఈ మాజీ ఎమ్మెల్యే. నియోజకవర్గంలో అభివృద్ధి తన చలవేనని, తాను వేసిన రోడ్ల మీద ప్రజలు నడుస్తున్నారని, వక్ఫ్ భూములను తానే కాపాడానని, తాను లేకపోతే, మైనార్టీలకు పెద్ద దిక్కు లేదని గొప్పలు చెప్పుకుంటుంటారు. బస్సు యజమానిగా ఉన్న ఈయన 2009లో కాంగ్రెస్ తరఫున గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. చదివింది పదో తరగతే అయినా మతాన్ని అడ్డుపెట్టుకుని అంచెలంచెలుగా ఎదిగారు. అవినీతిలో మాస్టర్స్ డిగ్రీ చేశారు. తన ఆధిపత్యానికి అడ్డువస్తే బెదిరింపులు, దౌర్జన్యాలకూ వెనుకాడరు.



- ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇళ్ల ముసుగులో రూ.కోట్లు కొల్లగొట్టారు.
- హ్యాండ్‌లూమ్ వర్కర్స్ అసోసియేషన్ పేరుతో చేనేత కార్మికుల కోసం స్థలం కేటాయించాలని వినతిపత్రం పెట్టించి, తర్వాత తనకు అనుకూలురైన తహసీల్దార్, ఆర్డీఓల ద్వారా వాటిని అక్రమమార్గాల్లో దక్కించుకున్నారు.
- తన అనుచరులతో ప్రభుత్వ స్థలాల్లో పాగావేసి,

-మిగతా IVలో

కన్నడ నాట... కమల వికాసమేనా?

14 స్థానాలకు 7న పోలింగ్ | 2019లో బీజేపీ ఏకపక్ష విజయం | ఈసారి గట్టి పోటీ ఇస్తున్న కాంగ్రెస్

2019 లోక్‌సభ ఎన్నికల్లో కన్నడనాట క్లీన్‌స్వీప్ చేసిన కమలనాథులు ఈసారి చెమటోడుస్తున్నారు. రాష్ట్రంలో 28 స్థానాలకు గాను 14 చోట్ల రెండో విడతలో పోలింగ్ ముగిసింది. మిగతా 14 స్థానాలకు ఈ నెల 7న పోలింగ్ జరగనుంది. ఇవన్నీ ఉత్తర, మధ్య కర్నాటక ప్రాంతంలోనివే. వీటిలో బీజేపీకి కాంగ్రెస్ బలమైన పోటీనిస్తోంది. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ, మాజీ మంత్రి బి.శ్రీరాములు, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే అల్లుడు, బీజేపీ రాష్ట్ర దిగ్గజమైన యడ్యూరప్ప కుమారుడు బి.వై.రాఘవేంద్ర, మాజీ సీఎంలు బస్వరాజ్ బొమ్మై, జగదీశ్ శెట్టర్ వంటి ప్రముఖుల భవితవ్యాన్ని ఈ విడతలో ఓటర్లు తేల్చనున్నారు. ఈ విడతలోని కొన్ని కీలక స్థానాలపై ఫోకస్...

- సాక్షి, నేషనల్ డెస్క్



హావేరి



గతేడాది దాకా కర్నాటక ముఖ్యమంత్రిగా ఉన్న బస్వరాజ్ బొమ్మై ఇక్కడ బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగారు. దాంతో గెలుపు ఆయనకు ప్రతిష్టాత్మకంగా మారింది. 2019లో ఇక్కడ బీజేపీ నుంచి శివకుమార్ చనబసప్ప ఉదాసి 1.41 లక్షల మెజారిటీతో కాంగ్రెస్ నేత డీఆర్ పాటిల్‌పై నెగ్గారు. ఈసారి కాంగ్రెస్ నుంచి ఆనందస్వామి గడ్డదేవరమట్ పోటీ చేస్తున్నారు. హావేరిలో మొత్తం 14 మంది అభ్యర్థులు తుది పోటీలో నిలిచారు.

కలబురిగి



కర్నాటకలో హై ప్రొఫైల్ సీట్లలో ఇదీ ఒకటి. కాంగ్రెస్ నుంచి పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అల్లుడు రాధాకృష్ణ దొడ్డమణి పోటీలో ఉన్నారు. ఒకప్పుడు ఇది ఖర్గే దుర్గం. 2019లో బీజేపీ నెగ్గింది. నాటి ఎన్నికల్లో ఖర్గేను ఆయన మాజీ శిష్యుడు డాక్టర్ ఉమేశ్ జాదవ్ (బీజేపీ) ఓడించడం విశేషం! ఈ విడత అల్లుడినైనా గెలిపించుకోలేకపోతే ఖర్గేకు ఇబ్బందికరమే. దాంతో ఆయన సర్వశక్తులూ ధారపోస్తున్నారు. ఈ లోక్‌సభ పరిధిలోని 8 అసెంబ్లీ సీట్లలో గతేడాది ఎన్నికల్లో ఏకంగా ఆరింటిని గెలుచుకోవడం కాంగ్రెస్‌కు అనుకూలాంశం. 35 శాతమున్న దళితులపైనా ఆశలు పెట్టుకుంది.

బళ్లారి

ఈ ఎస్టీ రిజర్వుడు స్థానం ఇనుప ఖనిజం గనులకు ప్రసిద్ధి. బీజేపీ నేత, మాజీ మంత్రి బి.శ్రీరాములు, సండూర్ నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యే అయిన కాంగ్రెస్ నేత ఇ.తుకారాం మధ్య పోటీ నెలకొంది. గతేడాది కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బళ్లారి నుంచి పోటీ చేసి ఓటమి చవిచూసిన శ్రీరాములుకు ఇప్పుడు గెలుపు ప్రతిష్టాత్మకంగా మారింది. 2014లో ఇక్కడ ఆయన గెలిచారు కూడా. 2018 ఉప ఎన్నికలో ఈ స్థానం కాంగ్రెస్ చేతికి వెళ్లింది. 2019లో బీజేపీ అభ్యర్థి వై.దేవేంద్రప్ప గెలిచారు. బళ్లారిలో ఆరు లక్షలకు పైగా ఎస్టీ ఓటర్లతో పాటు లింగాయత్‌లు, మైనారిటీలు, కురుబలు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. 2008లో ఎస్టీలకు రిజర్వ్ చేయక ముందు 1952 నుంచి 1999 దాకా బళ్లారిలో కాంగ్రెసే గెలుస్తూ వచ్చింది. స్థానికేతరుడు కావడం తుకారాంకు ప్రతికూలం కావచ్చు.



ధార్వాడ్



కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానం. 2004 నుంచీ ఇక్కడ ఆయన జైత్రయాత్ర సాగుతోంది. ఇక్కడ లింగాయత్ ఓటర్లు ఎక్కువ. బ్రాహ్మణ వర్గీయుడైన జోషి అభ్యర్థిత్వాన్ని లింగాయత్ మఠాధిపతి దింగలేశ్వర స్వామి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వీరశైవ లింగాయత్‌లు, ఇతర వర్గీయులను జోషి అణచివేస్తున్నారంటూ ఆయనపై ఈసారి పోటీకి దిగారు కూడా! త్రిముఖ పోటీ జోషికే మేలు చేస్తుందన్న సీఎం సిద్ధరామయ్య హితవుతో నామినేషన్ ఉపసంహరించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వినోద్ అసూతికి మద్దతిస్తున్నారు. అయినా జోషికే విజయావకాశాలున్నట్టు చెబుతున్నారు.

మారిన చిత్రం

2019 ఎన్నికల్లో కర్నాటకలో మోదీ హవా సాగింది. దాంతో 28 స్థానాలకు గాను ఏకంగా 25 బీజేపీ ఖాతాలో చేరాయి. 7న పోలింగ్ జరిగే 14 స్థానాలూ బీజేపీ కైవసం చేసుకున్నవే. కాంగ్రెస్ గట్టి పోటీ ఇస్తుండటంతో వాటిని నిలబెట్టుకోవడం కమలదళానికి ప్రతిష్టాత్మకంగా మారింది. బీజేపీ మద్దతుదారులైన లింగాయత్‌లు గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు మళ్లారు. ఈసారి వారు ఎవరికి ఓటేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. సంప్రదాయ ఓటు బ్యాంకైన అహింద గ్రూప్‌లు(దళితులు), మైనారిటీలపైనా హస్తం ఆశలు పెట్టుకుంది.

వీరికి ప్రతిష్టాత్మకం



కాంగ్రెస్ చీఫ్ ఖర్గేకు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. అల్లుణ్ని గెలిపించుకోవడంతో పాటు తన సొంత ప్రాంతమైన కల్యాణ కర్నాటకలో ఎక్కువ స్థానాలను గెలిపించి సత్తా చూపించాలని ఆయన పట్టుదలగా ఉన్నారు. అలాగే బీజేపీ రాష్ట్ర చీఫ్ విజయేంద్ర, ఆయన తండ్రి యడ్యూరప్పకు కూడా ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమే. వీరితో పాటు సీఎం సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కాంగ్రెస్ తరఫున అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక, సిద్ధరామయ్య, బీజేపీ నుంచి మోదీ, పార్టీ చీఫ్ నడ్డా తదితరులు ప్రచారంతో హోరెత్తిస్తున్నారు.

‘గీత’ దాటినా... గీత మారేనా!

గీతా శివరాజ్‌కుమార్. కన్నడ ప్రజలకు చిరపరిచితమైన పేరు. కన్నడ కంఠీరవ రాజ్‌కుమార్ కోడలు. ప్రముఖ నటుడు శివరాజ్‌కుమార్ భార్య. అంతేనా...? కర్నాటక మాజీ ముఖ్యమంత్రి బంగారప్ప కూతురు! రాజకీయ కుటుంబంలో పుట్టి కన్నడ సినీ పరిశ్రమకు దిగ్గజాల వంటి తారలను అందించిన ఇంటికి కోడలిగా వెళ్లారు. అయినా పుట్టింటి వారసత్వం ఆమెను చివరికి రాజకీయాల వైపు నడిపించింది. 2014లోనే రాజకీయ అరంగేట్రం చేసిన గీత ఇప్పుడు శివమొగ్గ లోక్‌సభ స్థానంలో బీజేపీ దిగ్గజం యడ్యూరప్ప కుమారుడు బీవై రాఘవేంద్రతో పోటీ పడుతున్నారు...



పరిచయం

నిషేధాన్ని ఉల్లంఘించి..

గీతకు 1986లో శివరాజ్‌కుమార్‌తో పెళ్లయ్యింది. తర్వాత కుటుంబ బాధ్యతల్లో తలమునకలయ్యారు. తల్లి మరణానంతరం ఆమె నిర్వహించిన మైసూరులోని ‘శక్తిధామ్’ స్వచ్ఛంద సంస్థ బాధ్యతలు చూస్తున్నారు. చాలాకాలం భర్తకు స్టయిలిస్ట్‌గా కూడా చేశారు. కొన్ని సినిమాలకు నిర్మాతగానూ వ్యవహరించారు. కుటుంబం నుంచి ఎవరూ రాజకీయాల్లోకి వెళ్లొద్దని రాజ్‌కుమార్ లక్ష్మణరేఖ గీశారు. దాంతో సినిమాల్లో ఎంత పాపులారిటీ సాధించినా ఆయన కొడుకులెవ్వరూ రాజకీయాల వైపే చూడలేదు. కానీ బాల్యం నుంచి ఇంట్లో పూర్తి రాజకీయ వాతావరణం చూసిన గీతకు రాజకీయాలంటే మహా ఆసక్తి. ఆమెకు రెండేళ్లప్పుడు తండ్రి బంగారప్ప ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ స్ఫూర్తితో 2014లో గీత రాజకీయ అరంగేట్రం చేశారు. ఈ నిర్ణయాన్ని రాజ్‌కుమార్ భార్య పార్వతమ్మ వ్యతిరేకించారంటారు. తటస్థంగా ఉన్న కుటుంబాన్ని శివ రాజ్‌కుమార్, గీత వారి ఆకాంక్షల కోసం రాజకీయాల్లోకి లాగుతున్నారంటూ ఆమె ఆవేదన చెందినట్టు వార్తలొచ్చాయి. అయినా గీత పట్టించుకోలేదు. శివమొగ్గ లోక్‌సభ స్థానంలో జేడీ(ఎస్) అభ్యర్థిగా యడ్యూరప్పపై పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఓటమితో కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఇటీవలి కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరారు. సోదరుడు మధు బంగారప్ప కోసం ప్రచారం చేశారు. ఇప్పుడు శివమొగ్గ నుంచి మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అక్కడ రెండుసార్లు గెలిచిన సిట్టింగ్ ఎంపీ రాఘవేంద్రతో తలపడుతున్నారు. ఆయన విజయ పరంపరకు బ్రేకులు వేస్తానని ధీమాగా చెబుతున్నారు!

నీటి సమస్య పరిష్కారం తొలి ప్రాధాన్యత..

శివమొగ్గలో నీటి కొరత తీర్చడమే తన మొదటి ప్రాథమ్యమని చెబుతున్నారు గీత. ''నా సోదరుడు, ఇతర ఎమ్మెల్యేల సహకారంతో అనేక సమస్యలను పరిష్కరిస్తా. కాంగ్రెస్ పథకాలు నా విజయానికి దోహదపడతాయి. ''గెలవగానే బెంగళూరు వెళ్లిపోతానన్న బీజేపీ ఆరోపణలు అబద్ధమని నిరూపిస్తా. శివమొగ్గలో నాకు ఇల్లుంది. ఇక్కడ ఉండకుండా ఎక్కడకు పోతాను? బీజేపీ ఇకనైనా ఇలాంటి చౌకబారు ఎత్తుగడలు మాని రైతులు, వెనకబడ్డ తరగతులు, ప్రజల కష్టాలపై మాట్లాడితే బాగుంటుంది. నేనెప్పుడూ నా బాధ్యతల నుంచి వెనక్కు తగ్గలేదు. శక్తిధామ్ సంస్థను చూసుకుంటున్నట్టుగానే శివమొగ్గ ప్రజల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేస్తా. క్షేత్రస్థాయిలో వారికి అందుబాటులో ఉంటా'' అని చెబుతున్నారు. భర్త శివరాజ్‌కుమార్ ప్రతిష్ట, తండ్రి బంగారప్ప మంచితనం, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన శివమొగ్గలో తనను గెలిపిస్తాయని నమ్మకముందంటున్నారు.


- సాక్షి, నేషనల్ డెస్క్

నేను బుద్ధదేవ్ మాట్లాడుతున్నా...!

- కమ్యూనిస్టు దిగ్గజం ఏఐ వీడియో
- ప్రచారంలో వాడుతున్న సీపీఎం

లోక్‌సభ ఎన్నికల్లో గెలవడానికి పార్టీలు ఏ చిన్న అవకాశాన్నీ వదులుకోవడం లేదు. ప్రచారం పర్వంలో కృత్రిమ మేధ (ఏఐ)తో ఇప్పటికే జోరుగా వాడుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా పశ్చిబెంగాల్‌లో సీపీఎం కూడా ఇదే దారి పట్టింది. కొద్ది రోజుల క్రితం ఏఐ యాంకర్ ‘సమత’ను ప్రచారంలోకి దింపిన ఆ పార్టీ, తాజాగా బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, కమ్యూనిస్టు దిగ్గజం బుద్ధదేవ్ భట్టాచార్య వీడియోను కూడా అలాగే తయారు చేసింది! ఏఐ సహాయంతో సరిగ్గా మాజీ బుద్ధదేవ్ ప్రతిరూపాన్ని, వాయిస్‌ను రూపొందించింది. 2 నిమిషాల 6 సెకన్ల నిడివితో కూడిన వీడియో సందేశం సాయంతో అటు బీజేపీ, ఇటు తృణమూల్‌పై ఏకకాలంలో దాడి చేసింది. ''బెంగాల్లో ఉపాధి లేదు, మహిళలకు గౌరవం లేదు. రాష్ట్రం అవినీతికి అడ్డాగా మారుతోంది. రాష్ట్రాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని, పరిశ్రమలొస్తాయని, వ్యవసాయం మెరుగుపడుతుందని, పిల్లలకు ఉద్యోగాలొస్తాయని తృణమూల్ చెప్పిన మాటలన్నీ నీటిమూటలే అయ్యాయి. అంతా అందుకు పూర్తి విరుద్ధంగా జరుగుతోంది. కేంద్రంలో బీజేపీ కూడా జనాల జీవితాలతో ఆడుకుంటోంది. నోట్ల రద్దు నుంచి మొదలుకుని కార్పొరేట్ లూటీ దాకా సర్వం కొద్ది మంది కుబేరులకు మేలు చేసే నిర్ణయాలే. తాజాగా మోదీ సర్కారు ఎన్నికల బాండ్ల అవినీతికి పాల్పడింది. దేశ ఆర్థిక వ్యవస్థ చితికిపోయింది. దేశాన్ని, రాజ్యాంగాన్ని నాశనం చేసే పనిలో పడింది. ఈ ఆటలను సాగనీయొద్దు. అందుకు మన ముందున్న మార్గం పోరాటం ఒక్కటే. ఈ పోరాటంలో గెలవాలంటే ఈ ఎన్నికల్లో లెఫ్ట్ డెమొక్రటిక్ సెక్యులర్ అభ్యర్థులనే గెలిపించండి'' అంటూ వీడియోలో బుద్ధదేవ్ విజ్ఞప్తి చేశారు!

ఇంటికే పరిమితం...



తీవ్ర శ్వాసకోశ సమస్యలతో బుద్ధదేవ్ కొంతకాలం కిందట ఆస్పత్రిలో చేరారు. కోలుకుని ఇంటికి తిరిగొచ్చిన తర్వాత బయటికి కనిపించడమే లేదు. పూర్తి విశ్రాంతిలో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వామపక్ష కార్యకర్తలు, మద్దతుదారుల్లో ఉత్సాహాన్ని నింపడానికి సీపీఎం ఇలా బుద్ధదేవ్‌తో కూడిన ఏఐ వీడియోను విడుదల చేయాలని నిర్ణయం తీసుకుంది. అయితే వీడియోను రూపొందించిన తరువాత బుద్ధదేవ్ కుటుంబానికి వినిపించి, వారి అనుమతితోనే సామాజిక వేదికల్లో పోస్ట్ చేసింది పార్టీ. బుద్ధదేవ్ సందేశం వామపక్ష కార్యకర్తలకు ఎంతో ఉత్తేజాన్నిస్తుందని సీపీఎం నమ్ముతోంది. అంతేకాకుండా రాష్ట్ర ఓటర్లను కూడా ఎంతగానో ప్రభావితం చేస్తుందని భావిస్తోంది.

- సాక్షి, నేషనల్ డెస్క్

పొలిటికల్ టాప్ గన్స్

రాజకీయాల్లో రాణించిన సైనికాధికారులు

వారు కదన రంగంలో శత్రువుల భరతం పట్టిన వీర సైనికులు. రెండో ఇన్నింగ్స్‌లో రాజకీయ రణరంగంలోనూ అంతే గొప్పగా రాణించారు. త్రివిధ దళాల్లో పలు హోదాల్లో దేశానికి సేవలందించిన సైనిక ఉన్నతాధికారులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రులుగా చక్రం తిప్పారు. జశ్వంత్‌సింగ్, రాజేశ్ పైలట్ మొదలుకుని తాజాగా ఎయిర్ చీఫ్ మార్షల్ (రిటైర్డ్) బదౌరియా దాకా ఈ జాబితా పెద్దదే... - సాక్షి, నేషనల్ డెస్క్

జశ్వంత్ సింగ్
బహుముఖ ప్రజ్ఞాశీలి



సైనికాధికారిగా శత్రువులతో పోరాడిన జశ్వంత్ రాజకీయాల్లో చేరి రక్షణ మంత్రిగా త్రివిధ దళాలకు బాస్ అయ్యారు. 1965లో ఇండో–పాక్ యుద్ధంలో పాల్గొన్న జశ్వంత్ మేజర్ హోదాలో 1966లో పదవీ విరమణ చేసి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. భారతీయ జన సంఘ్, ఆర్‌ఎస్‌ఎస్ సభ్యుడు. బీజేపీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. 1980లో బీజేపీ తరఫున తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2004 దాకా ఐదుసార్లు రాజ్యసభ సభ్యునిగా ఉన్నారు. 1989లో సొంత రాష్ట్రం రాజస్తాన్‌లోని జోధ్‌పూర్ నుంచి తొలిసారి లోక్‌సభకు ఎన్నికయ్యారు. వాజ్‌పేయి ప్రభుత్వంలో 1998 నుంచి 2004 దాకా కీలకమైన ఆర్థిక, విదేశీ వ్యవహారాలు, రక్షణ వంటి శాఖలు చూశారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్‌గా, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. అత్యధిక కాలం పార్లమెంటు సభ్యునిగా కొనసాగిన కొద్దిమందిలో జశ్వంత్ ఒకరు.

రాజేశ్ ‘పైలట్’



అసలు పేరు రాజేశ్వర్ ప్రసాద్ బిధూరి. పైలట్ వృత్తినే పేరులోనే చేర్చుకుని రాజకీయాల్లో వెలుగు వెలిగారు. భారత వైమానిక దళంలో బాంబర్ పైలట్‌గా 1971 భారత్–పాక్ యుద్ధంలో పోరాడారు. స్క్వాడ్రన్ లీడర్ హోదాలో రాజీనామా చేసి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. రాజీవ్‌కు సన్నిహితుడు. 1980లో కాంగ్రెస్ తరఫున భరత్‌పూర్ లోక్‌సభ స్థానం నుంచి ఘన విజయం సాధించారు. అప్పటి నుంచి 1999 దాకా ఎంపీగా గెలిచారు. కేంద్రంలో పలు కీలక శాఖలకు మంత్రిగా చేశారు. 2000 జూన్‌లో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆయన తనయుడు సచిన్ పైలట్ కాంగ్రెస్‌లో కీలక నేతగా కొనసాగుతున్నారు.

అమరీందర్
కెప్టెన్ టు సీఎం



కెప్టెన్ అమరీందర్ సింగ్ జవాన్ల కుటుంబం నుంచి వచ్చారు. 1965 ఇండో–పాక్ యుద్ధంలో శత్రువుకు చుక్కలు చూపించారు. కెప్టెన్ హోదాలో రిటైరైన ఆయన్ను రాజకీయాల్లోకి తీసుకొచ్చింది రాజీవ్. అమరీందర్ 1980లో తొలిసారి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999 నుంచి 2017 దాకా మూడుసార్లు పంజాబ్ పీసీసీ చీఫ్‌గా, 2002 నుంచి 2007 దాకా సీఎంగా చేశారు. 2017లో మళ్లీ కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చి రెండోసారి సీఎం అయ్యారు. కాంగ్రెస్ వర్గ విభేదాలతో పార్టీకి, సీఎం పదవికి రాజీనామా చేసి సొంత పార్టీ పెట్టారు. తర్వాత దాన్ని బీజేపీలో విలీనం చేశారు.

బి.సి.ఖండూరీ
స్వర్ణ చతుర్భుజి సారథి



మిలిటరీ ఇంజనీరింగ్ కాలేజీలో ఉన్నత విద్యనభ్యసించిన భువన్ చంద్ర ఖండూరీ 1954 నుంచి 1990 దాకా భారత సైన్యంలో సేవలందించారు. ఇండియన్ ఆర్మీ చీఫ్ ఇంజనీర్ స్థాయి నుంచి ఆర్మీ ఇంజనీర్ ఇన్ చీఫ్ విభాగంలో అదనపు డైరెక్టర్ జనరల్ దాకా కీలక హోదాల్లో పని చేశారు. 1971 ఇండో–పాక్ యుద్ధంలో రెజిమెంట్ కమాండర్‌గా పోరాడారు. మేజర్ జనరల్ హోదాలో రిటైరయ్యారు. 1991లో తొలిసారి ఉత్తరాఖండ్‌లోని గఢ్వాల్ లోక్‌సభ స్థానం నుంచి నెగ్గారు. ఐదుసార్లు ఎంపీ అయ్యారు. వాజ్‌పేయి ప్రభుత్వంలో రహదారులు, హైవేల మంత్రిగా చేశారు. దేశ నలు దిక్కులను కలిపిన స్వర్ణ చతుర్భుజి హైవేల ప్రాజెక్టును దిగ్విజయంగా అమలు చేసిన ఘనత ఖండూరీదే. నిజాయితీకి మారుపేరైన ఆయన ఉత్తరాఖండ్ రాజకీయాల్లోనూ చక్రం తిప్పారు. 2007 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని విజేతగా నిలిపి సీఎం అయ్యారు.

అయూబ్ ఖాన్
వార్ హీరో




సైనికుల కుటుంబం నుంచి వచ్చిన అయూబ్ ఖాన్ 1965 ఇండో పాక్ యుద్ధంలో వీరోచితంగా పోరాడారు. భారత సైన్యంలోని 18వ సాయుధ అశ్విక దళంలో రిసాల్దార్‌గా పని చేస్తున్న అయూబ్‌ను యుద్ధంలో జమ్మూకశ్మీర్ సియాల్కోట్ సెక్టార్లో నియమించారు. పాకిస్తాన్ సైన్యం యుద్ధ ట్యాంకులతో మన జవానులను చుట్టుముడుతున్న తరుణంలో నాలుగు పాక్ యుద్ధ ట్యాంకులను ధ్వంసం చేయడంతో పాటు ఒక ట్యాంకును స్వాధీనం చేసుకుని శత్రువుకు చుక్కలు చూపించారు. ఆ యుద్ధంలో పరాక్రమానికి వీర్ చక్ర పురస్కారం అందుకున్నారు. గౌరవ కెప్టెన్ హోదా కూడా దక్కింది. ‘నేను పాక్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్‌ను కలుసుకోలేదు గానీ భారతీయ అయూబ్‌ను కలిసినందుకు గర్వంగా ఉంది’ అంటూ నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఈ వీర సైనికున్ని హత్తుకోవడం విశేషం. 1983లో రిటైరయ్యాక అయూబ్ రాజకీయాల్లోనూ సత్తా చాటారు. నాటి ప్రధాని రాజీవ్ గాంధీ అయూబ్‌ను ఒప్పించి మరీ ఎన్నికల్లో నిలబెట్టారు. రాజస్తాన్‌లోని ఝుంఝును నుంచి ఆయన ఎంపీగా గెలిచారు. ఆ రాష్ట్రం నుంచి తొలి ముస్లిం ఎంపీగా కూడా చరిత్ర సృష్టించారు. 1991లో రెండోసారి విజయం సాధించి, పీవీ కేబినెట్లో వ్యవసాయ శాఖ సహాయ మంత్రిగా పని చేశారు.

కాండెత్
గోవా విముక్తి వీరుడు



దేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చినా గోవాలో మాత్రం 1961 దాకా పోర్చుగీసు వలస పాలనే సాగింది. 1961లో భారత ప్రభుత్వం ఆపరేషన్ విజయ్ ద్వారా గోవాను విలీనం చేసుకుంది. ఈ కీలక సైనిక చర్యకు సారథ్యం వహించిన ధీరుడు కేరళకు చెందిన మేజర్ జనరల్ కున్హిరామన్ పాలట్ కాండెత్. తర్వాత కొంతకాలం గోవా రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్‌గా చేశారు. 1971 ఇండో–పాక్ యుద్ధంలో పశ్చిమ కమాండ్ సైనిక బలగాన్ని నడిపించారు. పరమ విశిష్ట సేవా మెడల్‌తో పాటు పద్మభూషణ్ పురస్కారం అందుకున్నారు. 1972లో లెఫ్టినెంట్ జనరల్‌గా రిటైరయ్యారు. 1990ల్లో బీజేపీలో చేరారు. పార్టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా చేశారు.

జనరల్ వీకే సింగ్...
రాజకీయాల్లో సక్సెస్



భారత సైన్యంలో కమాండో స్థాయి నుంచి ఆర్మీ చీఫ్ అయిన తొలి వ్యక్తి జనరల్ విజయ్ కుమార్ సింగ్. 1971 ఇండో–పాక్ యుద్ధంతో సహా అనేక ఆపరేషన్లలో కీలక పాత్ర పోషించారు. 2010 నుంచి 2012 దాకా సైనిక దళాధిపతిగా చేశారు. రిటైరయ్యాక 2014లో బీజేపీలో చేరారు. స్వరాష్ట్రం యూపీలోని ఘాజియాబాద్ నుంచి ఎంపీ అయ్యారు. 2019లో రెండోసారి విజయం సాధించారు. మోదీ ప్రభుత్వంలో రెండుసార్లు మంత్రిగా చేశారు.

విష్ణు భగవత్...
గురి తప్పిన టార్పెడో



భారత నావికాదళంలో అత్యంత ప్రతిభాపాటవాలతో అత్యున్నత పదవికి చేరుకున్న అడ్మిరల్ విష్ణు భగవత్... వివాదాస్పద వ్యవహార శైలితో అపకీర్తిని కూడా మూటగట్టుకున్నారు. 1971 ఇండో–పాక్ యుద్ధంలో, పోర్చుగీస్ చెర నుంచి గోవాకు విముక్తి కల్పించిన ఆపరేషన్ విజయ్‌లో కీలక పాత్ర పోషించారు. ఎన్డీఏ ప్రభుత్వంతో విభేదాల కారణంగా 1998లో ఉద్వాసనకు గురయ్యారు. నేవీ చీఫ్‌గా ఉంటూ వేటుకు గురైన తొలి వ్యక్తి ఆయనే. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా అడ్మిరల్ హోదానూ కోల్పోయారు. తర్వాత రాజకీయాల్లోకి అడుగుపెట్టి బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బిహార్ రాజకీయాల్లో కొంతకాలం చురుగ్గా వ్యవహరించారు.

‘ఉత్తమ’ ఫైటర్



నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి. వైమానిక దళంలో మిగ్ 21, మిగ్ 23 వంటి ఫైటర్ జెట్లు నడిపి శత్రువులపై పోరాడారు. రాజకీయాల్లోనూ రియల్ ఫైటర్‌గా కొనసాగుతున్నారు. నల్లగొండ జిల్లాకు చెందిన ఉత్తమ్ 1982 నుంచి 1991 దాకా ఎయిర్‌ఫోర్స్‌లో ఫైటర్ పైలట్‌గా చేశారు. 1994లో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. తొలి ఎన్నికల్లో కోదాడ నుంచి ఓడినా 1999లో అక్కడి నుంచే విజయఢంకా మోగించారు. మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి నల్లగొండ ఎంపీగా, పీసీసీ అధ్యక్షునిగా, మంత్రిగా చేశారు. తాజాగా హుజూరాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, తెలంగాణలో తొలి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి అయ్యారు. ఉత్తమ్ భార్య పద్మావతి కూడా రెండుసార్లు కోదాడ ఎమ్మెల్యేగా గెలిచారు. 2016లో వచ్చిన టెర్రర్ అనే తెలుగు సినిమాలో ఆయన సీఎం పాత్ర పోషించడం విశేషం!



జేజే సింగ్...
తొలి సిక్కు ఆర్మీ చీఫ్

జోగిందర్ జస్వంత్ సింగ్. తొలి సిక్కు ఆర్మీ జనరల్. 2005 నుంచి 2007 దాకా దేశ 21వ ఆర్మీ చీఫ్‌గా సేవలందించారు. రిటైరయ్యాక 2008లో అరుణాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా అయ్యారు. 2017లో అకాలీదళ్‌లో చేరి అసెంబ్లీ ఎన్నికల్లో కెప్టెన్ అమరీందర్ సింగ్ చేతిలో ఓడారు. 2019లో అకాలీదళ్ (తక్సలీ)లో నుంచి లోక్‌సభకు పోటీ చేసి ఓడిపోయారు. 2022లో బీజేపీలో చేరారు. వీకే సింగ్ తర్వాత కాషాయం తీర్థం పుచ్చుకున్న రెండో జనరల్‌గా నిలిచారు.

బదౌరియా...
పొలిటికల్ టేకాఫ్



రాజకీయాల్లోకి వచ్చిన తొలి వైమానిక దళపతిగా ఎయిర్ చీఫ్ మార్షల్ రాకేశ్ కుమార్ సింగ్ బదౌరియా చరిత్ర సృష్టించారు. ఎయిర్‌ఫోర్స్ ఫైటర్‌గా విధుల్లో చేరిన ఆయన 41 ఏళ్ల కెరీర్‌లో 26 రకాల ఫైటర్ జెట్స్, రవాణా విమానాలు నడిపిన విశేష ప్రతిభావంతుడు. స్వదేశీ యుద్ధ విమానం తేజస్ చీఫ్ టెస్ట్ పైలట్‌గా, ప్రాజెక్ట్ టెస్టింగ్ డైరెక్టర్‌గా కూడా వ్యవహరించారు. 2019 నుంచి 2021 దాకా ఎయిర్‌ఫోర్స్ చీఫ్‌గా చేసి రిటైరయ్యారు. ఇటీవలే బీజేపీలో చేరారు.

రాథోడ్ గురి పెడితే...
టార్గెట్ తలొంచాల్సిందే!



యుద్ధభూమి అయినా, క్రీడా మైదానమైనా ఆయన గురి పెడితే టార్గెట్ తలొంచాల్సిందే! ఆయనే కల్నల్ రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్. విశ్వ క్రీడా ప్రపంచంలో భారత్‌కు ఘన కీర్తి సాధించి పెట్టిన అభినవ అర్జునుడు. చదువులోనూ, ఆటలోనూ ‘గోల్డెన్’ బాయ్‌గా నిలిచిన రాథోడ్ కార్గిల్ యుద్ధంలో పోరాడారు. 2002 కామన్వెల్త్ క్రీడల్లో గోల్డ్ మెడల్ కొట్టారు. ఆ ఈవెంట్లో ఆయన నెలకొల్పిన రికార్డులు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. 2004 గ్రీస్ ఒలింపిక్స్ డబుల్ ట్రాప్ ఈవెంట్లో వెండి పతకం కొట్టడంతో రాథోడ్ పేరు మారుమోగింది. ఒలింపిక్స్‌లో భారత్‌కు అదే తొలి వ్యక్తిగత వెండి పతకం! కెరీర్లో ఏకంగా 25 అంతర్జాతీయ పతకాలను సొంతం చేసుకున్నారు. 2013లో ఆర్మీ నుంచి రిటైరై బీజేపీలో చేరారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచారు. మోదీ ప్రభుత్వంలో సమాచార, క్రీడా మంత్రిగా చేశారు. 2019లోనూ ఎంపీగా గెలిచారు. 2023లో రాజస్తాన్ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించి రాష్ట్ర క్రీడా శాఖ మంత్రిగా ఉన్నారు.



ఇవిగో నవరత్నాల వెలుగులు

ఇవిగో నవరత్నాల వెలుగులు



మాది చేనేత కుటుంబం. గత ప్రభుత్వంలో మాకు ఎలాంటి సాయం అందకపోవడంతో కుటుంబ పోషణ కోసం చాలా ఇబ్బంది పడ్డాం. కానీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం నల్లూరుకు చెందిన మా కుటుంబానికి ఏదోలా సాయం అందుతూనే ఉంది. ముఖ్యంగా కరోనా కాలంలో ప్రపంచం అల్లాడినా మాకు మాత్రం క్రమం తప్పకుండా లబ్ధి చేకూరింది. నేతన్న నేస్తం పథకం ద్వారా మా కుటుంబానికి ఏడాదికి రూ.24 వేలు చొప్పున ఐదేళ్లపాటు సాయం అందింది. కరోనా కష్టకాలంలోనూ ఆరు నెలల తర్వాత ఇవ్వాల్సిన సాయాన్ని ముందుగానే ఖాతాలకు జమ చేశారు. మా పెద్దబ్బాయి హేమకుమార్ నూజివీడు వెంకటాద్రిపురంలో పాలిటెక్నిక్ సెకండియర్ చదువుతున్నాడు. కోర్సులో చేరిన నాటి నుంచి జగనన్న విద్యాదీవెన అందింది. హాస్టల్‌లో ఉంటున్నందున వసతి దీవెన కూడా వర్తించింది. పదో తరగతి పరీక్షలు రాసిన మా చిన్నబ్బాయికి గత ఐదేళ్లుగా అమ్మఒడి ఆర్థికసాయం ఏటా రూ.15 వేలు వంతున అందింది. ఇంతలా మమ్ములను ఆదుకున్న జగనన్న మేలు ఎలా మరిచిపోగలం. **- అల్లం వెంకటేశ్వరరావు, నల్లూరు**

పేదింటి పిల్లలకు ఇంగ్లిష్ మీడియం చదువులు



మట్టి కుండలు చేసుకుంటూ, వాటిని ఊరూరా అమ్ముకుంటే గానీ పట్టెడన్నం లభించని కుమ్మరి బతుకులు మావి. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఆంధ్రా–ఒడిశా సరిహద్దు గ్రామమైన అరకబద్రకు చెందిన మా ఇద్దరు పిల్లలు సర్కారు బడుల్లో ఇప్పుడు ఇంగ్లిష్ మీడియం చదువుకుంటున్నారు. నా కుమార్తె పక్క ఊళ్లోనే ఎనిమిదో తరగతి చదువుతుండగా, ఆమెకు మూడు నెలల క్రితం ట్యాబ్ అందజేశారు. మా అబ్బాయి కూడా ఊళ్లోని సర్కారు బడిలో ఇంగ్లిష్ మీడియంలో చదువుతున్నాడు. ఇదంతా సీఎం జగనన్న గొప్పతనమే. ప్రతి ఏడాది మాకు అమ్మ ఒడి కింద ఏడాదికి రూ.15 వేలు, మా మామయ్యకు రైతు భరోసా కింద ఏడాదికి రూ.13,500 వంతున, ప్రతి నెలా పింఛన్ సాయం, మా అత్తమ్మకు వైఎస్సార్ చేయూత కింద ఏడాదికి రూ.18,750 చొప్పున అందుతోంది. మా కుటుంబానికి ఇంతలా మేలు చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రుణం తీర్చుకోలేనిది.

- తుంబలో బెహరా, అరకబద్ర

అవన్నీ అపోహలే

ల్యాండ్ టైట్లింగ్ చట్టంతో భూములకు మరింత రక్షణ

- **ఈ చట్టం అమల్లోకి వస్తే భూములు, ఆస్తులకు ప్రభుత్వమే గ్యారంటీ ఇస్తుంది**
- అన్ని పత్రాలూ యజమానుల వద్దే ఉంటాయి.. ప్రభుత్వం వద్ద కేవలం రికార్డులే
- ఈ చట్టం కోర్టు ద్వారాలు మూసేయదు.. కోర్టులకు వెళ్లే అవసరమే లేకుండా చేస్తుంది
- హక్కుల నిరూపణకు ఇప్పుడున్న చట్టాలు అంతిమ సాక్ష్యాలు కావు
- అందుకే ఈ చట్టం అవసరమవుతోంది



'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూలో భూచట్టాల నిపుణుడు, నల్సార్ ప్రొఫెసర్ ఎం. సునీల్‌కుమార్

మేకల కళ్యాణ్ చక్రవర్తి,
సాక్షి ప్రత్యేక ప్రతినిధి, హైదరాబాద్

రాష్ట్రంలో వ్యవసాయ **భూములు, వ్యవసాయేతర** ఆస్తులకు ఏపీ ల్యాండ్ **టైట్లింగ్ చట్టం**-2023 ద్వారా మరింత రక్షణ **లభిస్తుందని భూ**చట్టాల నిపుణులు, నల్సా**ర్ విశ్వవిద్యాలయ** ప్రొఫెసర్ ఎం.సునీల్ కుమా**ర్(భూమి సునీల్)** స్పష్టం చేశారు. ఈ చట్టంపై ఉ**న్న అపోహలు, అను**మానాలు సత్యదూరమైనవన్నా**రు. ఈ చట్టం వస్తే** ఆంధ్రప్రదేశ్‌లోని భూములకు **గ్యారంటీ లభిస్తుంద**న్నారు. ఈ గ్యారంటీకి ప్రభుత్వ**ం సర్టిఫికెట్ ఇస్తుం**దని తెలిపారు. ఈ చట్టం భూ**ముల రక్షణ కోసమే** కానీ భక్షణ కోసం కాదని తేల్చిచెప్పారు. రాష్ట్రంలోని ప్రతి భూ యజమానికి హక్కుల గ్యారంటీ పత్రం వస్తే ఎక్కడెక్కడో ఉన్నవాళ్లు కూడా ఆంధ్రప్రదేశ్‌లో భూములు కొంటారన్నారు. దీంతో పెట్టుబడులు పెరుగుతాయని, నేరాలు తగ్గుతాయని చెప్పారు. ఈ చట్టం కోర్టు ద్వారాలు మూయడం లేదని, ఆ కోర్టులకు వెళ్లే అవసరమే లేకుండా చేస్తుందన్నారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టం సంపూర్ణంగా అమల్లోకి వస్తే రైతులకు మంచి జరుగుతుందన్నారు. నలభై ఏళ్లుగా ఎలాంటి చట్టం రావాలని ఆశించామో, భూహక్కులకు ఎలాంటి భద్రత కలగాలని అనుకున్నామో అలాంటి చట్టం ల్యాండ్ టైట్లింగ్ చట్టమని తెలిపారు. ఇలాంటి చట్టంపై అపోహలను సృష్టించడం, వాటిని సమర్థిస్తూ మాట్లాడటం దురదృష్టకరమన్నారు. ఎవరూ చేయలేకపోయిన ఈ చట్టం కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ధైర్యం కారణంగానే అమల్లోకి వస్తోందన్నారు. ఇలాంటి చట్టాన్ని తేవాలని 1908లో రిజిస్ట్రేషన్ల చట్టం, 1971లో రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్వోఆర్) చట్టం రూపొందిస్తున్నప్పుడే అనుకున్నారన్నారు. ఈ మేరకు సునీల్ కుమార్ 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూలో ల్యాండ్ టైట్లింగ్ చట్టానికి సంబంధించి అనేక అనుమానాలను నివృత్తి చేశారు.

ప్రశ్న: ప్రజల ఆస్తులు లాక్కోవడానికే ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తెచ్చిందా?

సునీల్: ఈ చట్టం లక్ష్యమే ఆస్తులు లేదా భూములకు రక్షణ కల్పించడం, ప్రభుత్వం తరఫున గ్యారంటీ సర్టిఫికెట్ ఇవ్వడం. ఏదైనా తేడా వస్తే సదరు ఆస్తి లేదా భూమికి పరిహారం చెల్లించడం. లాక్కోవడం, లాక్కోవాలనుకోవడం ఈ చట్టం ద్వారానే కష్టమవుతుంది. అలాంటి వాళ్ల ఆటలు ఈ చట్టంతో సాగవు.

ప్రశ్న: కొత్త చట్టం అమల్లోకి వస్తే భూముల యాజమాన్య పత్రాలు ప్రభుత్వం వద్దే ఉంటాయా?

సునీల్: ఇప్పటివరకు రైతుల చేతుల్లో భూమికి సంబంధించిన పాస్ పుస్తకం మాత్రమే ఉంది. ప్రభుత్వం చేతిలో ఆ భూమి రికార్డులు, సాగు వివరాలతో కూడిన అడంగల్ ఉన్నాయి. ప్రస్తుతం భూములకు సంబంధించి మొత్తం 40 రకాల రిజిస్టర్లు ఉన్నాయి. కొత్త చట్టం అమల్లోకి వస్తే ఇన్ని రిజిస్టర్లు ఉండవు.. ఒక్కటే రిజిస్టర్ ప్రభుత్వం దగ్గరే ఉంటుంది. ఈ రికార్డులుండే రిజిస్టర్‌కు అదనంగా ప్రభుత్వం యజమానులకు గ్యారంటీ సర్టిఫికెట్, యాజమాన్య పత్రం అందజేస్తుంది. భూమికి సంబంధించిన అన్ని అసలు పత్రాలను యజమానులకే ఇస్తుంది.

ప్రశ్న: ఇప్పటికే పాస్ పుస్తకాలు, రిజిస్టర్డ్ దస్తావేజులు ఉన్నవారు కూడా ఈ కొత్త చట్టం అమల్లోకి వచ్చాక వారి యాజమాన్య హక్కులను నిరూపించుకోవాలా?

సునీల్: ఇది కూడా వాస్తవం కాదు. ఇప్పటికే ప్రభుత్వం దగ్గర 1బీ రికార్డు ఉంది. భూముల సర్వే ద్వారా కొత్త రికార్డు తయారవుతుంది. ఈ రికార్డుల ఆధారంగా టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి (టీఆర్వో) రిజిస్టర్ తయారు చేసి దాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతారు. ఇందులో ఏమైనా అభ్యంతరాలుంటే రెండేళ్ల పాటు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ అప్పీళ్లను వివాదాల రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. ఈ వివాదాలన్నీ పరిష్కారమయ్యాకే శాశ్వత రిజిస్టర్ రూపొందిస్తారు. రైతులు లేదా యజమానులు వెళ్లి వారి యాజమాన్య హక్కులను నిరూపించుకోవాల్సిన అవసరం లేదు.

ప్రశ్న: కొత్త చట్టం అమల్లోకి వస్తే భూతగాదాల పరిష్కారం కోసం కోర్టులకు వెళ్లే అవకాశం ఉండదా?

సునీల్: ఇప్పుడున్న విధానం ప్రకారం రెవెన్యూ రికార్డుల్లో పొరపాట్లను రెవెన్యూ అధికారులే సరిదిద్దుతారు. యాజమాన్య వివాదాల కోసం మాత్రమే సివిల్ కోర్టులకు వెళుతున్నారు. కొత్త చట్టం వచ్చాక కూడా రెవెన్యూ రికార్డుల్లో మార్పుల కోసం జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఫోరంకు వెళ్లొచ్చు. యాజమాన్య వివాదాలుంటే హైకోర్టుకెళ్లొచ్చు.

ప్రశ్న: కోర్టుల్లో కేసులు వేసేందుకు టీఆర్వోకు సమాచారమివ్వాలా?

సునీల్: ఈ చట్టం కోర్టు ద్వారాలు మూయడం లేదు. అసలు కోర్టులకు వెళ్లే అవసరమే లేకుండా చేస్తోంది. ఒకవేళ కోర్టులకు వెళ్లినా ఏళ్లతరబడి జాప్యం జరగదు. రికార్డులన్నీ పకడ్బందీగా ఉంటాయి. యాజమాన్య హక్కులకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుంది కాబట్టి కేసులు కూడా త్వరగా పరిష్కారమవుతాయి. ఒకవేళ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీ తప్పయితే సదరు రైతుకు పరిహారం లభిస్తుంది.

> **ప్రశ్న: ఈ చట్టం అమల్లోకి వస్తే ఇప్పటికే ప్రజల వద్ద ఉన్న పాస్ పుస్తకాలు, రిజిస్టర్డ్ దస్తావేజులు చెల్లకుండా పోతాయా?**
> **సునీల్:** చెల్లకుండా పోవడానికి ఇవేమీ రాత్రికి రాత్రి ప్రకటించిన నోట్ల రద్దు కాదు. జాతీయ స్థాయిలో చర్చించి ప్రణాళిక సంఘం, నీతి ఆయోగ్ లాంటివి సిఫారసు చేసిన చట్టం. అసెంబ్లీలో చర్చించి ఆమోదించిన చట్టం. ఒకేరోజు చెల్లకుండా పోవు. రాష్ట్రమంతటా ఈ చట్టం ఒక్కరోజే అమల్లోకి రాదు. భూముల సర్వే తర్వాత అభ్యంతరాలను పరిష్కరించాక తుది రిజిస్టర్ రూపొందించిన ప్రదేశాల్లో కాలాను క్రమంగా చట్టం అమల్లోకి వస్తుంది. అప్పటివరకు రైతుల వద్ద ఉన్న పాస్ పుస్తకాలు, రిజిస్టర్డ్ దస్తావేజులు చెల్లుబాటులోనే ఉంటాయి. ఒక్కసారి తుది రిజిస్టర్ ద్వారా ప్రభుత్వం టైటిల్ గ్యారంటీ ఇచ్చాక మాత్రమే పాత రికార్డులు చెల్లవు.

> **ప్రశ్న: భూహక్కులకు సంబంధించి వందల చట్టాలు అమల్లో ఉండగా ఈ కొత్త చట్టం ఎందుకు?**
> **సునీల్:** భూరికార్డులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే 124 చట్టాలు అమల్లో ఉన్నాయి. ఈ చట్టాలేవీ ఇవ్వని భరోసా కొత్త చట్టం ఇస్తుంది. ఆర్వోఆర్ చట్టం ద్వారా కేవలం రికార్డు మాత్రమే ఉంటుంది. ఆ రికార్డు ద్వారా సంక్రమించే హక్కులకు గ్యారంటీ ఉండదు. కానీ కొత్త చట్టం హక్కులకు గ్యారంటీ ఇస్తుంది.

ప్రశ్న: కొత్త చట్టం కింద భూహక్కుల నిర్ధారణ ఎవరు చేస్తారు?

సునీల్: ఈ చట్టం ద్వారా ప్రతి గ్రామానికి టైటిల్ రిజిస్టర్ వస్తుంది. ఈ రిజిస్టర్‌లోని రికార్డులకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుంది. ఏవైనా లావాదేవీలు జరిగినప్పుడు ఈ గ్యారంటీకి అనుగుణంగా రిజిస్టర్‌లో మార్పులు చేసే అధికారం టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారులకు మాత్రమే ఉంటుంది. వారి అధికారాల ద్వారా జరిగిన మార్పుల్లో అభ్యంతరాలుంటే కోర్టుల్లో సవాల్ చేయొచ్చు.

> **ప్రశ్న: ఈ చట్టం వ్యవసాయ భూములకేనా? వ్యవసాయేతర ఆస్తులకు కూడా వర్తిస్తుందా?**
> **సునీల్:** ల్యాండ్ టైట్లింగ్ చట్టం అన్ని రకాల భూములు, ఆస్తులకు వర్తిస్తుంది. గతంలో వ్యవసాయ భూముల రికార్డులు రెవెన్యూ శాఖ దగ్గర ఉంటే.. ఆస్తుల వివరాలు స్థానిక సంస్థల వద్ద ఉండేవి. ఇప్పుడు ఈ చట్టం అమల్లోకి వస్తే అన్ని భూములు, ఆస్తులకు ఒకటే రిజిస్టర్.. ఒకటే మ్యుటేషన్.

ప్రశ్న: కొత్త చట్టం ద్వారా వారసత్వ హక్కుల వివాదాలు ఎవరు పరిష్కరిస్తారు?

సునీల్: వారసత్వ హక్కుల్లో ఎలాంటి వివాదాలూ లేకపోతే టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి (టీఆర్వో) చేస్తారు. వివాదం ఉంటే కోర్టుకు వెళ్లాల్సిందే. సివిల్ కోర్టు ఏ తీర్పు ఇస్తే ఆ తీర్పును టీఆర్వో రిజిస్టర్‌లో నమోదు చేస్తారు.

ప్రశ్న: వందేళ్ల తర్వాత ఏపీలో జరుగుతున్న భూముల సర్వే ప్రాధాన్యత ఏంటి?

సునీల్: వాస్తవానికి భూముల సర్వేలు ప్రతి 30 ఏళ్లకోసారి జరగాలి. ఏపీలో 1910 తర్వాత సర్వే రికార్డులు రూపొందాయి. ఇప్పుడు 110 ఏళ్ల తర్వాత సర్వే జరుగుతోంది. కొత్త చట్టం అమల్లోకి వచ్చేందుకు భూముల సర్వేలే పునాది. ఇప్పుడు ఏపీలోని నాలుగువేల గ్రామాల్లో భూముల సర్వే జరుగుతోంది. సమస్యలు పరిష్కారమయ్యాకే సర్వే రికార్డులు రూపొందిస్తారు.

ప్రశ్న: ఇలాంటి చట్టం ఎక్కడైనా అమల్లో ఉందా?

సునీల్: ల్యాండ్ టైట్లింగ్ చట్టం ప్రపంచవ్యాప్తంగా 90 దేశాల్లో అమల్లో ఉంది. ఆస్ట్రేలియా, కెనడా, బ్రిటన్, అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు, ఆఫ్రికా దేశాల్లో ఈ విధానం అమల్లో ఉంది. తద్వారా అక్కడి భూముల హక్కులకు భద్రత పెరిగింది. భూముల హక్కులకు గ్యారంటీ ఉంటే జీడీపీ పెరుగుతుందనే శాస్త్రీయ లెక్కలున్నాయి.

ప్రశ్న: ఇది కేంద్ర చట్టమా? రాష్ట్ర ప్రభుత్వ చట్టమా?

సునీల్: ల్యాండ్ టైట్లింగ్ చట్టం కోసం 1987లో ప్రొఫెసర్ డి.సి.వాధ్వా ఏకసభ్య కమిషన్‌ను ప్రణాళికా సంఘం నియమించింది. ఈ కమిటీ 1989లో టైటిల్ గ్యారంటీ చట్టం అమలును సిఫారసు చేస్తూ నివేదిక ఇచ్చింది. ఆ తర్వాత 2008లో కేంద్రం ఈ విధానాన్ని అమల్లోకి తేవాలని నిర్ణయించింది. 2008, 2011, 2015, 2019లో నాలుగుసార్లు ఇందుకు సంబంధించిన ముసాయిదా చట్టాన్ని రాష్ట్రాలకు పంపారు. 2019లో నీతి ఆయోగ్ కమిటీ కొత్త ముసాయిదాను రాష్ట్రాలకు పంపింది. ఈ చట్టాన్నయినా లేదంటే మహారాష్ట్రలో అమల్లో ఉన్న చట్టాన్నయినా, లేదంటే ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా ఈ చట్టాల్లో మార్పులు చేసుకుని కొత్త చట్టం చేసుకోవాలని సూచించింది.

> **ప్రశ్న: ప్రభుత్వం కొత్తగా జారీ చేస్తున్న పాస్ పుస్తకాలపై ముఖ్యమంత్రి బొమ్మ ముద్రించకూడదా?**
> **సునీల్:** కొత్త పాస్ పుస్తకాలను ప్రభుత్వం గ్యారంటీతో ఇస్తుంది. ఈ పుస్తకాల ద్వారా రైతు లేదా భూ యజమానికి పంట సాయం వస్తుంది. సబ్సిడీలు.. బ్యాంకుల ద్వారా రుణాలొస్తాయి. పరిహారం వస్తుంది. భూముల అమ్మకాలు, కొనుగోళ్లకు ఇదే పుస్తకం ఆధారం. చాలా ప్రభుత్వ పథకాల అమలు సందర్భంగా ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రుల బొమ్మలు పెడుతుంటారు. కరోనా వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ల మీద ప్రధాని బొమ్మ ముద్రించారు. ముఖ్యమంత్రి బొమ్మ ఉన్నంత మాత్రాన ఏమీ జరగదు.

ప్రశ్న: కొత్త చట్టం ఆంధ్రప్రదేశ్‌లో అమల్లోకి వచ్చిందా?

సునీల్: ఇంకా అమల్లోకి పూర్తిస్థాయిలో రాలేదు. చట్టం అమల్లోకి తెస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. కానీ, ఇందుకు సంబంధించిన నిబంధనలు తయారు కావాలి. ఆ తర్వాతే చట్టం అమల్లోకి వస్తుంది.

> **ప్రశ్న: కొత్త చట్టం అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో ఎలాంటి మార్పులు వస్తాయి?**
> **సునీల్:** భూ రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో ఈ చట్టం ద్వారా ప్రధాన మార్పులు వస్తాయి. ఇప్పటివరకు స్టాంపు కాగితాలు మాత్రమే ఉండేవి. కానీ ఇప్పుడు అత్యంత భద్రతతో ప్రభుత్వ గ్యారంటీతో కూడిన డాక్యుమెంట్లు వస్తాయి. హక్కులను కూడా టీఆర్వోనే బదలాయిస్తాడు కాబట్టి మ్యుటేషన్ అవసరముండదు. ఒక్కమాటలో చెప్పాలంటే ఇప్పటివరకు డీడ్స్ రిజిస్ట్రేషన్ జరగ్గా ఇక నుంచి టైటిల్ రిజిస్ట్రేషన్ జరుగుతుంది.

ప్రశ్న: కొత్త చట్టం వల్ల రైతులకు జరిగే మేలు ఏమిటి?

సునీల్: ల్యాండ్ టైట్లింగ్ చట్టం ద్వారా భూముల హక్కులపై స్పష్టత, భద్రత, భరోసా వస్తాయి. సమస్యల పరిష్కారం, లావాదేవీల బదలాయింపు సులభమవుతుంది. ఇప్పుడు ఉన్న రికార్డులు, చట్టాలు హక్కుల నిరూపణలకు అంతిమ సాక్ష్యాలు కావు. ఇవన్నీ తెచ్చే ప్రయత్నంలో భాగంగా కొత్త చట్టం వచ్చింది. ఇది తప్పకుండా రైతులకు మేలు చేసే చట్టమే. ఈ చట్టం అమలులో ఇబ్బందులను అధిగమించగలిగితే ఏపీలోని ప్రతి రైతుకు మేలు జరుగుతుంది. ప్రతి భూమికి, ఆస్తికి రక్షణ లభిస్తుంది.

> **ప్రశ్న: ఈ చట్టం అమలు పట్ల న్యాయవాదులకున్న అభ్యంతరాలేంటి?**
> **సునీల్:** ఈ చట్టం అమల్లోకి వస్తే భూముల లిటిగేషన్లు తగ్గిపోతాయి. కోర్టుల్లో ఉన్న కేసుల్లో 66 శాతం భూ వివాదాల కేసులే. చట్టం అమల్లోకి వస్తే అది 10 శాతానికి తగ్గిపోతుంది. భూవివాదాల పరిష్కారం వల్ల నేరాలు కూడా తగ్గిపోతాయి. దీంతో సివిల్ కేసుల కోసం ప్రజలు కోర్టులకు వెళ్లాల్సిన అవసరం ఉండదేమో.

కళ్లు గద్దెపై.. బుద్ధి భూమిలో

సాక్షి, ప్రత్యేక ప్రతినిధి : కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ఖరారు చేసిన చట్టం ఈ 'ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్'. దీన్ని అన్ని రాష్ట్రాలూ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ నోడల్ ఏజెన్సీ 'నీతీ ఆయోగ్' అన్ని రాష్ట్రాలకూ పంపితే.. ప్రజలకు మేలు జరుగుతుందన్న ఉద్దేశంతో రాష్ట్రం కూడా ఆ దిశగా అడుగులు వేసి ముసాయిదా చట్టాన్ని చేసింది. కానీ ఈ చట్టానికి సంబంధించిన రూల్స్ ఏవీ ఇప్పటిదాకా విడుదల కాలేదు. అంటే ఈ చట్టం కింద టైటిల్ రిజిస్టరు ఎలా ఉంటుంది? టైటిల్ రిజిస్ట్రారుగా ఎవరిని నియమించాలి? రెవెన్యూ అధికారులనా... లేకపోతే న్యాయ వ్యవస్థ నుంచి జ్యుడీషియల్ అధికారులనా? ఇలా ఈ చట్టం అమలుకు సంబంధించి ఉండే సమగ్ర నియమ నిబంధనలేవీ ఇంకా రూపు దిద్దుకోనేలేదు. ఈ రూల్స్ విడుదలయ్యాక వీటిపై గ్రామ స్థాయి నుంచి సభలు నిర్వహించి.. ప్రజల అభ్యంతరాలను, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తుది నియమాలు (రూల్స్) రూపొందిస్తారు. ఆ రూల్స్‌కు లోబడే చట్టాన్ని అమలు చేస్తారు. ఇవేవీ జరగకుండానే... చట్టం అమలయిపోతున్నట్లుగా, ప్రభుత్వం భూములు లాక్కుంటోందంటూ జనాన్ని భయభ్రాంతులకు గురిచేయటం ఎంత దుర్మార్గం రామోజీరావ్? అందుకే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సందర్భంలోనూ ఒక మాటంటూ ఉంటారు. తాను పోరాడుతున్నది మాయా యుద్ధం చేసే మారీచులతోనని. ఈ ఎల్లో ముఠా అధికారం కోసం ఏ స్థాయికైనా దిగజారుతుందని, ఎంతటి విపత్తులనైనా సృష్టిస్తుందని. నారా వారిని ఎలాగైనా గద్దెనెక్కించాలని మాయా యుద్ధం చేస్తున్న 'ఈనాడు' బుద్ధి... అందుకే ఇపుడు భూ మార్గం పట్టింది.

మూడేళ్ల కిందట కేంద్రం ఈ చట్టాన్ని ఆమోదించి అన్ని రాష్ట్రాలకూ పంపిన తర్వాత.. నీతీ ఆయోగ్ మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ముసాయిదా చట్టానికి రూపకల్పన చేయటంతో పాటు.. రాష్ట్రంలోని గ్రామాల్లో రీ సర్వే చేపట్టింది. నిజానికి వందేళ్ల కిందట ఎప్పుడో బ్రిటిష్ ప్రభుత్వం చేపట్టిన సర్వే తప్ప.. నాటి నుంచి నేటి వరకు ఏ ప్రభుత్వమూ భూముల సమగ్ర సర్వే చేపట్టలేదు. కొత్తగా సర్వేయర్లను నియమించి.. రాష్ట్ర రెవెన్యూ యంత్రాంగాన్ని మొత్తాన్ని మోహరించి రాష్ట్ర ప్రభుత్వం ఈ రీ సర్వే యజ్ఞానికి శ్రీకారం చుట్టింది. కేంద్ర ప్రభుత్వ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన సర్వే జనరల్ సైతం రాష్ట్రానికి వచ్చి రీ సర్వే చేస్తున్న తీరును ప్రశంసించారు. ఈ రీ సర్వే చేస్తూ... కింది స్థాయిలో పరిష్కారమయ్యే చిన్న చిన్న వివాదాల కోసం మొబైల్ న్యాయ స్థానాలను కూడా ఏర్పాటు చేశారు. రెండేళ్లుగా సాగుతున్న ఈ ప్రయత్నం వల్ల ఇప్పటికి 4 వేల గ్రామాల్లో రీ సర్వే పూర్తయింది. మరో 2 వేల గ్రామాల్లో తుది దశలో ఉంది. కాకపోతే రాష్ట్రంలో మొత్తం 17 వేల గ్రామాలున్నాయి. ఇంకా 11 వేల గ్రామాల్లో రీసర్వే మొదలు కావాల్సి ఉంది. మొత్తం అన్ని గ్రామాల్లోనూ రీసర్వే పూర్తయ్యాక వివాదాలు లేని భూములకు సంబంధించి వాటి యజమానులకు హక్కు పత్రాలు అందజేస్తారు. ఆ హక్కు దారుల వివరాలే చివర్లో టైటిల్ రిజిస్టరులో ఉంటాయి. ప్రజలంతా అంగీకరించి.. ప్రభుత్వం గనక ముందుకు వెళితే ఈ సుదీర్ఘ ప్రక్రియ పూర్తవటానికి కొన్నేళ్లు పడుతుంది. దేశంలోని అన్ని రాష్ట్రాలూ ఈ దిశగా ప్రయత్నాలు చేస్తున్నాయి కనక... మిగతా రాష్ట్రాలు కూడా రీ సర్వేలు పూర్తి చేసి, ఈ చట్టాన్ని అమల్లోకి తెస్తే.. అప్పుడు దేశ వ్యాప్తంగా ఒకే టైటిల్ రిజిస్టరు నిర్వహించడానికి వీలవుతుంది. కేంద్రం ఆశిస్తున్నది అదే. దీనివల్ల దేశంలో ఎక్కడ నుంచి ఎక్కడి భూమినయినా కొనుగోలు చేయొచ్చు. ఢిల్లీలో భూమి కొనుగోలు చేసినా విజయవాడ రిజిస్టరు కార్యాలయంలోనే దాన్ని రిజిస్టరు చేసుకోవచ్చు. పైపెచ్చు ఒక భూమిని ఎక్కడ ఎవరు కొనుగోలు చేసినా... విక్రయించినా, లేక ఆ భూమిపై ఎక్కడ రుణం తీసుకున్నా ఆ వివరాలన్నీ టైటిల్ రిజిస్టరులో నమోదవుతాయి. కాబట్టి రుణం వంటి వివరాలు దాచి మరొకరి దగ్గర రుణాలు తీసుకునే అవకాశం ఉండదు. ఇదిగో ఇలాంటిది వ్యవస్థ ఇంకా అమల్లోకి రాలేదు కనకనే సుజనా చౌదరి లాంటి వ్యక్తులు పారిశ్రామిక వేత్తల ముసుగులో ఒకే పరిశ్రమకు సంబంధించిన భూముల్ని పలు ఆర్థిక సంస్థల దగ్గర తనఖా పెట్టి రుణాలు తీసుకున్నారు. చివరకు బ్యాంకుల్ని ముంచేశారు. ఇప్పుడేమో తాను ఆ వ్యాపారాల నుంచి తప్పుకున్నానని, తనకేమీ సంబంధం లేదని శుద్ధపూస కబుర్లు చెబుతున్నారు.

చట్టం రావాలంటే సర్వే పూర్తి కావాలి..

> సమగ్రంగా రీ సర్వే జరిపి... వివాదాలేవీ లేవని తేల్చిన మీదట ఆ భూములకు టైటిల్ పత్రాలిస్తారు కనక.. అక్కడి నుంచి ఆ టైటిల్‌కు ప్రభుత్వమే గ్యారంటీ ఇస్తుంది. ఒకవేళ ప్రభుత్వం టైటిల్ ఇచ్చాక కూడా ఆ భూమి అసైన్డ్ అనో, డీ పట్టా అనో వివాదం గనక తలెత్తితే ఆ టైటిల్ దారుకు ప్రభుత్వం
>
> **టైటిల్‌కు ప్రభుత్వమే గ్యారంటీ**
>
> పూర్తి నష్టపరిహారం చెల్లిస్తుంది. ఈ మేరకు ప్రభుత్వమే ఆయా భూములకు బీమా చేస్తుంది. బీమా సొమ్మును టైటిల్ దారుకు చెల్లిస్తుంది. ఈ నిబంధన వల్ల ప్రజలకు మేలు జరుగుతుంది కాబట్టే ఈ చట్టం విషయంలో ముందుకు అడుగులు వేయాలని కేంద్రం అన్ని రాష్ట్రాలకూ చెబుతోంది.

మోదీతో చెప్పించగలవా బాబూ?

ఈ చట్టం వల్ల ప్రజలకు హాని జరుగుతుందని, ఈ చట్టం ద్వారా ప్రభుత్వం భూములు లాక్కుంటుందని చంద్రబాబు ముఠా, ఎల్లో మీడియా ఉధృతంగా విష ప్రచారం చేస్తున్నాయి. పత్రికల్లో కథనాలు రాయించటంతో పాటు పనికిమాలిన వ్యక్తులకు లాయర్ల కోటు తొడిగి నిపుణుల ముసుగులో ఎల్లో చానెళ్లలో మాట్లాడిస్తోంది. సోషల్ మీడియాలో అబద్ధాలను జోరుగా వైరల్ చేస్తోంది. వీటిలో ఏ ఒక్క శాతం నిజం ఉన్నా.. ఈ చట్టం కేంద్రానిది కనుక ఆ విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీతో చెప్పగలవా చంద్రబాబూ? ఈ చట్టం వల్ల ప్రజలకు హాని జరుగుతుందని, కాబట్టి దీన్ని తాము వెనక్కి తీసుకుంటున్నామని మోదీతో చెప్పించగలవా? మరి అవేవీ చెయ్యలేనపుడు ఎందుకీ విష ప్రచారం? ఎందుకు బీజేపీతో కలిసి పోటీ చేయటం? కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీతో కూటమి గట్టడమెందుకు? వారు చేస్తున్న చట్టం ప్రజలకు మేలు చేసేది కాదని, దాన్ని తెలుగుదేశం అంగీకరించదని నేరుగా చెప్పలేని నీ బతుకెందుకు? అబద్ధాల పునాదులపై నిర్మించుకున్న నీ రాజకీయ కోట పునాదులతో సహా పేలిపోయే రోజు అతి దగ్గరలోనే కనిపించటం లేదా!



మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనను పరిగణనలోకి తీసుకుంటూ... నీతి ఆయోగ్ జారీ చేసిన మరో సర్క్యులర్



ల్యాండ్ టైట్లింగ్ మార్గదర్శకాల కోసం జాతీయ స్థాయి కమిటీ వేస్తూ నీతి ఆయోగ్ 2019లో ఇచ్చిన మెమో



ఈనాడు కథనం కల్పితం

- ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన గోవిందరెడ్డి అనే వ్యక్తి రిజిస్ట్రేషన్‌కే రాలేదు
- కర్నూలు జిల్లా రిజిస్ట్రార్ సీహెచ్ నాగలింగేశ్వర రావు వెల్లడి

కర్నూలు(సెంట్రల్): "ఈనాడులో మీ భూమి మీదికాదు శీర్షికన ప్రచురితమైన కథనం పూర్తిగా ఊహాజనితం. కల్పితం. ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన గోవిందరెడ్డి అనే వ్యక్తి రిజిస్ట్రేషన్ కోసం వెళ్తే టైటిల్ రిజిస్ట్రార్ ఆఫీసర్(టీఆర్ఓ) అనుమతి తీసుకొని వస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పినట్లు ఆ కథనంలో ఉన్న విషయం అవాస్తవం" అని కర్నూలు జిల్లా రిజిస్ట్రార్ సీహెచ్ నాగలింగేశ్వర రావు స్పష్టం చేశారు. తన పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో విచారణ చేయించామన్నారు. గోవిందరెడ్డి పేరుతో ఏ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరగలేదన్నారు. కనీసం సదరు వ్యక్తి సందేహ నివృత్తి కోసం కూడా రాలేదన్నారు. ఇంతవరకు ల్యాండ్ టైట్లింగ్ చట్టం అమలు చేయాలని ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని తెలిపారు. పూర్వం నుంచి అమల్లో ఉన్న రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం ఆన్‌లైన్ 1బీ, అడంగల్ చూసి మాత్రమే వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్‌లు చేస్తున్నామన్నారు.



అపోహలు వద్దు

- 'ఈ భూమి మీది కాదు' రాతలు కల్పితం మాత్రమే
- శ్రీకాకుళం జిల్లా రిజిస్ట్రార్ స్పష్టీకరణ

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): శ్రీకాకుళం జిల్లాలోని 13 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు సాంబశివుడు అనే పేరుతో ఏ వ్యక్తీ రిజిస్ట్రేషన్ కోసం గానీ, తన భూమి రిజిస్ట్రేషన్ విషయమై సందేహ నివృత్తి కోసం గానీ రాలేదని జిల్లా రిజిస్ట్రార్ తెలిపారు. ఈ నెల 4వ తేదీ ఈనాడు దిన పత్రికలో 'ఈ భూమి మీది కాదు' శీర్షికతో వచ్చిన కథనం కేవలం ఊహాజనితం, కల్పితం మాత్రమేనని ఖండించారు. భూ యాజమాన్య హక్కు చట్టం అనేది రాష్ట్రంలో ఇంకా అమలు కాలేదని, ఈ చట్టం ప్రతిపాదిత, సంప్రదింపుల దశలోనే ఉందన్నారు. ఈ చట్టం ప్రతిపాదిత వివరాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాల పాత్ర ఏమీ ఉండదని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఇంతకు ముందు ఏ పద్ధతిలో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయో ఇప్పుడు కూడా అలానే జరుగుతున్నాయని,ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని పేర్కొన్నారు.

ఎవరా సుబ్బారావు?

- ఈనాడులో తప్పుడు కథనం
- అటువంటిదేమీ లేదన్న అమలాపురం జిల్లా రిజిస్ట్రార్

సాక్షి, అమలాపురం: జగన్ ప్రభుత్వం కొత్తగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకు వస్తోందని, దీని వల్ల అమలాపురానికి చెందిన సుబ్బారావు అనే వ్యక్తికి చెందిన ఎకరం పొలాన్ని ఊరూ పేరూ లేని మరో వ్యక్తి పేరిట రాసేశారని ఈనాడు ప్రచురించిన కథనంలో వాస్తవం లేదని జిల్లా రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ రిజిస్ట్రార్ బి.శ్రీనివాస్ రాత పూర్వకంగా ఖండించారు. సుబ్బారావు అనే పేరుతో ఏ వ్యక్తీ జిల్లాలోని 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ కోసం రాలేదని, కనీసం సందేహ నివృత్తికి కూడా సుబ్బారావు తమ కార్యాలయాలను సంప్రదించలేదని నిర్ధారించారు. అసలు భూ యాజమాన్య హక్కు రాష్ట్రంలో ఇంకా అమలు కాలేదని, ఈ చట్టం ప్రతిపాదన మాత్రమేనని తెలిపారు. ఈ చట్టానికి సంబంధించి నిబంధనలు ఇంకా రూపొందించకపోతే కొత్త రిజిస్ట్రేషన్ ఎక్కడుందని ప్రశ్నించారు. ఈనాడులో వచ్చిన కథనంపై శాఖాపరమైన చర్యలకు జిల్లా యంత్రాంగం సిద్ధమవుతోంది. కాగా, ఎవరా సుబ్బారావు అనే చర్చ జిల్లా వ్యాప్తంగా సాగుతోంది.

జగన్ అంటేనే విశ్వసనీయత



సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలను గుర్తించి, ఆ మేరకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే. మాట తప్పని, మడమ తిప్పని నేత. విశ్వసనీయత అంటే నాడు దివంగత మహానేత వైఎస్సార్, నేడు సీఎం జగనే. తన పనితీరును చూసి, ప్రజలకు మేలు జరిగితేనే ఓటేయండని అడిగే నేత దేశంలో జగన్ తప్ప మరెవరూ లేరు. విద్య, వైద్యంలో జగన్ చేసిన అభివృద్ధి భావి తరాలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఉద్దానం రోగుల పాలిట దేవుడు సీఎం జగన్.

- బి.రాఘవరెడ్డి, న్యాయవాది, ఎంఎంటీసీ కాలనీ, విశాఖపట్నం

మీరూ స్పందించండి

పబ్లిక్ వాయిస్

ఎన్నికల గురించి మీరేం అనుకుంటున్నారు.. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య తేడా ఏమిటి? పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెరగాలంటే మీ సూచనలేంటి? అభివృద్ధికి మీరిచ్చే నిర్వచనం ఏమిటి? ప్రజలకు, రాజకీయ పార్టీలకు మీరేమైనా చెప్పాలనుకుంటున్నారా? ఇలా ఎన్నికలకు సంబంధించి ఏ అంశంపై అయినా సరే మీ అభిప్రాయాలను **73867 92224** నంబర్‌కు మీ ఫొటో సహా వాట్సాప్ ద్వారా పంపిస్తే ప్రచురిస్తాం.

మేమంతా జగనన్న వెంటే



ఐదేళ్ల క్రితం వరకు మాకు ఎలాంటి సంక్షేమ లబ్ధి కలుగలేదు. జగనన్న సీఎం అయ్యాక అర్హత ఉన్న ప్రతి పథకం మా ఇంటికి చేరింది. నా బిడ్డకు ఏటా అమ్మఒడి అందిస్తున్నారు. నా భార్యకు ఆసరా పథకంలో లబ్ధి చేకూరింది. నేను టైలరింగ్ వృత్తిలో ఉన్నాను. జగనన్న తోడు పథకం కింద రూ.10 వేలు నా బ్యాంక్ ఖాతాలో వేశారు. జగనన్న సీఎం అయ్యాక మాలాంటి పేదల బతుకులు మారాయి. పిల్లల చదువు కోసం భయపడే పరిస్థితి లేదు. సచివాలయం, వలంటీర్లతో అన్ని సేవలూ ఇంటి వద్దే అందుతున్నాయి.

- శివ, తూగుండ్రం, గంగాధర నెల్లూరు, చిత్తూరు జిల్లా

లాక్కునేవి కాదు.. ఇచ్చే చేతులివి..

3 షరతులు గల పట్టా భూములపై ఆంక్షలు తొలగింపు

గతం: పూర్వం నుంచి అనుభవిస్తున్న షరతులు గల పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చిన చంద్రబాబు ప్రభుత్వం
సంస్కరణ: ఆ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగింపు
తొలగించిన భూములు: 33 వేల ఎకరాలు
లబ్ధి పొందిన రైతులు: 30 వేల మంది
ప్రయోజనం: నిలిచిపోయిన ఆ భూముల రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. వాటిపై రుణాలు వస్తున్నాయి. అమ్మకాలు జరుగుతున్నాయి.

4 చుక్కల భూములకు విముక్తి

గతం: చంద్రబాబు హయాంలో జరిగిన తప్పిదంతో 22(ఏ) జాబితాలో చేరిన 22.06 లక్షల ఎకరాల చుక్కల భూముల సమస్య.
సంస్కరణ: 22ఏ జాబితా నుంచి వాటిని తొలగించి విముక్తి కల్పించిన ప్రభుత్వం
ప్రయోజనం: చాలా సంవత్సరాల నుంచి నిలిచి పోయిన రిజిస్ట్రేషన్లు ఇప్పుడు జరుగుతున్నాయి. పంట రుణాలు కూడా వస్తున్నాయి. ఆ భూములను రైతులు స్వేచ్ఛగా అమ్ముకునే హక్కు ఏర్పడింది.

5 అనాధీనం, ఖాళీకాలమ్ భూముల సమస్య పరిష్కారం

గతం : చుక్కల భూములు మాదిరిగానే ఆర్ఎస్ఆర్‌లో అనాధీనం, ఏమీ రాయకుండా ఖాళీగా వదిలేసిన భూముల సమస్య.
సంస్కరణ: అలాంటి భూములను గుర్తించి నిషేధిత జాబితా నుంచి తొలగింపు
తొలగించిన భూములు: సుమారు 50 వేల ఎకరాలు
లబ్ధి పొందిన రైతులు: సుమారు 30 వేల మంది
ప్రయోజనం: భూములపై వారికి సర్వ హక్కులు ఏర్పడ్డాయి. రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి.



6 భూమి కొనుగోలు పథకం భూములకు హక్కులు

గతం : భూమి లేని నిరుపేద దళితులకు భూమి కొనుగోలు పథకం కింద ఇచ్చిన భూములు ఎస్సీ కార్పొరేషన్ తనఖాలో ఉండడంతో వాటిపై కొనసాగుతున్న ఆంక్షలు.
సంస్కరణ: ఆ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగింపు
నిషేధిత జాబితా నుంచి తొలగించిన భూములు : 22,837 ఎకరాలు
విముక్తి పొందిన రైతులు : 22,346
ప్రయోజనం: ఆ భూములపై హక్కులు పొందిన దళిత రైతులు. ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్న రైతుల సమస్యకు పరిష్కారం.

7 సుదీర్ఘకాలం తర్వాత భూ పంపిణీకి శ్రీకారం

పంపిణీ చేసిన భూమి: 46,463 ఎకరాలు
లబ్ధిదారులు: 42,307
ప్రయోజనం: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను ఆర్థికంగా పైకి తీసుకువచ్చే కార్యక్రమం

8 లంక భూములకు డీకేటీ పట్టాలు

కృష్ణా, గోదావరి లంక గ్రామాల్లో రైతుల సాగులో ఉన్న లంక భూములకు పట్టాలు జారీ. దశాబ్దాల లంక భూముల సమస్యకు పరిష్కారం
పట్టాలిచ్చిన భూమి: 9,064 ఎకరాలు
లబ్ధి పొందిన రైతులు: 17,768
ప్రయోజనం: ఆ భూములపై రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమాలాంటివి పొందవచ్చు.

9 దళిత వాడలకు శ్మశాన వాటికలు

శ్మశాన వాటికలు లేని దళిత వాడలు ఉండకూడదనే సీఎం వైఎస్ జగన్ లక్ష్యం
దళిత వాడల కోసం కేటాయించిన శ్మశాన వాటికలు: 1,563
ఇందుకోసం ప్రభుత్వం కేటాయించిన భూమి: 951 ఎకరాలు
ప్రయోజనం: స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల తర్వాత కూడా అంత్యక్రియలు చేసుకోవడానికి స్థలాలు లేని గ్రామాల సమస్యకు పరిష్కారం

10 కొత్త రిజిస్ట్రేషన్ల విధానం

రిజిస్ట్రేషన్ల విధానాన్ని ఆధునీకరించి మరింత సులభంగా ప్రజలకు రిజిస్ట్రేషన్ల సేవలు. కార్డ్ ప్రైమ్ 2.0 ద్వారా ఆన్‌లైన్‌లోనే రిజిస్ట్రేషన్లు. అందులోనే డాక్యుమెంట్లు తయారు చేసుకునే అవకాశం. ఆ తర్వాత రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్. ఆధార్ సైన్ ద్వారా అవకతవకలకు ఆస్కారం లేని విధానం.

11 ఆటో మ్యుటేషన్

పాత రిజిస్ట్రేషన్ల విధానంలో వ్యవసాయ భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక మళ్లీ వ్యక్తిగతంగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేది. కొత్త విధానంలో రిజిస్ట్రేషన్ పూర్తవగానే ఆటో మ్యుటేషన్ జరిగిపోతోంది. అంటే రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆన్‌లైన్‌లో పేరు మారుతుంది.

12 ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్లు

ఒకేసారి 30.61 లక్షల ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ప్రభుత్వం వాటిని లబ్ధిదారుల పేరు మీద రిజిస్టర్ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందుకోసం అసైన్డ్ భూముల చట్టాన్ని సవరించి రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత కన్వేయన్స్ డీడ్లు పంపిణీ చేసింది. దీనివల్ల ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల పట్టాలపై లబ్ధిదారులకు హక్కులు లభించాయి. వాటిని బ్యాంకుల్లో పెట్టి రుణాలు తీసుకోవచ్చు. పదేళ్ల తర్వాత ఎన్‌టీసీ అవసరం లేకుండానే కన్వేయన్స్ డీడ్లు సేల్ డీడ్లుగా మారతాయి. అప్పుడు ఆ పట్టాలు ప్రైవేటు పట్టాల మాదిరిగా వినియోగించుకోవచ్చు.

13 కుల ధ్రువీకరణ పత్రం శాశ్వతం

గతం : సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారులను ప్రతిసారీ కుల ధ్రువీకరణ పత్రాలను అడగడం వల్ల ఇబ్బందులు ఏర్పడేవి.
సంస్కరణ: ఒకసారి కుల ధ్రువీకరణ పత్రం తీసుకుంటే దాన్ని శాశ్వతంగా ప్రకటించింది ప్రభుత్వం. మీ సేవ ద్వారా గతంలో కుల ధ్రువీకరణ పత్రాలు పొందితే ఆ డేటా ఆధారంగానే మళ్లీ పత్రాలు జారీకి అవకాశం.

14 ఆదాయ ధ్రువీకరణ సులభతరం

గతం : స్కాలర్‌షిప్‌లు, ప్రభుత్వ పథకాలు, ఫీజు మినహాయింపుల కోసం కుటుంబాల ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకునేందుకు ప్రతిసారి విచారణ చేయాల్సివచ్చేది.
సంస్కరణ: ప్రతిసారి విచారణ చేయకుండా గ్రామ, వార్డు సచివాలయాల్లో నిర్వహించే ఆరు దశల నిర్ధారణ ప్రక్రియనే ఉపయోగించుకునేలా మార్పులు.

15 గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు

అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు వ్యవసాయం చేసుకునేందుకు అటవీ ప్రాంతంలో ఇచ్చిన పట్టాలు. గత ప్రభుత్వాల కంటే ఎక్కువ పట్టాలు ఇచ్చారు.
పట్టాలిచ్చిన భూమి విస్తీర్ణం: 2,87,710 ఎకరాలు
లబ్ధిదారులు: 1,30,368

16 గిరిజనులకు డీకేటీ పట్టాలు

గిరిజనులు అటవీ ప్రాంతంలోని భూములపై ఫల సాయాన్ని పొందేందుకు వీలుగా వారికి డీకేటీ పట్టాల పంపిణీ. పట్టాలిచ్చిన భూముల విస్తీర్ణం: 39,272;లబ్ధిదారులు: 26,287

- బి ఫణికుమార్, సాక్షి అమరావతి

పేద కల్లుగీత కార్మిక కుటుంబం.. భర్త మరణంతో ఒంటరైన మహిళ.. ఇద్దరు పిల్లలు. వాళ్లనెలా పోషించాలి.. ఎలా చదివించాలి అని మదనపడుతున్న వేళ.. నిండు నిశీధిలో పున్నమి వెన్నెలలా.. కాయలు కాచిన కన్నులలో కోటి ఆశల వెల్లువలా.. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టింది. ఆ మహిళను తోబుట్టువులా ఆదరించింది. ఏకాదశ రుద్రుల ప్రతిరూపమైనట్టు 11 పథకాల ద్వారా ఆపన్నహస్తం అందించింది. ఫలితంగా ఆ కుటుంబం దారిద్ర్యరేఖను చెరిపేసి ఆర్థికస్వావలంబన దిశగా పరుగులు తీస్తోంది. ఇప్పుడు ఆ ఇంట సిరినవ్వులు సప్తస్వరాలతో లయబద్ధంగా జతకట్టినట్టు.. సంక్షేమ 'గీత'మై ధ్వనిస్తున్నాయి. జననేతకు జయధ్వానాలు పలుకుతున్నాయి.

- తోరణాల శివప్రసాద్, విలేకరి, చిత్తూరు కలెక్టరేట్



సంక్షేమ పథకాల లబ్ధితో కొనుగోలు చేసిన రెండు ఆవులతో రాధ

సంక్షేమ 'గీత'ం

గీత కార్మిక కుటుంబానికి కనీవినీ ఎరుగని లబ్ధి

ఐదేళ్లలో రూ.5,73,660 మేర ప్రయోజనం

అది చిత్తూరు జిల్లాలోని తమిళనాడు రాష్ట్రానికి సరిహద్దులో ఉన్న యాదమరి మండలం 184 గొల్లపల్లి సచివాలయం పరిధిలో ఉన్న పేరకూరు గ్రామం. గ్రామానికి చెందిన వై.రాధ భర్త దేవరాజులు కల్లుగీత కార్మికుడు. వీరికి ఇద్దరు పిల్లలు వినోద్‌కుమార్, నూతన్‌ప్రసాద్ ఉన్నారు. వీరికి పూర్వీకుల నుంచి వచ్చిన ఎకరా నేల ఉంది. పంట పెట్టుబడికి స్తోమత లేక ఆ నేలను ఖాళీగా ఉంచేసేవారు. దేవరాజులు కల్లుగీత ద్వారా కుటుంబాన్ని పోషించేవాడు. మూడేళ్ల కిందట కల్లు తీసే సమయంలో గుండెపోటుతో మరణించాడు. భర్త మరణంతో రాధ ఇద్దరు బిడ్డలతో దిక్కుతోచని స్థితిలోకి వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో ఆ కుటుంబాన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆదుకున్నాయి. ఈ ఐదేళ్లలో ఆ కుటుంబానికి 11 పథకాల ద్వారా అక్షరాల ఐదు లక్షల రూపాయల లబ్ధిని చేకూర్చాయి. దీంతో రెండు ఆవులు కొన్న రాధ తద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని నడుపుతోంది. తండ్రి మరణించే సమయానికే పదోతరగతి పూర్తి చేసిన వినోద్‌కుమార్ జగనన్న విద్యాదీవెన పథకం ఆర్థిక చేయూతతో ఐటీఐ పూర్తి చేశాడు. ప్రస్తుతం చిత్తూరుకు సమీపంలో ఉన్న ఓ కంపెనీలో ఉద్యోగం పొందాడు. యాదమరి జెడ్పీ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న నూతనప్రసాద్‌కు అమ్మఒడి పథకం వరమైంది. సంక్షేమ పథకాల సాయంతో రాధ ఎవరిపైనా ఆధారపడకుండా పిల్లలను చదివించుకుంది. కుటుంబాన్ని ముందుకు నడిపింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో దేవరాజులు ఇంటి కోసం అనేకమార్లు దరఖాస్తు చేసినా రాలేదు. జగనన్న ప్రభుత్వం వచ్చాక ఉచితంగా గ్రామంలోనే సెంటున్నర స్థలం ఇచ్చింది. ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించింది. ప్రస్తుతం ఇంటి పనులు తుది దశకు చేరాయి.

దశ తిరిగింది



నిర్మించుకుంటున్న సొంతింటి వద్ద తల్లి రాధ, కుమారుడు వినోద్‌కుమార్

రాధ కుటుంబానికి చేకూరిన లబ్ధి ఇలా..

పథకం పేరు	ప్రయోజనం (రూపాయల్లో)
ఇంటి స్థలం, ఇల్లు	2,50,000
వైఎస్సార్ చేయూత	37,500
వైఎస్సార్ సున్నా వడ్డీ	8,202
వైఎస్సార్ రైతు భరోసా	44,000
జగనన్న విద్యా దీవెన	32,295
వైఎస్సార్ ఆసరా	31,472
వైఎస్సార్ చేయూత	37,500
వైఎస్సార్ పెన్షన్ కానుక	19,750
జగనన్న అమ్మఒడి	55,000
వైఎస్సార్ ఆసరా	45,141
జగనన్న వసతి దీవెన	12,800
మొత్తం	5,73,660

రాధ పేదరికాన్ని జయించింది



సంక్షేమ పథకాల ద్వావరా రాధ పేదరికాన్ని జయించింది. రాష్ట్రవ్యాప్తంగా పథకాలు పేదలకు ఆసరాగా నిలుస్తున్నాయి. ఫలితంగా ఎన్నో కుటుంబాలు ఉన్నతస్థాయికి చేరుతున్నాయి. కరోనా సంక్షోభంలో పథకాలే అండగా నిలిచాయి. ఇలాంటి ప్రభుత్వాలు కలకాలం ఉంటేనే పేదరికం అంతమవుతుంది.

- జ్యోతి, ఎకనామిక్స్ లెక్చరర్, పలమనేరు, చిత్తూరు జిల్లా.

మళ్లీ దోపిడీకి తెరపైకి..

▶ మొదటి పేజీ తరువాయి

వాటిని విక్రయించడం ద్వారా రూ.కోట్లు పోగేసుకున్నారు.

- ఈ అక్రమాలను వెలుగులోకి తెచ్చినందుకు ఓ పక్ష పత్రిక విలేకరిపై అక్రమ కేసులు బనాయించి, జైలుకు పంపారు.
- నియోజకవర్గ కేంద్రంలో అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను కాపాడేందుకు పట్టణంలోని జామియా మసీదు కమిటీ పెద్దలు కోర్టును ఆశ్రయించారు. వాదోపవాదాల అనంతరం వక్ఫ్ భూములు మసీదుకే చెందుతాయని హైకోర్టు 2002లో తీర్పు ఇస్తే.. 2009లో ఈయన ఎమ్మెల్యే అయిన రెండేళ్ల తర్వాత వక్ఫ్ భూములకు కంచె వేయించి, భూములను తానే కాపాడినట్లుగా గోబెల్స్ ప్రచారం చేసుకున్నారు.

'టిప్పు'టాప్‌గా కబ్జా

టిప్పు సుల్తాన్ వక్ఫ్ భూముల్లో మున్సిపల్ అనుమతులు లేకుండానే షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారు. ఒక్కో షాపునకు అడ్వాన్సుల పేరుతో రూ.లక్షలు వసూలుచేసి, వాటికి జమా లెక్కలు చూపకుండా నిధులు తన సొంత ఖాతాల్లోకి మళ్లించారు. టిప్పుసుల్తాన్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని దుకాణాలు, గదులు అన్నింటికీ తానే యజమాని అన్నట్లుగా ఇప్పటికీ వ్యవహరిస్తున్నారు. తనకు నచ్చిన వారికి కేటాయిస్తున్నారు. చివరకు దుకాణాల ఎదుట మెయిన్ రోడ్డుపై చిరువ్యాపారులు టెంట్లు, గుడారాలు వేసుకుని వ్యాపారాలు చేస్తుంటే.. వారి వద్ద నుంచి మాజీ ఎమ్మెల్యే అనుచరులు మామూళ్లు వసూలు చేస్తున్నారు. టిప్పు సుల్తాన్ కాంప్లెక్స్ వెనుకవైపు ఖాళీస్థలంలో ఆస్పత్రి నిర్మాణం పేరుతో కోట్ల రూపాయల మసీదు నిధులను ఖర్చుచేసి, పనులు పూర్తిచేయకుండానే అసంపూర్తిగా వదిలివేశారు. వీటికి తోలిన ఇసుక, కంకరతో ఎస్వీఆర్ లే అవుట్, మోతీనగర్‌లో రెండు ఇళ్లను నిర్మించుకున్నట్లు పట్టణంలో వదంతులు వినిపిస్తున్నాయి. కదిరిరోడ్డులోని టిప్పుసుల్తాన్ కాంప్లెక్స్ ఖాళీ స్థలాల్లో మెకానిక్‌లు, కార్పెంటర్లు, చేతివృత్తులవారు తాత్కాలిక షెడ్లు వేసుకునేందుకు రూ.లక్షలు వసూలు చేసి అనుమతులిచ్చారు. దీనిలో మాజీ ఎమ్మెల్యే అవినీతికి పాల్పడ్డాడని ఆయన సొంత తమ్ముడే వాటిని తొలగించారు. ఈ అన్నదమ్ముల మధ్య విభేదాలతో పేదవారు అప్పులపాలై రోడ్డున పడే దుస్థితి నెలకొంది.

- బడేమకాన్ వక్ఫ్ భూముల్లో మున్సిపల్ అధికారుల అనుమతి లేకుండా దౌర్జన్యంగా షాపులు నిర్మించడమే కాకుండా ఒక్కో దుకాణానికి రూ.15–20 లక్షల వరకు వసూలుచేసి, వాటికి యజమాని తానేనన్నట్లుగా, తన జాగీరు అన్నట్లుగా రూ.100 స్టాంపు పేపర్‌పై స్వయంగా సంతకం చేసి అగ్రిమెంట్లు చేసిచ్చారు. మాజీ ఎమ్మెల్యే పుణ్యమా అని చాలాకాలం ఈ కాంప్లెక్స్‌కు కరెంటు లేక చీకట్లోనే వ్యాపారులు దుకాణాలు నడపాల్సి వచ్చింది.
- వక్ఫ్ భూముల రక్షణ ముసుగులో భూములకు సంబంధించి అగ్రిమెంట్లు చేసి అందులో ఇతరులకు చెందిన భూములకు వెళ్లేందుకు డబ్బులు తీసుకుని రోడ్డు వేసేందుకు సహకరించారు.
- ఈయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మున్సిపల్, సర్పంచ్ ఎన్నికలు జరగకపోవడంతో స్పెషల్ ఆఫీసర్ పాలన సాగింది. దీంతో ఆయన స్థానిక సంస్థల్లో ఏకఛత్రాధిపత్యం సాగించారు. తన అక్రమాలకు అడ్డువస్తే మద్దతు ఉపసంహరించుకుంటానని అప్పటి సీఎంనే బెదిరించిన చరిత్ర ఈయనది.
- అప్పట్లో జరిగిన ప్రతి అభివృద్ధి పనిలోనూ కమీషన్లు వసూలు చేశారు. ఇవ్వకుంటే బెదిరించారు. నియోజకవర్గ కేంద్రంలో నీటి ఎద్దడిని ఆసరాగా చేసుకుని ట్యాంకర్ల ద్వారా సరఫరా పేరుతో రూ.కోట్లు దోచేశారు. బోర్ల రీ డ్రిల్లింగ్‌ల్లోనూ స్వాహా చేశారు.
- బుగ్గకాలువలో ఓ టీడీపీ నేత వేసిన లేఅవుట్‌కు దారి కల్పించేందుకు మున్సిపల్ నిధులతో నిబంధనలకు విరుద్ధంగా బ్రిడ్జి నిర్మాణం చేయించారు. దీనివల్ల అప్పటి మున్సిపల్ కమిషనర్ ఇప్పటికీ కోర్టు కేసులు ఎదుర్కొంటున్నారు. ఆమె ప్రమోషన్లు, ఇతరత్రా సౌకర్యాలు నిలిచిపోయి ఇబ్బందుల పాలయ్యారు.
- నామినేటెడ్ పోస్టులనూ రూ.లక్షలకు అమ్ముకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఇచ్చేందుకు భారీగా ముడుపులు తీసుకున్నట్టు సమాచారం.
- జామియా మసీదుకు చెందిన షాదీమహల్ నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖలో రూ.2.5 లక్షలు బిల్లు చేయించి, మసీదు నిధుల నుంచి దొంగ బిల్లులతో కాజేశారు.
- ఈయనకు ప్రజాదరణ ఏమాత్రం లేదు. 2014లో మళ్లీ పోటీ చేసిన ఈయనకు కేవలం 7,357 ఓట్లు మాత్రమే వచ్చాయి. 2019లో రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తే నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయి.

అఫిడవిట్ ప్రకారం పది క్రిమినల్ కేసులు

2019లో సమర్పించిన అఫిడవిట్‌లో తనపై 2 క్రిమినల్ కేసులు ఉన్నాయని పేర్కొన్న మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు అవి 10 కేసులకు పెరిగాయని పేర్కొన్నారు. తన ఆదాయవనరు రవాణా వ్యాపారం అని చూపిన ఆయన వాటి వివరాలు ప్రస్తావించలేదు. 2019లో ఇన్నోవా వాహనం ఉందని అఫిడవిట్ సమర్పించిన ఆయన ఇప్పుడు ఎలాంటి వాహనాలు లేవని పేర్కొన్నారు.

రైతుకు మరిన్ని సేవలు

సాక్షి, అమరావతి: గిట్టుబాటు ధర లభించే వరకు రైతులు తాము పండించిన ఉద్యాన పంట ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు వీలుగా వైఎస్ జగన్ ప్రభుత్వం గ్రామ స్థాయిలో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా రైతు భరోసా కేంద్రాలకు అనుబంధంగా మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్స్ (ఎంపీఎఫ్‌సీలు) ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే 1,091 ఆర్బీకేల పరిధిలో ఈ ఎంపీఎఫ్‌సీలు అందుబాటులోకి రాగా మిగిలిన ఆర్బీకేల పరిధిలో వీటి నిర్మాణం శరవేగంగా జరుగుతోంది.

రూ.1,586 కోట్లతో 39,403 మౌలిక సదుపాయాలు

గ్రేడింగ్, స్టోరేజ్ సౌకర్యాలు లేకపోవడంతో గిట్టుబాటు ధర వచ్చే వరకు వేచిచూసే అవకాశం లేకుండా పోతుంది. అయినకాడికి అమ్ముకొని ఆర్థికంగా నష్టపోతున్న పరిస్థితిని గుర్తించిన వైఎస్ జగన్ ప్రభుత్వం కోత అనంతర నష్టాలను నివారించేందుకు పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పించాలని సంకల్పించింది. ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఈ ప్రాజెక్టు కింద రూ.1,586 కోట్లతో తొలుత 2,536 ఆర్బీకేల పరిధిలో ఎంపీఎఫ్‌సీల నిర్మాణం చేపట్టగా, వీటి ద్వారా 39,403 మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ప్రధానంగా 4,277 గోదాములు–డ్రయింగ్ ప్లాట్‌ఫామ్స్, 60 బఫర్ గోడౌన్స్‌తో పాటు ప్రైమరీ ప్రాసెసింగ్ కోసం 830 క్లీనర్స్, 4,277 డ్రయింగ్ ప్లాట్‌ఫామ్స్, 2,977 డ్రయ్యర్స్, 101 పసుపు పాలిషర్స్, 10,678 ఎస్సైయింగ్, ప్రొక్యూర్‌మెంట్ పరికరాలు సమకూర్చుతున్నారు.

అందుబాటులో 1,091 ఎంపీఎఫ్‌సీల సేవలు

ఇంట్రస్ట్ సబ్‌వెన్షన్ కింద 3 శాతం వడ్డీ రాయితీతో అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద మంజూరైన నిధులతో 15 సెంట్ల భూమిలో 500 టన్నులు, 25 సెంట్ల భూమిలో 1,000 టన్నుల సామర్థ్యంతో గోదాములు నిర్మిస్తున్నారు. తొలివిడతలో రూ.493.15 కోట్ల అంచనా వ్యయంతో 1,167 గోదాముల నిర్మాణం చేపట్టారు. వీటిలో రూ.166.83 కోట్లతో 8 రకాల అత్యాధునిక పరికరాలు అందిస్తున్నారు. ఇప్పటికే 1,091 ఎంపీఎఫ్‌సీ కేంద్రాలు పూర్తి కాగా, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయి. 664 ఆర్బీకేల పరిధిలో గోదాములతో పాటు మరో 563 ఆర్బీకేల పరిధిలో డ్రయింగ్ యార్డ్స్ రైతులకు అందుబాటులోకి వచ్చాయి.

ఉద్యాన ఉత్పత్తుల నిల్వ కోసం ప్రత్యేకంగా..

మరొక వైపు ఉద్యాన పంట ఉత్పత్తులు పండించిన చోటే గ్రేడింగ్, నిల్వ చేసుకునేందుకు వీలుగా కోల్డ్ రూమ్స్, కలెక్షన్ సెంటర్స్ నిర్మిస్తున్నారు. తొలి దశలో 945 కలెక్షన్ సెంటర్స్, 344 కోల్డ్ రూమ్స్ నిర్మాణం చేపట్టారు. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి (అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) నుంచి ఒక్కొక్కటి రూ.15 లక్షల అంచనా వ్యయంతో రూ.141.75 కోట్లతో 945 కలెక్షన్ సెంటర్స్ రూ.12 లక్షల అంచనా వ్యయంతో రూ.41.28 కోట్లతో 344 కోల్డ్ రూమ్స్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే 478 కలెక్షన్ సెంటర్స్, 89 కోల్డ్ రూమ్స్, 2,905 ప్యాక్ హౌస్‌లు రైతులకు అందుబాటులోకి వచ్చాయి.

అందుబాటులో ఈ–మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్

కళ్లాల నుంచే ఆన్‌లైన్‌లో మార్కెటింగ్ చేసుకునేందుకు రూ.12.51 కోట్ల వ్యయంతో 'ఈ–మార్కెటింగ్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్'ను తీసుకొచ్చారు. సంప్రదాయ పద్ధతిలో కాకుండా తాము పండించిన ఉత్పత్తులను దళారీల బెడద లేకుండా నేరుగా కళ్లాల నుంచి విక్రయించుకునేందుకు వీలుగా ఈ–మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ తీసుకొచ్చారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రతి రైతును అఖిల భారత మార్కెట్‌కు అనుసంధానించారు. గిట్టుబాటు ధర లభించే వరకు ఈ సెంటర్లలో నిల్వచేసుకుని అమ్ముకునే వెసులుబాటు కల్పించారు. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధుల వినియోగంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచింది. వ్యవసాయ క్షేత్రం (ఫామ్‌గేట్) వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఉత్తమ రాష్ట్రంగా ఆవిర్భవించింది. అగ్రి ఫండ్స్ వినియోగంలో దేశంలోనే బెస్ట్ స్టేట్ అవార్డును సొంతం చేసుకుంది.

బహుళ ప్రాయోజిత కేంద్రాలుగా ఆర్బీకేలు

- రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యం
- పంట ఉత్పత్తుల నిల్వకు గ్రామ స్థాయిలోనే మౌలిక సదుపాయాలు
- రూ.1,586 కోట్లతో 2,536 ఆర్బీకేల పరిధిలో ఎంపీఎఫ్‌సీలు
- రూ.166.83 కోట్లతో 8 రకాల అత్యాధునిక పరికరాలు
- గోదాములు, డ్రయింగ్ యార్డుల నిర్మాణం
- ఉద్యాన ఉత్పత్తుల నిల్వకు కలెక్షన్ సెంటర్స్, కోల్డ్‌రూమ్స్
- ఇప్పటికే 1,091 ఆర్బీకేల్లో అందుబాటులో ఎంపీఎఫ్‌సీలు



కుట్రలు, కుతంత్రాలను తరిమికొడదాం
సంక్షేమాభివృద్ధి పాలనకు జైకొడదాం

రంగులు మార్చే ఊసరవెల్లుల పని పడదాం
మాట తప్పని నేతను అక్కున చేర్చుకుందాం

జగన్ వల్లే పేదరికం తగ్గింది



ఒక్క పూట తిండి లేక అల్లాడిపోయే ప్రాణాలు, కట్టుకునేందుకు బట్టల్లేని మనుషులు, తల దాచుకునేందుకు సొంత గూడులేని బ్రతుకులు.. ఐదేళ్ల కిందటి వరకు రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. అడుగడుగునా పేదరికాన్ని రూపుమాపడంలో జగనన్న ప్రభుత్వం ఎంతగానో కృషి చేసింది. అందుకే రాష్ట్రంలో ఇప్పుడు పేదరికం గణనీయంగా తగ్గింది. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేదకూ అన్ని విధాలా సాయపడుతున్న జగనన్నను మించిన నాయకుడు లేరు. అందుకే జగనన్నకే మా మద్దతు.

- ఎం.కవిత స్వరూప, విజయదుర్గ కాలనీ, కడప

బూటకపు హామీలను నమ్మం



చంద్రబాబు మాట మీద నిలబడే రకం కాదు. అధికారం కోసం ఎన్ని బూటకపు హామీలనైనా గుప్పిస్తాడు. రైతు రుణ మాఫీతో గెలిచి, పది శాతం కూడా అమలు చేయలేదు. తనకు ఊడిగం చేసే అధికారులు, రిటైర్డ్ అధికారులతో కేసులు వేయించి పెన్షన్ల కోసం మండుటెండల్లో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తిరిగే పరిస్థితిని తీసుకొచ్చాడు. వలంటీర్లను తిట్టిన నోటితేనే ఇప్పుడు పొగుడుతున్నాడు. ప్యాకేజీ హీరోను, అబద్ధపు హామీలతో ప్రజల్ని మోసం చేయాలనుకునే చంద్రబాబును నమ్మే పరిస్థితి లేదు.

- చిలుకూరి సుభాష్ చంద్ర బోస్, బీసీ నాయకుడు, చేబ్రోలు, పొన్నూరు

గెలుపు వైపు ఫ్యాన్ దౌడు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో క్లీన్ స్వీప్ దిశగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు

- అభివృద్ధి, సంక్షేమం వైపు ఓటర్ల మొగ్గు
- జగన్ మాట ఇచ్చారంటే చేసి తీరతారన్న నమ్మకం
- నేర చరితులకు టీడీపీ టికెట్లు ఇవ్వడంతో ఓటర్ల విముఖత
- దాడులు, ప్రలోభాలకు లొంగని జిల్లా వాసులు
- 2019 ఫలితాలు పునరావృతం అవుతాయంటున్న నిపుణులు
- అభ్యర్థుల ప్రచారానికి విశేష ఆదరణే గెలుపునకు సంకేతం

సాక్షి ప్రతినిధి, అనంతపురం: శ్రీ సత్యసాయి జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం సులువుగా ఉన్నట్టు స్పష్టమవుతోంది. ప్రచారంలో అభ్యర్థులకు విశేష ఆదరణ వస్తుండటం, ముఖ్యమంత్రి మాట ఇచ్చారంటే వెనక్కు తగ్గరనే నమ్మకం ..వెరసీ ఓటర్లు అధికార పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అన్నింటా వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయావకాశాలు మెండుగా ఉన్నట్టు తాజా పరిస్థితులను బట్టి తెలుస్తోంది. గడిచిన 58 నెలల కాలంలో అభివృద్ధి, సంక్షేమం జరిగిన తీరుపై పేద, మధ్యతరగతి వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. దీంతో పాటు తెలుగుదేశం పార్టీలో నేర చరితులకు టికెట్లు ఇవ్వడంతో వారి పట్ల ఓటర్లలో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. అలాగే టీడీపీ అధినేత చంద్రబాబు ఇచ్చిన ఏ హామీనీ అమలు చేయరన్న అనుమానం ప్రతి ఒక్కరిలో ఉంది. దీన్నిబట్టే కొద్ది రోజుల్లో జరగనున్న పోలింగ్‌లో 'ఫ్యాన్' ప్రభంజనం సృష్టించడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.



మిట్ట మధ్యాహ్నం.. భానుడు నిప్పులు చెరుగుతున్నాడు.. చెమటలు కారిపోతున్నా, ఎండ సెగ ఠారెత్తిస్తున్నా వేలాది మంది జనం నిలుచున్న చోటు నుంచి పక్కకు కదల్లేదు.. తమ అభిమాన నేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగం కోసం వేచి ఉన్నారు.. సీఎం జగన్ అక్కడికి రాగానే ఈలలు, కేకలతో ఆ ప్రాంతం దద్దరిల్లిపోయింది.. జై జగన్ నినాదాలతో హోరెత్తింది.. ఇందుకు శనివారం శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలోని అంబేడ్కర్ సర్కిల్ వేదికైంది. 'మీ వల్లే మా ఇంట్లో మేలు జరిగింది. ఇంత మేలు జరుగుతుందని ఐదేళ్ల క్రితం మేము ఊహించలేదు. ఈ రీతిన మా కోసం పరితపించే, తాపత్రయ పడే నాయకుడు మీరు తప్ప మరొకరు లేరు. మళ్లీ మిమ్మల్ని గెలిపించుకోవడం మా బాధ్యత' అని అక్కడికొచ్చిన జనం ప్రతినబూనారు. ఉమ్మడి జిల్లాలో ఈసారి క్లీన్ స్వీప్ ఖాయం అని స్పష్టం చేశారు.

పుట్టపర్తిలో శ్రీధర్‌రెడ్డి విజయం సునాయాసమే

పుట్టపర్తి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, టీడీపీ తరఫున పల్లె సింధూర పోటీలో ఉన్నారు. పుట్టపర్తిని జిల్లా కేంద్రంగా ప్రకటించాక నియోజకవర్గ ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరిగింది. జిల్లా కేంద్రం కావడంతో సత్యసాయి బాబా కొలువైన ఉన్న పుట్టపర్తికి పునర్ వైభవం వచ్చిందని ఇక్కడి ప్రజలు చెబుతున్నారు. ఇక్కడ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఓడిపోతారనే ఉద్దేశంతో ఆయన కోడలు సింధూరకు టికెట్ ఇచ్చారు. కానీ ఆమె మరింత గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నారు. దీంతో శ్రీధర్‌రెడ్డి విజయం సునాయాసమన్నది ఓటర్ల మనోగతం. జిల్లా కేంద్రానికి అనుసంధానంగా పలు జాతీయ రహదారులు వేగవంతంగా నిర్మాణమవుతున్నాయి. నియోజకవర్గంలోని చెరువులకు నీళ్లు ఇచ్చే ప్రణాళిక ద్వారా ఇక్కడి ప్రజలకు ప్రభుత్వం ధైర్యాన్నిచ్చింది.

'కదిరి' కంచుకోట

కదిరి నియోజకవర్గం గత పదిహేనేళ్లుగా వైఎస్సార్‌సీపీకి కంచుకోటగా ఉంది. మైనార్టీలు అధికంగా ఉండే ఇక్కడ ఈ సారి మక్బూల్ అహ్మద్‌కు వైఎస్సార్‌సీపీ టికెట్ ఇచ్చింది. మరో వైపు నేర చరిత ఉన్న కందికుంట వెంకటప్రసాద్ టీడీపీ తరఫున పోటీలో ఉన్నారు. తాజాగా అనంతపురంలో కందికుంట వద్ద కారులో రూ.2 కోట్ల నగదు దొరికింది. ఓడిపోతానన్న కారణంగా ఆయన ప్రలోభాలకు దిగుతున్నారు. ఇక కదిరిలో ప్రభుత్వం భారీ వ్యయంతో చేపట్టిన బైపాస్ రోడ్డు పూర్తయింది. ఈ ఒక్క నియోజకవర్గంలోనే సంక్షేమ కార్యక్రమాలకు రూ.2 వేల కోట్లకు పైగా వ్యయం చేశారు. కదిరిలో వైఎస్సార్‌సీపీ విజయం ఎప్పుడో ఖాయమైందని ఓటర్లు చెబుతున్నారు. టీడీపీ జిల్లాలో ఒక్క మైనార్టీకి కూడా సీటు ఇవ్వలేదనే కోపం ఈ వర్గాల్లో బలంగా ఉంది.

జేసీకి ఎదురుగాలి

తాడిపత్రిలో జేసీ సోదరుల ముప్పయ్యేళ్ల ఏకపక్ష రాజకీయ ప్రస్థానానికి 2019లోనే చెక్ పెట్టారు. అవినీతి కేసుల్లో పీకల్లోతు కూరుకుపోయిన జేసీ కుటుంబాన్ని ఇప్పుడు ఓటర్లు పూర్తిగా దూరం పెట్టారు. ప్రస్తుత ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండటం, ప్రజాసమస్యల పరిష్కారంలో ముందంజలో ఉండటం... ఇక్కడ పెద్దారెడ్డికి కలిసొచ్చే అంశం. తాడిపత్రిలో రూ.100 కోట్లతో ఆస్పత్రితో పాటు సంక్షేమ కార్యక్రమాలు జరగడంతో ఇక్కడి ప్రజలు అధికార పార్టీవైపు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం టీడీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న జేసీ అస్మిత్‌రెడ్డిపై 32 కేసులు ఉన్నాయి. తాడిపత్రి పట్టణంలో నిత్యం ఏదో ఒక గొడవతో పట్టణ ప్రజలను ఎప్పుడూ భయభ్రాంతులకు గురిచేస్తుంటారన్న విమర్శలు జేసీకి తీవ్ర ప్రతికూలంగా మారాయి.

మడకశిరలో కొత్త చరిత్ర షురూ

వైఎస్సార్‌సీపీ ఒక ఉపాధి కూలీకి మడకశిర ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. ఇక్కడ వైఎస్సార్‌సీపీ తరఫున ఈర లక్కప్ప బరిలో ఉన్నారు. టీడీపీ తరఫున 52 కేసులున్న ఎంఎస్ రాజు పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ తరఫున డా.సుధాకర్ బరిలో ఉన్నారు. మడకశిరలో ఈర లక్కప్ప గెలుపు అనివార్యమని ఓటర్లు చెబుతున్నారు. నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తిగా లక్కప్పకు పేరుంది. ఇలాంటి వ్యక్తిని కాదనుకుని స్థానికేతరుడైన వ్యక్తి మాకెందుకు అంటున్నారు. పైగా టీడీపీలో వర్గపోరు పతాక స్థాయికి చేరింది. ఇక్కడ లక్కప్ప గెలుపు చరిత్ర సృష్టించనుందన్న చర్చ బలంగా వినిపిస్తోంది. వైఎస్సార్‌సీపీ ఒక కూలీకి టికెట్ ఇచ్చి చరిత్ర సృష్టిస్తే..ఆ కూలీని గెలిపించి రికార్డు సృష్టిస్తామని ఓటర్లు చెబుతున్నారు. కర్ణాటక సరిహద్దులో ఉండే ఈ నియోజకవర్గంలో సంక్షేమ ఫలాలు ఇంటింటికీ అందాయి. దీంతో లక్కప్పను గెలిపించే బాధ్యత తమదేనని చెబుతున్నారు.

రాప్తాడులో తోపుదుర్తి రఫ్ఫాడించడం ఖాయం

పరిటాల రవి హయాంలో ఫ్యాక్షన్ హత్యలతో అట్టుడికిన ఈ ప్రాంతం 2019 తర్వాత ప్రశాంతంగా ఉంది. ఒక్క ఫ్యాక్షన్ హత్య కూడా లేదు. ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో పరిటాల రవి భార్య సునీత టీడీపీ తరఫున, సిట్టింగ్ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో ఉన్నారు. నియోజకవర్గంలో 2014–19 మధ్య హత్యలు, అవినీతి కవలల్లా ఉన్నాయి. దీంతో పరిటాల కుటుంబం పేరు చెబితేనే జనం భయపడుతున్నారు. పరిటాల సునీత, ఆమె బంధుగణం 2014–19 మధ్యలో చేసిన అవినీతి, అరాచకాలను ఇప్పటికీ ప్రజలు మరచిపోలేకపోతున్నారు. దీంతో ఇక్కడ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విజయం తథ్యమని అంటున్నారు.

దూసుకెళుతున్న 'టిప్పర్ డ్రైవర్'

ఎంఏ, బీఈడీ చదివిన దళిత వర్గానికి చెందిన శ్రామికుడు వీరాంజనేయులు శింగనమల వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా దూసుకెళుతున్నారు. ఈయన ఏమి చదివారో కూడా తెలుసుకోకుండా వేలిముద్రగాడని, టిప్పర్ డ్రైవర్ అంటూ టీడీపీ అధినేత చంద్రబాబు హేళన చేశారు. దీంతో ఇక్కడి ప్రజలు చంద్రబాబుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. నిత్యం ప్రజల్లో ఉండటం, ప్రజాసమస్యలు తెలుసుకోవడంలో గత రెండు మాసాలుగా వీరాంజనేయులు సక్సెస్ అయ్యారు. ఇక్కడ టీడీపీలో ఉన్న గ్రూపు తగాదాలు ఆ పార్టీ అభ్యర్థి బండారు శ్రావణికి ప్రతికూలంగా మారాయి. పైగా ఆమె నియోజకవర్గానికి ఎన్నికలప్పుడే వస్తుంటారన్న విమర్శలు బలంగా ఉన్నాయి.

'బాలయ్య' మాకొద్దు బాబోయ్

హిందూపురంలో గడిచిన ముప్పయ్యేళ్లుగా నందమూరి కుటుంబ సభ్యులను ఆదరించి గెలిపిస్తున్నారు. పదేళ్లుగా హిందూపురంలో నందమూరి బాలకృష్ణ ఎమ్మెల్యేగా ఉన్నారు. అయినా ఇసుమంత అభివృద్ధి లేకపోవడంతో ఈ దఫా మార్పు కోరుకుంటున్నారు. వైఎస్సార్‌సీపీ తరఫున కురుబ దీపిక బరిలో ఉన్నారు. బీసీలు, మైనార్టీలు ఎక్కువగా ఉన్న ఇక్కడ ఈ సారి మార్పు కోరుకుంటున్నారు. బాలకృష్ణ గెలిచినా ఏడాదికొకసారి కూడా ఇక్కడికి రారు. పీఏల పెత్తనంతో ఇక్కడి ప్రజలు విసిగిపోయారు. వ్యతిరేకతను గమనించిన బాలయ్య డబ్బుతో వల వేస్తున్నారు. ప్రత్యర్థి పార్టీ కౌన్సిలర్లను, ఇతర నేతలను సంతలో పశువుల్లా కొంటున్నారు. బాలయ్య ట్రిక్కులు ఈ దఫా ఎన్నికల్లో పనిచేయబోవని, దీపిక కొత్త చరిత్ర సృష్టించబోతున్నారని నియోజకవర్గంలో చర్చ సాగుతోంది.

పెనుకొండలో ఉషశ్రీకి సానుకూల పవనాలు

తీవ్ర అవినీతి ఆరోపణల్లో ఇరుక్కుని కొట్టుమిట్టాడుతున్న టీడీపీ అభ్యర్థి సవితకు పెనుకొండలో ఎదురుగాలి వీస్తోంది. టీడీపీ హయాంలో ఇసుక, మట్టి, పెట్రోలు తదితర అవినీతి అక్రమాల కేసులున్న ఈమెకు ఓటమి తథ్యంగా కనిపిస్తోంది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఉషశ్రీ చరణ్‌కు గెలుపు పెద్ద కష్టమేమీ కాదన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా. ఈ ప్రభుత్వ హయాంలో ఇక్కడ రూ.400 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణం జరుగుతోంది. ఇది పూర్తయితే ప్రజలకు ఆధునిక వైద్యం అందడమే కాకుండా ఏటా 100 మంది ఎంబీబీఎస్ అభ్యర్థులకు సీట్లు దక్కుతాయి. రైల్వే ఫ్లైఓవర్ కూడా త్వరలోనే పూర్తి కానుంది. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు 90 శాతం ఇళ్లకు చేరడంతో ఉషశ్రీ గెలుపునకు ఢోకా లేదు.



ధర్మవరంలో కేతిరెడ్డి ప్రభంజనమే

ధర్మవరం నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిగా సత్యకుమార్ బరిలో ఉన్నారు. ఇక్కడ స్థానికుడైన కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వైఎస్సార్‌సీపీ నుంచి పోటీలో ఉన్నారు. కేతిరెడ్డి ప్రతి గ్రామానికీ సుపరిచితుడు. చేనేతలు ఎక్కువగా ఉన్న ఇక్కడ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు అందరికీ దక్కాయి. ప్రజా సమస్యల పరిష్కారంలో కేతిరెడ్డి ప్రత్యేకతను చాటుకున్నారు. బీజేపీ అభ్యర్థి సత్యకుమార్..టికెట్ ఇచ్చేవరకూ నియోజకవర్గ ప్రజలకు కనీసం పరిచయం కూడా లేదు. ఇక్కడి ప్రజలు నాన్‌లోకల్ అయిన సత్యకుమార్‌ను ససేమిరా అంటున్నారు. దీంతో కేతిరెడ్డికి భారీ మెజారిటీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

శాంతమ్మకు విజయం ప్రశాంతంగా..

హిందూపురం పార్లమెంటు స్థానం నుంచి వైఎస్సార్‌సీపీ తరఫున ఎంపీ అభ్యర్థిగా జోలదరాశి శాంతమ్మ, టీడీపీ తరఫున బీకే పార్థసారథి పోటీలో ఉన్నారు. ఒక దశలో ఎమ్మెల్యే టికెట్ రాలేదని పార్థసారథి చంద్రబాబు ఫ్లెక్సీలకు నిప్పు పెట్టారు. ఆ తర్వాత ఎంపీ సీటుతో చల్లబడ్డారు. బోయ సామాజిక వర్గానికి చెందిన శాంతమ్మ వివాదాలకు దూరంగా ఉంటారు. బీకే తరహాలో ఈమెకు గొడవలు లేవు. పైగా మెజారిటీ అసెంబ్లీ సెగ్మెంట్లలో వైఎస్సార్‌సీపీ గెలుపొందే అవకాశం ఉండటంతో శాంతమ్మ విజయం సులువుగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

శంకరనారాయణ విజయం ఖరారు

పెనుకొండ ఎమ్మెల్యేగా ఉన్న శంకరనారాయణ ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ తరఫున అనంతపురం ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. టీడీపీ తరఫున అంబికా లక్ష్మీనారాయణ పోటీచేస్తున్నారు. శంకరనారాయణ నిత్యం ప్రజల్లో ఉంటారన్న నమ్మకం ఆయన్ను విజయం వైపు నడిపిస్తోంది. పైగా అంబికా లక్ష్మీనారాయణ అంటే అనంతపురం పార్లమెంటు పరిధిలో చాలామందికి తెలియదు. బాలకృష్ణ సిఫార్సుతో వచ్చారు. పైగా అనంతపురం పార్లమెంటు పరిధిలో మెజారిటీ అసెంబ్లీ స్థానాలు వైఎస్సార్‌సీపీకి రానుండటంతో శంకరనారాయణ విజయం ఖాయమని అంటున్నారు.

రాయదుర్గంలో కాలవకు ఎదురుగాలి

కర్ణాటక సరిహద్దున ఉండే రాయదుర్గం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా మెట్టు గోవిందరెడ్డి, టీడీపీ తరఫున కాలవ శ్రీనివాసులు పోటీలో ఉన్నారు. 2014–19 మధ్యలో ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేసిన కాలవ ఒక్క అభివృద్ధి పనీ చేయలేదు. పైగా ఆయన అహంకార పూరిత ధోరణిని నియోజకవర్గ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. దీనికితోడు అవినీతి ఆరోపణలు కాలవను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అన్నిటికీ మించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డికి మంచి పేరుంది. సాధారణంగానే ఈయన పారిశ్రామికవేత్త కావడంతో ఈయనైతేనే అభివృద్ధి చేస్తారన్న నమ్మకం వచ్చింది. దీంతో మెట్టు విజయం ఖాయంగా కనిపిస్తోంది.

ఉరవకొండలో విశ్వకు విజయమే

ఉరవకొండలో ప్రస్తుత ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ నియోజకవర్గంలో ఎప్పుడూ అందుబాటులో ఉండరని తీవ్ర విమర్శలున్నాయి. 57 నెలలుగా హైదరాబాద్‌లోనే ఉన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక ప్రచారానికి రావడం, తర్వాత ఇతర ప్రాంతాలకు పరిమితం కావడం అలవాటుగా మార్చుకున్నారు. ఆయన ఎప్పుడు ఎమ్మెల్యేగా గెలిచినా ఒక్క అభివృద్ధి కార్యక్రమమూ లేదనేది ప్రజల విమర్శ. దీంతో ఈసారి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి గెలుపు ఖాయమని ప్రజలు అంటున్నారు. పైగా విశ్వ స్థానికంగా అందరి మధ్యా ఉంటారన్న మంచి పేరు ఉంది. ఎప్పుడూ మార్పు కోరుకునే ఈ నియోజకవర్గంలో ఈ దఫా విశ్వకు సంపూర్ణ మెజారిటీ వచ్చే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.



అనంతపురం అర్బన్‌లో ఏకపక్షం

అనంతపురం అర్బన్‌లో టీడీపీ నేరచరితుడైన దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌కు టికెట్ ఇచ్చింది. ఇక్కడ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా మూడు సార్లు ఎంపీ, ఒకసారి ఎమ్మెల్యేగా చేసిన అనంత వెంకట్రామిరెడ్డి బరిలో ఉన్నారు. నియోజకవర్గంలో రూ.319 కోట్లతో టవర్‌క్లాక్ బ్రిడ్జిని పూర్తి చేయడమే కాకుండా సంక్షేమ కార్యక్రమాలు జరిగాయి. దీంతో జనం మళ్లీ అనంతకే పట్టం కట్టాలని భావిస్తున్నారు. ఓడిపోతామన్న ఉద్దేశంతో తాజాగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై హత్యాయత్నానికి పాల్పడిన ఘటన తెలుగుదేశం పార్టీపై కొద్దోగొప్పో ఉన్న సానుభూతిని కూడా దూరం చేసింది.

కళ్యాణదుర్గంలో డబ్బుకూ.. సామాన్యుడికి మధ్య పోరు

కళ్యాణదుర్గంలో టీడీపీ అభ్యర్థిగా కాంట్రాక్టరు అమిలినేని సురేంద్ర ఉన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా సాధారణ మధ్యతరగతి వర్గానికి చెందిన తలారి రంగయ్య పోటీలో ఉన్నారు. అమిలినేని టికెట్ కోసం చంద్రబాబుకు భారీగా డబ్బులిచ్చారన్న విమర్శ ఉంది. పైగా అమిలినేని ఎప్పుడూ ప్రజా జీవితంలో లేరు. తలారి రంగయ్య ఇప్పటికే ఎంపీగా గెలిచారు. ఇక్కడ డబ్బుకూ, సామాన్య ఓటరుకూ మధ్య ఎన్నికలు జరుగుతున్నట్టు ఓటర్లు చెప్పుకుంటున్నారు. రంగయ్యను గెలిపిస్తే అందుబాటులో ఉంటారని, సురేంద్ర అయితే ఎక్కడుంటారో తెలియదని కళ్యాణదుర్గం ఓటరు అంటున్నారు.

జయ'రాం రాం'

గుంతకల్లు టీడీపీ టికెట్ ఇచ్చే వరకూ అటు చంద్రబాబు, ఇటు లోకేష్ తీవ్ర పదజాలంతో గుమ్మనూరు జయరాంను దుర్భాషలాడారు. పేకాట మంత్రి అని, బెంజ్‌కారు మంత్రి అని దూషించారు. చివరకు డబ్బుకోసం ఆయనకే టికెట్ ఇచ్చారు. దీంతో గుంతకల్లు ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. పైగా ఇక్కడ వైఎస్సార్‌సీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటున్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తుంటారు. పైగా టీడీపీలో అసమ్మతులు గుమ్మనూరును వేధిస్తున్నాయి. పోలింగ్‌కు ముందే గుమ్మనూరు జయరాం చేతులెత్తేసినట్టు చెప్పుకుంటున్నారు.

చిత్రం సాక్షిగా

గామాలపాడు అభివృద్ధి చూడు

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మారిపోతున్నాయి. రోడ్లు, పాఠశాలలు, వైద్యశాలలు. ఇతరత్రా ప్రభుత్వ కార్యాలయాలు గ్రామస్తులను మురిపిస్తున్నాయి. పల్నాడు జిల్లా దాచేపల్లి మండల పరిధిలోని గామాలపాడు గ్రామం ఇందుకు ఓ ఉదాహరణ. సుమారు రూ.4.16 కోట్లతో పనులు చేపట్టారు. విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి రూ.2 కోట్లు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వం కోటి రూపాయలు నిధులు మంజూరు చేసింది. పనులు ప్రతిపాదనల దశలో ఉన్నాయి. ఈ గ్రామంలో 1620 గడపలుండగా 5,900 జనాభా నివసిస్తున్నారు. - దాచేపల్లి



రూ.15 లక్షలతో సిమెంట్ రోడ్డు



రూ.23 లక్షలతో అధునికీకరణ చేసిన ప్రభుత్వ పాఠశాల



రూ.22 లక్షలతో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం



రూ.21 లక్షలతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్



గామాలపాడులో రూ.42 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం

జగన్ మళ్లీ సీఎం కావాలి



జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ సీఎం కావాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు కోరుకుంటున్నారు. జనం మెచ్చిన జననేత జగన్. బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆయన. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మార్గంలో నడవాలంటే మళ్లీ జగన్ ప్రభుత్వమే రావాలి. ఆయన ప్రవేశపెట్టిన నవరత్నాల సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో మేలు చేశాయి. ప్రతి కుటుంబం ఏదో ఒక సంక్షేమ పథకం లబ్ధి పొందింది. అలాంటి వ్యక్తి మళ్లీ సీఎం అయితే పేదల బతుకుల్లో వెలుగులు నిలుస్తాయి.

- బి.రాధమ్మ, తనకల్లు, శ్రీ సత్యసాయి జిల్లా

అర్హులందరికీ సంక్షేమం



కుల, మత, పార్టీ భేదాల్లేకుండా అర్హులైన వారందరికీ గతంలో ఎన్నడూ లేనంత గొప్పగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌దే. అగ్రవర్ణ పేదలు కూడా జగన్ పాలనలో సంక్షేమ లబ్ధి పొందుతున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూడా అమలు చేయలేదు. సీఎం జగన్ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలతోపాటు, చెప్పని వాటిని కూడా అమలు చేశారు. సంక్షేమ పథకాల అమలుతో చాలా వరకు పేదరికం తగ్గింది. ఇదే ప్రభుత్వం మళ్లీ రావాలి.

- వి.నాదమునిరెడ్డి, విశ్రాంత బ్యాంక్ మేనేజర్, కరకంబాడి రోడ్డు, తిరుపతి

జగన్‌తోనే ముస్లింల అభివృద్ధి



దివంగత వైఎస్సార్ ముస్లింలకు ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్లతో మా పిల్లల బంగారు భవిష్యత్తుకు కారకులయ్యారు. ఆ రిజర్వేషన్లతో ముస్లింల పిల్లలు విద్యా, ఉద్యోగాల్లో రాణిస్తూ, ఉన్నత స్థాయిలో ఉన్నారు. జగన్ పాలనలో డిప్యూటీ సీఎం, డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేషన్ల డైరెక్టర్లు తదితర పోస్టులతో ముస్లింలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. ఈ ఐదేళ్లలో మా కోసం రూ.25 వేల కోట్లు ఖర్చుపెట్టారు. ముస్లింల అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం.

- గడియాల్చి ఎస్ దాని, జిల్లా వక్ఫ్ డైరెక్టర్, నెల్లూరు

మానవత్వానికి మరోపేరు



- అవసానదశలో అవ్వాతాతలకు ఆదుకున్న నాయకుడు
- ప్రభుత్వ పాఠశాలలు ఆధునికంగా మారింది ఇక్కడే
- ఇంగ్లిష్ మీడియం విద్యను అందిస్తున్న ఘనత మనదే
- సాక్షి ఇంటర్వ్యూలో సినీ కథా రచయిత చిన్నికృష్ణ

ఇంటర్వ్యూ

'వృద్ధాప్యంలో ఉన్నవారికి రవ్వంత ఆసరా కల్పించడం... రోజువారీ పనులు చేసుకునేవారి ఇంటికే రేషన్ అందివ్వడం ... బీదా బిక్కిలి చదువుకునే ప్రభుత్వ పాఠశాలలు ఆధునికంగా అభివృద్ధి చేయడం... ఇలాంటి సంస్కరణలు చేయాలంటే కచ్చితంగా మానవత్వం ఉండాలి. అలాంటి లక్షణాలున్న నాయకుడు, పాలన ఏపీలో ఉంది' అని ప్రముఖ సినీ కథా రచయిత చిన్నికృష్ణ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం తాను బీజేపీలో ఉన్నాననీ, తాను నిత్యం స్మరించేది అభిమానించేది ప్రధాని నరేంద్రమోదీనేననీ... కానీ ఏపీలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. నర్సింహనాయుడు, ఇంద్ర, బద్రీనాథ్, రజనీకాంత్ నటించిన నరసింహా... తదితర బ్లాక్ బస్టర్ చిత్రాలకు కథలు అందించిన స్టార్ స్టోరీ రైటర్ అయిన ఆయన సాక్షితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

-సత్యార్థ్

ఇంటిదగ్గరకే పింఛన్ సరైన నిర్ణయం

జీవితపు చరమాంకంలోని అవ్వా తాతలకు రూ.3వేలు పింఛన్ ఇవ్వాలి. అంతేకాదు ఆ డబ్బు కోసం వారు ఎవరి కాళ్లు పట్టుకోవాల్సిన అవసరం రాకూడదు. దర్జాగా ఇంటి దగ్గరే కూర్చునే తీసుకోవాలి. ఇలాంటి గొప్ప ఆలోచన రావాలంటే నాయకత్వం వహించడం తెలిస్తే చాలదు ఆ నేతకు మానవత్వం కూడా ఉండాలి. ఎర్రటి ఎండలో గంటల తరబడి క్యూలో నిల్చుని రేషన్ సరుకులు తీసుకునే బీదా బిక్కికి ఆ బాధ తప్పించి ఇంటికే రేషన్ పంపించాలనే ఆలోచన చేయాలంటే అది కేవలం మానవత్వం ఉన్న నాయకుడికే సాధ్యం. అలాంటి నాయకుడు జగన్.

పేదల చదువులు మారాయి

మేమూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవాళ్లమే. చెట్ల కింద కూర్చుని మట్టి అంటుకున్న బట్టలు, చేతులతోనే అన్నం తినేవాళ్లం. అప్పటి మా క్లాస్‌మేట్స్ అయిన ఆడపిల్లల బాధలైతే వర్ణనాతీతంగా ఉండేవి. సరిపడా మరుగుదొడ్లు లేక... ఉన్నా తలుపులు విరిగిపోయి... దయనీయంగా ఉండేవి. అలాంటి సర్కారు బడులను సంస్కరించాలి. కొత్త వెలుగులు అద్దాలి, పేద పిల్లలకు ప్రపంచస్థాయిలో నిలిచి గెలిచేందుకు ఇంగ్లిష్ మీడియం చదువులు అందించాలి, నిరుపేద చిన్నారులు భవిష్యత్తులో గెలవడానికి మంచి చదువుతో పాటు వర్తమానంలో బాగుండడానికి మంచి భోజనం కూడా అందించాలి అనే ఆలోచన రావాలంటే చదువు విలువ తెలిసి ఉంటే మాత్రమే చాలదు. మానవత్వంతో కూడిన మనసున్న నాయకుడై ఉండాలి.

విపత్తులోనూ విజయవంతంగా...

కోవిడ్ సమయంలో ప్రపంచమే అతలాకుతలమైంది. అలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ రాష్ట్రం ఎన్నో విధాలుగా ప్రజలకు అండగా నిలిచింది. పరీక్షల నుంచి వైద్యం దాకా దేశంలో మిగిలిన రాష్ట్రాల కన్నా ముందంజలో నిలిచింది. సంక్షేమ పథకాలు కొనసాగించారు. ఇలాంటి వన్నీ పాలకుడి సామర్థ్యానికి నిదర్శనాలు. ప్రజలకు మానవత్వం ఉన్న గొప్ప నేతలెవరో వేరేగా చెప్పాలా?

పదవుల ఫ్యాక్షన్‌లో బడుగులే సమిధలు

రాయలసీమ ఫ్యాక్షనిజంలో వందలాది మంది సామాన్యులు బలి

ఆ బడుగుల త్యాగాలు మరిచి.. పదవుల కోసం సైకిలెక్కిన నేతలు

పచ్చని పల్లెలను రావణకాష్టం చేశారు.. వారి రాజకీయ మనుగడ కోసం వందల కుటుంబాల్ని బలిచేశారు.. ఇప్పుడు ఆ ఫ్యాక్షనిస్టులంతా ఒక పంచన చేరారు.. ఒక రాజకీయ నాయకుడు తన వెంట నడిచిన పదిమంది మంచి కోరాలి. అయితే రాయలసీమలోని ఆ కుటుంబాలు తమ రాజకీయ స్వార్థం కోసం వందలాది మంది ప్రాణాల్ని ఫణంగా పెట్టాయి. ఆ ఫ్యాక్షన్ రాజకీయాల్లో తమ నాయకుడి కోసం ప్రాణాలు కోల్పోయిన వారు కొందరు.. మనిషే కనిపించక, ఏమైపోయారో తెలియక కనుమరుగైన వారు ఇంకొందరు.. కుటుంబాల్ని వదిలి తమ నేత కోసం ప్రాణాలే ధారపోశారు. మంచో.. చెడో, తెలిసో.. తెలియకో వారి వెంట నడిచారు. ఆ బడుగుల ప్రాణాల సాక్షిగా ఇప్పుడు ఫ్యాక్షనిస్టులంతా ఒక్కటయ్యారు. తమ వారి ప్రాణాలు తీసిన ప్రత్యర్థులతో రాజకీయ స్వార్థం కోసం జట్టు కట్టి సైకిలెక్కారు. ఇన్నాళ్లు ఎవరితోనైతే ఫ్యాక్షన్ నడిపారో వారితోనే చేతులు కలపడం చూసి ఆ నేతల కోసం బలైన కుటుంబాలు చీదరించుకుంటున్నాయి. ఇంత కంటే దారుణం చూడగలమా? అని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. వారి కోసం బలైన పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కుటుంబాలు ఛీ కొడుతున్నాయి.

-సాక్షి ప్రతినిధి, కర్నూలు

పరిటాల, జేసీ కుటుంబాలు: ఈ రెండు కుటుంబాల ఫ్యాక్షన్ రక్త చరిత్రలో వందలాది మంది బలయ్యారు. అమాయకుల్ని రెచ్చగొట్టి వారి ప్రాణాల్ని బలి పెట్టి ఈ రోజున తమ స్వార్థం కోసం కలిసిపోయారు.

గౌరు, బైరెడ్డి కుటుంబాలు: వీరి ఫ్యాక్షన్ ప్రతీకారానికి ఎన్నో కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయాయి. ఇప్పుడు తమ రాజకీయ లబ్ధి కోసం గౌరు, బైరెడ్డి కుటుంబాలు కలిసి సైకిలెక్కాయి.

భూమా, ఇరిగెల కుటుంబాలు: వీరి రక్తదాహానికి లింగందిన్నె, కొండుపల్లె, పాంపల్లెతో పాటు ఎన్నో గ్రామాల్లో వందలాది కుటుంబాలు ఛిన్నాభిన్నమయ్యాయి. ఇప్పుడు పదవుల కోసం చేతులు కలిపారు.

- కర్నూలులో బైరెడ్డి, గౌరు వర్గీయులు, 'అనంత'లో జేసీ, పరిటాల కుటుంబాల దోస్తీ
- పదవి కోసం కేఈ కృష్ణమూర్తి, కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డిలు రాజీ
- నందికొట్కూరు, తాడిపత్రి, ఆళ్లగడ్డ, రాప్తాడు ప్రాంతాల్లో ఫ్యాక్షన్ నేతలు చెట్టాపట్టాల్
- కొత్త కలయికను జీర్ణించుకోలేక పోతున్న ఆ పార్టీ శ్రేణులు, ప్రజలు
- ఎన్నికల్లో సరైన సమాధానం చెబుతామంటున్న వైనం

ఈ నాయకులంతా శాంతి కోసమో, తమ వర్గీయుల కోసమో రాజీ పడితే.. బహిరంగంగా ఆ విషయం చెప్పి.. వైరి పక్షాన్ని క్షమాపణలు కోరి రాజీపడాలి. అయితే ప్రతి కుటుంబం వెనుక స్వార్థ రాజకీయం ఉంది. ఎంపీగా, ఎమ్మెల్యేలుగా పోటీ చేసేందుకు రాజకీయ సమీకరణల కోసం తప్పని పరిస్థితుల్లో చేతులు కలిపారు. ఈ కలయికను వారితో నష్టపోయిన కుటుంబాలతో పాటు ఆయా నియోజకవర్గ ప్రజలు చీదరించుకుంటున్నారు. వీరికి అండగా నిలిస్తే మళ్లీ వారి రాజకీయ ఎదుగుదల కోసం 'ఫ్యాక్షన్' భూతాన్ని ఉసిగొల్పుతారని భయపడుతున్నారు.



రాయలసీమలో గతంలో ఒక వర్గం ఒక పార్టీలో.. మరో వర్గం ఇంకో పార్టీలో ఉండేది. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం తర్వాత ఈ నేతల అసలు రంగు బయటపడింది. అధికారం కోసం ఫ్యాక్షన్ కుటుంబాలు పగ, ప్రతీకారం, విభేదాలు అన్నీ తుంగభద్ర, పెన్నాలో కలిపేసి చేయి కలిపి 'సైకిల్' ఎక్కారు.

దోస్త్ మేరా దోస్త్.. బైరెడ్డి, గౌరు

కర్నూలు జిల్లాలో బైరెడ్డి రాజశేఖరరెడ్డి, ఆయన తండ్రి శేషశయనా రెడ్డి.. గౌరు వెంకటరెడ్డి, ఆయన తండ్రి గౌరు జనార్దన్ రెడ్డి ఓ వర్గంగా, మద్దూరు సుబ్బారెడ్డి మరో వర్గంగా ఉండేవారు. గౌరు జనార్దన్‌రెడ్డిని బైరెడ్డి హత్య చేయించారనే కారణంతో వెంకటరెడ్డి దూరమయ్యారు. దీంతో రెండు కుటుంబాల మధ్య ఫ్యాక్షన్ మొదలైంది. బ్రాహ్మణకొట్కూరులో ఐదుగురు ముస్లింలను బైరెడ్డి వర్గం చంపి కృష్ణాలో పడేసిందని అంటారు. ఈ గ్రామంలో బైరెడ్డి వర్గీయులు ఇద్దరిని గౌరు వెంకటరెడ్డి వర్గం హత్యచేసింది. ఈ కేసులో గౌరు జైలుకు వెళ్లారు. వీరి ఫ్యాక్షన్ కు ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. వందల కుటుంబాలు ఛిన్నాభిన్నమయ్యాయి. గౌరు వెంకటరెడ్డి కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీలో ఉంటే, బైరెడ్డి టీడీపీలో ఉండేవారు. ఆ తర్వాత గౌరు టీడీపీలో చేరారు. ఇప్పుడు బైరెడ్డి కూతురు శబరిని నంద్యాల ఎంపీ టికెట్ కోసం టీడీపీలో చేర్పించారు. గౌరు, బైరెడ్డి కుటుంబాలు ఒక్కటయ్యాయి. తమ పదవుల కోసం వీరు ఒక్కటయ్యారు.

పదవి కోసం భూమా, ఇరిగెల స్నేహం

ఇరిగెల రాంపుల్లారెడ్డి తండ్రి బోరెడ్డిని.. భూమా నాగిరెడ్డి వర్గం హత్యచేసింది. ఆ తర్వాత గోస్పాడు మండలం సొసైటీ ఎన్నికల నామినేషన్‌లో ఇద్దరు భూమా బంధువులను ఇరిగెల రాంపుల్లారెడ్డి వర్గం చంపించింది. ఆ తర్వాత ఎంపీ, ఎమ్మెల్యేలుగా ఉన్న నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డితో పాటు ఏవీ సుబ్బారెడ్డిని చంపాలని నూనెపల్లెలో ఇరిగెల వర్గం బాంబుదాడి చేసింది. ఫ్యాక్షన్ గొడవలో ఇరిగెల సోదరులు జైలుశిక్ష అనుభవించారు. ఎమ్మెల్యే టికెట్ కోసం రాంపుల్లారెడ్డి జనసేనలో చేరారు. సీటు దక్కలేదు. దీంతో అఖిలప్రియకు మద్దతు ఇచ్చేందుకు ఇరిగెల చేతులు కలిపారు.

సైకిల్‌పై పరిటాల, జేసీ సవారీ

అనంతపురం జిల్లాలో పరిటాల రవీంద్ర హత్య కేసులో జేసీ దివాకర్‌రెడ్డి పేరు ఉంది. అతని కనుసన్నల్లోనే హత్య జరిగిందని పరిటాల కుటుంబం ఆరోపించింది. 2014లో జేసీ దివాకర్‌రెడ్డి టీడీపీతో జట్టు కట్టారు. అప్పటి నుంచి పరిటాల, జేసీ కుటుంబాలు చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నాయి. కర్నూలు జిల్లాలో కేఈ కృష్ణమూర్తి, కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి కుటుంబాల మధ్య మూడు తరాలుగా వర్గపోరు నడుస్తోంది. వీరి ఆధిపత్య పోరులో ప్రత్యక్షంగా రెండు కుటుంబాలు హత్యలు చేసుకోకపోయినా వర్గరాజకీయాలతో కప్పట్రాళ్ల వెంకటప్పనాయుడుతో సహా ఎంతోమంది బలయ్యారు. ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నమయ్యాయి. ఇప్పుడు కేఈ, కోట్ల కుటుంబాలు చేతులు కలిపాయి. ఈ ఫ్యాక్షన్ హత్యల్లో ఒకరిద్దరు నాయకులపై నామమాత్రంగా కేసులు నమోదు చేసి, అసలు సూత్రధారులను పట్టించుకోరు. ఆ నాయకుల వెంట తిరిగిన బీసీలు, ఎస్సీ, ఎస్టీలపై మాత్రం రౌడీషీట్లు తెరుస్తారు.

లైమ్ స్టోన్‌తో మారిన లైఫ్ లైన్

విధి వెక్కిరించింది. ఏ రంగంలో అడుగుపెట్టినా అక్కడ అన్నీ పరాజయాలే వెంటాడాయి. ఇక జీవితం నిండుసున్నా అనుకున్న తరుణంలో సున్నపురాయి అతడి దశను తిప్పింది. ఎక్కడెక్కడో కొలువులు చేసే బదులు ఉన్న ఊరిలో పరిశ్రమ నెలకొల్పి నలుగురికి ఉపాధి కల్పించాలనే అతడి సంకల్పానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తోడ్పాటునందించింది. లైమ్ స్టోన్ పౌడర్ ఫ్యాక్టరీతో తన లైఫ్ లైన్ మార్చుకున్న వినాయక ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్టనర్ విజయ్‌కుమార్ రెడ్డి విజయ ప్రస్థానం.

వెన్నుదన్నుగా రాయితీలు

- 75 మందికి ఉపాధి
- వినాయక ఇండస్ట్రీస్ విజయ ప్రస్థానం
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ప్రోత్సాహంతోనే సాధ్యం



పౌడర్ తయారు చేసే యంత్రాలు

దాచేపల్లి నగర పంచాయతీలోని నారాయణపురానికి చెందిన విజయ్‌కుమార్‌రెడ్డి డిగ్రీ చదువుకున్నారు. చదువు పూర్తయిన తర్వాత రియల్ ఎస్టేట్, ట్రాన్స్‌పోర్ట్ రంగాల్లో కొనసాగారు. అయితే అక్కడ అన్నీ చేదు అనుభవాలే మిగిలాయి. దీంతో పుట్టి పెరిగిన గ్రామంలోనే పరిశ్రమ ఏర్పాటుచేయాలని సంకల్పించారు. దాచేపల్లి పరిసరాల్లో విరివిగా లభించే లైమ్‌స్టోన్ ద్వారా తయారు చేసే పౌడర్‌ని వాల్‌కేర్ తయారీలో ఉపయోగిస్తారని తెలుసుకున్నారు. ఈ పౌడర్‌కి అధిక డిమాండ్ ఉండడంతో ఈ ప్రాంతంలో ఆ పరిశ్రమ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. అతడి స్నేహితులు కొప్పుల గురవారెడ్డి, గొట్టం అంజిరెడ్డిలను కూడా భాగస్వాములను చేసుకున్నారు. 2014లో నడికుడి పారిశ్రామికవాడలో 44 సెంట్ల స్థలం కొనుగోలు చేసి పరిశ్రమ ఏర్పాటు కోసం దరఖాస్తు చేస్తే అప్పటి టీడీపీ ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయకుండా విజయ్‌కుమార్ రెడ్డి ప్రయత్నాన్ని అడ్డుకుంది. 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పరిశ్రమకు అన్ని అనుమతులు మంజూరయ్యాయి. 2020 మార్చి 19న వినాయక ఇండ్రస్ట్రీస్ పేరుతో పరిశ్రమను ఏర్పాటుచేశారు. రోజుకి 125 టన్నుల లైమ్‌స్టోన్ పౌడర్ ఉత్పత్తి చేస్తున్నారు. 35మంది కార్మికులు ప్రత్యక్షంగా ఉపాధి పొందుతుండగా, లైమ్‌స్టోన్ తీసుకువచ్చే క్వారీలో కార్మికులు, ట్రాక్టర్, లారీ, జేసీబీ ఆపరేటర్లుగా మరో 40 మందికి పని దొరుకుతోంది. సిబ్బందికి రూ.15 వేల నుంచి రూ.35 వేల వరకు జీతాలు లభిస్తున్నాయి.



పౌడర్‌ని లోడింగ్ చేస్తున్న కార్మికులు

వెన్నుదన్నుగా ప్రభుత్వ రాయితీలు

పరిశ్రమ నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం నుంచి అందిన రాయితీలు వెన్నుదన్నుగా నిలిచాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక 2015–20 ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ కింద సుమారు రూ.1.50 కోట్ల పెట్టుబడితో పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని నడికుడి పారిశ్రామికవాడలో ఈ పరిశ్రమను 2020 మార్చిలో స్థాపించారు. ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రూ.90 లక్షలు రుణం తీసుకున్నారు. ఫ్యాక్టరీ ప్రారంభించిన వారం రోజులకే కరోనా కష్టాలు ప్రారంభమయ్యాయి. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటునే సబ్సిడీ కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. చిన్న తరహా పరిశ్రమలు మూతపడకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సబ్సిడీలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. ఏడాది కూడా గడవక ముందే ఈ పరిశ్రమకు రూ.19,37,380 లక్షల సబ్సిడీని ప్రభుత్వం మంజూరు చేసింది. రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ కింద మరో రూ.4.16 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.6,41,116 సబ్సిడీ లభించింది. విద్యుత్ వాడకంలో యూనిట్‌కి యజమాన్యం చెల్లించే మొత్తంలో ఒక రూపాయి చొప్పున నెలకు సగటున రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు లబ్ధి చేకూరింది. ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తీసుకున్న రుణానికి చెల్లించే వడ్డీలో 7 శాతం మినహాయింపు కూడా లభిస్తోంది. ఏడాదికి రూ.5 కోట్ల వరకు టర్నోవర్‌తో పరిశ్రమ అభివృద్ధి వైపు పరుగులు తీస్తోంది.

స్థానికంగానే పని దొరికింది



పరిశ్రమ స్థాపించిన నాటి నుంచి నేను ఇక్కడ పని చేస్తున్నాను. ఒక రోజు పని చేస్తే రూ.1500 వరకు కూలీ వస్తుంది. మా ఇంటికి సమీపంలోనే ఈ పరిశ్రమ ఉండటంతో పని కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయింది.రోజువారి పని దొరుకుతుండడంతో ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నాం.

– దాసరి నాగేశ్వరరావు, కార్మికుడు ఇరికేపల్లి.

ఉద్యోగం వచ్చింది



చదువుకుని ఏ పని లేక ఖాళీగా ఉన్నాను. వినాయక ఇండ్రస్ట్రీస్ ఏర్పాటుచేసిన తరువాత ఇక్కడ ఉద్యోగిగా చేరాను. ఇప్పుడు ప్లాంట్ ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్నాను. రూ.30 వేల వరకు జీతం ఇస్తున్నారు. ప్రభుత్వం పరిశ్రమలకు రాయతీలు ఇవ్వడంతోనే మాలాంటి ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుంది.

– వుస్తేల లక్ష్మీనారాయణ, వినాయక ఇండ్రస్ట్రీస్ ఇన్‌చార్జ్.

రాయితీలే నిలబెట్టాయి



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన రాయితీలే మా పరిశ్రమ ఎదుగుదలకు తోడ్పాడ్డాయి. ప్రారంభించిన వారం రోజులకే కరోనా రావడంతో ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడ్డాం. ఒక దశలో పరిశ్రమ మూతపడుతుందని భయపడ్డాం. కోవిడ్ తో ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికి కంపెనీలకు రావాల్సిన సబ్సిడీలను విడుదల చేసింది. మా పరిశ్రమకి రూ.23,53 లక్షల సబ్సిడీ రావడంతో నిలదొక్కుకున్నాం.

– బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, వినాయక ఇండస్ట్రీస్ ఎండీ.



నడికుడి పారిశ్రామికవాడలోని వినాయక ఇండ్రస్ట్రీస్

- యూనిట్ పేరు: వినాయక ఇండ్రస్ట్రీస్
- ఉత్పత్తి : లైమ్‌స్టోన్ పౌడర్
- యజమానులు: బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, కొప్పుల గురవారెడ్డి, గొట్టం అంజిరెడ్డి.
- పెట్టుబడి: రూ1.50 కోట్లు
- టర్నోవర్: రూ.5 కోట్లు
- ఉపాధి: 75 మంది
- కేటగిరి: చిన్నతరహా
- ప్రాంతం: నడికుడి పారిశ్రామికవాడ.

- వినుకొండ అజయ్‌కుమార్, విలేకరి, దాచేపల్లి, పల్నాడు జిల్లా

పురందేశ్వరి వేరు కుంపటి

అన్ని హంగులతో ఉన్న భవనం కాదని మరోచోట మకాం

- సోము వీర్రాజుకు చెక్ పెట్టేందుకే?
- తన అనుయాయులకే పెద్దపీట
- కేడర్‌లో కలవరం రేపుతున్న ఆమె వ్యవహార శైలి



సాక్షి, రాజమహేంద్రవరం:

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పార్టీ కేడర్‌ను కాదని తన సొంత ప్రయోజనాల కోసమే పని చేస్తున్నారా? ఆమె తీసుకుంటున్న నిర్ణయాలతో కేడర్ ఇబ్బంది పడుతోందా?, బీజేపీ సీనియర్ నేత, పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజును పూర్తిగా పక్కన పెట్టేసినట్టేనా?... వీటన్నింటికీ అవుననే సమాధానం వస్తోంది. రాజమహేంద్రవరంలో అన్ని హంగులతో ఉన్న పార్టీ కార్యాలయాన్ని కాదని, వేరే భవనాన్ని ప్రారంభించడం, ఈ భవన ప్రారంభోత్సవానికి సోము వీర్రాజు గైర్హాజరు కావడం ఈ వాదనలకు బలం చేకూరుస్తోంది. బీజేపీకి రాజమహేంద్రవరంలో మూడు అంతస్తుల భవనం ఉంది. రాష్ట్రంలోని ఆ పార్టీ కార్యాలయాల్లోనే ఇదే అతి పెద్దది. చాలా కాలంగా పార్టీ కార్యకలాపాల కోసం దీన్నే ఉపయోగిస్తున్నారు. సమావేశాలు, ప్రెస్‌మీట్‌ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి. పురందేశ్వరికి టికెట్టు ఖరారయ్యాక ఈ భవనంలో ప్రత్యేక గదిని సైతం కేటాయించారు. ఇలా అన్ని వసతులతో అందుబాటులో ఉన్నప్పటికీ ఆమె దీన్ని పక్కన పెట్టేసి ప్రత్యేకంగా మరో కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు. పార్టీ నేతలతో సమావేశాలు, ఎన్నికల వ్యూహాలు, ప్రెస్‌మీట్లు అన్ని ఇక్కడి నుంచే నిర్వహిస్తున్నారు. ఫలితంగా ఎప్పటి నుంచో ఉన్న పాత కార్యాలయం వెలవెలబోతోంది. పాత కార్యాలయంలో ఉంటే తన కదలికలు, రాజకీయ వ్యూహాలు, సోము వీర్రాజు వర్గీయులు పసిగట్టేస్తారనే ఆలోచనతోనే ఆమె ఇలా ప్రత్యేక మకాం పెట్టినట్లు తెలుస్తోంది.

అజ్ఞాతంలోకి సోము వీర్రాజు

పార్టీలో సోము వీర్రాజుకు ప్రాధాన్యం తగ్గించేందుకే పురందేశ్వరి సొంత కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్టీలో సీనియర్ నేత, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఇలా పలు హోదాల్లో కొనసాగిన సోము వీర్రాజు రాజమహేంద్రవరం సిటీ, రూరల్‌లో ఏదో ఒక స్థానం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావించారు. ఆయనకు ఎమ్మెల్యే అభ్యర్థిత్వం దక్కితే తాను ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని భావించిన పురందేశ్వరి.. తెర వెనుక రాజకీయం నడిపి, సోముకు అడ్డుకట్ట వేశారు. మరోవైపు సోముపై అభిమానం చూపుతున్నట్లు నటిస్తూ, అనపర్తి నుంచి పోటీ చేయాలని ఉచిత సలహా ఇచ్చారు. అందుకు సోము వీర్రాజు అంగీకరించలేదు. రాజమహేంద్రవరం ఎంపీ టికెట్టు లాంఛనమే అనే నమ్మకం కుదిరినప్పటి నుంచీ పురందేశ్వరి స్థానికంగా ఉన్న పార్టీ కేడర్‌ను పక్కన పెట్టి తన సొంత మనుషులను రంగంలోకి దింపారు. నెల రోజులు ముందుగానే నగరంలోని రెండు ప్రైవేటు హోటళ్లలో బస చేసిన ఆమె అనుయాయులు పార్టీ కార్యక్రమాలను శాసించే స్థాయికి చేరుకున్నారు. ఈ పరిణామాలను గమనించిన సోము వీర్రాజు ప్రస్తుతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. పార్టీలో జరిగిన అన్యాయంతో మానసికంగా కుంగిపోయి, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇటీవల రాజమహేంద్రవరం నగరం 9వ వార్డులో పురందేశ్వరి నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సైతం సోము వీర్రాజు గైర్హాజరయ్యారు. కొంతకాలంగా జరుగుతున్న ఈ పరిణామాలపై వీర్రాజు వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పురందేశ్వరికి సహకరించేది లేదని తెగేసి చెబుతున్నారు.

వచ్చే ఐదేళ్లు అవినీతిపై యుద్ధమే

అవినీతిపరులపై చట్టపరంగా కఠినచర్యలు తప్పవు

- 25 ఏళ్లుగా పదవుల్లో ఉన్న నాపై అవినీతి ఆరోపణల్లేవు
- నాకు సొంత ఇల్లు, సొంత సైకిలు కూడా లేదు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టీకరణ
- జార్ఖండ్, బిహార్, ఉత్తరప్రదేశ్‌లలో ఎన్నికల ప్రచారం


జార్ఖండ్‌లోని లోహర్‌దాగాలో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

సిసాయ్/దర్భంగా: బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అవినీతిపరుల ముసుగు తొలగించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాబోయే ఐదేళ్లలో అవినీతిపై యుద్ధం సాగిస్తామని, అవినీతి తిమింగలాలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం తథ్యమని స్పష్టం చేశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడినవారు ఇక తప్పించుకోలేరని తేల్చిచెప్పారు. శనివారం జార్ఖండ్‌లోని సిసాయ్, పాలాము, బిహార్‌లోని దర్భంగాలో లోక్‌సభ ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో రోడ్‌ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్‌తోపాటు విపక్ష 'ఇండియా' కూటమి నేతలు అవినీతిపరులకు మద్దతుగా రాంచీలో, ఢిల్లీలో ర్యాలీలు నిర్వహించారని మండిపడ్డారు. జనం సొమ్ము దోచుకున్నవారికి మద్దతుగా మాట్లాడారని, వారి అసలు రంగు బయటపడిందని పేర్కొన్నారు. తప్పుడు పనులు చేసినందుకే జార్ఖండ్‌ మాజీ ముఖ్యమంత్రి(హేమంత్‌ సోరెన్‌) ఇప్పుడు జైలులో ఊచలు లెక్కిస్తున్నాడని చెప్పారు. అవినీతి భూతాన్ని భూస్థాపితం చేయడానికి తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. ఎన్నికల సభల్లో నరేంద్ర మోదీ ఇంకా ఏం చెప్పారంటే..

యూపీఏ పాలనలో ఆకలి చావులు

''అభివృద్ధిలో గిరిజన ప్రాంతాలు వెనుకంజలోనే ఉండిపోవడానికి కాంగ్రెస్‌ ప్రభుత్వాలే కారణం. 2004 నుంచి 2014 దాకా యూపీఏ ప్రభుత్వ పాలనలో ఆహార ధాన్యాలు గోదాముల్లో పందికొక్కుల పాలయ్యాయి. అప్పట్లో ఎంతోమంది గిరిజనుల బిడ్డలు తగిన ఆహారం లేక ఆకలితో మాడిపోయారు. సోనియా గాంధీ–మన్మోహన్‌సింగ్‌ నాయకత్వంలోని కాంగ్రెస్‌ రాచరిక పాలనలో గిరిజనులు ప్రాణాలు కోల్పోయారు. మేము అధికారంలోక వచ్చాక పరిస్థితి మారిపోయింది. పేదలకు ఉచితంగా రేషన్‌ సరుకులు ఇవ్వకుండా ప్రపంచంలోని ఏ శక్తి కూడా అడ్డుకోలేదు. ఇది మోదీ గ్యారంటీ. కాంగ్రెస్‌ హయాంలో పేదలకు ఇంటర్నెట్‌ సౌకర్యం కల్పించడాన్ని అప్పటి పాలకులు వ్యతిరేకించారు. కేవలం సంపన్నులకే ఆ సదుపాయం ఉండేది. మేమొచ్చాక మారుమూల ప్రాంతాల్లోనూ అందరికీ ఇంటర్నెట్‌ అందుతోంది. డేటాను చౌకగా అందుబాటులోకి తీసుకొచ్చాం. నేడు సోషల్‌ మీడియాలో యువత హీరోలుగా గుర్తింపు పొందుతున్నారు.

గోద్రా ఘటనపై బోగస్‌ నివేదిక

20 ఏళ్ల క్రితం గుజరాత్‌లో గోద్రా రైలు దహనం ఘటనకు బాధ్యులైన వారిని కాపాడేందుకు ఆర్జేడీ అధ్యక్షుడు(లాలూ ప్రసాద్‌ యాదవ్‌) ప్రయత్నించారు. కరసేవలకుపైనే నింద మోపారు. అప్పట్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తో ఆయన సహవాసం చేశారు. సోనియా మేడమ్‌ హయాంలోనే గోద్రా రైలు దహనం జరిగింది. 60 మందికిపైగా కరసేవకులు మరణించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేయడానికి నియమించిన బెనర్జీ కమిషన్‌పై విపరీతమైన ఒత్తిడి తెచ్చారు. బోగస్‌ నివేదిక సమర్పించేలా జాగ్రత్తపడ్డారు. అసలు దోషులను కాపాడుతూ కరసేవకులనే బాధ్యులుగా చిత్రీకరించారు. ఆ నివేదికను న్యాయస్థానం చెత్తబుట్టలో పడేసింది. అసలు దోషులను గుర్తించి శిక్ష విధించింది. కొందరికి మరణశిక్ష పడింది'' అని ప్రధాని మోదీ వివరించారు.

సాధారణ జీవితం గడుపుతున్నా..

''కాంగ్రెస్‌ రాజకుమారుడు నోట్లో వెండి చెంచాతో పుట్టాడు. పేదల ఇళ్లను సందర్శిస్తూ కెమెరాలకు పోజులిస్తున్నాడు. నేను సాధారణ జీవితమే గడుపుతున్నా. పేదల కష్టాలు నాకు తెలుసు కాబట్టి వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు ప్రారంభించా. దేశంలో సమూల మార్పులు తీసుకొచ్చి ప్రజల జీవితాల్లో వెలుగులు తీసుకురావాలన్నదే నా లక్ష్యం. నేను గత 25 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా పదవుల్లో ఉన్నప్పటికీ నాపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవు. నాకు సొంత ఇల్లు, సొంత సైకిలు కూడా లేదు. జార్ఖండ్‌లో కాంగ్రెస్, జేఎంఎం నాయకులు అవినీతికి పాల్పడుతూ తరతరాలకు సరిపడా ఆస్తులు కూడబెట్టుకుంటున్నారు''

గిరిజనులపై అకృత్యాలు సహించం

''మావోయిస్టులపై కాంగ్రెస్‌ ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడానికి మావోయిస్టుల జోలికి వెళ్లలేదు. నిషేధిత తీవ్రవాద సంస్థలు గిరిజన మహిళలపై అత్యాచారాలకు, అరాచకాలకు పాల్పడుతున్నాయి. గిరిజనుల భూములను లూటీ చేస్తున్నాయి. ఇలాంటి అకృత్యాలు సహించే ప్రసక్తే లేదు''



ఎన్నికల విచిత్రం

పశ్చిమ బెంగాల్‌లోని నాదియా జిల్లా రాణాఘాట్‌లో శనివారం జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కళాకారులతో కలిసి అడుగు వేస్తున్న టీఎంసీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

ఉగ్ర ఘాతుకం



- కశ్మీర్‌లో వాయుసేన జవాన్ల కాన్వాయ్‌పై కాల్పులు
- ఒక జవాను వీరమరణం
- నలుగురికి గాయాలు

జమ్మూ: జమ్మూకశ్మీర్‌లోని పూంఛ్‌ జిల్లాలో భారత వాయుసేన జవాన్ల వాహనశ్రేణిపై ఉగ్రవాదులు జరిపిన మెరుపుదాడిలో ఒక జవాను ప్రాణాలు కోల్పోయారు. నలుగురు గాయపడ్డారు. బలగాలు సనాయ్‌టోప్‌లోని శిబిరానికి తిరిగొస్తుండగా సురాన్‌కోటి పరిధిలోని షాసితార్‌ ప్రాంతంలో శనివారం సాయంత్రం 6.15 గంటలకు ఉగ్రవాదులు కాల్పులతో తెగబడ్డారు. ఒక వాహనం విండ్‌ స్క్రీన్‌పై డజనుకుపైగా బుల్లెట్ల దాడి ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. ఏకే రకం రైఫిళ్లతో దాడి చేసిన ఉగ్రవాదులు తర్వాత సమీప అడవిలోకి పారిపోయారు. గాయపడిన జవాన్లకు ఉధమ్‌పూర్‌లోని కమాండ్‌ ఆస్పత్రిలో చికిత్సచేస్తున్నారు. దాడి విషయం తెల్సి అప్రమత్తమైన సైన్యం, పోలీసులు వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. రాష్ట్రీయ రైఫిల్స్‌ బృందాలు అణువణువునా గాలిస్తున్నాయి. కాన్వాయ్‌ సురక్షితంగా ఉందని, దర్యాప్తు కొనసాగుతోందని వాయుసేన 'ఎక్స్‌'లో పోస్ట్‌చేసింది. గత ఏడాది డిసెంబర్‌ 21న ఇక్కడి దగ్గర్లోని బఫ్లియాజ్‌లో సైన్యంపై మెరుపుదాడి చేసి నలుగురిని పొట్టనబెట్టుకున్న ఉగ్రముఠాయే ఈ దాడికి పాల్పడి ఉంటుందని అనుమానిస్తున్నారు. పూంఛ్‌లో గత రెండేళ్లుగా ఉగ్రదాడులు జరుగుతున్నాయి.

కిడ్నాప్‌ కేసులో రేవణ్ణ అరెస్ట్‌

కస్టడీలోకి తీసుకుని ప్రశ్నిస్తున్న సిట్‌ అధికారులు


రేవణ్ణను అరెస్ట్‌ చేసి తీసుకెళ్తున్న సిట్‌ అధికారులు

సాక్షి, బెంగళూరు: మహిళ కిడ్నాపింగ్‌ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కర్ణాటక జేడీ(ఎస్‌) సీనియర్‌ నేత, పార్టీ ఎమ్మెల్యే హెచ్‌డీ రేవణ్ణను సిట్‌ పోలీసులు శనివారం అరెస్ట్‌ చేశారు. కిడ్నాప్‌ కేసులో అరెస్ట్‌ నుంచి రక్షణ కోరుతూ ఆయన పెట్టుకున్న ముందస్తు బెయిల్‌ను ప్రజాప్రతినిధుల న్యాయస్థానం నిరాకరించిన వెంటనే సిట్‌ రేవణ్ణను అదుపులోకి తీసుకోవడం గమనార్హం. గతంలో రేవణ్ణ ఇంట్లో పనిచేసిన బాధితురాలిని రేవణ్ణ అనుచరుడు సతీశ్‌ బాబన్న కిడ్నాప్‌ చేశాడని బాధితురాలి కుమారుడు గురువారం రాత్రి మైసూరులో ఫిర్యాదుచేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. శనివారం బెంగళూరులోని పద్మనాభనగర్‌లోని మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ నివాసంలో ఉన్న రేవణ్ణను అక్కడే అరెస్ట్‌చేశారు. తర్వాత ఆయనను బౌరింగ్‌ ఆస్పత్రికి వైద్యపరీక్షల కోసం తీసుకెళ్లారు. ఈ కేసులో రేవణ్ణ సహచరుడు సతీశ్‌ను ఇప్పటికే అరెస్ట్‌చేశారు. ఈ కేసులో నిర్బంధంలో ఉన్న మహిళను మైసూరు జిల్లాలోని కలెనహళ్లి గ్రామంలోని ఫామ్‌ హౌజ్‌లో పోలీసులు శనివారం కాపాడారు.

ప్రజ్వల్‌పై బ్లూ కార్నర్‌ నోటీస్‌!: లైంగిక దౌర్జన్యం ఆరోపణలు ఎదుర్కొంటున్న కర్ణాటక హసన్‌ సిట్టింగ్‌ ఎంపీ ప్రజ్వల్‌పై నమోదైన కేసులో విచారణను సిట్‌ వేగవంతంచేసింది. ఇందులోభాగంగా ప్రజ్వల్‌కు సీబీఐ బ్లూ కార్నల్‌ నోటీసును జారీచేసే వీలుందని తెలుస్తోంది. ఈ మేరకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సిట్‌ అధికారులతో ముఖ్యమైన సమావేశం ఏర్పాటుచేశారు. ప్రజ్వల్‌ను వీలైనంత త్వరగా అదుపులోకి తీసుకునేలా కేసు దర్యాప్తును ముమ్మరం చేయాలని ఆదేశించారు.

25 కిలోల బంగారం స్మగ్లింగ్‌..
అఫ్గాన్‌ రాయబారి జకియా రాజీనామా

న్యూఢిల్లీ: రూ.18.6 కోట్ల విలువైన 25 కిలోల బంగారాన్ని దుబాయ్‌ నుంచి అక్రమ రవాణా చేస్తూ ముంబై ఎయిర్‌పోర్టులో దొరికిపోయిన అఫ్గానిస్తాన్‌ సీనియర్‌ దౌత్యవేత్త జకియా వార్దక్‌ తన పదవికి రాజీనామా చేశారు. ఆమె తొలుత ముంబైలో అఫ్గాన్‌ కాన్సుల్‌ జనరల్‌గా రెండేళ్ల పని చేశారు. గత ఏడాది ఇండియాలో అఫ్గాన్‌ రాయబారిగా బాధ్యతలు చేపట్టారు. గత నెల 25వ తేదీన ముంబై ఎయిర్‌పోర్టులో డైరెక్టరేట్‌ ఆఫ్‌ రెవెన్యూ ఇంటెలిజెన్స్‌(డీఆర్‌ఐ) అధికారులు జకియా వార్దక్‌ నుంచి 25 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఆమె బంగారాన్ని దుబాయి నుంచి చట్టవిరుద్ధంగా తరలిస్తూ దొరికిపోయినట్లు వార్తలొచ్చాయి. దౌత్యవేత్త కావడంతో ఈ కేసులో అరెస్టు కాకుండా ఆమె మినహాయింపు పొందారు. అయితే, తన పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు జకియా వార్దక్‌ తాజాగా 'ఎక్స్‌'లో పోస్టు చేశారు. తనపై వ్యక్తిగతంగా విమర్శల దాడి జరుగుతోందని, దీనివల్ల విధులు సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నానని, అందుకే రాజీనామా చేస్తున్నానని పేర్కొన్నారు.

నిజ్జర్‌ హత్య కేసులో ముగ్గురు అరెస్ట్‌

మరిన్ని అరెస్టులుంటాయన్న కెనడా పోలీసులు

ఒట్టావా: ఖలిస్తానీ వేర్పాటువాది హర్దీప్‌ నిజ్జర్‌ హత్య కేసులో ముగ్గురిని అరెస్ట్‌ చేసినట్లు కెనడా పోలీసులు తెలిపారు. మరిన్ని అరెస్టులుంటాయని స్పష్టం చేశారు. ఎడ్మంటన్‌లో ఉంటున్న భారత పౌరులు కరణ్‌ బ్రార్‌(22), కమల్‌ప్రీత్‌ సింగ్‌(22), కరణ్‌ప్రీత్‌ సింగ్‌(28)లపై హత్య, హత్యకు కుట్ర కేసులు నమోదు చేశామన్నారు. కెనడా పౌరుడైన నిజ్జర్‌ హత్యలో భారత ప్రభుత్వ ప్రమేయం కోణంలోనూ విచారణ సాగుతోందని రాయల్‌ కెనడియన్‌ మౌంటెడ్‌ పోలీస్‌(ఆర్‌సీఎంపీ) విభాగం శుక్రవారం తెలిపింది. 2023 జూన్‌ 18వ తేదీన బ్రిటిష్‌ కొలంబియా ప్రావిన్స్‌ సర్రేలోని గురుద్వారా వెలుపల ఉన్న నిజ్జర్‌ను గుర్తు తెలియని దుండగులు కాల్చి చంపారు. భారత ప్రభుత్వం హస్తం ఉందంటూ కెనడా ప్రధాని ట్రూడో చేసిన తీవ్ర ఆరోపణలతో రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే.



లండన్‌ మేయర్‌గా మూడోసారి సాదిక్‌ ఖాన్‌

లండన్‌: పాక్‌ సంతతికి చెందిన లేబర్‌ పార్టీ నేత సాదిక్‌ ఖాన్‌(53) లండన్‌ మేయర్‌గా భారీ మెజారిటీతో వరుసగా మూడోసారి గెలుపొందారు. మొత్తం ఓట్లలో 43.8 శాతం అంటే 10,88,225 ఓట్లు సాదిక్‌ ఖాన్‌కు పడగా కన్జర్వేటివ్‌ పార్టీకి చెందిన ప్రధాన ప్రత్యర్థి సుసాన్‌ హిల్‌కు 8,11,518 ఓట్లు పడ్డాయి. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన ఢిల్లీలో జన్మించిన వ్యాపారవేత్త తరుణ్‌ గులాటి ఓట్ల వేటలో విఫలమయ్యారు. మేయర్‌ పదవికి మొత్తం 13 మంది పోటీ పడ్డారు. లండన్‌ మేయర్‌ 89 లక్షల మంది జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తారు. 2000వ సంవత్సరంలో పదవి ఏర్పాటయ్యాక వరుసగా మూడు పర్యాయాలు మేయర్‌గా ఎన్నికైన నేతగా సాదిక్‌ ఖాన్‌ రికార్డు సృష్టించారు. నాలుగేళ్ల పదవీ కాలానికిగాను 2016, 2020 ఎన్నికల్లో ఆయన మేయర్‌గా ఎన్నికయ్యారు.

నిధులివ్వకుంటే నెగ్గేదెలా?

- పార్టీ ఫండ్‌ ఇవ్వనందుకు నిరసనగా ఎంపీ టికెట్‌ తిరిగిచ్చేసిన కాంగ్రెస్‌ నాయకురాలు సుచరిత
- ఒడిశాలో వింత



భువనేశ్వర్‌: పార్టీ టికెట్‌ ఇస్తే చాలు కోట్లు ఖర్చుపెట్టయినాసరే సొంతంగా నెగ్గుకొస్తామనే నేతలు మన రాజకీయభారతంలో కోకొల్లలు. అయితే ఒడిశాలో ఇందుకు పూర్తిభిన్నమైన ఘటన ఒకటి చోటుచేసుకుంది. ''నా దగ్గర అస్సలు డబ్బుల్లేవ్‌. పార్టీ నిధులు ఇస్తేనే ప్రచారం చేసుకుంటా. పార్టీ ఫండ్‌ లేకుండా నియోజకవర్గంలో ప్రచారం చేయడం చాలా కష్టంగా ఉంది. నిధుల కటకటతో కొట్టుమిట్టాడుతున్న నేను ఇక ఈ ప్రచారం భారం మోయలేను. పార్టీ టికెట్‌ మీరే ఉంచుకోండి' అంటూ ఒడిశాకు చెందిన పూరీ నియోజకవర్గ కాంగ్రెస్‌ మహిళా అభ్యర్థి సుచిత్రా మొహంతీ తేల్చిచెప్పారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (వ్యవస్థాగతం) కేసీ వేణుగోపాల్‌కు శుక్రవారం ఆమె మెయిల్‌లో లేఖ పంపించారు. కాంగ్రెస్‌ మాజీ ఎంపీ బ్రజ్‌మోహన్‌ మొహంతీ కూతురైన సుచరిత పదేళ్ల క్రితం రాజకీయాల్లోకి ప్రవేశించారు. పూరీ లోక్‌సభ స్థానానికి మే 25న పోలింగ్‌ జరగనుంది.

''రాజకీయాల్లోకి రాకమునుపు సాధారణ పాత్రికేయ వృత్తిలో కొనసాగా. పూరీ నియోజకవర్గంలో ఇంకో 20 రోజుల్లో పోలింగ్‌ ఉంది. ప్రచారం కోసం నా పొదుపు మొత్తాలన్నీ ఖర్చయిపోయాయి. నిధుల కోసం ఇప్పటికే ప్రజల నుంచి విరాళాలు సైతం సేకరించా. ఉన్నదాంట్లో ఖర్చు పెట్టే స్తోమత లేక ప్రచారాన్ని తగ్గించుకున్నా. పరిచయం ఉన్న సీనియర్‌ నేతలనూ డబ్బులు అడిగా. పార్టీ నిధుల కోసం ఆశగా ఎదురుచూశా. నిధుల్లేవు, సొంతంగా ఖర్చుపెట్టుకో అని ఏఐసీసీ ఒడిశా ఇన్‌చార్జ్‌ అజయ్‌ తెగేసి చెప్పారు. పార్టీ ఫండ్‌ ఇవ్వకుండా ప్రచారంచేయడం అసంభవం. అందుకే పార్టీ టికెట్‌ వెనక్కి ఇచ్చేస్తున్నా'' అని మెయిల్‌లో సుచరిత పేర్కొన్నారు. ''పూరీ పార్లమెంట్‌ స్థానం పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో బలహీనమైన నేతలకు టికెట్లు ఇచ్చారు. బీజేపీ, బీజేడీ నేతలు అపార నిధులతో తులతూగుతున్నారు. బ్యాంక్‌ ఖాతాలను స్తంభింపజేయడంతో ఎమ్మెల్యే అభ్యర్థులూ ఖర్చులను తగ్గించుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది'' అని సుచరిత అన్నారు.

సునీత 'స్టార్‌ ట్రెక్‌'!

మూడోసారి అంతరిక్ష కేంద్రానికి • 6న బోయింగ్‌ స్పేస్‌ కేప్సూల్‌ తొలి యాత్ర



ముప్పై ఏళ్లు సాగిన అమెరికన్‌ స్పేస్‌ షటిల్స్‌ శకం 2011లో ముగిసింది. ఇక 1960ల నాటి సోవియట్‌ సోయజ్‌ కేప్సూల్‌ ఓ పాతబడ్డ డొక్కు వ్యోమనౌక. కొద్దిపాటి మార్పులతో 'ఐదో తరం సోయజ్‌'తో నెట్టుకొస్తున్నా అదీ నిష్క్రమించే వేళయింది. సొంత నౌకల్లో వ్యోమగాముల్ని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపడానికి అమెరికా ఆర్థికంగా వెనకడుగు వేసింది. రష్యా సైతం స్పేస్‌ టూరిస్టులకు టికెట్లమ్మి ఆ సొమ్ముతో 'ఐఎస్‌ఎస్‌ బండి' నడుపుతోంది. ఈ నేపథ్యంలో ముందు అంతరిక్ష కేంద్రానికి మానవసహిత యాత్రలు, పెట్టుబడులు, పరిశోధన, చంద్ర–అంగారక యాత్రలు... అన్నింట్లోనూ ప్రైవేటైజేషన్‌దే హవా కానుంది! ప్రైవేటు రంగమే రోదసిని ఏలబోతోంది. ప్రభుత్వరంగ పాత్ర క్రమంగా కేవలం ప్రోత్సాహం, సహకారం, కాస్తో కూస్తో నిధులకే పరిమితమవుతోంది. రెండు అధునాతన ప్రైవేటు వ్యోమనౌకలు (స్పేస్‌ కేప్సూల్స్‌) అంతరిక్షాన్ని అందుకోవడానికి సిద్ధమయ్యాయి. భూమికి 400 కిలోమీటర్ల ఎత్తున కక్ష్యలో పరిభ్రమిస్తున్న అంతరిక్ష కేంద్రానికి రాకెట్ల సాయంతో వ్యోమగాముల్ని తీసుకెళ్లనున్నాయి. 'ఎక్స్‌' బాస్‌ ఇలాన్‌ మస్క్‌ కంపెనీ 'స్పేస్‌ ఎక్స్‌' రూపొందించిన 'క్రూ డ్రాగన్‌' కేప్సూల్‌ ఇప్పటికే ఫాల్కన్‌ రాకెట్లతో అంతరిక్ష కేంద్రానికి రాకపోకలు సాగిస్తోంది. సరుకులతో పాటు వ్యోమగాములనూ చేరవేస్తోంది. ప్రపంచ అతి పెద్ద ఏరో స్పేస్‌ కంపెనీల్లో ఒకటైన 'బోయింగ్‌' కూడా తాజాగా 'సీఎస్టీ–100 స్టార్‌లైనర్‌' వ్యోమనౌకతో మే 6న తొలి మానవసహిత రోదసీ యాత్రతో రంగప్రవేశం చేస్తోంది. భారతీయ మూలాలున్న అమెరికన్‌ వ్యోమగామి సునీతా విలియమ్స్‌ ముచ్చటగా మూడోసారి అంతరిక్ష కేంద్రానికి పయనమవడం ఈ యాత్రలో మరో విశేషం...

మన సునీత హ్యాట్రిక్‌!

సునీతా విలియమ్స్‌. ఇండియన్‌ అమెరికన్‌ ఆస్ట్రోనాట్‌. ముద్దుపేరు సునీ. 11 ఏళ్ల విరామం అనంతరం 58 ఏళ్ల వయసులో మూడోసారి రోదసికి వెళ్లబోతున్నారు. అమెరికన్‌ నేవీ కెప్టెన్‌ (రిటైర్డ్‌) సునీతకు అనుభవమే మనోబలం. ఆమెను నాసా 1998లో వ్యోమగామిగా ఎంపిక చేసింది. సునీత తండ్రి ఇండియన్‌ అమెరికన్‌ దీపక్‌ పాండ్యాది ముంబై. తల్లి అర్సలిన్‌ బోనీ స్లోవేన్‌–అమెరికన్‌. సునీత 1965లో అమెరికాలో జన్మించారు. యునైటెడ్‌ లాంచ్‌ అలయెన్స్‌ రాకెట్‌ 'అట్లాస్‌–5' శీర్షభాగంలో అమర్చిన బోయింగ్‌ 'స్టార్‌లైనర్‌' వ్యోమనౌకలో ఈ నెల 6న రాత్రి 10:34కు (భారత కాలమానం ప్రకారం 7వ తేదీ ఉదయం 8:04కు) ఫ్లోరిడాలోని కేప్‌ కెనవరల్‌ నుంచి సునీత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి బయల్దేరనున్నారు. నాసా వ్యోమగామి బుచ్‌ విల్మోర్‌ కూడా ఈ యాత్రలో పాల్గొంటారు. వీరిద్దరూ ఐఎస్‌ఎస్‌లో వారం గడిపి తిరిగొస్తారు. సునీత 2006 డిసెంబరు 9న తొలిసారి ఐఎస్‌ఎస్‌ కు వెళ్లారు. 2007 జూన్‌ 22 దాకా రోదసిలో గడిపారు. నాలుగు సార్లు స్పేస్‌ వాక్‌ చేసిన మహిళా వ్యోమగామిగా రికార్డు నెలకొల్పారు. రెండోసారి 2012 జులై 14 నుంచి 127 రోజులపాటు ఐఎస్‌ఎస్‌లో గడిపారు. మూడుసార్లు స్పేస్‌ వాక్‌ చేశారు. రెండు మిషన్లలో మొత్తం 50 గంటల 40 నిమిషాలు స్పేస్‌ వాక్‌ చేశారు.



బోయింగ్‌... గోయింగ్‌!

అమెరికా స్పేస్‌ షటిల్స్‌ కనుమరుగయ్యాక అంతరిక్ష యాత్రల కోసం రష్యా సోయజ్‌ రాకెట్‌–వ్యోమనౌకల శ్రేణిపైనే నాసా ఆధారపడింది. కానీ ఒక్కో వ్యోమగామికి రష్యా ఏకంగా రూ.700 కోట్లు చొప్పున వసూలు చేస్తోంది. దాంతో వ్యోమనౌకల అభివృద్ధి కోసం నాసా 2014లో బోయింగ్‌కు 4.2 బిలియన్‌ డాలర్లు, (రూ.35 వేల కోట్లు), స్పేస్‌ ఎక్స్‌కు 2.6 బిలియన్‌ డాలర్ల (రూ.21,680 కోట్లు) కాంట్రాక్టులు కట్టబెట్టింది. స్పేస్‌ ఎక్స్‌ తన 'క్రూ డ్రాగన్‌' స్పేస్‌ కేప్సూల్‌లో 2020 నుంచే వ్యోమగాములను తీసుకెళ్తోంది. బోయింగ్‌ 'క్రూ స్పేస్‌ ట్రాన్స్‌పోర్టేషన్‌ (సీఎస్టీ)–100 స్టార్‌ లైనర్‌' మాత్రం వెనుకబడింది. ఎట్టకేలకు ఈ నెల 6న తొలి మానవసహిత ప్రయాణ పరీక్షకు సిద్ధమైంది. అంతరిక్ష కేంద్రంతో అనుసంధానం (డాకింగ్‌), భూమికి తిరుగు పయనం, స్టార్‌ లైనర్‌ వ్యవస్థల సామర్థ్యాన్ని ఈ పరీక్షలో పరిశీలిస్తారు. ఈ యాత్ర జయప్రదమైతే మానవసహిత అంతరిక్ష యాత్రలకు దానికి లైసెన్స్‌ లభిస్తుంది.

– జమ్ముల శ్రీకాంత్‌

ఎలక్షన్‌ బీట్‌

ప్రజాస్వామ్యాన్ని చెరసాలగా మార్చేశారు

మోదీ ప్రభుత్వంపై బెంగాల్‌ సీఎం మమతా బెనర్జీ ఆగ్రహం

బీర్‌నగర్‌: 'అచ్చే దిన్‌' తీసుకొస్తామంటూ హామీ ఇచ్చి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రజలకు చేసిందేమీ లేదని తృణమూల్‌ కాంగ్రెస్‌ పార్టీ అధినేత, పశ్చిమ బెంగాల్‌ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మండిపడ్డారు. బీజేపీ చెప్పిన మంచి రోజులు ఇంకా రాలేదన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యాన్ని చెరసాలగా మార్చేసిందని ధ్వజమెత్తారు. శనివారం బెంగాల్‌లోని నదియా జిల్లాలో ఎన్నికల ప్రచారంలో మమతా బెనర్జీ పాల్గొన్నారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'ఒకే దేశం, ఒకే పార్టీ, ఒకే ప్రభుత్వం, ఒకే నాయకుడు' విధానం తీసుకొచ్చి, మిగిలినవారిని జైలుకు పంపడానికి బీజేపీ కుట్ర పన్నిందని ఆరోపించారు.

మా తొలి నిర్ణయం.. రైతు రుణ మాఫీయే

సమాజ్‌వాదీ పార్టీ చీఫ్‌ అఖిలేశ్‌ యాదవ్‌

బదౌన్‌(యూపీ): ఎన్నికల తర్వాత ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటైతే తీసుకునే తొలి నిర్ణయం రైతు రుణ మాఫీయేనని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్‌ అఖిలేశ్‌ యాదవ్‌ ప్రకటించారు. శనివారం ఆయన యూపీలోని బదౌన్‌ జిల్లాలో ఎన్నికల ర్యాలీల్లో మాట్లాడుతూ 'కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులను మోసం చేసింది. రైతుల ఆదాయం రెట్టింపు కాలేదు. బడా పారిశ్రామికవేత్తల రూ.16 వేల కోట్ల రుణాలను రద్దు చేసింది కానీ, రైతు రుణాలను పట్టించుకోలేదు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా ఉన్న రైతు రుణాలను మాఫీ చేస్తూ తొలి నిర్ణయం తీసుకుంటుంది'అని పేర్కొన్నారు. యూపీలో లోక్‌సభ మూడో దశ పోలింగ్‌లోనూ బీజేపీ తుడిచిపెట్టుకుపోతుందన్నారు. 'అధికారమిస్తే పేదలకు ఉచితంగా డేటా, ఆటా(పిండి)ని అందిస్తాం. ఆటాతో పేదలు పోషకాహారం పొందటమే కాకుండా వారి పిల్లలు చదువుకుని జీవితంలో పైకెదుగుతారు'అని ఆయన అన్నారు.

బీజేపీలోకి ఢిల్లీ కాంగ్రెస్‌ మాజీ చీఫ్‌ లవ్లీ

న్యూఢిల్లీ: ఢిల్లీ కాంగ్రెస్‌ మాజీ అధ్యక్షుడు అర్విందర్‌ సింగ్‌ లవ్లీ మరికొందరు పార్టీ నేతలతో కలిసి శనివారం బీజేపీలో చేరారు. కేంద్ర మంత్రి హర్దీప్‌ పూరి, బీజేపీ ప్రధాన కార్యదర్శి వినోద్‌ తావ్డేల సమక్షంలో లవ్లీతోపాటు ఢిల్లీ మాజీ మంత్రి రాజ్‌ చౌహాన్, మాజీ ఎమ్మెల్యేలు నీరజ్‌ బసోయా, నసీబ్‌ సింగ్‌లు కాషాయ కండువా కప్పుకున్నారు. ఢిల్లీలో ఆమ్‌ ఆద్మీ పార్టీతో కాంగ్రెస్‌ చేసుకున్న సీట్ల సర్దుబాటు ఒప్పందంపై లవ్లీ తదితరులు బహిరంగ విమర్శలు చేయడం తెల్సిందే. తమను కాదని కన్హయ్య కుమార్, ఉదిత్‌ రాజ్‌ లాంటి వారిని ఢిల్లీలో బరిలోకి దించటాన్ని కూడా వీరు తీవ్రంగా వ్యతిరేకించారు.

ఎన్నికల తీరును తిలకించేందుకు.. 23 దేశాల ప్రతినిధుల రాక

సాక్షి, న్యూఢిల్లీ: భారత్‌లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల తీరును 23 దేశాల ప్రతినిధులు ప్రత్యక్షంగా గమనించనున్నారు. రష్యా, ఆస్ట్రేలియా, భూటాన్, మంగోలియా, మడగాస్కర్, ఫిజీ, మాల్దోవా, ట్యునీషియా, సీషెల్స్, కాంబోడియా, నేపాల్, ఫిలిప్పీన్స్, శ్రీలంక, జింబాబ్వే, బంగ్లాదేశ్, కిర్గిజిస్తాన్, కజకిస్తాన్, జార్జియా, ఉజ్బెకిస్తాన్, మాల్దీవులు, పపువా న్యూగినియా, చిలీ, నమీబియా దేశాలకు చెందిన 75 ప్రతినిధులు ఢిల్లీకి చేరుకున్నట్లు ఈసీ పేర్కొంది. ఇంటర్నేషనల్‌ ఫౌండేషన్‌ ఫర్‌ ఎలక్టోరల్‌ సిస్టమ్‌ ప్రతినిధులు, భూటాన్, ఇజ్రాయెల్‌ మీడియా పాల్గొననుంది. ఇంత పెద్ద సంఖ్యలో విదేశీ ప్రతినిధులు మన ఎన్నికల విధానాన్ని పరిశీలించడం ఇదే మొదటిసారని పేర్కొంది.

మోతీలాల్‌కు అన్ని ఆస్తులెక్కడివి: కంగన

సిమ్లా: బాలీవుడ్‌ నటి, హిమాచల్‌ ప్రదేశ్‌లోని మండీ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కంగనా రనౌత్‌ మరో వివాదానికి తెరతీశారు. దివంగత ప్రధాని జవహర్‌లాల్‌ నెహ్రూ తండ్రి మోతీలాల్‌ నెహ్రూకు అన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. మోతీలాల్‌ను అప్పటి కాలపు 'అంబానీ'గా అభివర్ణించారు. శనివారం సర్కాఘాట్‌లో ఎన్నికల ప్రచారంలో కంగన మాట్లాడారు. మోతీలాల్‌ భారీగా ఆస్తులు సంపాదించారని, అవి ఆయనకు ఎలా వచ్చాయో ఎవరికీ తెలియదని అన్నారు. మోతీలాల్‌ బ్రిటిష్‌ పాలకులతో సన్నిహితంగా ఉండేవారని, వారి అండతో ఆస్తులు పోగేసుకొని ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత అందరూ సర్దార్‌ వల్లభ్‌బాయి పటేల్‌ పట్ల సానుకూలంగా ఉన్నప్పటికీ జవహర్‌లాల్‌ నెహ్రూ ప్రధానమంత్రి అయ్యారని పేర్కొన్నారు. ఇందులోని రహస్యం ఏమిటో తెలియదని వ్యాఖ్యానించారు.

బీజేపీ వ్యతిరేక ఆందోళనలో రైతు మృతి

పటియాలా: పంజాబ్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న బీజేపీ అభ్యర్థులు, నేతలు రైతుల నిరసనలను ఎదుర్కొంటున్నారు. పటియాలాలోని సెహ్రా గ్రామంలో ప్రచారానికి వచ్చిన బీజేపీ అభ్యర్థిని ప్రణీత్‌ కౌర్‌ వాహనాన్ని రైతులు నల్ల జెండాలు చేబూని అడ్డుకున్నారు. ఈ ఆందోళనలో పాల్గొన్న 60 ఏళ్ల రైతు సురేందర్‌ పాల్‌ సింగ్‌ నేలపై పడిపోయి ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు నెట్టివేయడం వల్లే సురేందర్‌ చనిపోయాడని రైతులు ఆరోపిస్తున్నారు. సురేందర్‌ మామూలుగానే పడిపోయినట్లు కనిపిస్తున్న వీడియోను బీజేపీ నేతలు విడుదల చేశారు.

ప్రధాని మోదీ ఒక షహెన్‌షా: ప్రియాంక

లఖీంపూర్: ప్రధాని మోదీపై కాంగ్రెస్‌ నేత ప్రియాంకా గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. రాజప్రాసాదంలో ఉంటూ ప్రజలతో సంబంధాలు తెంచేసుకున్న ప్రధాని మోదీ ఒక షహెన్‌ షా(చక్రవర్తి)అంటూ నిప్పులు చెరిగారు. అధికారం కోసం గుజరాత్‌ ప్రజలను వాడుకుని వదిలేశారన్నారు. తన సోదరుడు రాహుల్‌ గాంధీని యువరాజు అంటూ ప్రధాని చేసిన వ్యాఖ్యలపై ఈ మేరకు ప్రియాంక స్పందించారు.



నేను మొదటివాడను కడపటివాడను జీవించువాడను; మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై యున్నాను. మరియు మరణము యొక్కయు పాతాళ లోకము యొక్కయు తాళపుచెవులు నా స్వాధీనములో ఉన్నవి.

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, చైత్ర మాసం, **తిథి:** బ.ద్వాదశి ప.3.35 వరకు, తదుపరి త్రయోదశి, **నక్షత్రం:** ఉత్తరాభాద్ర సా.6.14 వరకు, తదుపరి రేవతి, **వర్జ్యం:** తె.5.27 నుండి 6.57 వరకు (తెల్లవారితే సోమవారం), **దుర్ముహూర్తం:** సా.4.33 నుండి 5.24 వరకు, **అమృతఘడియలు:** ఉ.10.48 నుండి 11.45 వరకు.

సూర్యోదయం : 5.36
సూర్యాస్తమయం : 6.16
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

కిశోరీలాల్ శర్మ (అమేథీ అభ్యర్థి)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు


"శర్మాజీ! అమేథీ నుంచి పోటీ చేయటానికి మీకు అభ్యంతరం లేదు కదా?" అనే మాట – నిజానికైతే – "శర్మాజీ! ఎగిరి గంతేయటానికి మీకేమీ అభ్యంతరం లేదు కదా?" అనే మాట లాంటిది!

కానీ రాహుల్ బాబు నన్ను అదాటుగా ఆ మాట అడిగే సమయానికి... అమేథీలో కనుక రాహుల్ బాబు తిరిగి నిలబడితే ఆయన్ని గెలిపించటానికి ఉన్న అవకాశాల గురించి నేను తీవ్రంగా ఆలోచిస్తూ ఉన్నాను.

అందుకే – "ఈసారి అమేథీ మీదే రాహుల్ బాబూ!" అన్నాను... నా ఆలోచనల తీవ్రత లోంచి వెంటనే బయటికి రాలేక.

ఆ మాటకు రాహుల్ బాబుతో పాటు... సోనియాజీ, ఖర్గేజీ, ప్రియాంకాజీ ఒక్కపెట్టున నవ్వారు.

"శర్మాజీ! నలభై ఏళ్లుగా మీరు గాంధీల కుటుంబంలో ఒకరిగా ఉంటూ వస్తున్నారు. అందుకే గాంధీల నియోజకవర్గాలుగా ఉంటూ వస్తున్న రాయ్ బరేలీ, అమేథీలలో అమేథీ నుంచి మిమ్మల్ని పోటీ చేయమని అడుగుతున్నారు. రాహుల్ బాబు రాయ్



బరేలీలో నిలబడతారు..." అన్నారు ఖర్గేజీ.

ఆ షాక్ నుంచి తేరుకోవటం కష్టమైంది నాకు! "నేనా?!!" అన్నాను వెంటనే.

"అవును మీరే శర్మాజీ!" అన్నారు సోనియాజీ.

ఆ 'అవును మీరే శర్మాజీ' అనే మాట నుంచి తేరుకోటానికి కూడా నాక్కొంత సమయం పట్టింది.

గాంధీల కుటుంబంతో అమేథీకి ప్రత్యేక అనుబంధం ఉంది. ఒక్క ఇందిరాజీ తప్ప ఆ కుటుంబంలోని సంజయ్‌జీ, రాజీవ్‌జీ, సోనియాజీ, రాహుల్‌జీ అందరూ అమేథీ నుండి పోటీ చేసినవారే!

అమేథీతో నాకూ ప్రత్యేక అనుబంధం ఉంది. సోనియాజీ రాజకీయాల్లోకి వచ్చాక తొలిసారిగా పోటీ చేసిన నియోజకవర్గం అమేథీ. ఆ ఎన్నికల్లో సోనియాజీ గెలుపు కోసం నేను, ప్రియాంకాజీ కలిసి అమేథీ నియోజక వర్గం లోని ప్రతి గ్రామం, ప్రతి ఇల్లూ తిరిగాం.

అమేథీతో నాకు ప్రత్యేక అనుబంధం మాత్రమే కాదు, ఒక ప్రత్యేకమైన అనుభవం కూడా ఉంది. 2014 ఎన్నికలకు రాహుల్ బాబు తన సొంత ఎన్నికల టీమ్‌ని ఏర్పాటు చేసుకుని అందులోంచి నన్ను తొలగించి, నన్ను పూర్తిగా రాయ్‌బరేలీ చూసుకొమ్మన్నారు! అమేథీ నుంచి నన్ను వెళ్లగొట్టినంతగా నేను విలవిల్లాడిపోయాను. ఇప్పుడు రాహుల్ బాబే నన్ను అమేథీకి నిలబెడుతూ, తను రాయ్ బరేలీలో నిలబడుతున్నారు!

"అమేథీలో నేనే ఎందుకు రాహుల్ బాబూ... మీరు రాయ్ బరేలీలో నిలబడుతున్నారు కనుక, ప్రియాంకాజీ అమేథీలో నిలబడితే అప్పుడు గాంధీల కుటుంబంలో అంతా అమేథీలో నిలబడినట్లు అవుతుంది కదా..." అన్నాను.

ఖర్గేజీ పెద్దగా నవ్వారు. "మీ ప్రశ్నకు సోనియాజీనే సమాధానం చెప్పాలి. ఒకే ఇంట్లో ముగ్గురు ఎంపీలు – తల్లి రాజ్యసభలో, అన్నా చెల్లెళ్లు లోక్‌సభలో– అనే విమర్శకు మేడమ్ అవకాశం ఇవ్వకూడదు అనుకున్నారు..." అన్నారు.

"కానీ నాకున్న అర్హతలు ఏంటని..?!" అన్నాను ఖర్గేజీ వైపు అయోమయంగా చూస్తూ.

"శర్మాజీ! మీ ట్వంటీస్‌లో రాజీవ్‌జీ మిమ్మల్ని ఏరి కోరి లూథియానా నుంచి అమేథీ తెప్పించుకున్నారు. అప్పట్నుంచీ మీరే అమేథీలో, రాయ్‌బరేలీలో గాంధీల కుటుంబాన్ని గెలిపిస్తూ వస్తున్నారు. ఇంతకంటే అర్హతలు ఏముంటాయో మీకు తెలిస్తే మాకూ కాస్త చెప్పండి..." అన్నారు ఖర్గేజీ నవ్వుతూ.

"అర్హతలు ఉండేవి ఉంటాయి శర్మాజీ! అనుబంధాలైతే లేకుండా పోవు కదా..." అన్నారు సోనియాజీ.

ఆ మాట నాకు... స్మృతీ ఇరానీ నుంచి అమేథీని మళ్లీ గాంధీల కుటుంబం దక్కించుకున్నంతగా సంతోషాన్నిచ్చింది. అమేథీలో నన్ను నిలిపారన్న సంతోషమైనా ఆ తర్వాతే..!

తోడేళ్లను తరిమే రోజు!



జనతంత్రం

వర్ధెల్లి మురళి

ఒక్కసారి మనం డెబ్బయ్యేళ్లు వెనక్కు వెళ్లాలి. వర్తమాన ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మనల్ని ఆ జ్ఞాపకం వైపు బలవంతంగా నెడుతున్నాయి. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి 1953లో ఆంధ్ర రాష్ట్రం విడిపోయింది. తెలంగాణతో కలిసి ఇంకా ఆంధ్రప్రదేశ్‌గా అవతరించకముందు 1955లో శాసనసభకు మధ్యంతర ఎన్నికలు జరిగాయి. నాటి ఆంధ్ర రాష్ట్రం, నేటి ఆంధ్రప్రదేశ్‌ల భౌగోళిక స్వరూపం ఒక్కటే!

ఆ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో కమ్యూనిస్టుల ప్రభంజనం కనిపించింది. అప్పటిదాకా ప్రపంచంలో ఎక్కడా కూడా కమ్యూనిస్టులు బ్యాలెట్ ద్వారా అధికారంలోకి వచ్చిన ఉదంతాలు లేవు. ఆ విషయంలో ఆంధ్ర రాష్ట్రం రికార్డు సృష్టించబోతున్నదనే అంచనాలు వెలువడ్డాయి. ముఖ్యమంత్రిగా సుందరయ్య, హోంమంత్రిగా చండ్ర రాజేశ్వరరావు, ఆర్థిక మంత్రిగా మాకినేని బసవపున్నయ్య వగైరా పేర్లతో కేబినెట్ కూర్పుపై కూడా ప్రచారం జరిగింది. సరిగ్గా ఈ దశలోనే పెత్తందారీ ముఠా, వారి అజమాయిషీలోని మీడియా రంగప్రవేశం చేశాయి.

అప్పట్లో దున్నేవానికే భూమి అనేది కమ్యూనిస్టుల నినాదం. ఆ మేరకు భూసంస్కరణలు అమలు చేస్తామని వారు వాగ్దానం చేశారు. ఇది చాలు పెత్తందార్లకు! వారి చేతుల్లో వున్న 'ఆంధ్రపత్రిక', 'ఆంధ్రప్రభ' వంటి ఆనాటి ప్రముఖ పత్రికలు ఆయుధాలు బయటకు తీశాయి. కమ్యూనిస్టులు గెలిస్తే రైతుల భూములను లాక్కుంటారు. కమ్యూనిస్టులు గెలిస్తే ప్రజల ఇళ్లలో ఉన్న డబ్బును, బంగారాన్ని ఎత్తుకుపోతారు. వృద్ధులు పని చేయలేరు కనుక వారిని ప్రత్యేక క్యాంపుల్లో పెడతారు లేదా చంపేస్తారు. రష్యాలో, చైనాలో ఇలాగే చేస్తున్నారు. చివరికి మీ భార్యల్ని కూడా జాతీయం చేస్తారు. కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమవుతుంది... ఈ రకమైన అభాండాలను అచ్చేసి అడ్డగోలుగా ప్రచారంలో పెట్టారు.

ఈ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేంత పబ్లిసిటీ దన్ను ఆనాడు కమ్యూనిస్టులకు లేదు. వాళ్లకున్నది 'విశాలాంధ్ర' ఒక్కటే. పార్టీ ముద్ర కారణంగా దానికీ పరిమితులున్నాయి. ఇటువంటి నిస్సహాయ స్థితిలోనే మహాకవి శ్రీశ్రీ గుండెలోంచి తన్నుకొచ్చిన ఆక్రోశం చాలామందికి గుర్తున్నది. 'పెట్టుబడికీ కట్టుకథకూ పుట్టిన విషపుత్రిక ఆంధ్రపత్రిక' అని ఈసడించుకున్నారు. నాటి 'ఆంధ్రపత్రిక', 'ఆంధ్రప్రభ'ల అరాచకాన్ని ఒక లక్షతో హెచ్చవేస్తే నేటి 'ఈనాడు', 'ఆంధ్రజ్యోతి', 'టీవీ5', 'ఏబీఎన్', 'ఈటీవీ'ల అరాచకం విలువెంతో తెలుస్తుంది. ఆ ప్రత్యేక సందర్భం తర్వాత నాటి పత్రికలు మళ్లీ తటస్థ స్థితికి చేరుకున్నాయి. కానీ మన యెల్లో మీడియా మాత్రం గత పదేళ్లుగా ఆదే యజ్ఞంలో తలమునకలై ఉన్నది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పెత్తందారీ వర్గాల ప్రతినిధిగా, ప్రయోక్తగా, ప్రవక్తగా గడిచిన మూడు దశాబ్దాల్లో చంద్రబాబు ఇంతింతై అన్నట్టుగా ఇనుమడించడం మనకు తెలిసిన సంగతే. ఇదే కాలంలో మన యెల్లో మీడియా చంద్రబాబు తరఫున గ్రామ సింహాల పాత్రను పోషిస్తే, బదులుగా ఆయన వారికి సెక్యూరిటీ గార్డు పాత్రను పోషిస్తూ వస్తున్నారు. ఈ ముప్పయ్యేళ్లలో పద్నాలుగేళ్లపాటు బాబు ముఖ్యమంత్రి పాత్రను పోషించారు. ఆయనకు వాలతుల్యుడనదగ్గ కిరణ్‌కుమార్ రెడ్డి కాంగ్రెస్ తరఫున నాలుగేళ్లు గద్దె మీద కూర్చున్నారు. రాష్ట్రంలోని పేదల అభ్యున్నతి కోసం, సాధికారత కోసం అమలైన కార్యక్రమాలన్నీ వీరి కాలం మినహా మిగిలిన సమయంలోనే జరగడం ఎవరైనా గమనించవచ్చు.

ప్రజలందరికీ విద్య, వైద్యసేవలు అందజేయడం ప్రభుత్వ బాధ్యతగా నాగరిక సమాజం గుర్తిస్తున్నది. ఆ రంగాల్లో సేవలు ప్రభుత్వం బాధ్యత కాదని బాహాటంగా ప్రకటించి, వాటిని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు నర్తనశాలగా మార్చిన అనాగరిక రాజకీయవేత్త చంద్రబాబు. ఫలితంగా ప్రభుత్వ బడులు కునారిల్లిపోయాయి. పేదలు, మధ్యతరగతి ప్రజలు తమ పిల్లల్ని ప్రైవేట్ బడులకు పంపి అప్పులపాలయ్యారు. నిరుపేదల బిడ్డలు చదువుకు దూరమయ్యారు. ఒక తరం పేద, మధ్యతరగతి వర్గాల కలలను కాటేసిన చరిత్ర చంద్రబాబుది. అలాగే ప్రైవేట్ వైద్యసేవల బలిపీఠాన్నెక్కి లక్షలాది కుటుంబాలు కృశించి, నశించిపోయాయి.

వ్యవసాయం దండగనేది ఆయన చేసిన ఒక క్రూర పరిహాసం. ఫలితంగా రైతులు పిట్టల్లా రాలిపోవడం బాబు జమానాలోనే ప్రారంభమైంది. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలు, నకిలీ మందులకు వ్యవసాయం వేదికైంది. రైతులను భూముల నుంచి వెళ్లగొట్టి వేల ఎకరాల భూములను కార్పొరేట్ శక్తులకు కైంకర్యం చేసే విధానాలను బాబు అవలంబించారు. ఈ క్రమంలోనే ఫిలిం సిటీ పేరుతో రామోజీ దాదాపు మూడువేల ఎకరాలు పోగేశారు. అన్నిరకాల భూచట్టాలూ రామోజీ భూదాహం ముందు చట్టుబండలయ్యాయి. వేలాది ఎకరాల్లో వ్యవసాయాన్ని అటకెక్కించి కార్పొరేట్ సంస్థలు కంచెలు వేసుకున్నాయి. పేదల జీవితాలను కాల్చుకుతింటున్న చంద్రబాబులో పచ్చమీడియాకు ఓ విజనరీ కనిపించాడు.

ఈ అయిదేళ్ల కాలంలో జగన్ ప్రభుత్వంపై యెల్లో మీడియా సాగించిన దుష్ప్రచారం అన్ని రికార్డులనూ బద్దలు కొట్టింది. గోబెల్స్ బతికి వుంటే సిగ్గుపడి ఉండేవాడు. శ్రీశ్రీ బతికి ఉంటే ఏమని కామెంట్ చేసేవాడో ఊహించుకోవలసిందే. తిమ్మిని బమ్మిగా, బమ్మిని తిమ్మిగా ప్రచారం చేయని రోజు ఈ అయిదేళ్లలో ఒక్కటీ లేదు. అయినా ప్రజాభిప్రాయాన్ని యెల్లో మీడియా పెద్దగా ప్రభావితం చేయలేకపోతున్నది. దీంతో వారిలో నిస్పృహ ఆవరించింది. అన్ని విలువల్నీ వదిలేశారు. వస్త్రవిసర్జన చేసి దిగంబర వీధి నర్తనం మొదలుపెట్టారు. పోలింగ్ పది రోజులుందనగా తయారుచేసిన రెండు వింత కథల మీద ప్రాణం పెట్టుకుని పెద్ద ఎత్తున ప్రచారం మొదలుపెట్టారు.

ఇందులో మొదటిది ఏమాత్రం క్రియేటివిటీ లేకుండా అల్లిన ఓ కట్టుకథ. 'మీ భూమి మీది కాదు' అనే పేరుతో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 'బాధితుల' కథనాలను 'ఈనాడు' అచ్చేసింది. చట్టం పేరులోనే దాని ప్రాముఖ్యత ఉన్నది. భూమిపై రైతుకున్న యాజమాన్య హక్కును గుర్తిస్తూ ప్రభుత్వం హామీ పడి ధ్రువీకరించే చట్టం. ఒకసారి ఈ చట్టం అమలులోకి వస్తే భూ వివాదాలు శాశ్వతంగా పరిష్కారమవుతాయి.

ఐదేళ్ల కింద ఆంధ్రప్రదేశ్‌లో ఒక తేడా వచ్చింది. చంద్రబాబుకూ, యెల్లో మీడియాకూ అది చిన్న తేడా ఏమీ కాదు. యెల్లో 'విజనరీ' విధానాలను కొత్త ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తలకిందులు చేశారు. ప్రజలిచ్చిన అధికారం గుప్పెడుమంది పెత్తందార్ల కోసం కాదు, పురోగమనం కోసం పోరాడుతున్న విశాల ప్రజానీకం కోసం అనేది ఆయన విధానం. జగన్‌మోహన్‌రెడ్డి విధానాలకు, మన పెత్తందారీ ఏజెంట్ల విధానాలకు ఘర్షణ ఏర్పడింది. పెత్తందార్ల కూటమి జగన్ ప్రభుత్వంపై యుద్ధాన్ని ప్రకటించింది. జగన్ ప్రభుత్వ విధానాల వల్ల ఊపిరి పీల్చుకున్న పేదవర్గాల ప్రజలు ఆయన వెనుక సైన్యంగా మోహరించారు. పేదలు – పెత్తందార్ల మధ్య మహాయుద్ధానికి ముహూర్తం ఖాయమైంది.

ఈ అయిదేళ్ల కాలంలో జగన్ ప్రభుత్వంపై యెల్లో మీడియా సాగించిన దుష్ప్రచారం అన్ని రికార్డులనూ బద్దలు కొట్టింది. గోబెల్స్ బతికి వుంటే సిగ్గుపడి ఉండేవాడు. శ్రీశ్రీ బతికి ఉంటే ఏమని కామెంట్ చేసేవాడో ఊహించుకోవలసిందే. తిమ్మిని బమ్మిగా, బమ్మిని తిమ్మిగా ప్రచారం చేయని రోజు ఈ అయిదేళ్లలో ఒక్కటీ లేదు. అయినా ప్రజాభిప్రాయాన్ని యెల్లో మీడియా పెద్దగా ప్రభావితం చేయలేకపోతున్నది. దీంతో వారిలో నిస్పృహ ఆవరించింది. అన్ని విలువల్నీ వదిలేశారు. వస్త్రవిసర్జన చేసి దిగంబర వీధినర్తనం మొదలుపెట్టారు. పోలింగ్ పది రోజులుందనగా తయారుచేసిన రెండు వింత కథల మీద ప్రాణం పెట్టుకుని పెద్ద ఎత్తున ప్రచారం మొదలుపెట్టారు.

ఇందులో మొదటిది ఏమాత్రం క్రియేటివిటీ లేకుండా అల్లిన ఓ కట్టుకథ. 'మీ భూమి మీది కాదు' అనే పేరుతో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ 'బాధితుల' కథనాలను 'ఈనాడు' అచ్చేసింది. చట్టం పేరులోనే దాని ప్రాముఖ్యత ఉన్నది. భూమిపై రైతుకున్న యాజమాన్య హక్కును గుర్తిస్తూ ప్రభుత్వం హామీ పడి ధ్రువీకరించే చట్టం. ఒకసారి ఈ చట్టం అమలులోకి వస్తే భూ వివాదాలు శాశ్వతంగా పరిష్కారమవుతాయి. దొంగ కాగితాలు సృష్టించి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లిస్తే చార్మినార్‌కు కూడా సేల్ డీడ్ ఇచ్చే అధ్వాన్నమైన పరిస్థితులు ఎన్నిసార్లు ఎదురు కావడం లేదు? నకిలీ డాక్యుమెంట్లతో బ్యాంకులను కొల్లగొట్టే దళారీల వృత్తాంతాలు ఎన్ని బయటకు రావడంలేదు? ఎన్ని వేల భూతగాదాలు కోర్టు వ్యాజ్యాల్లో దశాబ్దాల తరబడి నలిగిపోవడం లేదు? గొడవలతో ఎంత రక్తం పారి ఉంటుంది? ఎన్ని హత్యలు జరిగి ఉంటాయి?

ఇదిగో ఇటువంటి వివాదాలను పరిష్కరించే సమగ్ర హక్కులను యజమానికి కల్పించి, అందుకు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చేదే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్. ఇందులో భాగంగా మొదట భూముల సమగ్ర సర్వే జరుగుతోంది. గ్రామ ప్రజల సమక్షంలో సరిహద్దులను నిర్ధారించి రైతుకు పాస్‌బుక్ ఇవ్వడం జరుగుతుంది. వందేళ్ల తర్వాత సర్వే జరిపి యాజమాన్య హక్కును గుర్తిస్తూ ప్రభుత్వం ఇస్తున్న పాస్‌బుక్ ఇది. ఆ హక్కుకు ప్రభుత్వం ఇస్తున్న గ్యారంటీకి గుర్తుగా సర్వే జరిగిన కాలపు ప్రభుత్వాధినేతగా ముఖ్యమంత్రి ఫోటోను కూడా పాస్‌బుక్‌పై ముద్రిస్తున్నారు. దీన్ని కూడా టీడీపీ – యెల్లో మీడియా వివాదం చేయడం చూస్తున్నాము.

అన్ని గ్రామాల్లో సర్వే పూర్తిగా జరిగిన తర్వాత చట్టం అమలుకు సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేసి, వాటిపై గ్రామసభల్లో చర్చలు జరిగిన తర్వాత తుది మార్గదర్శకాలు జారీ అవుతాయి. ఆ తర్వాతనే చట్టం అమల్లోకి వస్తుంది. ఇదంతా జరగడానికి ఇంకో ఏడాది పట్టవచ్చు. రెండేళ్లు పట్టవచ్చు. కేంద్ర ప్రభుత్వంలోని 'నీతి ఆయోగ్' సూచనలకు అనుగుణంగా ఈ చట్టం రూపకల్పన జరుగుతున్నది. అన్ని రాష్ట్రాల్లోనూ భూయజమానికి మేలు చేసే ఈ చట్టం వచ్చి తీరుతుంది. కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను ముందుకు కదిలించింది. దీన్ని వ్యతిరేకిస్తున్న యెల్లో కూటమి పార్టీ ఎన్డీఏలో భాగంగా ఉన్నది. కానీ ఇంత వరకు ఈ చట్టంపై తమ అభ్యంతరాలను కేంద్ర ప్రభుత్వంతో ప్రస్తావించకపోవడం తెలుగుదేశం అవకాశవాద వైఖరికి పరాకాష్ఠ. పచ్చమీడియా కూడా ఈ చట్టంపై ఒక్క మాటయినా కేంద్రం ప్రస్తావన చేయకపోవడం వెనకనున్న రహస్యమేమిటి?

ఇక శనివారం నాడు 'ఈనాడు' రాసిన 'మీ భూమి మీది కాదు' అనే కల్పిత కథ జర్నలిజం ప్రమాణాలను పాతాళంలోకి తొక్కేసింది. ఇందులో ముగ్గురు బాధితుల పేర్లు రాశారు. అందులో అమలాపురం సుబ్బారావు ఒకరు. ఆయన భూమి ఎక్కడో చెప్పలేదు. సర్వే నెంబర్ తెలియదు. ఆయన భూమి తనదంటూ ఎవరో అధికారులకు దరఖాస్తు చేసుకున్నారట! ఆయనెవరో చెప్పలేదు. ఎవరికి దరఖాస్తు చేశాడో చెప్పలేదు. రెండేళ్ల తర్వాత సుబ్బారావు స్పందించలేదంటూ దరఖాస్తు చేసుకున్న వారి పేరు మీద భూమిని రాసేశారట! ఇదంతా ల్యాండ్ టైట్లింగ్ చట్టం మహత్యమట. అమల్లోకే రాని చట్టం రెండేళ్ల కిందనే పనిచేయడం ప్రారంభించిందని 'ఈనాడు' ఉవాచ!

ఇక సాంబశివుడిది శ్రీకాకుళం జిల్లాలోని ఒక పల్లెనట! ఈ పల్లె పేరు చెబితే రామోజీ తల వెయ్యి ముక్కలవుతుంది కాబోలు. చెప్పలేదు! ఆయన భూమిని అమ్మడానికి వెళితే, 'కొత్త రిజిస్టర్‌లో నీ పేరు లేద'ని అధికారులు చెప్పారట. అసలటువంటి కొత్త రిజిస్టరు తమ దగ్గర ఏదీ లేదని అధికారులు ప్రకటించారు. గోవిందరెడ్డిది కర్నూలు జిల్లా. ఏ ఊరో చెప్పలేదు. 'ఈనాడు' ఆంధ్రా ఎడిషన్‌లోనే ఆయన గోవిందరెడ్డి. తెలంగాణ ఎడిషన్‌లో మాత్రం గోవిందయ్య. అంటే తెలంగాణకు వెళ్లినప్పుడల్లా ఆయన కులం తోకను కత్తిరించుకుంటాడు కాబోలు. ఆయన తన భూమిని తనఖా పెట్టాలనుకున్నాడట! బ్యాంకులో ఉండే డిస్ప్యూట్ రిజిస్టర్‌లో ఆయన పేరు ఉన్నదట! టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ దగ్గర క్లియరెన్స్ సర్టిఫికెట్ తెమ్మని బ్యాంకు వారు చెప్పారట. దాంతో గోవిందరెడ్డి ఉరఫ్ గోవిందయ్య ఆంధ్రాలో ఒకసారి, తెలంగాణలో ఒకసారి గొల్లుమన్నాడట! అసలు టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ అనే పోస్ట్ అమల్లోకే రాలేదు.

పెన్షన్ల వ్యవహారంపై తెలుగుదేశం – యెల్లో మీడియాలు నడిపిస్తున్న వ్యవహారంలో మరో వింతకథ. వలంటీర్ వ్యవస్థకే ఈ పెత్తందార్లు వ్యతిరేకం. తమ వ్యతిరేకతను వాళ్లు దాచుకోనూ లేదు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలు గమనించారు. ఇంటి దగ్గరే ఒకటో తారీఖు పొద్దున్నే వలంటీర్లు గత ఐదేళ్లుగా పింఛన్లు అందజేస్తున్నారు. దాంతో అవ్వాతాతలు, దివ్యాంగులు భరోసాతో బతుకుతున్నారు. వలంటీర్లు విధుల్లో పాల్గొనకుండా చూడాలని తెలుగుదేశం పార్టీ తరఫున వారి ఏజెంటు నిమ్మగడ్డ రమేశ్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీనికి యెల్లో మీడియా వంత పాడింది. దాంతో వలంటీర్లు పెన్షన్లు ఇవ్వకూడదని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచించింది.

ఈసీ సూచనల మేరకు ఏప్రిల్‌లో విలేజ్ సెక్రటేరియట్‌లలో పెన్షన్లు అందజేశారు. దీనిపై వృద్ధుల్లో వ్యతిరేకత వచ్చింది. గాభరాపడ్డ తెలుగుదేశం బృందం మళ్లీ నిమ్మగడ్డను పంపించి బ్యాంకు ఖాతాల్లో జమ చేయించాలని ఈసీకి దరఖాస్తు పెట్టారు. ఈసీ సూచనలకు అనుగుణంగా మే నెలలో బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేశారు. ఇక వృద్ధుల బాధలు వర్ణనాతీతం. వారి శాపనార్థాలతో కంగారు పడిన యెల్లో ముఠా వృద్ధుల బాధలకు జగన్ ప్రభుత్వమే కారణమనే విష ప్రచారాన్ని మొదలుపెట్టింది. దొంగతనం చేసినవాడే 'దొంగా దొంగా' అని అరిచినట్టు! జగన్‌మోహన్‌రెడ్డి సభలకు మండుటెండల్లో కూడా వెల్లువెత్తుతున్న జనప్రవాహంతో కూటమి వణికిపోతున్నది. ఈ రెండు అంశాలపై అబద్ధాలను ప్రచారం చేసి గట్టెక్కాలన్న దింపుడు కల్లం ఆశ దానిలో కనిపిస్తున్నది.

డిస్ప్యూట్ రిజిస్టరూ లేదు. చదివేవాడు వెర్రివాడయితే... రాసేవాడు రామోజీ!

పెన్షన్ల వ్యవహారంపై తెలుగుదేశం – యెల్లో మీడియాలు నడిపిస్తున్న వ్యవహారంలో మరో వింతకథ. వలంటీర్ వ్యవస్థకే ఈ పెత్తందార్లు వ్యతిరేకం. తమ వ్యతిరేకతను వాళ్లు దాచుకోనూ లేదు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలు గమనించారు. ఇంటి దగ్గరే ఒకటో తారీఖు పొద్దున్నే వలంటీర్లు గత ఐదేళ్లుగా పింఛన్లు అందజేస్తున్నారు. దాంతో అవ్వాతాతలు, దివ్యాంగులు భరోసాతో బతుకుతున్నారు. వలంటీర్లు విధుల్లో పాల్గొనకుండా చూడాలని తెలుగుదేశం పార్టీ తరఫున వారి ఏజెంటు నిమ్మగడ్డ రమేశ్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీనికి యెల్లో మీడియా వంత పాడింది. దాంతో వలంటీర్లు పెన్షన్లు ఇవ్వకూడదని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచించింది.

ఈసీ సూచనల మేరకు ఏప్రిల్‌లో విలేజ్ సెక్రటేరియట్‌లలో పెన్షన్లు అందజేశారు. దీనిపై వృద్ధుల్లో వ్యతిరేకత వచ్చింది. గాభరాపడ్డ తెలుగుదేశం బృందం మళ్లీ నిమ్మగడ్డను పంపించి బ్యాంకు ఖాతాల్లో జమ చేయించాలని ఈసీకి దరఖాస్తు పెట్టారు. ఈసీ సూచనలకు అనుగుణంగా మే నెలలో బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేశారు. ఇక వృద్ధుల బాధలు వర్ణనాతీతం. వారి శాపనార్థాలతో కంగారు పడిన యెల్లో ముఠా వృద్ధుల బాధలకు జగన్ ప్రభుత్వమే కారణమనే విష ప్రచారాన్ని మొదలుపెట్టింది. దొంగతనం చేసినవాడే 'దొంగా దొంగా' అని అరిచినట్టు! జగన్‌మోహన్‌రెడ్డి సభలకు మండుటెండల్లో కూడా వెల్లువెత్తుతున్న జనప్రవాహంతో కూటమి వణికిపోతున్నది. ఈ రెండు అంశాలపై అబద్ధాలను ప్రచారం చేసి గట్టెక్కాలన్న దింపుడు కల్లం ఆశ దానిలో కనిపిస్తున్నది.

ఇంకో వారం రోజుల్లో పోలింగ్ జరగబోతున్నది. ఇది పేద వర్గాలకు అందివచ్చిన అద్భుతమైన అవకాశం. పేద బిడ్డల ఇంగ్లిష్ మీడియంను వ్యతిరేకిస్తున్న, వారి నాణ్యమైన చదువులను వ్యతిరేకిస్తున్న పెత్తందార్లను చావచితక్కొట్టడానికి ఇదో అవకాశం. పేదల సాధికారతను, మహిళల సాధికారతను సహించలేకపోతున్న పెత్తందార్లను పరుగెత్తించడానికి ఇంకో వారం రోజుల్లో అమూల్యమైన అవకాశం ఉన్నది. బలహీన వర్గాలకు ఉన్నత పదవులు ఇస్తే, ఎక్కువ సంఖ్యలో ఎమ్మెల్యే టిక్కెట్లు, ఎంపీ టిక్కెట్లు కేటాయిస్తే ఓర్వలేకపోతున్న పెత్తందార్లకు బుద్ధి చెప్పడానికి ఇదో గొప్ప అవకాశం. అబద్ధాలనూ, అభూత కల్పనలనూ, కట్టుకథలనూ ప్రచారంలో పెడుతూ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించడమే గాక సమాజంలో అశాంతిని రేకెత్తిస్తున్న పెత్తందారీ తోడేళ్లను తరిమి తరిమి కొట్టడానికి ఇంతకంటే మంచి అవకాశం ఏముంటుంది?


vardhelli1959@gmail.com

శ్రామిక వర్గ మహోపాధ్యాయుడు

ప్రపంచాన్ని మలుపుతిప్పిన ఘటనల్లో ఒకటి కమ్యూనిస్ట్ సిద్ధాంతకర్త కారల్ మార్క్స్ జననం. జర్మనీ (ప్రష్యా)లో పుట్టిన ఆయన విద్యాభ్యాసం అనంతరం పాత్రికేయ వృత్తిని ఎంచుకున్నారు. కొంతకాలం తర్వాత ఫ్రాన్స్ వెళ్ళారు. అక్కడే ఆయన జీవితకాల ఉద్యమ సిద్ధాంత మిత్రుడు ఫ్రెడరిక్ ఏంగిల్స్‌ను కలుసు కున్నారు. ఫ్రాన్స్ ఆయన్ని దేశం నుంచి బహిష్కరించడంతో ముందు బెల్జియం ఆ తర్వాత ఇంగ్లండ్ (లండన్) వెళ్లి మిగిలిన జీవితమంతా తన భార్యాబిడ్డలతో అక్కడే గడిపారు.

మార్క్స్ తన జీవిత కాల మిత్రుడు, సహచరుడు, సిద్ధాంతకర్త అయిన ఫ్రెడరిక్ ఏంగిల్స్‌తో కలిసి 'కమ్యూనిస్టు లీగు' ఏర్పాటు చేసి 1848లో 'కమ్యూనిస్టు ప్రణాళిక'ను ఏంగిల్స్‌తో కలిసి రాశారు. 1867లో 'దాస్ క్యాపిటల్' మొదటి వాల్యూమ్‌ను ప్రచురించారు.

మానవ సమాజ సమూహ సంబంధాలు అన్నిటినీ కార్ల్ మార్క్స్ 'ఫ్రెడరిక్ ఏంగిల్స్‌లు శాస్త్రీయంగా నిరూపించారు. ఆదిమ కమ్యూనిస్టు సమాజం నుండి బానిస సమాజం, బానిస సమాజం నుండి ఫ్యూడల్ సమాజం, ఫ్యూడల్ భూస్వామ్య సమాజం నుండి పెట్టుబడిదారీ సమాజం, పెట్టుబడిదారీ సమాజం నుండి సోషలిస్టు సమాజానికి మానవ సమాజం ఎలా పరిణామం చెందుతుందో... సోషలిస్టు సమాజం నుండి అంతిమంగా కమ్యూనిస్టు సమాజం వైపు వర్గరహిత సమాజం వైపు ఎలా మానవ సమాజం ప్రయాణిస్తుందో శాస్త్రీయంగా



మార్క్స్-ఏంగెల్స్‌లు నిరూపించారు, సిద్ధాంతీకరించారు. మానవ సమాజ పరిణామ క్రమంలో శ్రమ పాత్రనూ, శ్రమ ఔన్నత్యాన్నీ, సర్వసంపదలకు శ్రమే మూలం అన్న విషయాన్నీ మొట్టమొదటిసారిగా ప్రపంచంలో సిద్ధాంతీకరించిన తత్వవేత్తలు కారల్ మార్క్స్, ఏంగెల్స్‌లు. కార్మికుని అదనపు శ్రమే 'పెట్టుబడి' అనే విషయాన్ని బహుముఖ కోణాల నుంచి పరిశోధన చేసి 'దాస్ క్యాపిటల్'ను ప్రపంచానికి అందించారు. గతితర్కాన్ని, చారిత్రిక భౌతిక వాదాన్నీ, తలకిందులుగా ఉన్న హెగెల్ తత్వ శాస్త్రాన్నీ, అందులోని భావవాదాన్నీ సరిదిద్ది భౌతిక వాదం తన కాళ్ళ మీద తను నిలబడేటట్లుగా రూపొందించారు మార్క్స్.

అభివృద్ధి నిరోధకమైన పాత వ్యవస్థ, అభివృద్ధికరమైనటువంటి కొత్త వ్యవస్థను అనుమతించదు. అందుచే బల ప్రయోగం ద్వారా పాత అభివృద్ధి నిరోధక వ్యవస్థను నెట్టివేయాలనీ, కూలదోయాలనీ మార్క్స్ శాస్త్రీయంగా వివరించారు.

మార్క్స్ తదనంతరం పెట్టుబడిదారీ వ్యవస్థ సామ్రాజ్యవాద రూపం తీసుకున్నది. పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నత రూపమే సామ్రాజ్యవాదం అని లెనిన్ సిద్ధాంతీకరించారు. మార్క్సిజాన్ని రష్యా పరిస్థితులకు అన్వయించి కార్మిక వర్గ నాయకత్వాన, కర్షకవర్గం మైత్రితో లెనిన్ సోషలిస్ట్ విప్లవాన్ని విజయవంతం చేశారు.

– మన్నవ హరిప్రసాద్, సీపీఐ (ఎమ్ఎల్) రెడ్ స్టార్ పొలిట్ బ్యూరో సభ్యుడు

(నేడు కారల్ మార్క్స్ జయంతి)

ఎవరు శ్రేష్ఠులు?

ఈ ప్రపంచంలో కొందరు భగవంతుడి ఉనికినే గుర్తించరు. గుర్తించే వాళ్ళను అంధులనీ, మూర్ఖులనీ దూషిస్తుంటారు. వీళ్ళు నాస్తికులు. అయితే, 'కలడు, కలండనెడివాడు కలడో, లేడో!' అని అప్పుడప్పుడు ఆస్తికులకు అనుమానం వచ్చినట్టు, 'లేడు, లేడు అనెడివాడు ఉన్నాడేమో?' అని నాస్తికులకూ సందేహం వస్తుంది కాబోలు. వయసు పెరిగిన తరువాత ఎందరో నాస్తికులు ఆస్తికులుగా మారడం కనిపిస్తుంది. ప్రపంచ జనాభాలో 95 శాతం భగవంతుడు ఒకడున్నాడని విశ్వసించేవాళ్ళే అని గూగుల్ సమాచారం. వీళ్ళలో చాలామంది, ఆయనను ప్రార్థిస్తే, తమ కోరికలు తీరుస్తాడని కూడా నమ్ముతారు.



'దేవుడా! ఆపద వచ్చింది. దీన్నెలాగైనా తొలగించు!' అని ప్రార్థించేవాళ్ళు కొందరు. ఎప్పటికప్పుడు ఇప్పుడు వచ్చిన కష్టం పోగొట్టమంటారు. 'ఆర్తులు'. 'స్వామీ! ధనం ఇప్పించు, ఇల్లు ఇప్పించు, సంతానం ఇప్పించు...' అని ప్రార్థించేవాళ్ళు కొందరు. 'అర్థార్థులు'. ఒక కోరిక తీరితే సంతోషిస్తారు, కానీ మరి కాసేపటికి, 'స్వామీ! ఇంకొంచెం ధనం, ఇంకాస్త బంగారం, మరో ఇల్లు...' అంటారు.

ఐహికమైన సుఖదుఃఖాలు రెండూ తాత్కాలికాలే అని అనుభవం వల్ల గ్రహించే వాళ్ళు కొందరు. భౌతిక సుఖదుఃఖాలకూ, శరీరానికీ అతీతమైన, శాశ్వతమైన ఉనికి తమకు ఉందని నమ్ముతూ, వీళ్ళు పరమాత్మ తత్వం దిశగా పఠన, శ్రవణ చింతనలు చేస్తుంటారు. వీళ్ళు 'జిజ్ఞాసువు'లు. వీళ్ళలో ఎన్నో స్థాయిలు.

చాలాచాలా అరుదుగా 'జ్ఞాను'లుంటారు. బ్రహ్మమొక్కటేనని, దానిలో తమ ఐక్యత అనుభూతి చేసుకొని, సర్వ సమబుద్ధితో, సంతత చిదానందానుభవంతో ఆత్మారాములుగా ఉండేవాళ్ళు. 'భక్తులందరూ నాకు ఇష్టులే. కానీ వాళ్ళలో జ్ఞాని శ్రేష్ఠుడు. ఆయనే నేను గనుక!' అంటాడు గీతాచార్యుడు శ్రీకృష్ణ పరమాత్మ.

– ఎం. మారుతి శాస్త్రి

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం ॥ 5-5-2024









మీ నవ్వుల చల్లదనాన్ని మంచుకొండ అప్పుడిగింది...

ఒకరు జోక్ వేస్తే నవ్వడం చాలా వీజీ. నవ్వించడం మాత్రం నవ్వినంత ఈజీ కాదు. టోటల్‌గా చెప్పొచ్చేదేమిటంటే... నవ్వించడం అనేది అత్యంత కష్టతరమైన టాస్క్. ఈ నవ్వుల మహారాణులు మాత్రం అవలీలగా నవ్వులు పూయిస్తూ సోషల్ మీడియాలో లక్షలాది మంది అభిమానులను సంపాదించుకున్నారు.

నిఫ్ట్ గ్రాడ్యుయేట్ అయిన కుష కపిల బిల్లీ మసి, సౌత్ దిల్లీ గర్ల్స్‌లాంటి క్యారెక్టర్లతో నవ్వుల వర్షం కురిపిస్తోంది. ఆమెకు 1.6 మిలియన్‌ల ఫాలోవర్‌లు ఉన్నారు. నిత్యజీవిత సంఘటనల ఆధారంగా దిల్లీకి చెందిన డాలీసింగ్ కామెడీనీ మేడ్ ఈజీ చేసింది. ముంబైకి చెందిన ప్రజక్తా కోలి కామెడీ వీడియోలు మోస్ట్ పాపులర్ అయ్యాయి. అబ్జర్వే షనల్ కామెడీకి ఆమె వీడియోలు అద్దం పడతాయి. కోలికి యూట్యూబ్‌లో 6 మిలియన్‌ల ఫాలోవర్‌లు ఉన్నారు. స్టాండ్-అప్ కమెడియన్‌గా దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకుంది ప్రశస్తి సింగ్. అమెజాన్ ప్రైమ్ వీడియో సిరీస్ 'కామిక్‌స్థాన్' సూపర్ హిట్ అయింది. ఎంబీఏ చేసిన ప్రశస్తి 'నవ్వించడం' తన ప్యాషన్ అంటోంది. వీరు మాత్రమే కాదు కనీజ్ సుర్క, శ్రిష్టి దీక్షిత్, నిహారిక ఎన్‌ఎం, సుప్రియ జోషి, సుముఖి సురేష్, ఐశ్వర్య మోహన్‌రాజ్, సుమైర... లాంటి ఎంతో మంది నవ్వుల ప్రపంచంలో మహారాణులుగా వెలిగిపోతున్నారు.

వైరల్

సిగ్నల్ నీడలో



బతుకు గడవాలంటే రోడ్డు మీదకు రాక తప్పదు. వస్తే భయంకరమైన ఎండ. దాంతోపాటు ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర వేచి ఉండాల్సిన బాధ. అందుకే పాండిచ్చేరి ప్రభుత్వం ప్రతి ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర గ్రీన్‌షేడ్ ఏర్పాటు చేసింది. వీటిని ఒక న్యూటరిస్ట్ 'ఎక్స్'లో షేర్ చేశాడు. వైరల్ అయిన ఈ పందిళ్లను చూసి చాలా మంది తమ నగరాల్లో కూడా ఇలా జరిగితే బాగుండని కోరుకుంటున్నారు.

మన దేశంలో ఎండలు విపరీతమవడం గతంలో కూడా ఉంది. సాధారణంగా మైదానప్రాంతాల్లో 40 డిగ్రీల సెల్సియెస్, కొండ ప్రాంతాల్లో 30 డిగ్రీల సెల్సియెస్ దాటితే వడగాడ్పు ఉన్నట్టు వాతావరణ శాఖ ప్రకటిస్తుంది. 2016లో జోధ్‌పూర్‌లో 51 డిగ్రీల రికార్డు టెంపరేచర్ నమోదైంది. 2019లో లాంగెస్ట్ హీట్‌వేవ్‌ను దేశం చూసింది. 32 రోజుల పాటు సాగిన వడగాడ్పులకు ఆంధ్రప్రదేశ్ అల్లాడిపోయింది విదర్భ, రాజస్థాన్ కాకుండా. అందుకే మన దేశంలో మే నెలను చూసి జనం గడగడ వొణుకుతారు. బయటికొస్తే వాహనదారులకు నిలువ నీడ ఉండదు. ఇలాంటి సమయంలో పాండిచ్చేరిలో ప్రభుత్వం ప్రతి ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర గ్రీన్‌షేడ్స్ ఏర్పాటు చేసింది. దీని వల్ల ఎండలో తిరిగే వారికి నీడ కింద ఉపశమనం దొరికినట్టవుతుంది... దాంతో పాటు ట్రాఫిక్ సిగ్నల్‌ను పాటించినట్టవుతుంది. ఒక వాహనదారుడు ఇన్‌స్టాలో రిలీజ్ చేసిన పాండిచ్చేరి గ్రీన్‌షేడ్స్‌ను చూసి ప్రతి ఒక్కరూ మా నగరాల్లో కూడా ఇలాంటివి ఏర్పాటు చేస్తే బాగుండు అంటున్నారు. ప్రభుత్వాలు వింటే బాగుండు.

నీటి పిట్టలు



'స్విమింగ్ పూల్ అంటే ఎలా ఉంటుంది సార్?'
అని అడిగారా పల్లెటూరి స్కూల్ పిల్లలు.
స్కూల్ ప్రిన్సిపల్‌కి చివుక్కుమంది.
ఎండల్లో జలకాలాడే చిన్న సరదా కూడా
తన స్కూల్ పిల్లలకు లేకపోతే ఎలా అనుకున్నాడు.
ఆ తర్వాత అతడేం చేశాడు?
పిల్లలు నీటి పిట్టలు ఎలా అయ్యారు?
వైరలైన ఈ వివరం వినండి.

ఉత్తరప్రదేశ్‌లో అత్తర్ల తయారీకి వాసికెక్కిన కన్నౌజ్‌కు పక్కనే ఉండే తిర్వా అనే ఊరిలోని ఒక ప్రయివేటు స్కూల్ విద్యార్థులకు స్విమ్మింగ్ పూల్ ఎలా ఉంటుందో తెలియదు. 'వేసవి కాలంలో నగరాల్లో డబ్బున్నవాళ్లు స్విమ్మింగ్‌పూల్‌కు వెళ్లి ఈత కొడతారు' అని స్కూల్ ప్రిన్సిపాల్ వైభవ్ సింగ్ పిల్లలకు మాటవరసకు చెప్తే పిల్లలు 'అదెలా ఉంటుంది సార్' అనడిగారు. 'మేమెందుకు అలాంటి పూల్‌లో ఈత కొట్టకూడదు' అనంటే మన చుట్టుపక్కల పూల్స్ లేవు అని ప్రిన్సిపాల్ అన్నాడు. కాని అతనికి ఒక ఆలోచన వచ్చింది. ఒక క్లాస్‌రూమ్‌లో నీళ్లు నింపి ఇదే పూల్ అన్నాడు. తల్లిదండ్రుల అనుమతి అడిగి స్కూల్ అయ్యే సమయానికి అందులో కేరింతలు కొట్టే అవకాశం ఇచ్చాడు. ఇంకేముంది... పిల్లలకు హుషారే హుషారు. స్కూల్ ఎగ్గొట్టడంలో ఘనాపాఠీలైన పిల్లలు కూడా పలక తీసుకొని పరిగెత్తుకుంటూ వస్తున్నారు. ఊళ్లోని తల్లిదండ్రులు కూడా వచ్చి పిల్లలు నీళ్లల్లో కేరింతలు కొడుతుంటే చూసి సంతోషపడుతున్నారు. ఈ వీడియో వైరల్ అయ్యింది.

నేడే చూడండి... గుర్రం గారి డ్యాన్స్



'కొత్త బట్టలు కుట్టిస్తారు. గుర్రపు స్వారీ చేయిస్తారు' అని పెళ్లికుమారుడి గురించి మురిపెంగా చెబుతుంది ఓ సినిమా పాట. ఈ పాట మాట ఎలా ఉన్నా కొన్ని పెళ్లి ఊరేగింపులలో గుర్రం పరేషాన్ చేస్తుంటుంది. లక్నోలో ఒక పెళ్లి ఊరేగింపులో బాంబుల మోత భరించలేక 'ఐ డోన్ట్ లైక్ ఇట్' అంటూ గుర్రం పరుగులు తీసింది. గుర్రంపై ఉన్న పెళ్లికుమారుడు భయంతో లబోదిబో అన్నాడు. ఇక తాజా విషయానికి ఇస్తే... ఒక పెళ్లి ఊరేగింపులో ఒక కుర్రాడు డ్యాన్స్ చేస్తున్నాడు. లెక్క ప్రకారం అయితే పెళ్లి ఊరేగింపు గుర్రం ఇట్టి దృశ్యాలను మౌనంగా చూస్తుంది. మరి మన గుర్రానికి ఏమనిపించిందో తెలియదుగానీ ఆ డ్యాన్సర్‌కు తగినట్లు స్టెప్పులు వేయడం మొదలుపెట్టింది. గుర్రంపై కూర్చున్న వరుడి గుండెల్లో మెట్రో రైళ్లు పరుగెత్తడం మాట ఎలా ఉన్నా... అక్కడ ఉన్న జనాలకు గుర్రం డ్యాన్స్ తెగ నచ్చి ఈలలు వేయించింది. మనోజ్ పటేల్ అనే యూజర్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో క్లిప్ 21 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.


మేండలు బాబోయ్ మేండలు

కూల్ మీమ్స్
















హెల్త్

• చర్మంపై

వేసవి ఎండ ప్రభావం... జాగ్రత్తలు!

మనపై వేసవి ఎండల ప్రభావాలు ఎలా ఉన్నప్పటికీ... నేరుగా ప్రభావితం చేసేది చర్మాన్నే. ఎండ ప్రభావం ప్రత్యక్షంగా ఉండటంతో మేని రంగు మారడం, చర్మం కమిలిపోవడం వంటివి సహజం. ప్రధానంగా చిన్నపిల్లల్లో చెమటకాయలు వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. వేసవి ఎండల్లో చర్మంపై చూపే దుష్ప్రభావాలూ, వాటి నివారణ, చికిత్స వంటి అనేక అంశాలపై అవగాహన కోసం...





వేసవిలో ఈ కింద పేర్కొన్న అనేక రకాల చర్మ సమస్యలు వచ్చే అవకాశముంది.

చెమటకాయలు (మిలీరియా)...
చెమటకాయలు ముఖ్యంగా పిల్లల్లోనూ, కొందరు పెద్దల్లో కూడా కనిపిస్తుంటాయి. వేడి వాతావరణంలో చర్మంపైన ఉండే స్వేదగ్రంథులు మూసుకుపోయి వాపు రావడం వల్ల వేసవిలో ఇవి వస్తుంటాయి. చర్మంపైన ఎర్రటి ర్యాష్‌లాగా కొన్నిసార్లు మాడినట్లుగా నలుపురంగులో కనిపిస్తుంటాయి. పిల్లల్లో చెమట గ్రంథులు పూర్తిగా ఎదగక పోవడం, వేడిమి, ఎండలో విపరీతంగా ఆడటం చెమటకాయలు రావడానికి ప్రధాన కారణాలు.

నివారణ / చికిత్స: చెమటకాయలు వచ్చినప్పుడు పిల్లలకు గాలి బాగా ఆడేలా వదులుగా ఉండే దుస్తులు (కాటన్‌వి అయితే మరీ మంచిది) ధరింపజేయాలి.
• గాఢత తక్కువగా ఉండే మైల్డ్ సబ్బులు వాడాలి. • కాలమైన్ లోషన్ రాసుకోవడం మంచిది. • పిల్లలు ఎండల్లో ఎక్కువగా ఆడకుండా జాగ్రత్త పడాలి. చికిత్సలో భాగంగా ప్రిక్లీ హీట్ పౌడర్ వాడాలి. తగ్గకపోతే ఎమోలియెంట్స్ అనే క్రీముల్ని డాక్టర్ సలహా మేరకు రాయాలి.

మంగుమచ్చలు/ మెలాస్మా...
చర్మానికి హానికరమైన అల్ట్రా వయొలెట్ కిరణాల ప్రభావం వల్ల చర్మంపైన ఉండే మెలనోసైట్స్ అనే కణాలు పెరిగి, చర్మం నల్లబారుతుంది. ఈ పిగ్మెంటేషన్‌ను మెలాస్మా అంటారు.

జాగ్రత్తలు/ చికిత్స: పిగ్మెంటేషన్ ఉన్న వారు రోజూ రాత్రివేళ కోజిక్ యాసిడ్, ఆర్బ్యుటిన్, విటమిన్-సి ఉన్న క్రీములు రాసుకోవాలి. • 40 ఎస్‌పీఎఫ్ కంటే ఎక్కువగా ఉన్న సన్‌స్క్రీన్‌ను ప్రతి మూడుగంటలకోసారి రాయాలి.


మొటిమలు ఎక్కువగా రావడం..
వేసవి వేడి వాతావరణంలో తేమ (హ్యుమిడిటీ) ఎక్కువగా ఉన్నప్పుడు మన చర్మంపై ఉండే సబేషియస్ గ్రంథులు ఎక్కువగా పనిచేసి, సీబమ్ అనే నూనె లాంటి ద్రవం స్రవిస్తుంది. అలాగే ముఖంపై ఉండే 'పైలో సబేషియస్ యూనిట్' అనే వ్యవస్థ చాలా చురుగ్గా పనిచేయడంతో చర్మంపై ఎక్కువ చెమట పట్టడంతో, సీబమ్ అనే నూనె లాంటి ద్రవాల స్రావాలతోనూ ఈ గ్రంథుల రంధ్రాలు మూసుకుపోతాయి. దాంతో అక్కడ బ్యాక్టీరియా పెరిగి ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీస్తుంది. ఇలా ఈ సీజన్ మొటిమల ఎక్కువగా పెరగడానికి కారణమవుతుంటుంది.

నివారణ / చికిత్స : మొటిమల్ని ప్రేరేపించే అంశాల్లో చాక్లెట్లు, కాఫీలోని కెఫిన్ ప్రధానమైనది. అందుకే టీనేజీ పిల్లలకు కొవ్వులు, చక్కెర పాళ్లు తక్కువగా ఉండే ఆరోగ్యకరమైన ఆహారాన్నే ఇవ్వాలి. ఎవరికి వారు తాము తీసుకునే ఆహారాల్లో కొన్ని ఐటమ్స్ సెబేషియస్ గ్రంథులను ప్రేరేపించేవి అని గుర్తిస్తే వాటికి దూరంగా ఉండాలి. ఈ తరహా నివారణ చర్యల తర్వాత కూడా మొటిమలు తగ్గకపోతే అప్పుడు క్వాలిఫైడ్ డర్మటాలజిస్టును కలిసి వారి సూచన మేరకు క్లిండామైసిన్ అండ్ ఎడాపలిన్ కాంబినేషన్ ఉన్న క్రీమును ప్రతి రోజూ రాత్రివేళ రాసుకోవాలి. అప్పటికీ తగ్గకపోతే వైద్యుల సలహా మేరకు యాంటీబయాటిక్స్ కూడా వాడాల్సి ఉంటుంది.


డా. కె.ఎస్.ఎస్. రవితేజ
సీనియర్ డర్మటాలజిస్ట్ & కాస్మటాలజిస్ట్

ఈత జబ్బులతో జర భద్రం

ఒకప్పుడు వేసవి సెలవులు రాగానే ఎనిమిదీ పదేళ్ల పిల్లలంతా ఊళ్లలో బావులకు ఈతకు వెళ్లేవారు. ఇప్పుడా సంఖ్య కాస్త తగ్గినా ఇంకా అలా ఈతకెళ్లేవాళ్లు ఉండనే ఉన్నారు. పల్లెలూ, పట్టణాల పిల్లలైతే సెలవులు కాబట్టి దగ్గర్లోని సముద్ర తీరం దగ్గరికి స్నానాలకు వెళ్లడం, నదుల్లో, చెరువుల్లో ఈదులాడటం మామూలే. ఇక నగరవాసుల పిల్లలు స్విమ్మింగ్ క్లాసులంటూ ఈత నేర్చుకోడాలు ఈ సీజన్‌లోనే ఎక్కువ. దానికితోడు టబ్ బాత్‌లూ, అమ్యూజ్‌మెంట్ పార్కుల్లో స్ప్లాష్ బాత్, కృత్రిమ కెరటాల్లో ఈదులాటలూ ఉంటాయి. అయితే ఈత సంబంధమైన వినోదక్రీడల్లో, వాటర్ స్పోర్ట్స్‌లో పిల్లలకు ప్రమాదాలు తెచ్చిపెట్టే ముప్పులు ఉండనే ఉంటాయి. అవేమిటో, వాటి విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటో చూద్దాం.



ఈత రానప్పుడు... అది స్విమ్మింగ్‌పూల్‌గానీ లేదా చెరువు, వాగు, నదిలో మునిగిపోయే ప్రమాదమే అన్నిటి కంటే పెద్ద ముప్పు. ఇలాంటి సందర్భాల్లో ఈత తెలిసినవారు తప్పక పక్కనే ఉండాలి. పిల్లవాడు మునిగిపోతున్నట్లు గమనించిన వెంటనే ఒడ్డుకు తీసుకువచ్చి సమతలంగా ఉండే ప్రదేశంలో పడుకోబెట్టాలి. కోలుకునేందుకు చేయాల్సిన పరిచర్యలివి...
• ప్రమాదానికి గురైన చిన్నారి తల పక్కకు ఉండేలా, ఎడమవైపు ఒరిగి ఉండేలా చూసుకోవాలి. • ఛాతీని గమనిస్తూ, శ్వాస ఆడుతుందో లేదో చూడాలి. శ్వాస తీసుకోలేకపోతుంటే గదమ భాగం పైకి ఉండేలా చేసి, గొంతులో ఏదైనా అడ్డుగా ఉందేమో చూడాలి... ఉంటే ఆ అడ్డును తొలగించాలి.
• తర్వాత బోర్లా పడుకోబెట్టి వీపుపై మన రెండు అరచేతులు అనించి, బలంగా నొక్కాలి. దీనివల్ల ఊపిరితిత్తుల్లో ఏమైనా నీళ్లు ఉంటే బయటకు వెళ్లిపోతాయి. శ్వాసక్రియ మళ్లీ మొదలవుతుంది. • కొందరు నీళ్లు తాగేస్తారు. అలాంటప్పుడు కడుపుపై విడతలవారీగా నొక్కుతూ నీళ్లు బయటకు వెళ్లేలా చేయాలి. దాంతో శ్వాసక్రియ తేలిగ్గా జరుగుతుంది. నోటితో గాలి ఊదేటప్పుడు పిల్లవాడి ముక్కు మూయాలి. మన నోరు పక్కకు తీసినప్పుడు ముక్కు తెరచి ఉంచాలి. ఈ రెండింటి మధ్య కొంత వ్యవధి ఇస్తూ ఒక క్రమపద్ధతిలో చేస్తుండాలి.
• ఆ తర్వాత వాళ్లను పొడిబట్టల్లోకి మార్చాలి.

ఇతర ఆరోగ్య సమస్యలు...

నీళ్ల విరేచనాలు (డయేరియా) : ఈదుతున్న నీళ్లలో ఉండే ఈ-కొలై, షిజెల్లా, క్రిప్టోస్పోరీడియమ్, నోరో వైరస్ వంటి సూక్ష్మక్రిముల వల్ల నీళ్ల విరేచనాల సమస్య రావచ్చు. సమస్య తీవ్రతను బట్టి కొన్ని సందర్భాల్లో యాంటీబయాటిక్స్ వంటి మందులతో పాటు దేహద్రవాలను కోల్పోకుండానే, క్రిములను మాత్రం బయటకు పంపేలా చేసే విరేచనాలు కట్టుబడే మాత్రలు వాడాల్సి ఉంటుంది.

చెవిలో నొప్పి లేదా స్విమ్మర్స్ ఇయర్ : 'ఒటైటిస్ ఎక్స్‌టర్నా' అనే ఈ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్‌లో చెవి నొప్పి, చెవిలో దురద, నీరుకారడం, చెవి ప్రాంతంలో వాపు కనిపిస్తాయి. దీని నివారణకు ఈత పూర్తి కాగానే తువ్వాలతో చెవుల్ని, ఇయర్ కెనాల్‌నూ పొడిగా మారేలా తుడవాలి. అప్పటికీ తగ్గపోతే డాక్టర్ సలహా మీద చెవుల్లో యాంటీబయాటిక్ చుక్కల మందులు వాడాలి. ఈ ఇబ్బందులు లేకుండా ఉండాలంటే ఈత సమయంలో ఇయర్ ప్లగ్స్ వాడటం మంచిది.

హాట్ టబ్ ర్యాష్ : కలుషితమైన నీళ్లలో ఈదటం వల్ల చర్మానికి వచ్చే సమస్య ఇది. ర్యాష్ వచ్చినచోట చర్మం ఎర్రబారి దురద పెడుతుంటుంది. చర్మంపై రోమాంకురాల చివర్లలో చీముపొక్కుల్లా వస్తుంటాయి. స్విమ్‌సూట్ ధరించిన ప్రాంతాల్లో లక్షణాల తీవ్రత మరీ ఎక్కువ. ఈ సమస్య నివారణకు ఈత పూర్తయిన వెంటనే స్విమ్ సూట్ తొలగించి, సబ్బుతో శుభ్రంగా స్నానం చేయాలి.

కళ్లు ఎర్రబారడం : ఈత తర్వాత చాలామంది కళ్లు ఎర్రబారినట్టుగా ఉంటాయి. ఈదులాడే చోట అనేక రకాల మానవ కాలుష్యాలు, ఇతర రసాయనాల వల్ల నీళ్లు కలుషితం కావడమే ఇందుకు కారణం. ఒకవేళ స్విమ్మింగ్‌పూల్‌లో ఇలాంటి సమస్య వస్తే... ఆ నీటిని క్లోరినేషన్ ద్వారా డిస్-ఇన్‌ఫెక్ట్ చేయాల్సి ఉంటుంది. చెరువు, కొలను వంటి ఇతర వనరులైతే అలాంటి చోట ఈత కొట్టకపోవడమే మేలు.

సైనసైటిస్: నీటి కొలనులు, చెరువుల వంటి చోట్లలో ఈదులాడుతున్నప్పుడు మన తలలో ఉండే సైనస్ అనే ఖాళీ ప్రదేశాలలో నీరు చేరి, అక్కడ సూక్ష్మజీవులు పెరగడం వల్ల ముక్కు నుంచి స్రావాలు కారుతుండటం, ఒక్కోసారి కణతల వద్ద తలలో, చెవుల్లో నొప్పి రావడం వంటి సమస్యలు వస్తుంటాయి. ఇలాంటప్పుడు డాక్టర్ సలహా మేరకు యాంటీబయాటిక్స్, నొప్పి నివారణ మాత్రలు వాడాల్సి రావచ్చు.



ఇతర ఇన్ఫెక్షన్లు : కొన్ని రకాల ఇన్ఫెక్షన్ల వల్ల జ్వరం, ఆకలి తగ్గడం, తలనొప్పి, తీవ్రమైన నిస్సత్తువ వంటి లక్షణాలు కనిపించవచ్చు. అలాగే పిల్లల ప్రైవేట్ పార్ట్స్ దగ్గర పిన్‌వార్మ్స్ వంటి ఇన్ఫెక్షన్లూ వచ్చే ప్రమాదముంది. కొన్ని సందర్భాల్లో ఊపిరితిత్తుల్లోకి కలుషితమైన నీరు ప్రవేశించడం వల్ల తీవ్రమైన దగ్గు లేదా శ్వాస సమస్యలు రావచ్చు.

ఈత సమస్యల నివారణ కోసం...
• పిల్లలు ఈతకొడుతున్నప్పుడు సీఆర్‌పీ వంటి ఫస్ట్ ఎయిడ్ పద్ధతులు, ఈదడం తెలిసిన పెద్దలు తప్పక పక్కనే ఉండి తీరాలి.
• ఈత ఎంతో ఆరోగ్యకరమైన వ్యాయామమైనప్పటికీ దాంతో వచ్చే సమస్యలపై పిల్లలకు అవగాహన కల్పించి, ఆ మేరకు వారు జాగ్రత్తలు తీసుకునేలా వాళ్లలో అవగాహన పెంచాలి. • పిల్లలు ఈదులాడే కొలను, నదులు, చెరువులు శుభ్రంగానే ఉన్నాయని నిర్ధారణ చేసుకున్న తర్వాతే వారిని ఈతకు అనుమతించాలి. స్విమ్మింగ్‌పూల్ అయితే నిర్ణీత వ్యవధుల్లో ఈ నీటిని క్లోరిన్‌తో ట్రీట్ చేసేలా జాగ్రత్తలు తీసుకోవాలి. • వీలైతే పిల్లల చెవుల్లోకి నీరు పోకుండా ఇయర్ ప్లగ్స్, కళ్లకు గాగుల్స్ వంటివి ధరించేలా జాగ్రత్తలు తీసుకోవాలి.


డా. ప్రవీణ్‌కుమార్ కులకర్ణి,
సీనియర్ ఇంటర్నల్ మెడిసిన్ స్పెషలిస్ట్

మెడి టిప్

వాటర్ కూలర్‌తో ఒకింత జాగ్రత్త!

చాలారోజుల తర్వాత వాడుతున్న వాటర్ కూలర్ విషయంలో ఒక్క జాగ్రత్త తప్పనిసరిగా పాటించి తీరాలి. అదేమిటంటే... వాటర్ కూలర్‌లో ఎంతోకొంత నీరు ఉండి, దాన్ని చాలారోజుల పాటు ఆన్ చేయకుండా ఉన్నప్పుడు ఆ వాటర్ కూలర్ మెష్‌లో ఉండే బ్యాక్టీరియాతో 'లీజియొనైర్స్ డిసీజ్' అనే వ్యాధి వచ్చే ప్రమాదం ఉంటుంది. లీజియొన్నెల్లా అనే బ్యాక్టీరియా కారణంగా వచ్చే ఈ వ్యాధి వల్ల లంగ్స్ ప్రభావితమవుతాయంటున్నారు డాక్టర్లు. అప్పటికే ఆస్తమా ఉన్న వారిలో ఈ 'లీజియొనైర్స్ డిసీజ్' మరింత ప్రమాదకరం కావచ్చంటూ హెచ్చరిస్తున్నారు. అందుకే కూలర్ వాడే ముందర ఒకసారి అందులోని పాత నీరంతా డ్రై అయిపోయేలా ఆన్ చేసి ఉంచాలి. ఆ తర్వాత కూడా ఒకసారి ఫ్రెష్‌గా మరికాసిని నీళ్లు పోసి, అవి కూడా పూర్తిగా ఇగిరిపోయేలా చేయాలి. అటు తర్వాత తాజాగా నీళ్లు పోసి, అప్పుడు వాడుకోవాలంటూ డాక్టర్లు సలహా ఇస్తున్నారు.



X
సాక్షి
స్పోర్ట్స్
ఆదివారం
5-5-2024



గాయంతో ఐపీఎల్ మిగతా మ్యాచ్‌కు మయాంక్ దూరం

వదునైన పేస్ బౌలింగ్‌తో ఈ ఐపీఎల్‌లో వెలుగులోకి వచ్చిన మయాంక్ యాదవ్ మిగతా సీజన్‌కు దూరమయ్యాడు. పక్కటెముకల గాయంతో బాధపడుతున్న ఈ లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ మిగిలిన మ్యాచ్‌లు ఆడే అవకాశం లేదని జట్టు కోచ్ జస్టిన్ లాంగర్ వెల్లడించాడు. తొలిసారి ఐపీఎల్ బరిలోకి దిగిన 21 ఏళ్ల మయాంక్ తొలి రెండు మ్యాచ్‌లలో అద్భుత ప్రదర్శన కనబర్చాడు. లక్నో విజయాల్లో కీలక పాత్ర పోషించి ఐపీఎల్‌లో ఆడిన తొలి రెండు మ్యాచ్‌లలో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచిన తొలి ఆటగాడిగా నిలిచాడు. ప్రతీ మ్యాచ్‌లో 150 కిలోమీటర్లకు పైగా వేగంతో బౌలింగ్ చేస్తూ సత్తా చాటిన అతను గాయంతో మూడో మ్యాచ్ మధ్యలో తప్పుకున్నాడు. ఆ తర్వాత లక్నో ఆడిన ఐదు మ్యాచ్‌లకు దూరమైన అతను కోలుకొని ముంబైతో మ్యాచ్‌లో మళ్లీ బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌లో తన నాలుగో ఓవర్‌లో ఒక బంతి వేయగానే గాయం తిరగబెట్టడంతో మైదానం వీడాడు. లక్నో ప్లే ఆఫ్స్‌కు చేరితే మయాంక్ ఆడే అవకాశాలు ఉన్నాయని భావించినా... ఇప్పుడు ఆ అవకాశం లేదని తేలిపోయింది.

చాంపియన్ ముంబై సిటీ



- రెండో సారి ఐఎస్ఎల్ టైటిల్ సాధించిన జట్టు
- ఫైనల్లో మోహన్‌బగాన్‌పై 3–1తో విజయం

కోల్‌కతా: ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) టోర్నీలో ముంబై సిటీ ఫుట్‌బాల్ క్లబ్ రెండో సారి విజేతగా నిలిచింది. దాదాపు 62 వేల సామర్థ్యం గల సాల్ట్‌లేక్ స్టేడియంలో జరిగిన తుది పోరులో ఆతిథ్య జట్టును మట్టికరిపించింది. శనివారం జరిగిన ఫైనల్లో ముంబై 3–1 గోల్స్ తేడాతో మోహన్‌బగాన్ సూపర్ జెయింట్స్‌ను చిత్తు చేసింది. ఆరంభంలో ఇరు జట్లూ జాగ్రత్తగా ఆడుతూ డిఫెన్స్‌పైనే దృష్టి పెట్టాయి. 44వ నిమిషంలో జేసన్ కమింగ్స్ సాధించిన గోల్‌తో ముందుగా మోహన్‌బగాన్ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయితే రెండో అర్ధభాగంలో 3 గోల్స్‌తో ముంబై చెలరేగింది. ముంబై తరఫున జార్జ్ పెరీరా డియాజ్ (53వ నిమిషం), బిపిన్ సింగ్ (81వ నిమిషం), జాకబ్ వోజస్ (90+7వ నిమిషం)లో గోల్స్ కొట్టారు. 2020–21 సీజన్‌లో ముంబై విజేతగా నిలిచిన మ్యాచ్‌లో కూడా ఇదే తరహాలో మోహన్‌బగాన్ 1–0తో ఆధిక్యంలో నిలిచినా...బిపిన్ సింగ్ సాధించిన గోల్‌తోనే ముంబై గెలిచింది. అదనపు సమయంలో మోహన్‌బగాన్‌కు స్కోరు సమం చేసే అవకాశం వచ్చినా... ఫార్వర్డ్‌లు పూర్తిగా విఫలమయ్యారు. కొన్ని క్షణాల్లో ఆట ముగుస్తుందనగా ముంబై మరో గోల్‌తో తిరుగులేని విజయాన్ని అందుకుంది. ముంబైకి చెందిన పుర్బా లచెన్పాకు 'గోల్డెన్ గ్లవ్', విక్రమ్ ప్రతాప్ సింగ్‌కు 'ఎమర్జింగ్ ప్లేయర్' అవార్డు, కేరళ బ్లాస్టర్స్ ప్లేయర్ దిమిత్రియోస్ దియామంతకూస్‌కు 'గోల్డెన్ బూట్' అవార్డులు దక్కగా, మోహన్ బగాన్ ఆటగాడు పెట్రాటోస్ 'ప్లేయర్ ఆఫ్ ద లీగ్'గా నిలిచాడు.

43 పతకాలు ఖాయం

అస్తానా (కజకిస్తాన్): ఏఎస్‌బీసీ ఆసియా అండర్–22 అండ్ యూత్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్ పతకాల పంట పండిస్తోంది. అండర్–22 కేటగిరీలో శనివారం భారత్‌కు 21 పతకాలు ఖాయమయ్యాయి. భారత్‌కు చెందిన ఆకాశ్ గోర్ఖా, విశ్వనాథ్ సురేశ్, నిఖిల్, ప్రీత్ మలిక్ ఫైనల్లోకి ప్రవేశించారు. సీనియర్ నేషనల్ చాంపియన్ ఆకాశ్ 60 కేజీల కేటగిరీ సెమీఫైనల్లో 5–0తో ఇల్యాసొవ్ (ఉజ్బెకిస్తాన్)ను చిత్తు చేశాడు. ప్రస్తుత యూత్ వరల్డ్ చాంపియన్ ఆకాశ్ (48 కేజీలు) సెమీస్‌లో 5–2తో బరికువాత్రో (ఫిలిప్పీన్స్)ను, నిఖిల్ (57 కేజీలు) 5–2తో గన్‌బోల్డ్ (మంగోలియా)ను, ప్రీత్ (67 కేజీలు) 5–2తో అల్‌మాజ్ ఒరౌజ్ (కిర్గిస్తాన్)ను ఓడించారు. సెమీస్‌లో ఓడిన జాదూమనీ సింగ్, అజయ్ కుమార్, అంకుశ్, ధ్రువ్ సింగ్, జుగ్నూ, యువరాజ్ కాంస్య పతకాలతో సంతృప్తి చెందారు. ఈ టోర్నీ యూత్ విభాగంలో ఇప్పటికే భారత్‌కు 22 పతకాలు ఖాయం కావడంతో ఓవరాల్‌గా మన జట్టు గెలుచుకునే పతకాల సంఖ్య 43కు చేరింది.

ఫైనల్లో చైనా, ఇండోనేసియా

థామస్ – ఉబెర్ కప్ బ్యాడ్మింటన్

చెంగ్డూ: ప్రతిష్టాత్మక బ్యాడ్మింటన్ టీమ్ ఈవెంట్లు థామస్ కప్, ఉబెర్ కప్‌లలో చైనా, ఇండోనేసియా జట్లు ఫైనల్లోకి ప్రవేశించాయి. పురుషుల టోర్నీ (థామస్ కప్)లో శనివారం జరిగిన తొలి సెమీ ఫైనల్లో చైనా 3–1 తేడాతో మలేసియాపై విజయం సాధించింది. రెండో సెమీస్‌లో ఇండోనేసియా 3–0తో చైనీస్ తైపీని చిత్తు చేసింది. మహిళల టోర్నీ (ఉబెర్ కప్)లో కూడా ఈ రెండు జట్లే ముందంజ వేశాయి. తొలి సెమీస్‌లో చైనా 3–0తో జపాన్‌పై ఘన విజయం సాధించింది. హోరాహోరీగా సాగిన రెండో సెమీఫైనల్ పోరులో ఇండోనేసియా 3–2 స్కోరుతో డిఫెండింగ్ చాంపియన్ కొరియాను ఓడించింది. 1998 తర్వాత థామస్ కప్, ఉబెర్ కప్ రెండింటిలోనూ ఇండోనేసియా ఫైనల్ చేరడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఉబెర్ కప్‌లో ఇండోనేసియా ఫైనల్ చేరడం ఇది 11వ సారి కాగా... చైనా మాత్రమే అత్యధికంగా (20 సార్లు) ఫైనల్ సమరంలో తలపడింది. నేడు ఫైనల్ పోటీలు జరుగుతాయి.

బెంగళూరు గెలుపు 'హ్యాట్రిక్'

తొలి ఎనిమిది మ్యాచ్‌లలో ఒక విజయం, ఏడు పరాజయాలు... అంతా లెక్కలోంచి తీసేసిన వేళ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు పుంజుకుంది. ప్రత్యర్థి వేదికపై గత రెండు మ్యాచ్‌లు గెలిచిన ఆర్‌సీబీ ఇప్పుడు సొంత గడ్డపై చెలరేగి విజయాల 'హ్యాట్రిక్' సాధించింది. పట్టికలో మూడు స్థానాలు ఎగబాకి పదినుంచి ఏడుకు చేరింది. అయితే తాజా విజయంలో కాస్త ఉత్కంఠను పెంచి చివరకు గెలుపుతీరం చేరింది. ముందుగా తమ పేలవ ఆటను కొనసాగిస్తూ టైటాన్స్ 147 పరుగులకే పరిమితమైంది. సులువైన లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆర్‌సీబీ స్కోరు 92/0...ఇక మిగిలింది లాంఛనమే అనుకున్న తరుణంలో 25 పరుగుల వ్యవధిలో 6 వికెట్లు పడ్డాయి. కానీ తడబాటును అధిగమించి మరో 38 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందుకుంది.

- వరుసగా మూడో విజయంతో ముందంజ
- 4 వికెట్లతో ఓడిన గుజరాత్ టైటాన్స్
- చెలరేగిన డుప్లెసిస్, కోహ్లి, సిరాజ్



బెంగళూరు: చిన్నస్వామి మైదానంలో అభిమానులకు ఆర్‌సీబీ ఆనందం పంచింది. శనివారం జరిగిన కీలక పోరులో బెంగళూరు 4 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్‌పై విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 19.3 ఓవర్లలో 147 పరుగులకే ఆలౌటైంది. షారుఖ్ ఖాన్ (24 బంతుల్లో 37; 5 ఫోర్లు, 1 సిక్స్), రాహుల్ తెవాటియా (21 బంతుల్లో 35; 5 ఫోర్లు, 1 సిక్స్), డేవిడ్ మిల్లర్ (20 బంతుల్లో 30; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) జట్టు స్కోరులో తలా ఓ చేయి వేశారు. అనంతరం బెంగళూరు 13.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 152 పరుగులు చేసింది. ఫాఫ్ డుప్లెసిస్ (23 బంతుల్లో 64; 10 ఫోర్లు, 3 సిక్స్‌లు), విరాట్ కోహ్లి (27 బంతుల్లో 42; 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) తొలి వికెట్‌కు 35 బంతుల్లోనే 92 పరుగులు జోడించి విజయాన్ని సులువు చేశారు. జోష్ లిటిల్‌కు 4 వికెట్లు దక్కాయి.

టపటపా...

సిరాజ్ బౌలింగ్ ధాటికి గుజరాత్ బ్యాటింగ్ ఆరంభంలోనే తడబడింది. తన తొలి రెండు ఓవర్లలో సాహా (1), గిల్ (2)లను సిరాజ్ అవుట్ చేయగా, సుదర్శన్ (6)ను గిల్ వెనక్కి పంపించాడు. దాంతో పవర్‌ప్లేలో గుజరాత్ 23 పరుగులకే పరిమితమైంది. ఈ దశలో షారుఖ్, మిల్లర్ కలిసి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. కానీ మిల్లర్‌ను అవుట్ చేసి ఈ 61 పరుగుల భాగస్వామ్యానికి కరణ్ తెర దించగా...లేని పరుగు కోసం ప్రయత్నించి షారుఖ్ రనౌట్ కావడంతో పరిస్థితి మళ్లీ మారిపోయింది. ఆ తర్వాత తెవాటియా కాస్త దూకుడుగా ఆడటంతో గుజరాత్ ఈ మాత్రం స్కోరైనా సాధించగలిగింది. కరణ్ శర్మ వేసిన 16వ ఓవర్లో తెవాటియా వరుసగా 4, 6, 4, 4 బాదాడు. యశ్ దయాళ్ ఒకే ఓవర్లో రషీద్ (18), తెవాటియాను అవుట్ చేసి దెబ్బ కొట్టగా...వైశాక్ వేసిన ఆఖరి ఓవర్ తొలి మూడు బంతుల్లో ఒకే స్కోరు వద్ద గుజరాత్ మూడు వికెట్లు కోల్పోయింది.

మెరుపు భాగస్వామ్యం...

ఛేదనలో బెంగళూరు చెలరేగిపోయింది. ఓపెనర్లు కోహ్లి, డుప్లెసిస్ బౌండరీలు బాదుతూ వేగంగా లక్ష్యం దిశగా సాగిపోయారు. మోహిత్ వేసిన తొలి ఓవర్లో కోహ్లి 2 సిక్స్‌లు కొట్టగా, లిటిల్ వేసిన తర్వాతి ఓవర్లో డుప్లెసిస్ 3 ఫోర్లు, సిక్స్ కొట్టాడు. మానవ్ వేసిన తర్వాతి ఓవర్లోనూ సిక్స్, ఫోర్ కొట్టిన డుప్లెసిస్...మోహిత్ ఓవర్లో 4 ఫోర్లు బాది 18 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. మానవ్ ఓవర్లో కోహ్లి 2 సిక్స్‌లు కొట్టగా...లిటిల్ వేసిన తర్వాతి ఓవర్లో 2 ఫోర్లు, సిక్స్ బాది అదే జోరులో డుప్లెసిస్ అవుటయ్యాడు. 6 ఓవర్లు ముగిసే సరికి 92 పరుగులు సాధించిన ఆర్‌సీబీ...ఐపీఎల్‌లో తమ అత్యుత్తమ పవర్‌ప్లే స్కోరును నమోదు చేసింది. అయితే డుప్లెసిస్ వెనుదిరిగిన తర్వాత బ్యాటింగ్ బృందం తడబడింది. కొంత ఉత్కంఠ నెలకొన్నా... దినేశ్ కార్తీక్ (12 బంతుల్లో 21 నాటౌట్; 3 ఫోర్లు), స్వప్నిల్ సింగ్ (9 బంతుల్లో 15 నాటౌట్; 2 ఫోర్లు, 1 సిక్స్) ఏడో వికెట్‌కు అభేద్యంగా 35 పరుగులు జోడించి జట్టును గెలిపించారు.

స్కోరు వివరాలు

గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్: సాహా (సి) కార్తీక్ (బి) సిరాజ్ 1; గిల్ (సి) వైశాక్ (బి) సిరాజ్ 2; సుదర్శన్ (సి) కోహ్లి (బి) గ్రీన్ 6; షారుఖ్ (రనౌట్) 37; మిల్లర్ (సి) మ్యాక్స్‌వెల్ (బి) కరణ్ 30; తెవాటియా (సి) వైశాక్ (బి) దయాళ్ 35; రషీద్ (బి) దయాళ్ 18; విజయ్‌శంకర్ (సి) సిరాజ్ (బి) వైశాక్ 10; మానవ్ (సి) స్వప్నిల్ (బి) వైశాక్ 1; మోహిత్ (రనౌట్) 0; నూర్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 7; **మొత్తం (19.3 ఓవర్లలో ఆలౌట్) 147.** వికెట్ల పతనం: 1–1, 2–10, 3–19, 4–80, 5–87, 6–131, 7–136, 8–147, 9–147, 10–147. **బౌలింగ్:** స్వప్నిల్ సింగ్ 1–0–1–0, సిరాజ్ 4–0–29–2, యశ్ దయాళ్ 4–0–21–2, గ్రీన్ 4–0–28–1, విజయ్ కుమార్ వైశాక్ 3.3–0–23–2, కరణ్ శర్మ 3–0–42–1.

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు: కోహ్లి (సి) సాహా (బి) నూర్ 42; డుప్లెసిస్ (సి) షారుఖ్ (బి) లిటిల్ 64; జాక్స్ (సి) షారుఖ్ (బి) నూర్ 1; పటిదార్ (సి) మిల్లర్ (బి) లిటిల్ 2; మ్యాక్స్‌వెల్ (సి) మిల్లర్ (బి) లిటిల్ 4; గ్రీన్ (సి) షారుఖ్ (బి) లిటిల్ 1; కార్తీక్ (నాటౌట్) 21; స్వప్నిల్ (నాటౌట్) 15; ఎక్స్‌ట్రాలు 2; **మొత్తం (13.4 ఓవర్లలో 6 వికెట్లకు) 152** వికెట్ల పతనం: 1–92, 2–99, 3–103, 4–107, 5–111, 6–117. **బౌలింగ్:** మోహిత్ శర్మ 2–0–32–0, జోష్ లిటిల్ 4–0–45–4, మానవ్ సుథర్ 2–0–26–0, నూర్ అహ్మద్ 4–0–23–2, రషీద్ ఖాన్ 1.4–0–25–0.



డుప్లెసిస్

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
రాజస్తాన్	10	8	2	16	0.622
కోల్‌కతా	10	7	3	14	1.098
లక్నో	10	6	4	12	0.094
హైదరాబాద్	10	6	4	12	0.072
చెన్నై	10	5	5	10	0.627
ఢిల్లీ	11	5	6	10	-0.442
బెంగళూరు	11	4	7	8	-0.049
పంజాబ్	10	4	6	8	-0.062
గుజరాత్	11	4	7	8	-1.320
ముంబై	11	3	8	6	-0.356

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

పంజాబ్ X చెన్నై
వేదిక: ధర్మశాల
మధ్యాహ్నం 3: 30 గంటల నుంచి

లక్నో X కోల్‌కతా
వేదిక: లక్నో
రాత్రి 7: 30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

సినిమా



కమల్‌హాసన్

మరింత ఆలస్యంగా..?

భారతీయుడి రాక మరింత ఆలస్యం కానుందనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. హీరో కమల్‌హాసన్, దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో 1996లో వచ్చిన బ్లాక్‌బస్టర్ ఫిల్మ్ 'ఇండియన్' (తెలుగులో 'భారతీయుడు'). పాతిక సంవత్సరాల తర్వాత కమల్‌హాసన్‌తోనే 'ఇండియన్' సినిమాకు సీక్వెల్స్‌గా 'ఇండియన్ 2', 'ఇండియన్ 3' చిత్రాలను తెరకెక్కించారు శంకర్. 'ఇండియన్ 2'ని ఈ ఏడాది జూన్‌లో రిలీజ్ చేయనున్నట్లు చిత్ర యూనిట్ ఇటీవల ప్రకటించింది. అయితే ఈ చిత్రం వాయిదా పడే అవకాశం ఉందని సమాచారం. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటిస్తారనే టాక్ కోలీవుడ్‌లో ప్రచారంలోకి వచ్చింది. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో సిద్ధార్థ్, రకుల్‌ప్రీత్, బాబీ సింహా, ఎస్‌జే సూర్య కీలక పాత్రల్లో నటించారు. లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ మూవీస్ పతాకాలపై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రానికి సంగీతం: అనిరుధ్ రవిచందర్.



విజయ్ దేవరకొండ

రూరల్ యాక్షన్‌కి సై

హీరో విజయ్ దేవరకొండ అంటే సిటీ బ్యాక్‌డ్రాప్ కథలే ఎక్కువగా ఉంటాయి. ఈసారి వినూత్నంగా ప్రయత్నించాలని ఓ రూరల్ యాక్షన్ డ్రామా మూవీ సైన్ చేశారు. ఈ సినిమా కోసం సిటీ నుంచి విలేజ్‌కి వెళ్లనున్నారు విజయ్ దేవరకొండ. అక్కడే ఫుల్ యాక్షన్ చేయనున్నారు. ఈ రూరల్ బ్యాక్‌డ్రాప్ యాక్షన్ మూవీని 'దిల్' రాజు, శిరీష్ నిర్మించనున్నారు. 'రాజావారు రాణిగారు' సినిమాతో దర్శకుడిగా ప్రతిభ నిరూపించుకున్న రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందనుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మించనున్న 59వ సినిమా ఇది. ఈ చిత్రాన్ని శనివారం ప్రకటించారు.

అంతకు మించి...



రామ్

'ఇస్మార్ట్ శంకర్'లో హీరో రామ్‌ని ఫుల్ మాస్‌గా చూపించారు దర్శకుడు పూరి జగన్నాథ్. ఈ చిత్రంలో మాస్, కామెడీ, యాక్షన్, రొమాన్స్... ఇలా అన్నీ కాస్త ఎక్కువగానే ఉంటాయి. ఇప్పుడు 'డబుల్ ఇస్మార్ట్'లో అంతకు మించి ఉంటాయి. 'ఇస్మార్ట్ శంకర్'కి సీక్వెల్‌గా రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'డబుల్ ఇస్మార్ట్'. ఈ చిత్రం కోసం రామ్ పూర్తిగా మేకోవర్ అయ్యారు. తొలి భాగంలోకన్నా ఇంకా మాస్‌గా కనిపించడంతో పాటు స్టయిలిష్‌గానూ కనిపించనున్నారు. ''ఈ చిత్రంలో రెట్టింపు యాక్షన్, రెట్టింపు మాస్, ఎంటర్‌టైన్మెంట్ ఉంటాయి'' అని చిత్రబృందం పేర్కొంది. ఈ పాన్ ఇండియా చిత్రం తాజా షెడ్యూల్ ముంబైలో ఆరంభమైంది. ఈ లెన్తీ షెడ్యూల్‌లో చిత్రంలోని ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. దీంతో ఎక్కువ శాతం సినిమా పూర్తవుతుంది. సంజయ్ దత్ పవర్‌ఫుల్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మిస్తున్నారు. 'ఇస్మార్ట్ శంకర్'కి స్వరాలు అందించిన మణిశర్మ ఈ చిత్రానికి కూడా సంగీతదర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

వేరు కుంపట్లతో దాసరిగారి పేరు చెడగొట్టొద్దు

– దర్శక-నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ



దాసరి జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

''**న**రసింహారావుగారు (దర్శకుడు) మాట్లాడి, దాసరిగారి పేరిట రామ సత్యనారాయణ ఓ ఈవెంట్ చేశారు. రేపు మేం చేయబోతున్నాం అన్నారు. నేనేం అంటున్నానంటే... వచ్చే ఏడాది నుంచి సినిమా ఇండస్ట్రీ తరఫున దాసరిగారి జయంతిని అందరూ ఒక్కటై, ఒకే వేడుకలా జరుపుకునేలా ప్లాన్ చేద్దాం. బయటివాళ్లు కావాలంటే ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు చేసుకుంటారు. ఇండస్ట్రీలో వేరు వేరు కుంపట్లు పెట్టి, గురువు (దాసరి నారాయణరావు) గారి పేరుని మనం చెడగొట్టొద్దు. గురువుగారి పేరును నిలబెట్టడానికి ప్రయత్నం చేద్దాం'' అన్నారు దర్శక-నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ. దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతి (మే 4)ని 'డైరెక్టర్స్ డే'గా తెలుగు పరిశ్రమ సెలబ్రేట్ చేసుకుంటోంది. తెలుగు దర్శకుల సంఘం ఆధ్వర్యంలో మే 4న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఈ వేడుక జరగాల్సింది. కానీ ఎన్నికల సమయంలో ఇలాంటి పెద్ద ఈవెంట్ నిర్వహిస్తే లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని పోలీస్ శాఖ చెప్పిన నేపథ్యంలో ఈవెంట్ తేదీని ఈ నెల 19కి మార్చామని తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ వేడుక కొత్త తేదీ పోస్టర్‌ను తమ్మారెడ్డి భరద్వాజ, సి. కల్యాణ్, దామోదర ప్రసాద్ విడుదల చేశారు. ''దేశవ్యాప్తంగా సినీ కార్మికుల సంక్షేమంలో టాలీవుడ్ నంబర్ వన్‌గా ఉందంటే కారణం దాసరిగారే'' అన్నారు సి. కల్యాణ్. ''డైరెక్టర్స్ డే ఈవెంట్ సక్సెస్ కావడానికి శ్రమిస్తున్న యువ దర్శకులకు ధన్యవాదాలు'' అన్నారు వీరశంకర్. ''దాసరిగారి పేరిట రామసత్యనారాయణ ఈవెంట్ చేశారు. మే 5న మేం చేస్తున్నాం. దర్శకుల సంఘం చేయనున్న ఈవెంట్ కూడా సక్సెస్ కావాలి'' అన్నారు రేలంగి నరసింహారావు. నిర్మాతలు దామోదర ప్రసాద్, ప్రసన్న కుమార్, దర్శకులు ఎన్. శంకర్, సముద్ర, మెహర్ రమేష్, గోపీచంద్ మలినేని, అనిల్ రావిపూడి, వశిష్ఠ, తెలుగు ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్ వల్లభనేని తదితరులు పాల్గొన్నారు.

పిచ్చిగా నచ్చేశావే...



నయన్ సారిక, ఆనంద్ దేవరకొండ

''**పి**చ్చిగా నచ్చేశావే రంగు తూనీగా.. కళ్లలో చల్లేశావే రంగులన్నీ భలేగా..' అంటూ సాగుతుంది 'గం..గం..గణేశా..' సినిమాలోని 'పిచ్చిగా నచ్చేశావే' పాట. ఆనంద్ దేవరకొండ హీరోగా, ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయిన్లుగా నటించిన చిత్రం ఇది. ఉదయ్ శెట్టి దర్శకత్వంలో కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 31న రిలీజ్ కానుంది. శనివారం ఈ చిత్రంలోని 'పిచ్చిగా నచ్చేశావే..' పాట లిరికల్ వీడియోను హైదరాబాద్‌లోని మల్లారెడ్డి కాలేజీ విద్యార్థుల సమక్షంలో రిలీజ్ చేసింది యూనిట్. చేతన్ భరద్వాజ్ స్వరపరచిన ఈ పాటకు సురేష్ బనిశెట్టి సాహిత్యం అందించగా అనురాగ్ కులకర్ణి పాడారు.



అనుపమా పరమేశ్వరన్

నాన్‌స్టాప్‌గా...

హీరోయిన్ అనుపమా పరమేశ్వరన్ కెరీర్ ప్రస్తుతం నాన్‌స్టాప్‌గా జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. మలయాళంలో 'ది పెట్ డిటెక్టివ్, జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ', తెలుగులో 'పరదా', తమిళంలో మారి సెల్వరాజ్ దర్శకత్వంలో ఓ సినిమా కమిటయ్యారు అనుపమ. ఈ సినిమాలకు సంబంధించిన అధికారిక ప్రకటనలు వెల్లడయ్యాయి. అలాగే 'హను-మాన్' దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కిస్తున్న 'ఆక్టోపస్' (ప్రచారంలో ఉన్న టైటిల్), కౌశిక్ తెరకెక్కిస్తున్న 'కిష్కింధపురి' (ప్రచారంలో ఉన్న టైటిల్) చిత్రాల్లోనూ అనుపమా పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్నారనే టాక్ తెరపైకి వచ్చింది. అనుపమ మెయిన్ లీడ్ రోల్‌లో నటించనున్న మరో కొత్త సినిమా ప్రకటన శనివారం వెల్లడైంది. సుభాస్కరన్ నిర్మించనున్న ఈ సినిమాతో ఏఆర్ జీవా దర్శకుడిగా పరిచయం అవుతారు. ఇది ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ అని కోలీవుడ్ సమాచారం. ఈ సంగతి ఇలా ఉంచితే... అనుపమా పరమేశ్వరన్ నటించిన 'ఈగల్', 'టిల్లు స్క్వేర్', 'సైరన్' చిత్రాలు ఈ ఏడాది విడుదలయ్యాయి. ఇలా ఇప్పటికే అనుపమ మూడుసార్లు థియేటర్స్‌లో కనిపించారు. ఆమె నటించిన మరో రెండు సినిమాలు విడుదలకు సిద్ధం అవుతున్నాయి.

ది డెత్ ఆఫ్ రాబిన్‌హుడ్‌లో...



హగ్ జాక్‌మేన్



జోడీ కమర్

హగ్ జాక్‌మేన్, జోడీ కమర్ కాంబినేషన్‌లో 'ది డెత్ ఆఫ్ రాబిన్ హుడ్' చిత్రం రూపొందనుంది. రాబిన్ హుడ్ పాత్ర నేపథ్యంలో ఇప్పటివరకూ పలు హాలీవుడ్ చిత్రాలు వచ్చాయి. వాటిలోని పాత్ర దాదాపు హ్యాపీ మూడ్‌లో ఉంటుంది. అయితే 'ది డెత్ ఆఫ్ రాబిన్‌హుడ్'లో రాబిన్ హుడ్ పాత్ర అప్పటివరకూ తాను చేసిన నేరాలు, హత్యలు.. ఇలా గతాన్ని ఆలోచించుకునేలా ఉంటుందట. అతను తీవ్రంగా గాయపడి, ఒక మహిళ చేతిలో చిక్కుకుని ఉంటాడని, ఆ తర్వాత అతను, ఆ మహిళ నేపథ్యంలో కథనం ఉంటుందని హాలీవుడ్ సమాచారం. రాబిన్ హుడ్‌గా హగ్ జాక్‌మేన్, ఆ మహిళగా జోడీ కమర్ కనిపిస్తారు. 'పిగ్' చిత్రంతో పాపులార్టీ తెచ్చుకున్న మైఖేల్ సర్నోస్కీ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందనుంది. మైఖేల్ సర్నోస్కీ దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'ఎ క్వైట్ ప్లేస్: డే వన్' త్వరలో రిలీజ్ కానుంది. దీంతో తన పూర్తి దృష్టిని 'ది డెత్ ఆఫ్ రాబిన్‌హుడ్'పై పెట్టారట మైఖేల్.

ప్రేమకథ ఆరంభం




వరుణ్



జాన్వీ

వరుణ్ ధావన్, జాన్వీ కపూర్‌ల కొత్త ప్రేమకథ మొదలైంది. 'బవాల్' సినిమా తర్వాత వరుణ్ ధావన్, జాన్వీ కపూర్ కలిసి 'సన్నీ సంస్కారీకి తులసీ కుమారి' అనే ప్రేమకథా చిత్రంలో జోడీగా నటిస్తున్నారు. సన్నీ పాత్రలో వరుణ్, తులసీ కుమారి పాత్రలో జాన్వీ కపూర్ కనిపిస్తారని ఊహించవచ్చు. శశాంక్ కేతన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ శనివారం మొదలైంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. వరుణ్ ధావన్‌తో పాటు ఈ సినిమా కీలక తారాగణంపై ముఖ్య సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 18న విడుదల కానుంది.

లగ్గం నేపథ్యంలో...



ఎల్బీ శ్రీరామ్, రాజేంద్రప్రసాద్

''పెళ్లి, లగ్గం, వివాహం... పేరు ఏదైనా రెండు మనసులను కలిపే బంధం ఇది'' అంటున్నారు దర్శకుడు రమేష్ చెప్పాల. సాయి రోనక్, ప్రగ్యా నగ్రా, రాజేంద్రప్రసాద్, ఎల్బీ శ్రీరామ్, రఘుబాబు, రోహిణి, సప్తగిరి ముఖ్య తారలుగా రమేష్ చెప్పాల దర్శకత్వంలో వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'లగ్గం'. ఈ చిత్రం టాకీ పార్ట్ పూర్తయింది. ''తెలుగు పెళ్లిళ్లలో ఉండే మజా, మర్యాదలు, ఆట, పాటలతో రూపొందిన ఈ 'లగ్గం' చిత్రం ప్రతి ఒక్కరికీ వాళ్ల లగ్గమో, బంధువుల లగ్గమో గుర్తొచ్చేలా చేస్తుంది'' అన్నారు నిర్మాత. ''ఈ చిత్రంలో మనసుకు హత్తుకునే భావోద్వేగాలు ఉన్నాయి'' అన్నారు రాజేంద్ర ప్రసాద్.